తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years
epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
2-1-2018 మంగళవారం సంపుటి :23 సంచిక : 332 పేజీలు :16 వెల : 5.00

అంతులేని రద్దీ.. జనవరి ఫస్ట్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి1: కొత్త సంవత్సరం మొదటి రోజు దేశ రాజధాని ఢిల్లీతో పాటు దేశంలోని అన్ని నగరాల్లోనూ, అన్ని దేవాలయాల్లోనూ రద్దీ బాగా నెలకొంది.ప్రజలు,ప్రజా ప్రతినిధులు దేవాలయాల్లో దైవదర్శనం కోసం తెల్లవారు జాము నుంచే క్యూలు కట్టడం, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగాయి. ఇదే సమయంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించు కునేందుకు నగరాలల్లో రోడ్ల మీదకు వచ్చారు. స్నేహితులు, బంధువులు గ్రీటింగ్స్ చెప్పుకున్నారు.ఢిల్లీ లాంటి చోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. కొత్త సంవత్సరం సందర్భంగా 'ఇండియా గేట్' వద్దకు భారీ సంఖ్యలో ప్రజలు చేరుకున్నారు. రెండున్నర లక్షలకు పైగా జనం రావడంతో ఇండియా గేట్ ≫2



సోమవారం న్యూఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద ఇసుక వేస్తే రాలనంత రద్దీ



సోమవారం దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయం వద్ద అశేష భక్త జనసందోహం



నేటి నుంచి ప్రైవేటు స్కూళ్లలో అడ్మిషన్లు

12న అర్హులైన వారి జాబితా విడుదల

సిబిఎస్ఇ, ఐసిఎస్ఇ, ఐబి, కేంబ్రిడ్జిలో ఇదే విధానం

దరఖాస్తులుఆన్‌లైన్‌లోనే

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల అడ్మిషన్ల ప్రక్రియ మంగళవారం నుంచి ప్రారంభం కానుంది. దీంతో ఇక నుంచి ప్రై వేటు పాఠశాలల ఇష్టానుసారంగా అడ్మిష న్లను నిర్వహించే ప్రక్రియకు చెక్‌పెట్టాలనే ఉద్దేశ్యంతో విద్యాశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే 2018-19 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాల ప్రక్రియకు సంబంధించిన విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 2 నుంచి 12వ తేదీ వరకు అడ్మిషన్ల ≫2

విద్యుత్ ఇంక్రిమెంట్

24 x 7 కరెంటు సక్సెస్‌తో ఉద్యోగులకు ముఖ్యమంత్రి వరం



సోమవారం ప్రగతిభవన్‌లో సిఎం కెసిఆర్‌ను కలిసిన జెన్‌కో-ట్రాన్స్‌కో సిఎండి ప్రభాకర్‌రావు, ఇతర విద్యుత్ ఉద్యోగులు

తెలంగాణ ప్రజానీకం ఎంతో సంతృప్తిగా ఉంది

రైతన్న కళ్లలో ఆనందాన్ని చూశా

ట్రాన్స్‌కో, జెన్‌కో అధికారులకు సిఎం అభినందన

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి1: రైతులకు 24 గంటలపాటు ఉచితంగా నాణ్యమైన విద్యుత్‌ను అందించడం మూడున్నరేళ్ల వయస్సున్న సరికొత్త రాష్ట్రమైన తెలంగాణ సాధించిన అద్భుత విజయమని టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అభివర్ణించారు.తీవ్ర సంక్షోభంలో ఉన్న విద్యుత్ రంగాన్ని నేడు అన్ని రంగాలకు 24 గంటల విద్యుత్ నిరంతరాయ, నాణ్య మైన విద్యుత్ సరఫరా చేసే విధంగా తీర్చిదిద్దిన ఘనత రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల ఉద్యోగులకే దక్కుతుందని ముఖ్య మంత్రి కితాబునిచ్చారు. దేశమంతా తెలంగాణ వైపు చూసే విధంగా విద్యుత్ రంగంలో విప్లవాత్మక విజయాలు సాధిం చారని అభినందించారు. తెలంగాణ రాష్ట్రానికి ఇంత గొప్పఖ్యాతిని సముపార్జించి పెట్టిన విద్యుత్ ఉద్యోగులకు అభినందన పూర్వ కంగా జనవరి 2018 నుంచి వర్తించేలా ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇస్తున్నట్లు సిఎం కెసిఆర్ ప్రకటించారు. తెలంగాణ ప్రజా నీక మంతా విద్యుత్ శాఖ పనితీరుపట్ల తృప్తిగా, ఆనందంగా ఉన్నారని సిఎం చెప్పారు. జనవరి1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా చేస్తున్న నేపథ్యంలో సోమవారం ప్రగతి భవన్‌లో జెన్‌కో-ట్రాన్స్‌కో సిఎండి ప్రభాకర్‌రావుతో జెన్‌కో-ట్రాన్స్‌కో ఎస్‌పిడిసిఎల్, ఎన్‌పిడిసిఎల్ అధికారులతో ముఖ్యమంత్రి సమావేశమయా ్యరు. ప్రభాకర్ రావును ఆలింగనం చేసుకుని అభినందించారు. విద్యుత్ సంస్థల డైరెక్టర్లు, సీనియర్ ఉద్యోగులను పేరుపేరునా పలకరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ≫2

కస్తూర్బా, గురుకులాల్లో నేటి నుంచి కొత్త మెనూ

విద్యార్థులకు ప్రభుత్వ కానుక

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో చదువుతున్న బాలికలకు, మోడల్ స్కూల్స్, సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం నూతన కానుక ప్రకటించింది. విద్యార్థులకు అవసరమైన పౌష్టికాహారం అందించే ఉద్దేశంతో కొత్త సంవత్సరంలో కొత్త మెనూ అమలుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇదివరకు మెనూలో అన్నం, పప్పు, గుడ్డు ఇస్తూ వస్తున్నారు. ఇకపై నెలకు ఐదు రోజులు మాంసాహారం వడ్డించాలని తాజాగా జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మోడల్ స్కూల్స్, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలు, మహాత్మా జ్యోతిబా పూలే జూనియర్ కాలేజీల్లో చదువుతున్న విద్యార్థులకు కొత్త మెనూతో ప్రయోజనం చేకూరనుంది. నాణ్యమైన విద్యను అందిస్తూనే పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా తయారు చేయాలని ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. ఒక్కో విద్యార్థిపై లక్షా పదివేల చొప్పున ఏటా ఖర్చు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పౌష్టికాహార లోపంతో విద్యార్థుల్లో సరైన శారీరక, మానసిక ఎదుగుదల లేక ఆశించిన స్థాయిలో ≫2

యుద్ధప్రాతిపదికన ఉదయ సముద్రం

నల్లగొండ జిల్లాలో లక్ష ఎకరాలకు సాగునీరు



తొలగనున్న ఫ్లోరైడ్ బాధలు

తుది దశలో టన్నెల్ పనులు

మోటార్ల బిగింపు పనులు వారంలో పూర్తి

అధికారులను ఆదేశించిన మంత్రి హరీష్‌రావు

హైదరాబాద్, జనవరి, 1, ప్రభాతవార్త: ఉదయ సముద్రం ప్రాజెక్టు పనులు జెట్ స్పీడ్‌లో సాగుతున్నాయి. త్వరలోనే ఈ ప్రాజెక్టు అందుబాటులోకి రానున్నది. ఫ్లోరైడ్ పీడిత కరువు పీడిత ప్రాంతాల తాగు, సాగు నీటికోసం ఉద్దేశించిన ఉదయ సముద్రం ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడానికి ఇరిగేషన్ అధికార యంత్రాంగంతో పాటు ఏజన్సీలు పనిచేస్తున్నాయి. నల్గొండ, నకిరేకల్, మునుగోడు, తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గాల్లో వేల ఎకరాలకు ఈ ప్రాజెక్టు సాగునీరును అం దిస్తుంది. నల్గొండ, నార్కెట్‌పల్లి, చిట్యాల, మునుగోడు, రామన్నపేట, శాలిగౌరారం, నకిరేకల్ ≫2

అసాధ్యుడు కెసిఆర్!

ముఖ్యమంత్రిని కలిసి అభినందించిన పవన్

అభివృద్ధి, రాజకీయాలపై గంటకుపైగా చర్చ

కెసిఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ



సోమవారం ప్రగతిభవన్‌లో సిఎం కెసిఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న పవన్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి1: టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు పలువురు ప్రముఖులు సోమవారం ప్రగతి భవన్‌లో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పవర్‌స్టార్, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సాయంత్రం సిఎం కెసిఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రగతి భవన్‌కు రావడం ఇదే తొలిసారి. ఇటీవల పవన్ కళ్యాణ్ రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్ ఏర్పాటు చేస్తున్న ఎట్‌హోమ్ కార్యక్రమాలకు హాజరవ్వడం ప్రారంభించారు. నాలుగు రోజుల క్రితం రాష్ట్రపతి రామ్‌నాద్ కోవింద్ హైదరాబాద్ పర్యటన సందర్భంగా రాజ్‌భవన్‌లో గవర్నర్ ఇచ్చిన విందుకు పవన్ కళ్యాణ్ హాజరైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సిఎం కెసిఆర్‌తో పవన్ కళ్యాణ్, మెగాస్టార్ చిరంజీవి ప్రత్యేకంగా మాట్లాడారు. సిఎం కెసిఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పేందుకు సాయంత్రం ప్రగతి భవన్‌కు పవన్ కళ్యాణ్ చేరుకున్నప్పటికీ, ఆ సమయంలో సిఎం కెసిఆర్ రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసేందుకు వెళ్లారు. రాజ్‌భవన్ నుంచి సిఎం కెసిఆర్ తిరిగి వచ్చే వరకు పవన్ కళ్యాణ్ ప్రగతి భవన్‌లోనే వేచి ఉన్నారు. దాదాపు గంటన్నర పాటువేచి ఉన్నారు. సిఎం కెసిఆర్ అధికార నివాసంలోకి కేవలం ఆయన సన్నిహితులు, అతి ముఖ్యమైన వారు మాత్రమే వెళ్లడానికి వీలుంటుంది. అలాంటిది పవన్ ఒక్కసారిగా ప్రత్యక్షమవ్వడంతో అసలేం జరుగుతుందో తెలియక టిఆర్ఎస్ పార్టీ నేతలు ఆశ్చర్యపోయారు. ఆయన రాగానే నేతలంతా సాదరంగా ఆహ్వానించి తెలంగాన భవన్ అంతా తిప్పి చూపించారు. గవర్నర్ నరసింహన్‌తో భేటీ అనంతరం నేరుగా సిఎం ప్రగతి భవన్‌కు ≫2

తెలంగాణ రాష్ట్ర 'కాప్ యాప్' ఆవిష్కరణ

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: రాష్ట్ర పోలీసు విభాగం టెక్నాలజి వినియోగంలో మరో ముందడుగు వేసింది. ఇప్పటి వరకు హైదరాబాద్‌కే పరిమితమైన పోలీసు మొబైల్ యాప్ అప్లికేషన్ (రియల్ టైమ్ పోలీసింగ్) ఇకముందు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో అమలు కానుంది. దీనికి సంబంధించిన తెలంగాణ స్టేట్ కాప్‌పేరిట ఏర్పాటైన ఈ మొబైల్ అప్లికేషన్‌ను డిజిపి మహేందర్ రెడ్డి ≫2

54 సేవల అనుసంధానం.. దేశంలోనే తొలిసారిగా అమలు

పోలీసు శాఖలో అన్ని విభాగాలు మరింత పటిష్టం


రాష్ట్రాన్ని నేర రహితంగా మార్చడం, శాంతి భద్రతల పరంగా అగ్రగామి చేయడం లక్ష్యం: డిజిపి మహేందర్ రెడ్డి వెల్లడి



సోమవారం హైదరాబాద్‌లో కాప్‌యాప్‌ను ఆవిష్కరిస్తున్న డిజిపి మహేందర్‌రెడ్డి

పాక్‌కు సాయం ఇక చేయం

మా గత అధ్యక్షులను మోసం చేసి సాయం పొందింది: ట్రంప్



12లో

నేటి నుంచి కొత్త మెనూ

>> ఫలితాలు రావడం లేదు. రక్తహీనతతో తరచూ అనారోగ్యం పాలవుతున్నారు. దీంతో ప్రభుత్వం విద్యార్థుల మెనూ మార్పులు తెచ్చింది. ప్రతి విద్యార్థిపై రోజుకు రూ.33.35 లు వచ్చించనున్నారు. ప్రభుత్వ నిర్ణయం వల్ల కెజీబివితో పాటు ఇతర పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మేలు జరుగనుంది. ఇది పేద విద్యార్థుల పౌష్టికాహార లోపంతో తలెత్తే రుగ్మతలు పోగొట్టడానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. నాణ్యమైన భోజనం అందిస్తుండడంతో పిల్లలు పాఠశాలల పట్ల ఆసక్తి మరింత పెరుగుతుంది. డ్రాపవుట్స్ తగ్గే అవకాశం ఉంది. ఇప్పటికే సన్నబియ్యం ఇస్తున్న కారణంగా డ్రాపవుట్స్ తగ్గినట్లు అధికారులు గుర్తించారు.

'కాప్ యాప్' ఆవిష్కరణ

>> సోమవారం ఆవిష్కరించారు. డిజిపి కార్యాలయంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఈ కాప్‌ను ఆవిష్కరించిన డిజిపి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ అప్లికేషన్‌లో మొత్తం 54 సేవలను అందుబాటులో వుంచామని, దేశంలో ఏ పోలీసు విభాగంలో ఈ తరహా వ్యవస్థ లేదని తెలిపారు. రాష్ట్రాన్ని నేరరహితంగా మార్చడంతో పాటు శాంతి భద్రతల పరంగా అగ్రగామిగా వుంచడమే లక్ష్యంగా పోలీసులు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.
తెలంగాణ పోలీసు విభాగాన్ని 2018లో టెక్నాలజి పరంగా అగ్రభాగంలో వుంచుతామని ప్రకటించిన డిజిపి మహేందర్ రెడ్డి నూతన సంవత్సరం తొలిరోజునే రాష్ట్ర ంలోని అన్ని ప్రాంతాల పోలీసులకు మేలు చేకూర్చే విధంగా కొత్తగా రూపొందించిన మొబైల్ అప్లికేషన్‌ను ఘనంగా ప్రవేశపెట్టారు. ప్రపంచంలోని అతికొద్ది దేశాల్లో మాత్రమే అందుబాటులో వున్న ఈ తరహా మొబైల్ అప్లికేషన్‌ను రాష్ట్ర పోలీసు శాఖ అందిపుచ్చుకోవడం ఆనందంగా వుందని ఆయన అన్నారు. శాంతి భద్రతల పోలీ సులతో పాటు ట్రాఫిక్, నిఘా విభాగం, సిఐడి తదితర అన్ని విభాగాల పోలీసులకు ఉపయోగపడేలా ఈ యాప్‌ను రూపొందించామని ఆయన తెలిపారు. ఈ యాప్ ద్వారా ఆయా విభాగాల పోలీసులు తమకు కావాల్సిన సమాచారాన్ని క్షణాల్లో తెలుసుకునేందుకు వీలుంటుందని డిజిపి తెలిపారు. డిజిపి కార్యాలయంలోని ఉన్నతాధి కారుల నుంచి క్షేత్ర స్థాయిలో పనిచేసే కానిస్టేబుళ్ల వరకు ఈ యాప్ అందుబాటులో వుంటుందని డిజిపి తెలిపారు. ఈ యాప్ వాడడం వల్ల పోలీసులు తమ విధుల ను మరింత మెరుగు పరచుకునేందుకు వీలుంటుందని ఆయన తెలిపారు. తక్కువ సమయంలో తక్కువ శ్రమతో ఎక్కువ ఫలితాలు సాధించేందుకు వీలుగా ఈ యాప్ తయారు చేశామని డిజిపి తెలిపారు. ఈ యాప్‌లో మొత్తం 54 సేవలను అందుబాటులోకి తెచ్చామని, దీనివల్ల అన్ని విభాగాల అధికారులు తమకు కావాల్సిన సమా చారాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు వీలుంటుందని, ఇదే సమయంలో తమ తమ ప్రాంతాలలో జరిగే నేరాలు, శాంతి భద్రతల పరిస్థితులు, ఇతరత్రా వివరాల ను యాప్‌లో వుంచేందుకు వీలుంటుందని ఆయన వివరించారు. ఒక చోట నేరం జరిగినపుడు ఆ ప్రాంతానికి దర్యాప్తు నిమిత్తం వెళ్లే అధికారులు తమకు కావాల్సిన స మాచారాన్ని ఈ యాప్ ద్వారా తెలుసుకునే వీలుంటుందని, ఇదే సమయంలో గతంలో ఇదే ప్రాంతంలో జరిగిన నేరాల వివరాలు, దీనికి సంబంధించిన నేరగాళ్ల వివ రాలను సైతం ఈ యాప్ ద్వారా తెలుసుకునే వీలుంటుందని ఆయన తెలిపారు. దీనివల్ల ఎక్కడైనా నేరాలు జరిగినపుడు, శాంతి భద్రతలకు విఘాతం కలిగినపుడు దీ నికి కారణమైన వారిని సులభంగా పట్టుకునేందుకు వీలుంటుందని ఆయన చెప్పారు. గస్తీ బృందాల పోలీసులకు ఈ యాప్ మరింత ఉపకరిస్తుందని డిజిపి వివరించారు. ఒక రకంగా ఈ యాప్ వాడడం వల్ల నేరగాళ్లకన్నా ముందే పోలీసులు వెళ్లేందుకు వీలుంటుందని ఆయన తెలిపారు. భవిష్యత్తులో ఈ యాప్‌ను మరింత అభివృద్ధి చేస్తామని, కొత్త అంశాలను పొందుపరుస్తామని డిజిపి మహేందర్ రెడ్డి వెల్లడించారు. ఒక ప్లాట్ ఫాంపై ఇన్ని రకాల సేవలు వుండడం దేశంలో ఇదే మొదటిసారని, దేశంలోని ఏ పోలీసు విభాగం కూడా ఈ తరహా వ్యవస్థ లేదని ఆయన పేర్కొన్నారు. ఈ యాప్‌ను అన్ని విభాగాల అధికారులు వాడుకునే వీలున్నా ఏ విభాగం అధి కారులకు తమ విభాగానికి సంబంధించిన సమాచారమే అందుబాటులో వుంటుందని డిజిపి తెలిపారు. శాంతి భద్రతల విభాగం అధికారులకు అదే విభాగం సమాచార ం, నేర పరిశోధనా విభాగం అధికారులకు ఆ విభాగానికి సంబంధించిన సమాచారం, నిఘా విభాగం అధికారులు అదే విభాగానికి సంబంధించిన సమాచారం, ట్రాఫిక్ విభాగం అధికారులకు తమ విభాగానికి సంబంధించిన సమాచారం మాత్రమే అందుబాటులో వుండేలా యాప్‌ను తీర్చిదిద్దామని డిజిపి తెలిపారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్లతో పాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో 177 టాబ్‌లను పంపిణీ చేశామని, వీటి ద్వారా అన్ని విభాగాల పోలీసులు విధులను మరింత వేగంగా చేయాలని ఆయన కోరారు. ఈ యాప్ ద్వారా నేరగాళ్లు వణికి పోవాలని, నేరాలు చేసేందుకు భయప డాలని, తెలంగాణలో నేరం చేస్తే దొరికిపోతామని జడుసుకోవాలని డిజిపి అన్నారు. రాష్ట్రాన్ని నేర రహితంగా మార్చేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నామని, ఇదే స మయంలో శాంతి భద్రతల పరంగా తెలంగాణను అగ్రగామిగా వుంచుతామని డిజిపి తెలిపారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల చీఫ్ అంజనీ కుమార్, ఆర్గనైజేషన్ విభాగం చీఫ్ గోపీకృష్ణ, సిఐడి చీఫ్ గోవింద్ సింగ్, సైబరాబాద్, రాచకొండ కమిషనర్లు సందీప్ శాండిల్యా, మహేష్ భగవత్, హైదరాబాద్ ఇంఛార్జి కొత్వాల్ వి.వి శ్రీ నివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అసాధ్యుడు కెసిఆర్!

>> చేరుకున్నారు. పవన్‌ను ఆప్యాయంగా పలకరించారు. పవన్ ముందుగా సిఎం కెసిఆర్‌కు పుష్పగుచ్ఛం అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. వీరిద్దరి మధ్య గంటన్నరపాటు జరిగిన ఈ భేటీలో పలు విషయాలపై నిశితంగా చర్చించారు. గతంలో సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌పై పవన్ కళ్యాణ్ తీవ్ర విమర్శలు సంధించినవారే. ఇప్పుడు ఆయన నేరుగా సిఎం కెసిఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు ప్రగతి భవన్‌కు రావడం విశేషం. సిఎంతో జరిగిన భేటీలో పవన్ మాట్లాడుతూ వ్యవసాయానికి 24 గంటల విద్యుత్‌ను సాకారం చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్ అభినందనలు తెలిపారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చూపించారని ప్రశంసించారు. విడిపోతే తెలంగాణ అంధకారం అవుతుందని అనేక మంది అభిప్రాయపడ్డారని పవన్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ భేటీలో టిఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మరో సీనియర్ నేత శేరి సుభాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. తర్వాత పవన్ సిఎం క్యాంప్ ఆఫీస్ బయట మీడియాతో మాట్లాడుతూ 'మొన్న రాజ్‌భవన్‌లో మేమిద్దరం మాట్లాడుకున్నాం, ఈ సందర్భంగా మిమ్మల్ని ఒకసారి కలవాలని కెసిఆర్‌ను కోరాను. సరైన సందర్భంలో కలుద్దామని కెసిఆర్ బదులిచ్చారు. అందుకే సోమవారం సాయంత్రం సిఎంను ప్రత్యేకంగా కలిశాను. అయితే రాష్ట్రం విడిపోయినప్పుడు తెలంగాణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారనుకున్నాను. కానీ ఇవాళ 24 గంటల విద్యుత్ ఇస్తుండటం ఆశ్చర్యమేస్తోంది. అసలు ఇదెలా సాధ్యమైంది. ఈ పాలసీని ఏ విధంగా అమలు చేశారన్న విషయాలను సిఎంను అడిగి తెలుసుకున్నాను. రైతులకు 24 గంటల విద్యుత్‌ను ఎలా ఇస్తున్నారు? ఎలా సాధ్యమైందన్న విషయాలపైనే ఎక్కువ సేపు చర్చించాం. ఇలా విద్యుత్ ఇవ్వగలగడం కెసిఆర్‌ను మనస్ఫూర్తిగా కంగ్రాట్స్ చేయడానికి ఇక్కడికొచ్చాను' అని పవన్ వెల్లడించారు. తెలంగాణలో 24 గంటల విద్యుత్ సరఫరా సాధ్యం కావడం ఒక కేస్ స్టడీ లాంటిదని, దీని అధ్యయనం చేయాల్సి ఉందని తెలిపారు. తాను నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చినా, అనేక విషయాలను సిఎం కెసిఆర్‌తో మాట్లాడానని చెప్పారు. ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా తాను హాజరు కాలేకపోయానని, ఘనంగా నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభల గురించి కూడా మాట్లాడానని చెప్పారు. అయితే తెలంగాణలో టిఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వడమా, ఆ పార్టీతో పొత్తు పెట్టుకోవడంపై మాట్లాడలేదని, ఈ విషయం ఆలోచనలో లేదని, తెలంగాణలో సాధ్యమవుతున్న విషయాలను తెలుసుకునేందుకే తాను వచ్చానని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తెలంగాణలో నాకు అభిమానులు ఉన్నారు. నా బలం నాకుంది. అదంతా డిఫరెంట్ అజెండా, హక్కుల సాధనకు కెసిఆర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని ఏపి నేతలకు చెబుతా, ఇప్పటికే ఏపిలో పర్యటించినప్పుడు ఉద్యమాన్ని నడిపిన కెసిఆర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలనే విషయాన్ని ప్రస్తావించాను. తెలంగాణలో జరుగుతున్న విషయాలను తెలుసుకోవాలని, ప్రత్యేక హోదా సాధన కోసం కెసిఆర్ తరహాలో పోరాటం చేయాలని, చెబుతున్నానని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. పార్టీ పెట్టినప్పుడు చాలా మందినే కలిశాను. పరిచయం, సమస్యలపై అవగాహన పెంచుకోవడానికి నేను అప్పుడప్పుడు పెద్దలతో భేటీ అవుతుంటాను. కెసిఆర్‌తో భేటీ వెనుక ఎలాంటి రాజకీయ ఉద్దేశం లేదు, ఇది కేవలం గుడ్ విల్ మీట్ కోసమే' అని పవన్ స్పష్టం చేశారు.
కాగా, ఉదయం ప్రభుత్వ సలహాదారు రమణాచారి నేతృత్వంలో యాదగిరిగుట్ట ఇతర దేవాలయాలకు చెందిన వేదపండితులు వచ్చి ఆశీర్వదించారు. తర్వాత మధ్యాహ్నం వరకు శాసనమండలి ఛైర్మన్ స్వామిగౌడ్‌తో పాటు డిప్యూటీ సిఎంలు, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ ఇతర ఐఏఎస్ అధికారులు, డిజిపి మహేందర్‌రెడ్డితో పాటు ఇతర ఐపిఎస్ అధికారులు, విద్యుత్, సింగరేణి, ఆర్టీసి ఉద్యోగులు, కార్పొరేషన్ల చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు సిఎంకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు. ప్రజలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున వచ్చి సిఎం కెసిఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రగతి భవన్‌లో సందడి నెలకొంది.

వార్తాఫలం

మేషం: దూరప్రయాణాలు చేస్తారు. కొత్త సామాగ్రిని కొనుగోలు చేస్తారు. వివాదాలకు దూరంగా వుండండి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

వృషభం: శారీరక, మానసిక సంతోషంతో గడుపుతారు. చేపట్టిన పనులను సకాలంలో పూర్తిచేస్తారు. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

మిథునం: అధికార ఒత్తిడికి గురవుతారు. రుణాలు తీర్చడంలో కొన్ని ఇబ్బందులకు అవకాశం. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం పొందుతారు.

కర్కాటకం: వృత్తివ్యాపారంలో సామాన్య ధనలాభాలను పొందుతారు. మనోవ్యధలకు అవకాశం. అయినా ధైర్యంగా ఉంటారు.

సింహం: వృత్తి వ్యాపారులకు సామాన్య ధనప్రాప్తి. కొన్ని శారీరక సమస్యలకు అవకాశం. అనుకోని అతిథుల నుండి కీలక సమాచారం అందుకుంటారు.

కన్య: వృత్తి వ్యాపారులకు సామాన్య ధనప్రాప్తి. కొన్ని అనారోగ్యసమస్యలకు వకాశం. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి.

తుల: సాహిత్యాది సభలలో ప్రవేశిస్తారు. దారిద్ర్య సమస్యలకు అవకాశం. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆర్థిక లావాదేవీలు, లాభసాటిగా సాగుతాయి.

వృశ్చికం: కొన్ని ప్రమాదాలకు అవకశం. మిత్ర ద్రోహం వల్ల కొన్ని నష్టాలకు అవకాశం. రుణాలు తీరుస్తారు. కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు.

ధనుస్సు: కొన్ని ఆపదలకు అవకాశం. సంతాన విషయ చర్చలకు అవకాశం. రుణాలు చేస్తారు. సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందుతాయి.

మకరం: ధనలాభాలను పొందుతారు. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతారు. వ్యాపారంలో వృద్ధి, యత్నకార్య జయం. బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు.

కుంభం: మీ శక్తిసామర్థ్యాలు గుర్తింపు పొందుతాయి. సంతానాభివృద్ధి, ధర్మరక్షణ, వ్యాపారంలో లాభాలను పొందుతారు. ప్రముఖులను కలిసి విలువైన సమాచారం తెలుసుకుంటారు.

మీనం: వృత్తివ్యాపారాల్లో సామాన్యధనలాభాలను పొందుతారు. వాహన యోగం, రుణాలు తీరుస్తారు. మృష్టాన్న భోజనం చేస్తారు. ఆరోగ్యం, వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

ప్రైవేటు స్కూళ్లలో అడ్మిషన్లు

>> ప్రక్రియను నిర్వహించాలని సూచించింది. దీనికి సంబంధించి రెండు రోజుల కిందటనే విద్యాశాఖ షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఇందులో భాగంగానే ఈ నెల 2వ తేదీన పాఠశాల వెబ్‌సైట్‌లో ప్రవేశాలకు నోటిఫికేషన్ జారీ చేయాలని పాఠశాలల యాజమాన్యాలను ఆదేశించింది. 3వ తేదీ నుంచి 8వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించాలన్నారు. ఆ తర్వాత 9, 10 తేదీలలో హెడ్మాష్టర్, ప్రిన్సిపాల్ ద్వారా దరఖాస్తుల పరిశీలన జరపాలన్నారు. 11వ తేదీన పాఠశాల పరిధిలో అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేసి 12వ తేదీన ప్రవేశాలకు అర్హులైన వారి జాబితా ప్రదర్శించాలని విద్యాశాఖ స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వం చేత గుర్తింపు పొందిన పాఠశాలలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిరంభ్యంతర పత్రం పొందిన సీబీఎస్‌ఈ, ఐసీఎస్‌ఈ, ఐబీ, కేంబ్రిడ్జి గుర్తింపు పొందిన పాఠశాల ల్లో ప్రభుత్వం నిర్ధేశించిన నిబంధనలకు లోబడి ప్రవేశాలు చేపట్టాలని విద్యాశాఖ స్పష్టం చేసింది. నర్సరీ, ప్రైమరీ, ఎల్‌కెజీ, ఫస్ట్‌క్లాస్‌లలో ప్రవేశాలను చేపట్టాలని ఆదేశించింది. ప్రీప్రైమరీ, ప్రైమరీ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి ప్రవేటు పాఠశాలల యాజమాన్యాలు ఇష్టానుసారంగా అడ్మిషన్ల ప్రక్రియను నిర్వహిస్తున్న నేపథ్యంలో అన్ని పాఠశాలల్లో ఒకేసారి ప్రవేశాలు నిర్వహించాలనే ఉద్ధేశ్యంతో ప్రభుత్వం ఈ షెడ్యూల్‌ను ప్రకటించింది. ప్రవేశాలను పూర్తిగా ఆన్‌లైన్ పద్దతిలో నిర్వహించాలని, ఆయా పాఠశాలల వెబ్‌సైట్లలో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. వెబ్‌సైట్ సౌకర్యం లేని పాఠశాలలు ఆన్‌లైన్‌లో అఫ్‌లైన్‌లో అడ్మిషన్ల ప్రక్రియను నిర్వహించవచ్చని సూచించింది. అడ్మిషన్ల విషయంలో ర్యాండమ్ సెలక్షన్ మెథడ్‌ను అనుసరించాలని ప్రభుత్వం సూచించింది. ఈ ప్రక్రి యను విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో నిర్వహించాలన్నారు. నిర్ణీత తేదీల వారీగా ముగింపు ప్రవేశాలకు అర్హత సాధించిన విద్యార్థుల జాబితాను జనవరి 12న పాఠశాలలో ప్రదర్శించాలని తెలిపింది. కాగా ప్రభుత్వ పాఠశా లల్లో సాధా రణంగా ఏటా జూన్‌లో విద్యా సంవత్సరం ప్రారంభంలో బడిబాట పేరట ప్రవేశాలు చేపట్టడం అనవాయితీగా మారింది. ప్రైవేటు పాఠశాలల్లోనూ అడ్మిషన్లకు ఒక విధానముండాలనే ఉద్ధేశ్యంతోనే ఈ షెడ్యూల్‌ను విడుదల చేసినట్లు విద్యాశాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

వారం - వర్జ్యం
2-1-2017 మంగళవారం
హేవళంబి నామ సంవత్సరం
దక్షిణాయనం, పుష్యమాసం కృష్ణపక్షం
శు.పౌర్ణమి ఉ. 07.53
ఉపరి పాడ్యమి రా.తె.4.08
ఆర్ద్రా ఉ.11.48
రా. ప.3.00-4.30
యమ. ఉ. 9.00-10.30
వ. రా. 10.18-11.42

అంతులేని రద్దీ.. జనవరి ఫస్ట్

>> నుంచి రైసినా హిల్స్ వరకు ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. మధ్యాహ్నం తర్వాత నుంచి ట్రాఫిక్ చిన్నగా కదిలింది. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా వాహనాలను దారి మళ్లించడం వల్లే ట్రాఫిక్ జామ్ అయిందని ప్రజలు మండిపడ్డారు. ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోతే పోలీస్ సిబ్బంది ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మిస్ మేనేజ్‌మెంట్ కారణంగానే జామ్ అయిందని వాపోయారు.



సోమవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి కోవింద్‌కు కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న ప్రధాని మోడీ

ఉదయ సముద్రం

>> మండలాల్లోని 107 ఫ్లో రైడ్ పీడీత గ్రామాలకు సురక్షిత తాగునీరు అందించనున్నారు. ఉదయ సముద్రం పూర్తయితే నల్గొండ ని యోజకవర్గంలోని 24,468 ఎకరాలు, నకిరేకల్ నియోజకవర్గంలో 62,476 ఎకరాలు, మునుగోడులో 10,270 ఎకరాలు, తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో 2,784 ఎకరాలు సాగులోకి రానున్నవి. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ప్రాజెక్టు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని నీటిపారుదలశాఖ మంత్రి టి.హరీష్‌రావు ఇటీవల ఉదయ సముద్రం ప్రాజెక్టును సందర్శించినప్పుడు ఇరిగేషన్ అధికారులు, ఏజన్సీ ప్రతినిధులను ఆదేశించారు. దీంతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. జనవరిలో బ్రాహ్మణ వెల్లంల రిజర్వాయర్‌లోకి నీరు పడాలన్న హరీష్‌రావు ఆదేశాల మేరకు ఈ రిజర్వాయర్ పనులు పూర్తి అవుతున్నాయి. 3,665 కిలోమీటర్ల పొడవున్న కాలువకట్ట పనుల్లో 600 మీటర్ల రివిట్‌మెంట్ పనులు మినహా మిగతా పనులన్నీ పూర్తయ్యాయి. 6.9కిలోమీటర్ల అప్రోచ్ కెనాల్ పూర్తయ్యింది. టన్నెల్ పనులు తుది దశలో ఉన్నాయి. 10.625 కిలోమీటర్ల టన్నెల్ పనుల్లో 500 మీటర్లు మిన హా టన్నెల్ పనులన్నీ పూర్తయ్యాయి. టన్నెల్ లైనింగ్ పనులు కూడా ముమ్మరంగా సాగుతున్నాయి. మోటార్లు పంపుల బిగింపు పనులు ఈ వారంలో పూర్తి చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఉదయ సముద్రం ప్రాజెక్టులో మీటర్ల లోతున్న సర్జ్‌పూల్ నిర్మాణం పూర్తవుతుంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని తాగునీటి, తాగునీటి పథకాల పురోగతిని హరీష్‌రావు ప్రతి రోజూ వాట్స్‌ఆప్‌లో సమీక్షిస్తున్నారు. అధికార యంత్రాంగానికి తగిన సూ చనలు చేస్తున్నారు. కాంగ్రెస్ హయంలో పంపులు మోటార్ల కొనుగోళ్లు తప్ప సర్జ్ పూల్ నిర్మాణం, కాలువల తవ్వకాలు, సివిల్ పనులేవీ సాగలేదు. ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు కావాల్సిన 220 కెవీ సబ్‌స్టేషన్ల నిర్మాణం పను లు పూర్తయ్యాయి. 3.3విద్యుత్ టవర్ల ఎరక్షన్ పనులు పూర్తయ్యాయి. ఉదయ సముద్రం ప్రాజెక్టు లెఫ్ట్ మెయిన్ కెనాల్ కింద 43వేల ఎకరాలు రైట్ మెయిన్ కెనాల్ కింద 57వేల ఎకరాలను సాగులోకి తీసుకురావాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది.
లెఫ్ట్ మెయిన్ కెనాల్ కింద మొదటి డిస్ట్రిబ్యూటరీ ద్వారా 40 చెరువులను నింపడానికిగాను ఫీడర్ చానళ్లను తవ్వే పనులు ఊపందుకున్నాయి. ముందుగా 50 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని 60 చెరువులను నింపాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఆయా పనులను టైమ్ లైన్లు విధించారు. టార్గెట్ ప్రకారం పనులు పూర్తవుతున్నట్లు అధికారులు చెప్తున్నారు. 50వేల ఎకరాలకు సాగునీరు అందించ డానికి మొత్తం 1500 ఎకరాల భూ సేకరణ జరగాల్సి ఉందన్నారు.
ఇందులో 450 ఎకరాల భూ సేకరణ పెండింగ్‌లో ఉంది. మ ంత్రి హరీష్‌రావు సూచనల మేరకు జిల్లా కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ పెండింగ్ భూ సేకరణ ప్రక్రియ ను పూర్తి చేసేందుకు రెగ్యులర్‌గా మానిటర్ చేస్తున్నారు. ఇక నల్గొండ, కట్టంగూర్ మధ్య అప్రోచ్ ఛానల్‌పై 3,165 కిలోమీటర్ల మేర డబుల్ లైన్ రోడ్డు బ్రిడ్జి పనులు వేగవంతం చేశారు. ఈ రోడ్ బ్రిడ్జి నిర్మాణం నెల రోజుల్లో పూర్తయ్యే అవకాశముంది.

విద్యుత్ ఇంక్రిమెంట్

>> విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ప్రతీ ఒక్కరికీ కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. విద్యుత్ శాఖ ఉద్యోగులు రాష్ట్రంలోని రైతులతో పాటు అన్ని వర్గాల నూతన సంవత్సరం ఆనందాన్ని రెట్టింపు చేశారని, అందుకోసం విద్యుత్ ఉద్యోగులకు నూతన సంవత్సర కానుకగా ఒక ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇస్తున్నట్లు విద్యుత్ అధికారుల హర్షధ్వానాల మధ్య సిఎం ప్రకటించారు.
'వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేయడంతో ఇప్పుడు తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలకు నాణ్యమైన నిరంతరాయ విద్యుత్ అందిస్తున్న రాష్ట్రంగా చరిత్రలో నిలిచిపోతుంది. దశాబ్దాల పాటు రైతులు అనుభవించిన కరెంట్ కష్టాలకు శాశ్వత విముక్తి కలిగించాలనే లక్ష్యంతో వ్యయ,ప్రయాసలకోర్చి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందించాలని నిర్ణయించాం. టిఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలో కూడా రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇవ్వలేదు. మేనిఫెస్టోలో చెప్పకపోయినా రైతులకు అత్యంత అవసరమని భావించి వ్యవసాయానికి 24 గంటల కరెంట్ ఇవ్వాలని నిర్ణయించాం. 2018 ఫిబ్రవరి లేదా మార్చి నుంచి 24 గంటల సరఫరా చేయాలని మొదట భావించాం. కానీ అంతకన్నా ముందుగానే జనవరి1 నుంచే యాసంగి పంటలు చేసుకునే విధంగా 24 గంటల సరఫరా ప్రారంభించడం సంతోషకరం' అని సిఎం కెసిఆర్ అన్నారు. 'దేశంలో కొన్ని రాష్ట్రాలు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నప్పటికీ పరిమిత గంటల్లో మాత్రమే ఇస్తున్నారు. కొన్ని రాష్ట్రాల్లో 24 గంటలు వ్యవసాయానికి ఇస్తున్నప్పటికీ చార్జీలు వసూలు చేస్తున్నారు. 24 గంటలపాటు ఉచితంగా వ్యవసాయానికి కరెంట్ ఇచ్చే రాష్ట్రం తెలంగాణ తప్ప దేశంలో మరేదీ లేదు. ఇది తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం మాత్రమే కాదు. తెలంగాణ రైతులకు అత్యంత అవశ్యకమైన విషయం, నాకు ఉదయం చాలా రాష్ట్రాల నుంచి శుభాకాంక్షలు అందుతున్నాయి. రైతుల సంక్షేమం కోసం తీసుకున్న గొప్ప నిర్ణయమని అభినందనలు తెలుపుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులంతా ఎంతో సంతోషంగా ఉన్నారు. పక్కా ప్రణాళికతో పకడ్బందీ కార్యాచరణతో ముందుకు పోవడం వల్లే ఈ విజయం సాధ్యమైంది' అని ముఖ్యమంత్రి చెప్పారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో టిఎస్ఈఆర్సీ చైర్మన్ ఇస్మాయిల్ అలీఖాన్, ఎస్‌డిసిఎల్ సిఎండి రఘుమారెడ్డి, ట్రాన్స్‌కో జెఎండి శ్రీనివాసరావు, జెన్‌కో డైరెక్టర్లు అశోక్ కుమార్, వెంకటరాజం, లలిత్‌కుమార్, టిఎస్ఎస్పిడిసిఎల్ డైరెక్టర్ కమాలుద్దీన్ అలీఖాన్, ట్రాన్స్‌కో డైరెక్టర్ జి.నర్సింగ్‌రావు, పిజిసిఐఎల్ ఈడీ వి.శేఖర్, జిఎం ఎస్.రవి తదితరులున్నారు.

సిఎం కెసిఆర్‌కు జెన్‌కో సిఎండి ధన్యవాదాలు

విద్యుత్ శాఖ ఉద్యోగులందరికీ ఒక ప్రత్యేక ఇంక్రిమెంటు ప్రకటించినందుకు టిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు జెన్‌కో-ట్రాన్స్‌కో సిఎండి ప్రభాకర్‌రావు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయం విద్యుత్ శాఖ ఉద్యోగుల్లో మరింత ఆత్మస్థయిర్యాన్ని నిలుపుతుందని వారంతా రెట్టింపు ఉత్సాహంతో విధులు నిర్వహిస్తారని ప్రభాకర్‌రావు చెప్పారు. ముఖ్యమంత్రి దార్శనికత, మార్గదర్శకంలో విద్యుత్ సంస్థలు తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ పరిస్థితిని మెరుగుపరచగలిగామని ఆయన అన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
Draw No:134 DrawDate on:01/01/18

SINGAM SERIES	KUIL SERIES
1st Prize Rs.50.000/- 824963	1st Prize Rs.50.000/- 458730
2nd Prize Rs.7.000/- 16480	2nd Prize Rs.7.000/- 43692
3rd Prize Rs.3.500/-	3rd Prize Rs.3.500/-
09783 19241 21619 26564 29463	04117 05946 09744 19956 21847
36331 58799 70541 93545 94098	29447 54573 69016 74468 99974
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0241 0723 0933 2088 4259 6691 7565	0837 2123 2419 2864 4554 5708 7361
8217 8279 9971	8379 8403 9526
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0076 0237 1080 1154 1399 2626 5946	0126 2189 2647 4154 4172 5623 7033
7880 8190 8212	7044 7181 9976
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0038 1231 3316 4789 6584 7530 8845	0077 2087 3909 5185 7098 8140 9409
0164 1240 3391 4897 6651 7624 8901	0197 2137 3922 5213 7131 8172 9552
0319 1242 3413 4935 6700 7803 9175	0219 2159 4025 5359 7170 8176 9639
0360 1751 3449 4966 6787 7814 9297	0238 2233 4026 5385 7203 8236 9731
0390 1771 3606 5053 6844 7836 9329	0339 2460 4033 5507 7289 8390 9732
0555 2276 3794 5132 6893 7963 9427	0787 2555 4149 5589 7304 8433 9753
0675 2339 3829 5310 6932 7993 9667	0871 2830 4280 5837 7495 8512 9767
0694 2608 4093 5401 6935 8013 9712	1035 3202 4281 5876 7518 8541 9813
0863 2613 4109 5489 6936 8219 9835	1177 3517 4354 6205 7659 8547 9836
0939 2718 4140 5813 7118 8280 9950	1445 3628 4403 6420 7778 8552 9983
0998 2907 4213 5818 7158 8303	1457 3671 4544 6433 7795 8669
1085 2956 4626 5996 7273 8400	1527 3696 4567 6497 7807 8832
1094 3098 4756 6165 7314 8588	1943 3749 4751 6674 7839 8864
1158 3241 4767 6206 7409 8593	2036 3797 4950 6940 7970 8931
1182 3257 4773 6500 7443 8664	2051 3865 5139 6942 8096 9362

ROSA DEER ROYAL MONDAY
Draw No:134 DrawDate on:01/01/18

ROSA SERIES	DEER SERIES
1st Prize Rs.50.000/- 356604	1st Prize Rs.50.000/- 773356
2nd Prize Rs.7.000/- 66494	2nd Prize Rs.7.000/- 06019
3rd Prize Rs.3.500/-	3rd Prize Rs.3.500/-
03920 09511 16738 31772 32786	00092 02520 25467 45705 46433
34283 65916 75153 79305 82918	53897 61875 63610 85134 98595
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0331 0697 3547 4211 4255 5263 6375	0704 1136 1613 2152 4929 5051 6469
6720 7465 9353	7370 7677 9205
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
2288 4434 4441 4566 4923 5674 6012	0112 0303 0605 1960 3129 4039 4579
7782 9396 9929	4643 9568 9788
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0073 1250 2645 4549 6424 7262 8627	0108 1427 3126 5018 6484 7673 9111
0172 1349 2835 4762 6441 7324 8704	0124 1997 3137 5175 6636 7806 9113
0174 1359 2940 4919 6458 7477 8956	0210 2003 3294 5293 6758 7812 9156
0247 1366 2957 5028 6653 7524 9021	0248 2190 3309 5330 6805 7915 9293
0290 1425 3450 5066 6678 7628 9039	0267 2196 3381 5332 6870 8101 9629
0327 1429 3512 5176 6813 7698 9402	0414 2246 3432 5373 7034 8107 9630
0536 1467 3624 5284 6840 7757 9415	0425 2315 3477 5442 7143 8143 9826
0549 1474 3659 5396 6866 7886 9534	0522 2522 3798 5487 7180 8155 9870
0608 1500 3863 5467 6869 7914 9677	0540 2660 3904 5588 7238 8459 9885
0622 1628 3932 5519 6995 7987 9849	0724 2732 4435 5803 7312 8611 9966
0851 1693 3961 5553 7086 8023	0755 2878 4682 5891 7346 8689
0920 1902 4022 5858 7163 8197	0861 2884 4836 5947 7462 8741
0947 1934 4365 6305 7174 8451	0894 2973 4865 5998 7498 9055
0997 1972 4439 6319 7185 8484	1131 2985 4870 6213 7507 9064
1107 2204 4487 6360 7253 8610	1280 3116 4993 6373 7599 9094

THANGAM NALLANERAM LUCK MONDAY
Draw No:134 DrawDate on:01/01/18

THANGAM SERIES	NALLANERAM SERIES
1st Prize Rs.50.000/- 323717	1st prize Rs.10.000/- N 062408
2nd Prize Rs.7.000/- 10040	2nd Prize Rs.7.000/- 85218
3rd Prize Rs.3.500/-	3rd Prize Rs.3.500/-
02794 04478 05063 16615 23987	00168 12841 37471 50585 51620
30639 36253 57925 68884 90475	52181 67876 68175 75259 79272
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0459 1970 2633 2821 3693 3752 4548	3045 3408 3927 6472 6734 6781 7789
4949 6379 8633	8556 9032 9347
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0403 1270 3213 3291 3409 3856 4565	1954 3047 3187 3704 5400 5754 5804
4902 6736 7500	6295 6598 7720
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0065 1368 2683 4135 6017 7572 8825	0032 1874 3092 4663 6093 7647 8467
0167 1509 2715 4262 6055 7645 8866	0273 1905 3246 4748 6238 7650 8548
0276 1555 2810 4278 6108 7843 9192	0393 1910 3516 4757 6278 7656 8642
0324 1697 2862 4305 6214 7893 9197	0406 1925 3607 4875 6353 7691 8909
0405 1734 3021 4450 6260 7911 9226	0648 1984 3649 4911 6377 7697 8934
0454 1980 3317 4693 6382 7984 9276	0703 2032 3689 4955 6454 7747 8968
0526 1999 3368 4910 6416 8069 9410	0729 2061 3839 4976 6920 7861 9137
0807 2113 3394 4928 6462 8085 9702	0740 2421 3913 5255 6921 7901 9458
0890 2172 3417 5047 6591 8094 9928	0896 2500 4061 5323 6989 7941 9461
0924 2287 3427 5278 6956 8124 9939	1021 2606 4348 5327 7271 7982 9616
0964 2314 3496 5302 7060 8315	1324 2721 4457 5349 7327 8161
1022 2484 3707 5439 7235 8340	1635 2782 4504 5514 7393 8194
1113 2556 3807 5656 7356 8573	1725 2834 4552 5555 7402 8300
1168 2631 4049 5749 7388 8716	1780 2843 4646 5957 7467 8383
1266 2665 4058 5767 7521 8788	1866 2929 4649 6038 7509 8409

KUMARAN VISHNU SUN MONDAY
Draw No:134 DrawDate on:01/01/18

KUMARAN SERIES	VISHNU SERIES
1st prize Rs.10.000/- K 607246	1st prize Rs.10.000/- V 976656
2nd Prize Rs.7.000/- 01822	2nd Prize Rs.7.000/- 92700
3rd Prize Rs.3.500/-	3rd Prize Rs.3.500/-
04376 14246 35428 37364 43040	03835 15061 25135 29542 34126
49190 61497 81669 93508 98179	40795 56358 60301 65259 78067
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
0131 1450 4068 4608 5472 6649 8097	0588 2572 3227 5260 5265 5768 8238
8120 9311 9747	8706 9604 9787
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
0925 3573 3915 5973 6399 6432 8024	0296 1255 2471 4847 5208 6101 6731
8036 8917 9041	7447 8304 9763
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0018 1813 3069 4268 6130 7717 9147	0232 1343 3406 4424 5968 7631 9233
0187 1914 3130 4372 6403 7998 9212	0420 1363 3543 4780 6009 7707 9322
0236 1993 3297 4374 6495 8152 9245	0496 1575 3565 4864 6021 8056 9327
0271 2022 3306 4563 6506 8192 9248	0607 1684 3581 4905 6074 8090 9464
0480 2023 3353 4742 6542 8199 9256	0610 1707 3715 4916 6141 8158 9484
0503 2052 3430 4840 6573 8256 9326	0664 1799 3795 4927 6759 8164 9530
0520 2064 3480 4979 6606 8257 9453	0735 2031 3799 5008 6812 8169 9812
0633 2132 3501 5015 6632 8594 9609	1025 2317 3805 5217 6872 8189 9816
0771 2198 3680 5039 6784 8635 9665	1060 2389 3837 5301 7041 8476 9994
0776 2349 3684 5075 6951 8674 9825	1077 2404 4137 5374 7129 8666 9998
1079 2384 3691 5225 7025 8679	1155 2610 4193 5403 7293 8680
1083 2401 3694 5516 7182 8719	1230 2688 4235 5465 7311 8727
1176 2527 4027 5721 7354 8852	1234 2977 4371 5473 7396 8855
1475 2763 4097 5801 7392 8893	1243 2984 4386 5583 7492 9146
1643 2827 4188 6123 7463 9011	1314 3404 4417 5955 7544 9206



సోమవారం రాజ్‌భవన్‌లో కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న హైదరాబాద్ పోలీసు అధికారులు



ప్రగతిభవన్‌లో సిఎం కెసిఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్

న్యూ ఇయర్ 'మత్తు' దించేసిన పోలీసులు

- మద్యంలో మునిగితేలిన యువత - డ్రంకన్‌డ్రైవ్‌లో భారీగా కేసుల నమోదు
- ట్రాఫిక్ పోలీసుల మాటలను పెడచెవిన పెట్టిన యువత
- యాక్సిడెంట్ ఫ్రీ సక్సెస్ - పట్టుబడిన పలువురు ప్రముఖులు

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: నగరంలో మందుబాబులు నూతన సంవత్సరం వేడుకల్లో మత్తులో మునిగితేలారు. పబ్బుల్లో, ఫైవ్‌స్టార్ హోటళ్లలో, ఈవెంట్ పార్టీల్లో పీకలదాకా తాగిన ముందుబాబులు, తాగి రోడ్లపై చిందేసారు. కానీ అంతకుముందే పోలీసులు హెచ్చరించిన విషయం తెలిసిందే. కాగా తాగాక అవన్నీ గుర్తుకు రావుకదా, ముందుగానే ట్రాఫిక్ పోలీసులు తాగి వాహనాలు నడపకూడదని హెచ్చరించినప్పటికీ, అది చెవికెక్కించుకోకుండా, పూటుగా తాగి రోడెక్కడంతో ట్రాఫిక్ పోలీసులు తాగిన మత్తుదించారు. పోలీసులు చెప్పినట్లే 100 స్పెషల్ టీమ్‌లు రంగంలోకి దిగాయి. కానీ ఇది గమనించని యువత ఇదంతా రోటీన్‌కదా అనుకుని రోడ్డెక్కారు, ఇక రోడ్డెక్కడమే అలస్యం, పోలీసులు వారిపని వారు కానిచ్చారు. న్యూఇయర్ వచ్చిన ఒక్క గంటలోనే దాదాపు 1500కి పైగా డ్రంకన్‌డ్రైవ్ కేసులు నమోదు చేసిన పోలీసులు వారి వాహనాలను లాక్కున్నారు. గత సంవత్సరం పట్టుబడిన వాహనాలతో పోలిస్తే, ఈ సంవత్సరం పట్టుబడిన వాహనాలు చాలాఎక్కువ. ఇక పట్టుబడిన వాహనాలలో 270 పైగా కార్లు ఉన్నట్లు సమాచారం. మొత్తం 30 వేల మందిని తనిఖీచేయగా సుమారుగా 2500 మందిపై కేసులు నమోదైనట్లు తెలిపారు. ఇక జంజారా హిల్స్, జూబ్లీ హిల్స్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఎక్కువగా కార్లు పట్టుబడ్డాయి.

మత్తు దించిన ట్రాఫిక్ పోలీసులు

న్యూఇయర్‌ను ప్రశాంతంగా జరుపుకోండంటూ పోలీసుల చెప్పిన మాటలను బుద్ధిగా పాటిస్తున్నారని సంతోషించిన పోలీసులు. 12 గంటలు దాటిన తరువాత యువత ఒక్కసారిగా రోడ్డెక్కటంతో, యువత పనిపట్టడంకోసం తాగి రోడ్డెక్కిన వారిని మత్తుదిగేలా పోలీసులు వారి వాహనాలను పట్టుకుని కేసులు నమోదు చేసారు. ఇక కొందరు మందుబాబులు తాగి రోడ్డెందుకు ఎక్కామురా బాడూ అంటూ తల పట్టుకున్నారు. ఇక వారికి పట్టుబడిన వాటిలో అత్యంత ఖరీదైన వాహనాలు కూడా ఉన్నాయి.

పార్కింగ్‌కోసం తల పట్టుకున్నారు

డ్రంకన్‌డ్రైవ్‌లో పట్టుబడిన వాహనాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు, తాగి వాహనాలను నడిపిన వారి నుండి వాహనాలను స్వాధీనం చేసుకున్న కార్లను ఎక్కడపెట్టాలనే దానిపైమాత్రం తలపట్టుకున్నారు. పెద్ద మొత్తంలో పట్టుబడిన వాహనాలను పార్కింగ్ చేయడానికి వీలులేకపోవడంతో వాటిని సంబంధిత పోలీస్‌స్టేషన్లకు తరలించారు. పట్టుబడిన వాటిలో ఖరీదైన వాహనాలుండటం, వాటి రక్షణలో పోలీసులు సతమతమయ్యారు.



బారీగా కేసుల నమోదు

గత కొద్ది రోజులుగా న్యూఇయర్ వేడుకల సందర్భంగా తాగి కారు నడపొద్దని, నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరికలు జారీచేశారు. కాగా పోలీసుల మాటలను పెడచెవిన పెట్టిన యువతకు బుద్ధిచెప్పేందుకు పోలీసులు, చెబితే వినారా? అంటూ, రాచకొండ, సైబరాబాద్, హైదరాబాద్, మూడు కమిషనరేట్ల పరిధిలో సుమారు 2500 మందిపై కేసులు నమోదు చేసి 1600 వాహనాలను సీజ్ చేసారు. కాగా వీటిలో హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 1683 కేసులు, సైబరాబాద్ పరిధిలో 582, రాచకొండ కమిషనరేట్ పరిధిలో 234 కేసులు నమోదయ్యాయి.

డ్రంకన్ డ్రైవ్‌లో నమోదైన పాయింట్లను బట్టి కేసులు

దేశంలో ఎక్కడా లేనివిధంగా పాయింట్ల నిబంధనను ప్రవేశపెట్టిన పోలీసులు, ట్రాఫిక్ నిబంధనలను పాటించిన వారిని దారికి తెచ్చేందుకు మోటారు వాహనాల చట్టం యు/ఎస్ 185 ప్రకారం నిబంధనలను ఉల్లంఘించిన వారిని శిక్షించేందుకు దీనిని ప్రారంభించిన సంగతి తెలిసిందే. కాగా ఈ 12 పాయింట్ల నిబంధనతో కొంతవరకూ నిబంధనలను ఉల్లంఘించేవారి సంఖ్య తగ్గింది. పాయింట్ల విదానంలో వచ్చిన పాయింట్లనుబట్టే న్యాయస్తానాలు శిక్షలు ఖరారుచేసే అవకాశం ఉంది.

గత సంవత్సరంతో పోలిస్తే స్వల్పంగా పెరుగుదల

ఇక గత సంవత్సరంతో పోలిస్తే, తాగి వాహనాలను నడిపి పట్టబడిన వారి సంఖ్య 7.5 శాతం పెరుగుదల నమోదైంది. మొత్తం తనిఖీచేసిన వాహనాలు 30 వేలు కాగా 2500 కేసులు నమోదు కాగా.. 1600లకు పైగా వాహనాలు సీజ్ చేసారు. మూడు కమిషనరేట్ల పరిధిలో మొత్తం 11 నెలల కాలంలో నమోదైన కేసుల వివరాలు, హైదరాబాద్ పరిధిలో 17,265 కేసులు నమోదు కాగా నిన్న రాత్రి ఒక్కరోజే 1683 కేసులు నమోదు, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో 13,500 కేసులు నమోదు కాగా నిన్న ఒక్కరోజే 582 కేసులు నమోదు, రాచకొండ కమిషనరేట్ పరిధిలో 8105 కేసులు నమోదుకాగా నిన్న రాత్రి 234 కేసులు నమోదైనట్లు తెలిపారు. పాయింట్ల విధానం మొదలైనప్పటి నుండి కొంతవరకూ వాహనదారులు, ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తున్నారు. కాగా కొందరుమాత్రం అవేవీ పట్టించుకోకుండా యథారాజా తథ ప్రజా అన్నట్లు వ్యవహరిస్తున్నారు.

యాక్సిడెంట్ ఫ్రీ సక్సెస్

2018 సంవత్సరం నూతన సంవత్సర వేడుకలను యాక్సిడెంట్ ఫ్రీగా ప్రకటించి దానిని సక్సెస్ చేసేందుకు నగరంలో 100 బృందాలను ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. కాగా ఈ వేడుకులను ఎటువంటి యాక్సిడెంట్ జరగకుండా మందుబాబులను అదుపులో పెట్టడంలో పోలీసుశాఖ విజయవంతమైంది. అంతేకాకుండా మందుబాబులు కూడా పోలీసుల హెచ్చరికలకు బయపడి ఎక్కువగా వాహనాలను బయటకు తీయలేదు. కొన్ని ప్రాంతాల్లోనే కేసులు అధికంగా నమోదయ్యాయని వారు తెలిపారు.

సెల్‌కాన్ ఎండి, డైరెక్టర్లపై కేసు నమోదు

మాదాపూర్, జనవరి 1, ప్రభాతవార్త: ప్రముఖ ఫోన్ల తయారీ సంస్థ సెల్‌కాన్ మేనేజింగ్ డైరెక్టర్‌పై మాదాపూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. తమకు చెప్పకుండా తమ వాటాలను అమ్మటం ద్వారా 15కోట్ల రూపాయల మోసానికి పాల్పడ్డాడని పేర్కొంటూ సెల్‌కాన్ డైరెక్టర్ స్వప్నకుమార్ మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో సెల్‌కాన్ ఎండి గురుస్వామి నాయుడుతోపాటు మరో ముగ్గురిపై కేసు నమోదైంది. మాదాపూర్ ఇన్‌స్పెక్టర్ కలింగరావు తెలిపిన ప్రకారం ఈఘటనకు సంబంధించిన వివరాలు ఇలావున్నాయి. మాదాపూర్‌లోని కావూరిహిల్స్ లో సెల్‌కాన్ కంపెనీ ప్రధాన కార్యాలయం ఉంది. కంపెనీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా గురుస్వామినాయుడుతోపాటు డైరెక్టర్లుగా కృష్ణపవన్, రాధాకృష్ణ, మురళికృష్ణతోపాటు స్వప్నకుమార్ డైరెక్టర్లుగా ఉన్నారు. కాగా స్వప్నకుమార్ తనకు తెలియకుండా ఎండి గురుస్వామితోపాటు మిగతా ముగ్గురు డైరెక్టర్లు కంపెనీ వాటాలను విక్రయించడంతో 15కోట్ల రూపాయల నష్టం వాటిల్లిందని మాదాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదే కాకుండా కంపెనీలో పలు మోసాలు జరుగుతున్నాయని, దీనిపై కూడా సమగ్ర విచారణ జరపాలని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈమేరకు మాదాపూర్ పోలీసులు సెల్‌కాన్ ఎండి గురుస్వామినాయుడుతోపాటు ముగ్గురు డైరెక్టర్లపై ఐపిసి 406, 420, 468, 471, 506, 120బి సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడిన యాంకర్ ప్రదీప్



హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: ట్రాఫిక్ పోలీసులు డ్రంకన్ డ్రైవ్ చేయకూడదని ఎంతగా ప్రచారం చేసినా.. కొందరు ప్రముఖులు వినలేదు, కొత్త సంవత్సరం తెల్లవారుజామునే మందుబాబులకు ట్రాఫిక్ పోలీసులు చుక్కలు చూపించారు. హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో పెద్దఎత్తున డ్రంకన్‌డ్రైవ్ చేపట్టి పలువురిపై కేసులు నమోదు చేశారు. నగరంలోని జూబ్లీహిల్స్ రోడ్ నంబరు 45లో తెల్లవారు జామున 3 గంటల సమయంలో పోలీసులు, డ్రంకన్‌డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో యాంకర్ ప్రదీప్‌ను బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షించగా కారుతోసహా పట్టుబడ్డాడు. ఆయన మోతాదుకు మించి మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు గుర్తించారు. సాధారణంగా బ్రీత్‌ఎనలైజింగ్ టెస్ట్‌లో 35 పాయింట్లు దాటితేనే వాహనదారుడి వాహనాన్ని సీజ్‌చేస్తారు. కానీ ప్రదీప్ బ్రీత్ ఎనలైజర్‌లో టెస్ట్ చేయగా 170 పాయింట్లు నమోదైనట్లు సమాచారం. అతని నుండి కారును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. కారును (టిఎస్ 07 ఇయు 6666) జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. మోతాదుకు మించి మద్యం సేవించి వాహనం నడిపిన ప్రదీప్‌కు శిక్షపడే అవకాశం ఎక్కువగా ఉంది. ప్రదీప్‌పై మరో కేసు నమోదు చేసే అవకాశం ఉందని జూబ్లీ హిల్స్ పోలీసులు తెలిపారు. అతని కారుకు బ్లాక్‌ఫిల్మ్ ఉండటంతో దానిపై మరో కేసు పెట్టనున్నట్లు సమాచారం. రేపు కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని ఆదేశించారు. కౌన్సెలింగ్ తరువాత ప్రదీప్‌ను కోర్టులో హాజరుపరచనున్నారు. కౌన్సెలింగ్‌కు హాజరైతేనే కోర్టుకు హాజరు పరచనున్నట్లు సమాచారం.

తాగి తూలిన జనం
బెవరేజెస్ కార్పొరేషన్‌కు 425 కోట్ల ఆదాయం

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: నూతన సంవత్సరంలో ప్రజలంతా తాగి తూలారు. పీకలాదాకా తాగి పోలీసులకు చిక్కారు. తాగి మద్యం తాగిన వారంతా పోలీసులకు చిక్కి మొదటి సంవత్సరం ఆరంభంలోనే భారీగా నజ రానాను చెల్లించారు. నూతన సం వత్సరం సందర్భంగా తెలంగాణ బ్రేవరేజేస్ కార్పొరేషన్ 420 కోట్లు రాబడి వచ్చింది. డిసెంబర్ 29 నుంచిం 31 వరకు కార్పొరేషన్ నుంచి మద్యం దుకాణదారులు కొనుగోలు చే సినట్లు అధికారులు తెలిపారు. ఇందులో ఈ నెల 29వ తేదీన 167 కోట్లు, 30వ తేదీన 185 కోట్లు, 31వ తేదీన 66 కోట్ల రూపాయల మద్యాన్ని కొనుగోలు చేశారు. ఇటీవల ప్రభుత్వం మద్యం ధరలను విపరీతంగా పెంచడంతో కార్పొరేషన్‌కు భారీ ఆదాయం సమకూరి ంది. నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో బార్లతో పాటు వైన్‌షాపులకు గంట అదనంగా సమయాన్ని కేటాయించారు. సాధారణంగా రాత్రి 11 గంటల వరకు వైన్‌షాపులకు అనుమతి ఉండగా, బార్లకు 12 గంటల వరకు అ నుమతి ఉంటుంది. కానీ నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో మరో గంట పాటు అదనంగా కేటాయించారు. దీంతో భారీగా అమ్మకాలు సాగాయి. ఒక్క డిసెంబర్ నెలలోనే బ్రెవరైజేష్ కార్పొరేషన్ నుంచి 1649 కోట్ల రూ పాయల మధ్య అమ్మకాలు సాగడం విశేషం.

మహిళల హాస్టల్‌పై అకతాయిల రాళ్లదాడి

- మద్యం సేవించి అల్లర్లకు పాల్పడిన మూకలు
- ప్రశ్నించినందుకు నిర్వాహకుడిపై దాడి
- భయాందోళనలో హాస్టల్ యువతులు
- పోలీసుల అదుపులో నలుగురు - ఇద్దరు పరారు

ఎల్‌బినగర్, జనవరి 1 ప్రభాతవార్త: నూతన సంవత్సరం వేడుకలలో అపశృతి చోటుచేసుకుంది. కొత్త సంవత్సరంలో ఆనందంగా గడపల్సింది పోగా పీకలదాకా మద్యం సేవించి ఉమెన్స్ హాస్టల్‌పై అల్లరి మూకలు రాళ్ల వర్షం కురిపించారు. దీంతో హాస్టల్‌లోని అద్దాలు ధ్వంసం కాగా అందులోని యువతులు భయాందోళనలకు గురయ్యారు. ఈ సంఘటన సరూర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. డిసెంబర్ 31వ తేది అర్ధరాత్రి 12.30 సమయంలో చైతన్యపురి కమలానగర్‌లోని మైత్రి లేడిస్ హాస్టల్ ముందు కొంతమంది ఆకతాయి యువకులు పీకల దాకా మద్యం సేవించి ఆదారి గుండా వెళ్లేవారి వాహనాలను నిలుపుతూ భయాందోళనలకు గురిచేయడంతో పాటు హాస్టల్‌లోకి చొచ్చుకుపోయే ప్రయత్నం చేశారు. అనంతరం రాళ్లతో హాస్టల్ భవనంపై దాడిచేయడంతో అద్దాలు పగిలిపోయాయి. ఈ విషయంపై హాస్టల్ నిర్వహకుడు రాంపల్లి భాస్కర్ వారిని ప్రశ్నించే ప్రయత్నం చేయగా అతనిపై కూడా దాడికి పాల్పడ్డాడంతో పాటు అక్కడే ఉన్న ద్విచక్రవాహనాన్ని కిందపడవేసి ధ్వంసం చేశారు. దీంతో ప్రశాంతంగా ఉన్న ఆ కాలనీవాసులు తీవ్రభయందోళనలకు గురయ్యారు. స్థానికంగా ఉన్న హాస్టల్‌పై దాడి జరగడంతో అందులోని యువతులు ఏమి చేయాలో తెలియక భయంతో వణికిపోతు అకతాయిలు ఏమి చేస్తారో అనే భయంతో ఆందోళనకు గురయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు సంఘటన ప్రాంతానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. సుమారు 20 మందికి పైగా యువకులు ఈ దాడిలోపాల్గొన్నట్లు హాస్టల్‌నిర్వహకుడు భాస్కర్ తెలిపారు. అయితే తరచు కొంతమంది ఆకతాయిలు హాస్టల్ యువతులను టార్గెట్‌చేస్తూ మద్యం సేవించి రోడ్డువెంట వెళ్తున్న వారిని తరచు వేధింపులకు గురిచేస్తున్నరనే ఆరోపణాలు కూడా వినిపిస్తున్నాయి. రాష్ట్రంలోని ఇతర జిల్లాల నుంచి చదువు కోవడం కోసం, ఉద్యోగాలు చేయడం కోసం ప్రైవేటు హాస్టల్‌లో ఉంటున్న యువతులు ఎటిఎంలో నుంచి నగదు డ్రా చేసుకుని వస్తుంటే వారిని ముట్టడించి డబ్బులు లాక్కున్నరనే ఆరోపణాలు వస్తున్నాయి.



హాస్టల్ ముందు చొరబడుతూ గొడవచేస్తున్న యువకులు

- నలుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

లేడిస్ హాస్టల్‌పై రాళ్లదాడికి పాల్పడ్డ నలుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రంగారెడ్డి జిల్లా మాడుగుల మండలం బ్రహ్మణపల్లికి చెందిన బాయిస్‌హాస్టల్ నిర్వహకుడు తుమ్మ జోసఫ్‌రెడ్డి(30), గుంటురుజిల్లా పట్లవేడుకు చెందిన ప్రైవేటు ఉద్యోగి బ్రహ్మరెడ్డి(26), నిర్మల్‌జిల్లా చండి తండకుచెందిన బి.గోవింద్(23), రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం పరకాల గ్రామానికి చెందిన విద్యార్థి మురవత్‌భాస్కర్(20)లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మణిదిప్, బాబా అనే ఇద్దరు పరారిలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐ గోరాం ఆధ్వర్యంలో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

24గంటల విద్యుత్ సరఫరా లక్ష్యంకోసం విద్యుత్ కేంద్రాలకు
తగినంత బొగ్గుసరఫరాకు సిద్ధం కావాలి: సింగరేణి సిఎండి శ్రీధర్

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయరంగానికి, పరిశ్రమలకు 24గంటల విద్యుత్ సరఫరా చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గును నిరంతరాయంగా అందించడానికి సింగరేణి సంస్థ సంసిద్ధంగా ఉందని, దీనికి కార్మికులు ఉద్యోగులు మరింత కృషి చేయాలని సింగరేణి సిఎండి ఎన్.శ్రీధర్ పిలుపునిచ్చారు. సోమవారం డిసెంబర్‌తో ముగిసిన ఆర్థిక సంవత్సరం 9నెలల కాల వ్యవధిలో సింగరేణి సంస్థ సాధించిన ప్రగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా గత ఏడాదికన్నా బొగ్గు రవానా, ఓవర్ బర్డెన్ తొలగింపులో సంస్థ ప్రగతి సాధించడంపై హర్షం ప్రకటిస్తూ బొగ్గు ఉత్పత్తిలో మరింత పుంజుకోవాలని పిలుపునిచ్చారు. గత 2016 డిసెంబరు నాటికి సింగరేణి సంస్థ 457 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయగా, ఈ ఏడాది డిసెంబరు నాటికి 9శాతం వృద్ధితో 467లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసింది. అలాగే గత 2016 డిసెంబరు నాటికి 221.7మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించగా, ఈ ఏడాది డిసెంబరు నెలాఖరుకు 28శాతం వృద్ధితో 282.9 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబిని తొలగించినట్లు తెలిపారు. డిసెంబరు నెలతో ముగిసే 9నెలల కాలానికి బొగ్గు రవాణా, ఓబి తొలగింపు లక్ష్యాలను సాధించి కంపెనీ వార్షిక లక్ష్యాల సాధన దిగా ముందుకు సాగుతోందని తెలిపారు. మొదటి 9నెలల కాలానికి బొగ్గు రవాణా లక్ష్యం 461లక్షల టన్నులు కాగా, కంపెనీ 101శాతంతో 467లక్షల టన్నుల బొగ్గు రవాణా జరిపిందని తెలిపారు. ఓవర్ బర్డెన్ తొలగింపు లక్ష్యం 257.60 మిలియన్ క్యూబిక్ మీటర్లు కాగా కంపెనీ 110శాతం వృద్ధితో 282.98 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబి తొలగించింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు అంటే గత 9నెలల కాలంలో 419 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని కంపెనీ సాధించింది. ఉత్పత్తి రవాణాలు వేగం పుంజుకుంటున్న నేపథ్యంలో డిసెంబరు 27వ తేదీ సరికొత్త రికార్డుగా కంపెనీ 2లక్షల 12వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి, 2లక్షల 16వేల టన్నుల రవాణి చేసిందని తెలిపారు. ఇదే తరహాలో మిగిలిన మరో 90రోజుల కాలంలో రోజుకు 2.10లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.15లక్షల టన్నుల బొగ్గు రవాణా జరపాలని ,నిర్ధేశించుకున్న బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాలు సాధించాలని ఈ సందర్భంగా సిఎండి అధికారులను ఆదేశించారు.

పేదల చికిత్సలకు తీవ్ర ఇబ్బంది

ఆరోగ్యశ్రీ బకాయిలను ఆస్పత్రులకు వెంటనే చెల్లించండి: సిఎం కెసిఆర్‌కి కిషన్‌రెడ్డి లేఖ

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: 22 లోపు ఆరోగ్యశ్రీ సేవలందిస్తున్న ప్రైవేటు ఆస్పత్రులకు రాష్ట్ర ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోతే ఆరోగ్యశ్రీ అందిస్తున్న వైద్య సేవలను పూర్తిగా నిలిపివేయాలని ప్రైవేటు వైద్యశాలలు నిర్ణయించాయని, ఈదశల ప్రభుత్వం అన్ని ఆస్పత్రులకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాల్సిందిగా..రాష్ట్ర సిఎం కేసిఆర్ వెంటనే చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాలని బిజెపి శాసనసభాపక్ష నాయకుడు జి.కిషన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సోమవారం ఆయన సిఎంకు లేఖ రాశారు. అందులో ప్రధానంగా ప్రభుత్వ ఉద్యోగస్తులకు అందిస్తున్న 'ఎంప్లాయిస్ హైల్త్‌స్కీమ్' బకాయిలను కూడా వెంటనే విడుదల చేసి ఉద్యోగస్తులకు ఏ కరమైన ఆటంకాలు, ఇబ్బందులు లేకుండా వైద్యం అందేవిధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. తెలంగాణ రాష్ట్రంలో పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ సాయంతో వైద్యం అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఆరోగ్యశ్రీ పథకం అమలులో రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న నిర్లక్ష్యవైఖరి వల్ల ఈపథకం లక్ష్యాలు పూర్తిగా నీరుగారుతున్నాయని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆరోగ్యశ్రీ అమలులో చిత్తశుద్ధి లేనికారణంగా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు అంటే ఉమ్మడి ఏపి నుండి అమలవుతున్న ఆరోగ్యశ్రీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం నీరుగార్చడంలో ఔచిత్యమేమిటో అర్థం కావడం లేదన్నారు. ప్రచార్భాటం కోసం రోజుకు కొత్త పథకాన్ని ప్రకటిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, పేద ప్రజల ఆరోగ్యాఇనకి ఉద్దేశించిన అత్యుత్తమైన ఆరోగ్యశ్రీని నీరుగార్చడమంటే పేదల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించడమేనన్నారు. ఈపథకం కింద వైద్య సేవలు అందిస్తున్న ప్రైవేటు ఆస్పత్రులకు గతమారి 2017 నుంచి ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదన్నారు. ఫలితంగా ఆరోగ్యశ్రీ పథకం



కింద ఈవైద్యశాలలకు రూ.600 కోట్లకు పైగా బకాయిలు పేరుకపోయాయన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆరోగ్య సేవల కోసం నిర్దేశించిన 'ఇపిఎస్' పథకం కింద రూ.250 కోట్లుకు పైగా బకాయిలు ప్రభుత్వం చెల్లించాల్సి ఉందన్నారు. సకాలంలో వీటిని చెల్లించని కారణంగా అనేక ప్రైవేటు వైద్యశాలలు ఆరోగ్యశ్రీ కింద వైద్యసేవలను నిరాకరిస్తున్నాయని కిషన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా పేద, మధ్య తరగతి ప్రజలు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగస్తులు తీవ్ర ఇబ ్బందులకు గురవుతున్నారన్నారు. ఆస్పత్రులకు ఆరోగ్యశ్రీ బకాయిలు చెలి ్లంచిన కారణంగా మూత్రపిండాలు చెడిపోయిన రోగులకు చేయాల్సిన డయాలసిస్ వంటి వైద్య సేవలను కూడా ప్రైవేటు ఆస్పత్రులు నిరాకరిస్తున్నాయన్నారు. ఆరోగ్యశ్రీ పథకం అమలవుతుందన్న విశ్వాసంతో గ్రామీణ ప్రాంతాల నుండి ఆస్పత్రులకు వెళ్తున్న పేదప్రజలకు ఆరోగ్యశ్రీని నిరాకరిస్తూ, పూర్తి బిల్లు చెల్లించాలని ఆస్పత్రులకు డిమాండ్ చేస్తున్నాయన్నారు. ఫలితంగా సకాలంలో వైద్య అందకపోవడంతో ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని, విధిలేని పరిస్థితుల్లో పేదప్రజలు అప్పులు చేసి, ఆస్తులు తెగనమ్ముకుని వైద్యం చేయించుకుంటున్నారని సిఎంకు రాసిన లేఖలో కిషన్‌రెడ్డి వివరించారు.

తెలంగాణ ప్రజలను మోసం చేసిన ఘనత కెసిఆర్‌దే: ఉత్తమ్

హుజూర్‌నగర్, జనవరి 1, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన ఘనత కెసిఆర్‌కె దక్కుతుందని టిపిసిసి చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన హుజూర్‌నగర్, కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం సభలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తన కుటుంబంలో నలుగురికి ఉద్యోగాలు వచ్చాయన్నారు. ఖాళీగా ఉన్న నిరుదో ్యగ పోస్టులను భర్తీ చేయకుండా నిరుద్యోగులకు మొండిచేసి చూపుతున్నారన్నారు. రైతులకు రుణ మాఫీ చేయడంలో కెసిఆర్ సర్కార్ పూర్తిగా విఫలమైందన్నారు. ఖమ్మంలో మద్దతు ధర అడిగిన రైతులకు బేడీలు వేసిన ఘనత కెసిఆర్‌ది అన్నారు. తెలంగాణ సర్కార్ అన్ని శాఖల్లో అవినీతిలో కూరుకుపోయిందన్నారు. కా ంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగనే నిరుద్యోగుల బృతికింద రూ.3000 ఇస్తామని, వరి, పత్తికి మద్దతు ధరను పెంచుతామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితమయ్యాయన్నారు. కనీసం నూతన సంవత్సరంనుంచైనా కెసిఆర్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. 2019 లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. భారీగాకార్య కర్తలు తరలిరావడంతోసభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది.



తెలంగాణ ద్రోహులతో కలిసి కెసిఆర్ రాష్ట్రాన్ని ఏలుతున్నాడు: చాడ

సైఫాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: తెలంగాణ ద్రోహులతో కలిసి ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రాన్ని ఏలుతున్నాడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి నిశితంగా విమర్శించారు. ఏ అకాంక్షల మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామో అవి నేరవేరడం లేదని, దీనికి కారణం కెసిఆర్ నియంతృత్వ పోకడలేనని ఆయన ధ్వజమెత్తారు. సోమవారం నాడిక్కడ జరిగిన సిపిఐ గ్రేటర్ హైదరాబాద్ నగర కౌన్సిల్ సమావేశంలో చాడ వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కెసిఆర్ ఇష్టానుసారంగా హామీలు ఇస్తూ కుల రాజకీయాలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి సక్రమంగా అమలు చేయలేదని, రాష్ట్ర ప్రభుత్వం చేతల ప్రభుత్వం కాదని, మాటల ప్రభుత్వమేనని ప్రజలకు అర్థమైందన్నారు. వచ్చే ఎన్నికల్లో కెసిఆర్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెపుతారని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపేరిట రాష్ట్రాన్ని వేల కోట్ల రూపాయలకు అప్పుల పాలు చేశారని, ఆనేక హామీలు ఇస్తూ వాటిని అమలుచేయకుండా ప్రజలను మోసంచేసిన కెసిఆర్ చివరికి తెలంగాణ ద్రోహిగా మిగిలిపోతారని ఆయన చెప్పారు. సిపిఐ గ్రేటర్ హైదరాబాద్ నగర కార్యదర్శి నరసింహా మాట్లాడుతూ నగర ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలుచేయడం లేదని ధ్వజమెత్తారు. అసలైన ఉద్యమకారులకు కెసిఆర్ అన్యాయం చేసి, సమైక్యాంధ్ర కోరుకున్న ఎంఐఎంతో మిత్రత్వం పెంచుకుంటూ పరస్పరం పొగడ్తలతో మునిగితేలుతున్నారని, ఇది కెసిఆర్ నైజానికి నిదర్శమన్నారు. నగరంలో అన్నివర్గాల వారి అభివృద్ధే తమపార్టీ ధ్యేయమని, ఇందుకోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమేనని నరసింహా స్పష్టం చేశారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు వెంకటేశ్, శంకర్‌నాయక్, సలీంఖాన్, చంద్రమోహన్, రాకేశ్‌సింగ్, రాజేందర్, వీరేశం తదితరులు పాల్గొన్నారు.

వార్త

జీవితం ఒక క్షేత్రం. దాని ఫలసాయం నీవు నాటే విత్తుల మీద ఆధారపడి ఉంటుంది.

-బీచర్

శుభాకాంక్షలన్నీ శుభప్రదంగా ఉండాలి

చదువు సంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులు రావాలి. ఏది మంచో ఏదీ చెడో గ్రహించే విచక్షణ ఈ చదువులతోపాటు పెంపొందాలి. అందుకు విద్యాబోధనే కాదు ఆ పరిసరాలు కూడా దోహదపడాలి. ప్రస్తుతం సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందాం. విద్యావిధానంలో సమగ్రమైన మార్పులు వచ్చాయి. వస్తున్నాయి. అత్యంత ప్రతిభావంతులైన యువకులు అహర్నిశలు శక్తివంచన లేకుండా కృషి చేసి దేశవిదేశాల్లో గుర్తింపు తెస్తున్నారు. అందులో సందేహం లేదు. కానీ పాశ్చాత్యమోజులో పడి మన సంస్కృతికి, సంప్రదాయాలకు మంగళం పాడుతున్నారు. పరిస్థితులను గమనిస్తే రానురాను భారతీయ సంస్కృతి అదృశ్యమైపోతుందేమోననే కలవరం కలగక తప్పదు.

జనవరి ఒకటి ఆదివారం రాత్రి ఇంగ్లీషు సంవత్సరాది ఆరంభ సమయంలో యువత చేసిన అల్లరి అంతా ఇంతా కాదు. ఆడ, మగ తేడా అక్కడ లేదు. నూతన సంవత్సరం ఆరంభం పేరుతో రోడ్లపైకి వచ్చి వెర్రిగంతులు వేయడం, కొన్ని క్లబ్‌ల్లో నృత్యాలపేరుతో చేసే వెకిలి చేష్టలు వెర్రితలలు వేస్తున్న విష సంస్కృతికి పరాకాష్ఠ. అర్ధరాత్రి నగరంలో రోడ్లపై ఎక్కడ చూసినా యువతీ యువకులు కేరింతలు కొడుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పేరుతో నానా హంగామా చేశారు. 'హ్యాపీ న్యూఇయర్' అంటూ నినాదాలు చేశారు. అసలు వారు ఎవరికి చెప్తున్నారో వారికే తెలియదు. కొన్ని రోడ్లపై ఒళ్లుమరిచి గంతులు వేస్తున్న కొందరు యువతీయువకులను అదుపు చేయడం పోలీసులకు తలప్రాణం తోకకు వచ్చింది. అయితే ఈసారి నగరంలో పోలీసులు పటిష్టమైన బందోబస్తు చేశారు. నిఘా పెంచారు. మద్యం సేవించివాహనాలు నడుపుతున్న వారిపై చర్యలకు శ్రీకారం చుట్టారు. దాదాపు హైదరాబాద్, సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో దాదాపు ఇరవైవేలకుపైగా వాహనాలను తనిఖీచేశారు. అందులో మద్యం తాగి వాహనం నడుపుతున్న వారిపై కేసులు నమోదుచేశారు. సరూర్ నగర్ పిఎస్ పరిధిలో కొందరు మద్యంమత్తులో మహిళా వసతి గృహంలోకి దూసుకువెళ్లేందుకు ప్రయత్నించారు. స్థానికులు అడ్డుకొని పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అర్ధరాత్రి పోలీసులు వచ్చి వారిని అదుపులోకి తీసుకున్నారు. మద్యం ఏరులైపారిందని చెప్పొచ్చు. ఇక మాదకద్రవ్యాల గురించి చెప్పక్కర్లేదు. ఒక్కరోజు ముందు పోలీసులకు పెద్దఎత్తున మాదకద్రవ్యాలు కలిగి ఉన్న ఇద్దరు నైజీరియన్ విద్యార్థులు పట్టుబడ్డారు. సోమవారం కూడా తనిఖీలో కర్ణాటక నుంచి హైదరాబాద్‌కు వస్తున్న మత్తుపదార్థాలు పట్టుబడ్డాయి. ఈ మత్తు సేవించిన కొందరు యువతీయువకులు సృష్టించిన గందరగోళం అంతాఇంతా కాదు. ఈ ఆనందకేళిలో అదుపుతప్పి ఎంతమంది గాయపడ్డారో కచ్చితంగా తెలియదు. విశాఖపట్నంగాజువాక పోలీసుస్టేషన్ పరిధిలోనలుగురుయువకులు మద్యంసేవించి ఆ మత్తులో మాటా మాటా పెరిగి కొట్లాడుకున్నారు. తాగిన మద్యం ఖాళీ సీసాలతో పొడుచుకోవడంతో ఒక యువకుడు మరణించాడు. కడపజిల్లాలో రోడ్డుపక్కన చలిమంట కాచుకుంటున్న యువకులపై ఒక కారు దూసుకువెళ్లిన సంఘటనలో డ్రైవర్‌తో సహా ఐదుగురు మరణించారు. డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నాడని ప్రాథమిక దర్యాప్తులో చెప్తున్నారు. ఇక తెల్లవార్లు స్టార్‌హోటళ్లు, క్లబ్‌ల్లో పాశ్చాత్యసంగీత పోరు, అశ్లీల నృత్యాలజోరు పెరిగిపోయింది. ఇది హైదరాబాద్‌కే పరిమితం కాలేదు. తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రాంతాల్లో ముఖ్యంగా గ్రామాల్లో కూడా ఈ సంస్కృతి విస్తరించిపోతున్నది. పాశ్చాత్య సంస్కృతిప్రభావం క్రమేణా నగరాలు దాటి కుగ్రామాలకు సైతం పాకిపోతున్నది. గ్రామీణ జనజీవన స్రవంతిలో విలీనమై భాసిల్లుతున్న మన సంస్కృతి సంప్రదాయాలు క్రమేపీ కనుమరుగైపోతున్నాయేమోననిపిస్తున్నది. ప్రతి మాట ప్రతి అడుగులోనూ సభ్యత, సంస్కారం తొణికిసలాడుతుండేవి. ఇప్పుడు వాటి స్థానంలో డిస్కోరికార్డుడాన్సులు ప్రత్యక్షమవుతున్నాయి. వేలాది ప్రజల ముందు అంగాంగ ప్రదర్శనలు చేస్తున్నారు. మద్యం అమ్మకాలుఅంతకంతకు పెరిగిపోతున్నాయి.

ఆదివారంనాడు ఒక్కరోజే నగరం, పరిసర ప్రాంతాల్లో దాదాపు మూడువందల కోట్ల వరకు మద్యం అమ్మకాలు జరిగినట్లు చెప్తున్నారు. గుడుంబా, అక్రమ సారా గురించి చెప్పాల్సిన పనిలేదు. ఇవన్నీ మన సంస్కృతిని దెబ్బతీసి పెడమార్గం పట్టించేందుకు తమవంతు కృషి చేస్తూనే ఉన్నాయి. ఈ సంస్కృతిగతంలో పురుషులకే పరిమితమై ఉండేది. అది క్రమేణా యువతులు కూడా అందులో భాగస్వాములు అవుతున్నారు. ఏదోవిధంగా క్లబ్‌ల్లో ప్రవేశించడానికి ఆరాటపడుతున్నారు. ఇదొక స్టేటస్ సింబల్‌గా పరిణమించింది. విలాసవంతమైన జీవన నేపథ్యంలో ఖర్చులుపెరిగి వాటిని అందుకోవడం కోసం పెడతోవపడుతున్నారు. దీంతో నేరాలసంఖ్య పెరిగిపోతున్నది. ఇటీవల చైన్‌స్నాచింగ్, ఇతర నేరాలకు సంబంధించిన కేసుల్లో మధ్య, ఉన్నత తరగతి కుటుంబాలకు చెందిన ఉన్నత విద్యను అభ్యసిస్తున్న యువకులు ఉండటంతో పోలీసులే విస్తుపోయారు. తమ విలాస జీవితం కోసమే ఈదొంగతనాలకు పాల్పడుతున్నట్లు వారు పోలీసుల ముందు అంగీకరించారు. మరోకపక్క లైంగిక నేరాలుకూడా పెరిగిపోతుండటం ఆందోళన కలిగించే అంశం. మమ్మీడాడీ చదువులు ఉంటే ఉండనీయండి. కానీ వాటితోపాటు మనసంస్కృతి సంప్రదాయాలను తెలిపే పాఠ్యాంశాలు ప్రాథమిక స్థాయి నుంచి పిల్లలు తెలుసుకునే విద్యావిధానంలో మార్పుతేవాలి. ఈ విషయంలో ప్రభుత్వంతోపాటు ప్రజలు, స్వచ్ఛందసంస్థలు, మేధావులు కల్పించుకోవాలి. మన సంస్కృతి, సంప్రదాయాన్ని రక్షించేందుకు సంసిద్ధులు కావాలి. ప్రజల భాగస్వామ్యమే మన సంస్కృతి పరిరక్షణకు ఏకైక మార్గం.

"పాలకులు అభివృద్ధిలో ప్రజలను భాగస్వాములను చేయాలి. అప్పుడే దేశం అనుకున్న రీతిలో పురోగమిస్తుంది."



■ ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు

"ఓటుకున్న శక్తి ప్రజాస్వామ్యానికి గొప్పబలం. కోట్ల మంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చేందుకు ఇది అత్యంత శక్తిమంతమైన సాధనం."



■ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

ప్రజావాక్కు



జ్ఞానాన్ని పెంచే చదువు కావాలి

డిగ్రీ, ఇంజినీరింగ్ పూర్తిచేసిన వారిలో అనేక మందికి ఏదైనా దరఖాస్తు రాయడం తెలియదంటే ఆశ్చర్యమేస్తుంది. బ్యాంకులో డబ్బులు జమ చేయడం, డిమాండ్ డ్రాఫ్ట్ తీసుకోవడం, ఓటర్లు, చలాన్‌లు నింపడం, రైల్వే రిజర్వేషన్ దరఖాస్తు పూర్తి చేయడం రానివారు అనేక మంది కనబడుతుంటారు. ఇందుకు కారణం ఆపాటి లోకజ్ఞానాన్ని కూడా పాఠశాల, కళాశాల స్థాయిలో బోధించకపోవడం, తపాల కార్యాలయంలో పొదుపు ఖాతాను ఎలా తీయాలో తెలియనివారున్నారు. ఈపరిస్థితుల్లో పాఠశాల స్థాయిలో జనరల్ నాలెడ్జ్ అనేది ఒక సబ్జెక్టుగా ఉండడం ఎంతైనా అవసరం. లేకపోతే ఉద్యోగానికి దరఖాస్తు కూడా చేయలేని స్థితిలో డిగ్రీనిచేతిలో పెట్టడం ఏంభావ్యం? సైన్స్, ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, ఫార్మసీ, ఆర్ట్స్, కామర్స్, ఐ.టి చదువేదైనా ప్రతి కళాశాలలోనూ జనరల్ నాలెడ్జ్‌ను బోధించే కోర్సు లేక సబ్జెక్టు ఉండాలి. వారికి బోధించడానికి శిక్షణ పొందిన వారిని నియమించాలి.

జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

రోడ్డు ప్రమాదాలను నివారించాలి

శ్రీకాకుళం జిల్లా టెక్కలి పట్టణానికి ఆనుకొని వున్న జాతీయ రహదారి ఫ్లై ఓవర్ సమీపంలోఉన్న అప్రోచ్‌రోడ్డుపై ప్రయాణం ప్రమాదభరితంగా మారింది. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహన చోదకులు భయపడుతున్నారు. ఈ అప్రోచ్ రోడ్డుకు రెండువైపులా పలుచోట్ల కోతకు గురవగా మరికొన్ని ప్రాంతాలలో గోతుల మయమయింది. ఈ రోడ్డు నిర్మించిన రెండేళ్లలో మూడు సార్లు శిథిలావస్థకు చేరుకోగా, ఎన్‌హెచ్‌ఎఇ తాత్కాలిక మరమ్మతులు చేసి చేతులు దులుపుకుంటోంది. టెక్కలి పట్టణం నుండి జాతీయ రహదారికి ఈ అప్రోచ్ రోడ్డుపై నిత్యం వేలాది మంది ప్రయాణం చేస్తుండగా శిథిలావస్థకు చేరుకున్న రహదారి కారణంగా అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి.

సి.ప్రతాప్, శ్రీకాకుళం

మాతృభాషకు తగ్గుతున్న ఆదరణ

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికీ తమ పరిపాలనను 80 శాతం ఆంగ్లంలోనే నిర్వహిస్తుండడం బాధాకరం. ఇందువలన దేశంలో అన్ని ప్రాంతీయ భాషలకు శాపంగా వరింది. వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు మాతృభాషాభివృద్ధికి పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటున్నామని ఆర్భాటంగా ప్రకటిస్తున్నా నేటికి మండల స్థాయిలో కూడా అధికారులు ఆంగ్లభాషలోనేదరఖాస్తులు తీసుకోవడం, సర్క్యులర్లు ఇవ్వడం, ఆర్డర్లు పాస్ చేయడం చేస్తున్నారు. పాలనే భాష ఆంగ్లం కావడాన్ని, ప్రభుత్వాలు సైతం మాతృభాషపట్ల అనాదరణ కనబరచడం ఇత్యాది కారణాల వల్ల ప్రజలకు సహజంగానే ఆంగ్లభాష పట్ల మోజు, మాతృభాష పట్ల చులకన భావం ఏర్పడుతోంది. ఈ విషయంలో తెలుగు రాష్ట్రాలలో పరిస్థితి మిగతా రాష్ట్రాల కంటే దారుణంగా ఉంది. అభిప్రాయానికి ప్రజలు రావడం మంచి పరిణామం కాదు.

సి.హెచ్.సాయిరుత్విక్, నల్గొండ

తమిళ రాజకీయంలో రజనీకాంత్

తమిళసూపర్‌స్టార్ రజనీకాంత్‌రాజకీయ రంగప్రవేశంపై రెండు దశాబ్దాలుగా నెలకొని ఉన్న సందిగ్ధతకు ఎట్టకేలకు తెరపడింది. ఆంగ్ల నూతన సంవత్సరం కానుకగా అభిమానులకు నేను రాజకీయాలలోకి వచ్చేస్తున్నా అనిప్రకటించారు. తమిళనాట రజనీకాంత్‌కి కోట్లాది మంది అభిమానులున్నారు. మన తెలుగు రాష్ట్రాలలోని సినీ హీరోలతో పోల్చితే తమిళ సినీతారలకు అభిమానులు ఎక్కువే. భ్రష్టుపట్టిన తమిళనాడు రాజకీయాలను చక్కదిద్దడానికి రజనీకాంత్ అసెంబ్లీఎన్నికలలోగా పార్టీని స్థాపించి 243 అసెంబ్లీ నియోజకవర్గాలలో తమ అభ్యర్థులను నిలబెడతానని సాక్షాత్తు తానే ప్రకటించడం అభినందనీయం. అవినీతి, స్వార్థ రాజకీయాలు, కుట్రలు, కుతంత్రాలు గల తమిళనాడు రాజకీయాలను రజనీకాంత్ మార్చగల డా అనే సందేహం ప్రతీ ఒక్కరిలో ఉంది.

కామిడి సతీష్‌కుమార్, పరకాల, వరంగల్‌జిల్లా

ఫస్ట్ ఎయిడ్ బాక్సులు

ఆర్టీసీ బస్సుల్లో ప్రథమచికిత్సా పెట్టెలు అలంకారంగానే మిగిలాయి. నిత్యం ఎన్నో రోడ్డుప్రమాదాలు జరుగుతూ ప్రయాణీ కులు తీవ్రంగా గాయపడుతున్నారు. అంతేగాక బస్సులలో ప్రయాణిస్తున్న ప్రయాణీకులలో కొందరు తీవ్రఅస్వస్థతకు గురైన వారు ఉంటారు. ఆర్టీసీ బస్సులలో ఫస్ట్‌ఎయిడ్ బాక్సులలో తగినన్ని మందులు ఉంటే బాగుంటుంది. ప్రమాదాలు జరిగేటప్పుడు ప్రథమ చికిత్స చేయడానికి, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అందుబాటులో ఉండటానికి పెట్టెలలో తగినన్ని మందులు ఉంచాలి.

సరికొండ శ్రీనివాసరాజు, వనస్థలిపురం

నీటి సరఫరా సదుపాయం ఏదీ?

2019 నాటికి దేశంలో అన్ని గ్రామాలకు మరుగుదొడ్ల సదుపాయం కల్పించాలన్న సదుద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం 2014 అక్టోబరు 2, మహాత్మాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని స్వచ్ఛభారత్ కార్యక్రమం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించింది. గత మూడు సంవత్సరాలలో దేశవ్యాప్తంగా 5 లక్షలకుపైగా చిలుకు మరుగుదొడ్లను నిర్మించడం ముదావహం. అయితే జాతీయ నమూనా సర్వే నివేదిక ప్రకారం 60 శాతం టాయిలెట్లలో నీటి సరఫరాలేనందున వాటిని వినియోగించుకోలేకపోతున్నారు.

ఎం.కనకదుర్గ,తెనాలి, గుంటూరుజిల్లా

ఎస్సీ,ఎస్టీ కమిషన్‌ను ఏర్పాటు చేయాలి

తెలంగాణాలో దశాబ్దాలుగా ఎలాంటి గుర్తింపునకు నోచుకోక అభివృద్ధికి దూరంగా నెట్టివేయబడిన వెనుకబడిన కులాలు అభివృద్ధి చెందని కులాలు ఆందోళనకరమైన జీవితాలను గడుపుతున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో దళిత, గిరిజన కులాలను ఏనాడూ పట్టించుకున్న పాపాన పోలేదు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ,ఎస్టీ కమిషన్‌ను ఏర్పాటు చేసి అందులో సభ్యులుగా తమ జాతుల కోసం ప్రతినిత్యం కృషి చేసే సామాజిక కార్యకర్తలను కూడా గుర్తించడానికి అవకాశం కల్పించాలి.

గుండమల్ల సతీష్‌కుమార్, నారాయణపురం

ఎడిట్ పేజీకి... ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

సామాజిక చైతన్యంతోనే సాంకేతిక విద్య



ఈదర శ్రీనివాసరెడ్డి

సమాజంలోని అసమానతలను అంతమొందించాలన్నా గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచాలన్నా, పేదరికాన్ని పారద్రోలాలన్నా, సామాజిక చైతన్యంతో కూడిన ఉన్నత విద్య అవసరం. ఇటువంటి విద్యతోనే ప్రజల జీవనప్రమాణాల్లో గుణాత్మకమైన మార్పు సాధించగలం. సమానత్వం పునాదిగా సామాజిక, ఆర్థిక నిర్మాణాలను ఆవిష్కరించుకునే అవకాశం సాంకేతిక విద్యవల్లే సాధ్యమవుతుంది. కాని దురదృష్టవశాత్తు వర్గాలు, కులాలు, మతాల ప్రాతిపదికలుగా, అసమానతలు బలంగా వేళ్లానుకొని మనదేశంలో కేవలం సాంకేతికవిద్యతో ఆర్థిక సమానత్వాన్ని, సామాజిక న్యాయాన్ని సాధించలేం. ఏవిద్య అయినా చైతన్యవంతమైన ఆలోచనలు కలుగ చేయాలి. అంటే సామాజిక, మానవీయ శాస్త్రాలు అందులో ఇమిడి ఉండాలి. కాని ప్రస్తుతం ఉన్న సాంకేతిక విద్యలో ఈ రెండు అంశాలు కనుమరుగైపోయాయి. సామాజిక స్పృహ లేకుండా, విలువలలోని ఔన్నత్యం, నైతికతలోని గొప్పతనం గురించి ఏమాత్రం అవగాహన లేకుండా కేవలం నైపుణ్యాలతో మాత్రమే సామర్థ్యం సంపాదిస్తే, ఆవ్యక్తి పరిపూర్ణుడు కాలేడు. కేవలం యంత్రంలా లేదా శిక్షణ పొందిన జంతువులా మిగిలిపోతాడు. ఇటువంటి యంత్రాలు కేవలం ఐదంకెల జీతమే లక్ష్యంగా మసలుతాయి తప్ప తమ చుట్టూ ఉన్న సమాజాన్ని గురించి ఏమాత్రం ఆలోచించవు. దేశాన్ని విడిచిపెట్టి, కార్పొరేట్ సంస్థలలో పనిచేయడానికి వెళ్లిపోతారు. ఈ మేధో వలసల వల్ల దేశానికి అపారమైన నష్టం చేకూరుతోంది. సామాజిక ప్రయోజనాల కోసం ఒక వస్తువును సృష్టించడం సాంకేతిక విద్య ముఖ్య లక్ష్యం. సమాజం ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి అవగాహన లేకుండా, వస్తువులు శాస్త్రం, కళాతత్వశాస్త్రం, మానవ సమాజ సంక్షేమం, నైతిక విలువలు వృత్తి, నీతి నియమాలు తెలుసుకోకుండా ఒక మంచి సాంకేతిక నిపుణుడు కాలేడు.

మానవీయ సామాజిక శాస్త్రాలను తప్పనిసరిగా అధ్యయనం చేయాలని 1961లో నియమించిన 'నాయుడమ్మ కమిటీ' సూచించింది. అటువంటప్పుడే సాంకేతిక వృత్తులనే మానవీయం అవుతాయని సామాజిక ఆర్థిక పురోగతి సాధ్యమవుతుంది. సామాజిక చైతన్యం, ప్రజాస్వామిక విలువల పట్ల గౌరవం, ఆత్మవిశ్వాసం, అన్యాయాన్ని ప్రశ్నించడం వంటి లక్షణాలేవి ఈనాటి సాంకేతిక విద్యార్థిలో కానరావు. కేవలం సాంకేతిక విద్యలో నిష్ణాతులవ్వటం వల్ల వీరిలో 85 శాతం మంది నిరుద్యోగులుగా మిగిలిపోతున్నారు. తమకుతాము పోషించుకోలేని వీరు సమాజానికి ఏరకంగానూ ఉపయోగపడరు. విలాసవంతమైన జీవితాలకి అలవాటుపడి, సంపాదన లేకపోవడం వల్ల అనేక మోసాలు, నేరాలు చేస్తూ సాంఘిక శక్తులుగా పరిణమిస్తున్నారు. ఉన్నత విద్యారంగంలో ప్రైవేటీకరణ బలోపేతమవుతున్న క్రమంలో మేధో మూలధనంగా పిలవబడుతూ సమాజ ఉన్నతీకరణకు పునాదులువేసే కోర్సులన్నీ అదృశ్యమైపోయాయి. కేవలం ఇంజినీరింగ్, మెడిసిన్, మేనేజ్‌మెంట్ వంటి కోర్సులు మార్కెట్ అవసరాల బట్టి మనుగడ సాగిస్తున్నాయి. లక్షలకు లక్షలు డొనేషన్లు, ఫీజులు చెల్లించి అభ్యసించే వీరిఆలోచనలు కూడా డబ్బు చుట్టూనే తిరుగుతాయి. విదేశాలకు వెళ్లి లక్షలు సంపాదించాలనే ఆలోచన తప్ప, సమాజానికి, సంబంధించినంత వరకూ వారు మృతప్రాయులే. మానవ సంబంధాలలో వాళ్ల నిర్లక్షరాస్యులు. ఆత్మవిశ్వాసం శూన్యం. దేనిని ప్రశ్నించలేని, ఎదిరించలేని పిరికి మనస్తత్వంతో, బానిస స్వభావంతో ఎదిగే వీరి వల్ల సమాజానికే మాత్రం ఉపయోగం లేదు. ప్రభుత్వ అధికారులు, మేధావులు, ఉన్నత విద్యనిపుణులు కూడా కేవలం మార్కెట్లో డిమాండ్ ఉన్న కోర్సులకే ఓటేయడం విచారకరం.

విశ్వవిద్యాలయాల్లో చరిత్ర, సామాజిక శాస్త్రం, వంటి విభాగాలు మూతపడడంతో విద్యార్థులకు మన చరిత్ర, నాగరికత, సంస్కృతి తెలుసుకునే అవకాశం ముందుముందు ఉండదు. మూలాలను మరిచిపోతే మానవీయత మృగ్యమైపోతుంది. ప్రజలకు, సమాజానికి ఏవి అవసరమో వాటినే డిమాండ్ లేదనే సాకుతో అంతమొందించుకుంటూపోతే మన కాళ్లనుమనమే నరుక్కున్నట్లవుతుంది. నైతికత అన్న భావనను వదిలి కేవలం నిబంధనలను అనుసరిస్తూపోతే మనస్సులు లేని మృగాలుగా మిగులుతాం. ఇక సంఘటితం కావడం, అన్యాయాన్ని ఎదుర్కొనడం అనే ప్రశ్నే ఉండదు. దీని వల్ల ప్రమాణాలు తగ్గి, శాశ్వత ఉద్యోగాలకు తిలోదకాలిచ్చి, కేవలం గంటల లెక్కన, డాలర్ల లెక్కన పనికి పెట్టుకునే రోజులొస్తాయి. సమాజాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించి చర్చించే వాళ్లు ముందు ముందు కానరారు. ఇటువంటి అంశాలను ముందు ముందు మేధావులే మాట్లాడలేమో. సామాన్యులు మాట్లాడితే దేశద్రోహులంటారు. అసలు ఆ ఊసే మనకెందుకని తల్లిదండ్రులు కూడా నిరుత్సాహపరుస్తున్నారు. ఇకకార్పొరేట్ కళాశాలలు/ విశ్వవిద్యాలయాల్లో సంగతి చెప్పనవసరం లేదు. కొద్దో గొప్పో ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లోనే నాయకత్వ ధోరణిని అందిపుచ్చుకుని, తమ చుట్టూ జరుగుతున్న అన్యాయాలను చూస్తూ ఉండబట్టలేక ప్రశ్నించటం మొదలుపెట్టబట్టే ఈ మధ్యకాలంలో పేరెన్నికగన్న విశ్వవిద్యాలయాల్లో ఘర్షణలు చోటు చేసుకున్నాయి. మనదేశ ఉన్నత విద్యారంగం మార్కెట్ విలువ 20 బిలియన్ డాలర్లు పైచిలుకు. ఈ రంగాన్ని అభివృద్ధి చేయాలంటే రానున్న పది సంవత్సరాలలో మరో 20 బిలియన్ డాలర్లు అవసరమవుతాయి. ఇంత పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టడానికి ప్రభుత్వాల వద్ద నిధులు లేవు. అసలు విశ్వవిద్యాలయం అంటేఅర్థం తెలియకుండా నడుస్తున్నాయి ఈనాటి ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు. సంఘటితంగా తమ భావాలను, ఆలోచనలను ఆచరణాత్మకంగా అమలు పరచడానికి కావలసిన జ్ఞానాన్ని పొందే స్వేచ్ఛా ప్రదేశమే విశ్వవిద్యాలయం. తన చుట్టూ ఉన్న సంక్లిష్టమైన సమాజాన్ని అర్థం చేసుకోవాలంటే ఆర్థిక సూత్రాలతో కూడిన చారిత్రక ఆధారాలతోకూడిన మదింపు అవసరం. భవిష్యత్ పరిణామాలను అంచనా వేయలంటే గొప్ప దార్శనికత అవసరం. సృజనాత్మకంగా ఆలోచించాలంటే సామాజిక, భావోద్వేగాలను చవిచూడాలి. నాయకత్వ లక్షాలు స్వతఃసిద్ధంగా ఎవ్వరికి అలవడవు. సమాజాన్ని చదివితే నలుగురిని కలుపుకోవడం ఎలాగో తెలుస్తుంది. అన్నివర్గాలను, కులాలను అంగీకరించడం నేర్పుతుంది. ఇటువంటి విద్యకేవలం మానవీయ, చారిత్రక సామాజిక పాఠ్యాంశాలతోనే సాధ్యం. గొప్పగొప్ప ఆవిష్కరణలన్నీ బట్టీపడితే రాలేదు. ఏ శాస్త్రవేత్తకు నూటికి 90 మార్కులు రాలేదు. ఏ ఆవిష్కరణ పరిశోధనాశాలల్లో పురుడుపోసుకోలేదు. అవన్నీ పువ్వు పూయడం, ఎంత సహజంగా జరుగుతుందో, అంతే సహజంగా ఆవిష్కరింపబడ్డాయి. సహజసిద్ధమైన మేధస్సు భగవంతుని కానుక. హేతుబద్ధమైన ఆలోచనలు నూతనఆవిష్కరణలకు దారితీయలేవు. ఒక మోటారు కారు జీవన కాలంపది, పదిహేను సంవత్సరాలుంటుంది. చరవాణి, వంటి హైటెక్ పరికరాల జీవితకాలం రెండు మూడేళ్లుంటుంది. కృత్రిమ మేధస్సుతో కూడిన మరమనుషుల జీవితం ఐదారు సంవత్సరాలే. కేవలం శాస్త్రసాంకేతిక అంశాలకే ప్రాధాన్యమిచ్చి జీవితాన్ని కొనసాగిస్తే అది అనతికాలంలో ముగుస్తుందన్నది వాస్తవం. అదే మానవీయ శాస్త్రాల అభ్యాసన వల్ల, సామాజిక దృష్టికోణంలో ఆలోచనలు కొనసాగితే, స్వీయ బోధన, ఆత్మవిమర్శ, సమాజంలోని పరిణామాల స్వీకృతి వంటివి అలవడతాయి. వీటివల్ల స్వయం సిద్ధమైన నాయకుడుగా ఎదిగి తనలోని శాస్త్రీయ దృక్పథాన్ని సమాజ పరిధికి విస్తరించగలుగుతాడు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో వస్తున్న నూతన ఆవిష్కరణలు సమాజంపై చూపెడుతున్న ప్రభావాన్ని నేటి సాంకేతిక నిపుణులు అంచనావేయలేకపోతున్నారనేది సత్యం. దీనికి కారణం వీరిలో సామాజిక చైతన్యం లోపించడమే. కేవలం ఆవిష్కరణల విజయోత్సాహాన్ని ఆనందిస్తున్నారు కాని అది చూపే పెను ప్రభావాలను అంచనా వేయలేకపోతున్నారు. దీనికి ఉదాహరణే ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాలు. దీని నిర్మాణదారులు శుద్ధ సాంకేతిక నిపుణులు మాత్రమే. వీరే కనుక మానవీయ, సామాజిక శాస్త్రాలను అధ్యయనం చేసినట్లయితే దాని రూపురేఖలే మరోరకంగా ఉండేవి. కేవలం ఎదుటి వారి మనోభావాలు దెబ్బతీసేటట్టు సాగుతున్నాయివి. నేటితరంలో దయ, కరుణ, సానుభూతి, సున్నితత్వం లోపిస్తున్నాయి. సున్నితత్వంతో మనుషులు మంచి వాళ్లగా మారుతారు. తద్వారా మానవీయ ఆవిష్కరణలు సాధ్యపడతాయి. ❐

(రచయిత:ప్రిన్సిపాల్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం)

తవుడు నూనెపై వినియోగదార్ల మక్కువ

పుట్టా సోమన్న చౌదరి

ధాన్యం నుంచి వచ్చే తవుడు పశువుల దాణాగా వినియోగిస్తుండడం అందరికీ తెలిసిందే కానీ ఈ తవుడు నుంచి తయారయ్యే వంటనూనెకు ఆరోగ్యప్రదమైన ఎన్నో లక్షణాలు ఉండడంతో ఇప్పుడు ప్రపంచం మొత్తం ఈ తవుడు నూనె వాడకంపై మొగ్గు చూపడం రానురాను ఎక్కువవుతోంది. ప్రధాన ఆహారధాన్యాల ఉత్పత్తిలో మిగులు స్థానంలో ఉన్న భారతదేశం వంట నూనెల విషయానికి వచ్చేటప్పటికి పూర్తిగా దిగుమతులపై ఆధారపడి పోయింది. ఇప్పటికి 60 శాతానికి పైబడి వంటనూనెలను దిగుమతి చేసుకోవలసి వస్తుంది. దీని విలువ 60వేల కోట్ల రూపాయలు పైమాటే. ఈ తరుణంలో రైస్‌బ్రాన్ (తవుడు నుండి తీసిననూనె) వంటనూనె ఉత్పత్తివిషయంలో మనదేశానిదే అగ్రస్థానం కావటం కాస్త సంతోషానిచ్చే అంశం. మూడు దశాబ్దాల కిందట పశువుల దాణాకు ఉపయోగించే తవుడు నుండి వంటనూనె తీయటమా అని ఆశ్చర్యపోయిన వారు ఇప్పుడు ఈ నూనె వినియోగస్థాయిని చూసివిస్తుపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా ఆసియాఖండానికి చెందిన పలుదేశాలు తవుడు నూనె ఉత్పత్తి విషయంలో ప్రతిఏటా ప్రగతిని సాధిస్తున్నాయి. అయినా అగ్రస్థానాన్ని భారతదేశం నిలబెట్టుకుంటూ వస్తోంది. ప్రపంచ రైస్‌బ్రాన్ వంట నూనె ఉత్పత్తిలో సింహభాగం 36శాతం మనదేకావటం గమనార్హం. అయితే ఇప్పటికీ మనదేశంలో పెద్దఎత్తునగల తవుడు నూనె మిల్లులకు సరిపడా ముడి పదార్థం దొరకటం లేదు. ఈ కారణంగా తవుడు నూనె మిల్లులు తమ సామర్థ్యంలో 65 శాతానికి మించి పనిచేయడం లేదు. విదేశాల నుండి తవుడు దిగుమతి చేసుకొనే అవకాశం ఉన్నా 15 శాతం దిగుమతి సుంకం కారణంగా మిల్లులు దిగుమతికి వెనుకంజ వేస్తున్నాయి. ఈ కారణంగా వ్యవసాయ వాణిజ్యరంగ నిపుణులు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి 15 శాతం తవుడు దిగుమతి సుంకాన్ని రద్దుకు ఒప్పించాయి. ఫలితంగా మలేషియా, బంగ్లాదేశ్, మయన్మార్ దేశాల నుండి తవుడు దిగుమతి చేసుకోవటానికి అవకాశం లభించింది. ఈ పరిణామం పట్లభారత తవుడు నూనె మిల్లుల సమాఖ్య (ఎస్.ఇ.ఎ) హర్షం ప్రకటించింది.

ధాన్యాన్ని మర ఆడినప్పుడు సుమారుగా 63 నుండి 65 శాతం బియ్యం, 23నుండి 25 శాతం ఊక, 8 నుండి 10 శాతం తవుడు వస్తాయి. భారతదేశంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి తవుడు దోహదపడింది. పశువుల దాణాలో తవుడుకే అగ్రస్థానం. పాల అధిక దిగుబడికి, పాలల్లో వెన్న శాతాల పెరుగుదలకు తవుడును ప్రధాన పశువులదాణాగా వినియోగిస్తారు. అయితే సుమారు 30 సంవత్సరాల కిందట తెలుగు వాడైన సర్దేశాయి తిరుమలరావు తవుడు నుండి నూనె తీసే ప్రక్రియను కనుగొని సంచలనం సృష్టించారు. అనంతపురంలోని తైల సాంకేతిక పరిశోధనా సంస్థలో ఈ విజయాన్ని సాధించారు. మొదట్లో తవుడు నూనెలను సబ్బుల తయారీకి, గ్రీజు, సౌందర్య ఉపకరణాలు, ఇతరరసాయనాల తయారీకి వినియోగించే వారు. దరిమిలా మరికొన్ని ప్రయోగాలు చేసి తవుడు నూనెలోని ఆక్సిడెంట్స్‌ను తొలగించి వంటనూనెగా వినియోగించటం మొదలు పెట్టారు. ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగా బియ్యం వినియోగ దేశాల లో రైస్‌బ్రాన్ ఆయిల్ వినియోగం ఏటా రెండు నుండి మూడు శాతం వృద్ధిని నమోదు చేస్తోంది. ఆరోగ్యపరంగా తవుడు నూనెకు వైద్యుల మద్దతు లభించింది.

తవుడు నూనెలో విలువైన పోషకాలు ఉన్నాయి. తక్కువ కొలస్ట్రాల్ గల నూనెగా ఇది పేరు పొందింది. విలువైన 'ఇ' విటమిన్‌కు ఇది ఖజానాగా మారింది. వంటనూనెలలో పేరు పొందిన ఆలివ్ ఆయిల్‌ను సైతం సవాల్ చేసే విశిష్ట అంశాలు ఈ నూనెలో ఉండటం వల్ల ప్రపంచవ్యాప్తంగా ఈ నూనె వాడకం ఊపు అందుకుంది. వంటనూనెల్లో వందలరకాలున్నా అందులో పేరుపొందిన మొదటి పదిరకాల్లో తవుడు నూనెస్థానం సంపాదించింది. ఇందులో యాంటి ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉన్నాయి. జపాన్ అయితే ఏకంగా ఈ నూనెను 'హృదయరక్షణ నూనె'గా పేర్కొంది. థాయ్‌లాండ్‌కు చెందిన కింగ్ బ్రాండ్ ఆయిల్‌కి విశ్వవ్యాప్తంగా పేరు ఉంది. అమెరికా లోని కాలిఫోర్నియాతోపాటు మరికొన్ని రాష్ట్రాలలో ఈ నూనె వాడకం గణనీయంగా పెరిగింది. చివరకు అమెరికా కూడా వాణిజ్య పరంగా తవుడు నూనెను ఉత్పత్తి చేసి అంతర్జాతీయ వంట నూనెల రంగంలోకి కాలుపెట్టింది. ప్రపంచంలో వరి ఎక్కువగా ఉత్పత్తి అయ్యే చైనాను, ప్రపంచ వరి మార్కెట్ శాసిస్తున్న థాయ్‌లాండ్‌ను పక్కకు నెట్టి భారతదేశం తవుడు నూనె ఉత్పత్తి, వినియోగం ఎగుమతుల్లో దూసుకుపోతోంది. ప్రియాఫుడ్స్, రుచి, రైస్‌రిచ్ లాంటి పేరుపొందిన సంస్థలు రైస్‌బ్రాన్ ఆయిల్‌ను మార్కెట్ చేసే విధానం కూడా ఈ నూనె వినియోగశాతం పెరగడానికి దోహదపడింది. కాగా నూనె తీసిన తవుడుకు కూడా గిరాకీ ఎక్కువగానే ఉంది. ఈ రంగంలో కూడా భారతదేశం తన సత్తా చాటుతోంది. ఏటా నూనె తీసిన తవుడుదిగుమతి ద్వారా500కోట్ల రూపాయల విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జిస్తోంది. ఈ తవుడు ఎక్కువగా కాకినాడ, విశాఖ పట్నం ఓడరేవుల నుండి ఎగుమతి అవుతోంది. ఆంధ్రప్రదేశ్‌తో సహా దేశంలో వరి పండించే అన్ని రాష్ట్రాలలోనూ 400కిపైగా తవుడు నుండి నూనె తీసే మిల్లులు ఉన్నాయి. నూనె తీసిన తవుడును ప్రధానంగా బ్రిటన్, జర్మనీ, రష్యా, సింగపూర్‌లు దిగుమతి చేసుకుంటున్నాయి. ప్రస్తుతం మనదేశంలో 8.2 లక్షల టన్నుల తవుడు నూనె ఉత్పత్తి అవుతోంది. ముడి తవుడులో 15 నుండి 24 శాతంనూనె ఉంటుంది. తవుడు నూనె మిల్లులుఎక్కువగా ఉన్నచైనా, భారత్, థాయ్‌లాండ్, జపాన్ వియత్నం దేశాలు అనారోగ్యకర పోటీ నివారణ కోసం ఒక సమాఖ్యగా ఏర్పడ్డాయి. ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఆఫ్ రైస్‌బ్రాన్ ఆయిల్(ఐ.సి.ఆర్.బి.ఒ)పేరుతో ఈ సమాఖ్య 2013 లో థాయ్‌లాండ్‌లో సమావేశమైంది. వంటనూనెల వినియోగంలో తవుడు నూనె ప్రాధాన్యత గురించి విశ్వవ్యాప్త ప్రచారంచేయాలని సమాఖ్య కీలక నిర్ణయం తీసుకుంది. తవుడు నూనె ఉత్పత్తి దేశాలను ప్రోత్సహించడం మరిన్ని పరిశోధనలు చేయడం అనే అంశాలపై కూడా చర్చించింది. పాకిస్థాన్, మయన్మార్, బంగ్లాదేశ్, దక్షిణ కొరియా, ఇండోనేషియా దేశాలను సమాఖ్యలో అనుబంధ సభ్యదేశాలుగా గుర్తించింది. కాగా అమెరికా, ఉరుగ్వే దేశాలు కూడా సభ్యత్వం కోసం ముందుకు రావడం శుభసూచకం. ❐

ఆంధ్ర ప్రజలకు తోడునీడగా జన్మభూమి



పోతుల సునీత, ఎమ్మెల్సీ

ఆర్థిక వ్యత్యాసాలను తగ్గించుకుంటూ ముందుకు సాగటం అనేది ప్రభుత్వానికి ఉండాల్సిన ప్రాధాన్యతల్లో ఒకటి. ఈ లక్ష్యాన్ని ఒడిసి పట్టుకుని 'ప్రజలే ముందు' అనే ప్రధాన లక్ష్యంతో ప్రజలకూ, ప్రభుత్వానికి అడ్డుగోడలు లేకుండా ఉండాలని అన్ని అంశాల్లోనూ పారదర్శకత పాటించాలనే లక్ష్యంతో మనకు తోడూనీడగా వుండేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన ఐదో విడత జన్మభూమి కొత్త సంవత్సరం జనవరి రెండు నుంచి 11 వ తేదీ వరకు పది రోజుల పాటు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి గుండెను కదపబోతోంది. ఆర్థికేతర సమస్యలకు తక్షణ పరిష్కారం, ఆర్థికసమస్యలకు దశల వారీగా ప్రాధాన్యత ఇచ్చేందుకు అధికారులే ప్రజల ముందుకు వస్తున్నారు. అవకాశాలు అందిపుచ్చుకుంటూ అవి లేని చోట అవకాశాలకు వీలు కల్పించుకుంటూ అకాశమే హద్దుగా ఎదగడం ముఖ్యమంత్రిలో చంద్రబాబులో ఉన్న విశిష్టత. నమ్ముకున్న నేలనీ, మట్టిలో వేర్ల మూలాన్నీ గుర్తెరిగి ఒదిగే తత్వం కూడా ఆయనలో ఉంది.

2014 నుంచి నాలుగు విడతలుగా నిర్వహించిన జన్మభూమి కార్యక్రమాలు నిదర్శనంగా నిలుస్తాయి. నేల విడిచిసాము చేయకుండా, కాళ్లకి ఆధారంగా కింద భూమి వుందనే స్పృహను ఎప్పుడూ కలిగి ఉండాలనే జన్మభూమి సందేశం విదేశాల్లో ఉన్న లక్షలాది తెలుగు కుటుంబాలను కదిలిస్తోంది. మాతృరాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ రుణంతీర్చుకోవాలని, జన్మభూమికి ఎంతో కొంత చేయాలని, పుట్టిన గడ్డకు ఎంతో కొంత తిరిగి ఇవ్వాలనే జన్మ భూమి స్ఫూర్తిని అందిపుచ్చుకుని విదేశాల్లోని తెలుగు యువత రాష్ట్రంలో పరిశ్రమలస్థాపనకు, ప్రధానంగా ఐటి రంగంలో ముందుకు వస్తున్నారు. రాష్ట్రంలో ప్రతి పౌరునికి నా తోడూ నీడా జన్మభూమి అనే స్ఫూర్తి రగిలించటంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషి ఎవరూ మరువలేనిది. గడిచిన నాలుగు విడతల జన్మభూమి కార్యక్రమాల్లో వివిధ ప్రధాన విషయాలపై దృష్టిసారించి ప్రజలను ప్రతి అంశంలోనూ, చర్చలోనూ భాగస్వాములుగా చేస్తూ ముఖ్యమంత్రి పరిపాలన వేగవంతం చేశారు. మొదటి విడత జన్మభూమి 2014లో అక్టోబర్ 2 నుంచి 20వరకు జరిగింది. ప్రతి ఇంటికి మరుగుదొడ్డి, మొక్కల పెంపకం, భూగర్భజలాల పెంపునకు చర్యలు, ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల నమోదు, ఆరోగ్యం-పారిశుద్ధ్యం అంశాలకు ప్రాధాన్యత ఇచ్చారు. రెండో విడత జన్మభూమి కార్యక్రమం 2015 జూన్ మూడు నుంచి ఏడువరకు జరిగింది. నిత్యావసరాల సరఫరా, సామాజిక సాధికారిత, విజ్ఞానం, నైపుణ్యఅభివృద్ధి, రైతు రుణమాఫీపై సమాచారం, డ్వాక్రా గ్రూపుల అభివృద్ధి, రైతు పాస్ బుక్‌లు, ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల మంజూరునకు ప్రాధాన్యత ఇచ్చారు. మూడో విడత జన్మభూమి 2016 జనవరి 2 నుంచి 11 వరకు జరిగింది. స్మార్ట్ ఆంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం గ్రామాల్ని స్మార్ట్ విలేజ్- స్మార్ట్ వార్డ్ లక్ష్యంతో జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించడమైంది. పింఛన్ల పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఇళ్ల మంజూరు, కొత్తగా ఇళ్ల మంజూరు కోసం దరఖాస్తుల స్వీకరణ, ఆరోగ్య శిబిరాలు, పశువైద్యం, గత జన్మభూమిలో వచ్చిన వినతి పత్రాలపై తీసుకున్న చర్యలు వివరించడమైంది. నాలుగో విడత జన్మభూమి 2017 జనవరి 2 నుంచి 11 వరకు సమాజ వికాసం- కుటుంబ వికాసం లక్ష్యంగా జరిగింది. సమాజ వికాసానికి ప్రతి గ్రామంలో సర్వీస్ సెక్టార్‌అభివృద్ధి, 24 గంటల విద్యుత్ సరఫరా, రోడ్లు, మౌలిక సదుపాయాలకు ప్రాధాన్యత, పౌరసేవలో సమాజాభివృద్ధి అంశాలపై కార్యక్రమాలు నిర్వహించి కుటుంబ వికాసానికి ప్రతి ఇంటికి 15 రకాల సాంఘిక ఆర్థిక రక్షణలు కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. ఐదో విడత జన్మభూమి పూర్తి పండుగ వాతావరణంలో జరిపేందుకు ప్రభుత్వం అన్ని సన్నాహాలు పూర్తి చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా ఆరువేల మీటింగ్‌లు ఏర్పాటు కానున్నాయి. ప్రతి జిల్లాలోనూ ఒక గ్రామానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరై అధికారులను, ప్రజను ఉత్తేజపరచబోతున్నారు. జనవరి 2న ప్రకాశం జిల్లా దర్శికి హాజరు కానున్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రెండువేల కొత్త పింఛన్లు చొప్పున 175 నియోజకవర్గాలకు, మూడు లక్షల 50వేల పింఛన్లు, నోడల్ అధికారుల కోటా కింద లక్షన్నర పింఛన్లు ఇవ్వబోతున్నారు. మొత్తం రాష్ట్రంలో కొత్తగా ఐదు లక్షల పింఛన్లు మంజూరు కానున్నాయి. రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా పేదలైన అర్హులకు అవకాశం పోనివ్వరాదనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పింఛన్లు మంజూరు చేస్తోంది. ఇప్పటికే రాష్ట్రంలో సుమారు 42 లక్షల మందికి పింఛన్లు ఇస్తుండగా, మరో ఐదు లక్షల పింఛన్ల మంజూరుతో ఎన్‌టిఆర్ భరోసా అందుకుంటున్న కుటుంబాల సంఖ్య 47 లక్షలకు చేరుకుంటుంది. కొత్త పింఛన్ల వలన ప్రభుత్వంపై రూ.600కోట్ల భారంపడనుంది. చంద్రన్న బీమా పరిహారం చెక్కుల పంపిణీ కూడా జరగనుంది. లబ్ధిదారుల ఎంపికలో పార్టీలు, పార్టీ అనుబంధాలు చూడరాదని, అర్హతే ప్రామాణికంగా తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పష్టంగా చెప్పారు. అధికారులు అత్యుత్సాహంతో ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకువచ్చేలా వ్యవహరించకుండా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది. 2011 జనాభా లెక్కలప్రకారం రాష్ట్రంలో ఉన్న 43,769 మంది హిజ్రాలకు కూడా రూ. 1500 చొప్పున పింఛను మంజూరు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించింది. 18ఏళ్లు నిండినహిజ్రాలకు పింఛను అర్హత లభిస్తుంది. కొత్తగా 1.89 లక్షల రేషన్ కార్డులు మంజూరు కోసం నిర్ణయం తీసుకోవడం కూడా ప్రజలకు ఎంతో ఊరట కలిగించే అంశం. రాష్ట్ర ప్రభుత్వం ముమ్మరంగా అమలు జరుపుతున్న సంక్షేమ పథ కాలతో పేదల జీవితాల్లో ఆనందం నిండి ముఖ్యమంత్రి లక్ష్యంగా నిర్దేశించిన సంతోష ఆంధ్రప్రదేశ్ రూపకల్పన జరగాలని ఆకాంక్షిద్దాం. ఎన్నో చేస్తున్న ప్రభుత్వానికి జన్మభూమి విజయవంతాన్ని మనవంతు కొత్త సంవత్సర కానుకగా అందిద్దాం. ❐

డికె సత్యప్రభకు కర్ణాటక టిడిపి బాధ్యతలు?

- చిత్తూరులో నాలుగు వర్గాలుగా టిడిపి
- ఎవరికి వారు తనకే సీటు వస్తుందనే ధీమా
- జిల్లా అధ్యక్షుడు నానికి లోకేష్ ఆశీస్సులు

తిరుపతి, జనవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి: చిత్తూరు ఎమ్మెల్యే డీకె సత్య ప్రభకు తెలుగు దేశం పార్టీ కీలక బాధ్యతలను అప్పగించనున్నట్లు తెలిసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కర్నాటకలో తెలుగుదేశం పార్టీని విస్తరించనున్నారు. ఆ రాష్ట్రం లో తమ పార్టీ ఎమ్మెల్యేలు ఉండాలని ముఖ్యమంత్రి కోరుకుంటున్నారు. తెలుగుదేశం జాతీయ పార్టీకి ఉపాధ్యక్షురాలుగా ఉన్న డీకె.సత్యప్రభను కర్నాటక రాష్ట్ర ఇన్ చార్జిగా నియమించి, అక్కడ పార్టీని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. కర్నాటక రాష్ట్రంలోనే చదువుకుని, అక్కడే వ్యాపారాలు కూడా చేస్తున్న సత్యప్రభను కర్నాటక ఇన్ చార్జి చేసినట్లయితే అక్కడ పార్టీ పుంజుకుంటుందని భావిస్తున్నారు. ఈ కారణంగా ఆమెకు ఎమ్మెల్యే టికెట్టుకు బదులుగా కర్నాటక రాష్ట్ర బాధ్యతలు ఇవ్వాలనే ప్రయత్నంలో ఉన్నట్లు తెలిసింది. దీంతో చిత్తూరు నాయకులు నాలుగు వర్గాలుగా చీలిపోయి, ఎవరికి వారు ఇప్పటి నుంచే ఎమ్మెల్యే సీటుకోసం ప్రయత్నాలు చేసుకోవడం ప్రారంభించారు. ఒక సామాజిక వర్గానికి చెందిన రెండు వర్గాలు తమ తమ ప్రయత్నాలు చేసు కుంటూ, మరో సామాజిక వర్గానికి చెందిన రెండు గ్రూపులను తమవైపుకు తిప్పుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. మొదటి సామాజికవర్గానికి చెందిన వారిలో ఒక వర్గం ఎమ్మెల్యేకు మద్దతుపలుకుతూ ఆమె ద్వారా సీటు సంపాదించుకోవాలని ప్రయత్నిస్తున్నారు. అయితే జిల్లా అధ్యక్షుడుగా ఉన్న నాని, లోకేష్‌తో సన్నిహితంగా ఉంటున్నారు. నానికే అధిష్టానం మొగ్గుచూపే అవకాశం ఉండగా, ఎమ్మెల్సీ రాజనరసింహులు తన వర్గానికిచెందిన వారిని కూడగట్టుకుంటున్నారు. మరో నాయకుడు దొర బాబు, ముఖ్యమంత్రి తనకే హామీ ఇచ్చినట్లు చెప్పుకుంటున్నట్లు తెలిసింది. ఎవరికి వారు తమ తమ వర్గాలను బలోపేతం చేసుకుంటున్నట్లు తెలిసింది. ఈ వ్యవహారం ముఖ్యమంత్రి దృష్టికి వెళ్లినట్లు సమాచారం. ముఖ్యమంత్రి చంద్రబాబు వీరినందరిని పిలిపించి హెచ్చరించినట్లు తెలిసింది. వర్గాల వల్ల పార్టీ బలహీన పడుతోందని తనకు సమాచారం ఉందని అన్నట్లు తెలిసింది. వచ్చే ఎన్నికల్లో చిత్తూరు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోను టీడీపీ పతాకాన్ని ఎగుర వేయాలని, దానికి కృషి చేయాలని సూచించినట్లు తెలిసింది. జిల్లా మొత్తం సర్వే చేయించాలని, బలహీనంగా ఉండే ప్రాంతాలలో పార్టీని బలోపేతం చేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నట్లు తెలిసింది. స్వంత జిల్లాలో తనను అభాసుపాలు చేయవద్దని ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం. అవసరమైతే తాను కూడా చిత్తూరుకు వస్తానని, అందరితో మాట్లాడుతానని చెప్పినట్లు తెలిసింది. ఎమ్మెల్యే సత్యప్రభ సహకారం తీసుకుని, అన్నివర్గాలను బలోపేతం చేయాలని సూచించారు. జన్మభూమి కార్య క్రమాన్ని అవకాశంగా తీసుకుని, రేషన్ కార్డులు, ఫించన్లు లాంటివి అందరికి ఇవ్వాలని, వీటి ద్వారా ప్రజలను తమ వైపుకు తిప్పుకోవాలని పేర్కొన్నట్లు తెలిసింది. జన్మభూమి కార్యక్రమంలో అందరూ పాల్గొని ప్రజలకు దగ్గరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారని సమాచారం. స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు ఎమ్మెల్యే సహకారం తీసుకోవాలని కోరినట్లు తెలిసింది. ఈ విషయాలపై త్వరలోనే జిల్లా స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేయనున్నారు. చంద్రబాబు ఇచ్చిన సూచనలపై ఈ సమావేశంలో చర్చించి, జిల్లాలో అన్ని నియోజక వర్గాల్లో గెలుపొందదానికి వ్యూహరచన చేపట్టనున్నారు.



సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా సిఎం చంద్రబాబు దంపతులను ఆశీర్వదిస్తున్న వేదపండితులు

పిఆర్ఎస్ఐ అమరావతి చాప్టర్ ప్రారంభం



పిఆర్ఎస్ఐ అమరావతి చాప్టర్‌ను ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి, జనవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి: పబ్లిక్ రిలేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా (పిఆర్ఎస్ఐ) అమరావతి చాప్టర్‌ను రాష్ట్ర ముఖ్యమ ంత్రి నారా చంద్రబాబునాయుడు సోమవారం సచివాలయంలోని తన ఛాంబర్‌లో ప్రారంభించారు. చాప్టర్ ఫలకం, బ్రోచర్‌తోపాటు, ఫ్లెక్సీపై సిఎం చంద్రబాబు సంతకం చేసి వాటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను జనబాహుళ్యంలోకి తీసుకువెళుతున్న రాష్ట్ర పౌరసంబంధాల శాఖ అధికారుల పాత్రను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీ సోలార్ పవర్ కార్పొరేషన్ చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్, అమరావతి చాప్టర్ ఛైర్మన్ వీఎస్ఆర్ నాయుడు మాట్లాడుతూ దేశంలో 25 పీఆర్ఎస్ఐ చాప్టర్లు ఉన్నాయని, అమరావతి చాప్టర్ 26వదన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో పనిచేసే పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్లు అందరూ ఈ చాప్టర్‌లో సభ్యులుగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో చాప్టర్ సభ్యులు పీఎన్ భానుప్రకాష తదితరులు పాల్గొన్నారు.

డిజిపి కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు



నూతన సంవత్సరం కేకును కట్‌చేస్తున్న నూతన డిజిపి మాలకొండయ్య

విజయవాడ క్రైం, జనవరి 1, ప్రభాతవార్త: రాష్ట్ర డిజిపి ప్రధాన కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఉల్లాసంగా జరిగాయి. ఈ సందర్భంగా నూతన డిజిపిగా ఆదివారం బాధ్యతలు స్వీకరించిన ఎం.మాలకొండయ్య పలువురు పోలీసు ఉన్నతాధికారులతో కలిసి నూతన సంవత్సర కేకును కట్‌చేసి అందరికి పంచారు. ఈ కార్యక్రమంలో డిజిపి పోలీసు ఉన్నతాధికారులు, సిబ్బందితో ఉల్లాసంగా గడిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సిపి గౌతం సవాంగ్, ఏడిజి ఆపరేషన్స్ ఎన్‌వి సురేంద్రబాబు, హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనురాధ, సిఐడి అడిషనల్ డిఐజి సిహెచ్‌డి ద్వారకా తిరుమలరావు, అడిషనల్ డిజి వెల్ఫేర్ అంజనాసిన్హా, ఏపిఎస్‌పి బెటాలియన్స్ ఐజి రాజీవ్ కుమార్ మీనా, లా అండ్ ఆర్డర్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ హరీష్ కుమార్ గుప్త, ఐజి పర్సనల్ ఎన్ శ్రీధర్‌రావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆలయంలో క్షుద్రపూజలు?

- మండిపడుతున్న భక్తులు
- అర్థరాత్రి అపరిచిత వ్యక్తుల కదలికలు
- సిసి టివి పుటేజీలు పరిశీలిస్తున్న పోలీసులు

విజయవాడ (ఇంద్రకీలాద్రి), జనవరి 1, ప్రభాతవార్త: అమ్మలగన్న అమ్మ దుర్గమ్మ ఆలయంలో భైరవీ పూజలు చేసినట్లు ఇవి క్షుద్రపూజలు అంటూ పలువురు భక్తులు ఆరోపిస్తున్నారు. ఆలయంలోని సిబ్బంది పలువురు ఈ వ్యవహారంపై పలు రకాల ఊహాగానాలు వినిపిస్తున్నారు. ఈ వ్యవహారంపై విజయవాడ పోలీసులు సిసిటివి పుటేజిలను పరిశీలిస్తున్నారు. పూజల్లో తమిళనాడుకు చెందిన ఇద్దరు అర్చకులు ప్రత్యేకంగా ఆలయానికి వచ్చి పాల్గొన్నట్లు సమాచారం అందింది. ఈ అర్థరాత్రి పూజలు క్షుద్రపూజలేనంటూ పలువురు ఆరోపిస్తున్నారు. అమ్మవారి పవళింపు సేవా సమయంలో ఆలయం తరుపులు భార్లా తెరిచి మరీ పూజలు నిర్వహించడం ఆగమ సంప్రదాయానికి పూర్తిగా విరుద్ధమని, కానీ ఆ విధంగా పూజలు నిర్వహించారని పలువురు భక్తులు, ఆలయ సిబ్బంది బాహాటంగానే విమర్శిస్తున్నారు. ఈవిషయమై రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలయ కమిటీ సభ్యులను ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో పలు మీడియా వర్గాల్లో ఈ విషయమై ఎన్ని ఆరోపణలొచ్చినా కనీసం ఇఒ వివరణ కానీ, స్పందన కాని, ఖండన కానీ ప్రకటించలేదని వారు ఆరోపించారు.

బ్రామ్మణ వర్గాల ఖండన

ఈ సందర్భంగా నగరంలో బ్రాహ్మణ వర్గాలకు చెందిన పలువురు ఆలయ ఇఒ ఏ సూర్యకుమారి ఒంటెత్తు పోకడలను ఖండిస్తున్నారు. ఆలయంలో ఆగమం ప్రకారం నిర్వహించాల్సిన పూజలను ఇఒ తన స్వంత పద్దతి ప్రకారం, స్వార్థం కోసం చేస్తున్నారంటూ వారు ఆరోపిస్తున్నారు. ఈ విధంగా క్షుద్రపూజలు, ఆగమ విరుద్ధ పూజలు చేస్తే రాష్ట్రంలో అనర్థాలు జరిగి, ప్రభుత్వాలకు ముప్పు వాటిల్లుంతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

ఆలయ ధర్మకర్తల వివరణ

ఈ పూజా వ్యవహారాలపై ఆలయ పాలక వర్గ సభ్యులను వివరణ కోరగా ఆలయంలో అర్థరాత్రి పూజలు జరిగినట్లు తమకు సమాచారం అందిందని దానిపై ఈవోను వివరణ కోరామన్నారు. ఈవో ఏ సూర్యకుమారి ఇచ్చే వివరణను సిఎం చంద్రబాబు దృష్టికి, మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు దృష్టికి తీసుకెళతామని వారు చెబుతున్నారు. ఇంతకు ముందు ఒకసారి క్షేత్రపాలక ఆంజనేయస్వామి ఆలయం వద్ద కూడా ఇటువంటి పూజలు చేసినట్లు తాము అనుమానించి ఇఒను వివరణ కోరగా విచారణ జరిపిస్తామన్నారని, కానీ ఇంతవరకు ఎటువంటి విచారణగానీ, స్పందనకానీ ఇఒ నుండి తమకు రాలేదని వారు స్పష్టం చేశారు. గట్టిగా తాము సమాధానం చెప్పాలని పట్టుబడితే ఆలయంలో మీకేం పని? మీరెందుకు వస్తున్నారని తమను ఇఒ అవమానిస్తున్నారని వారు వాపోతున్నారు. ఇటీవల విజిలెన్సు అధికారులు ఇచ్చిన నివేదికల్లో కూడా ఆలయంలో పలు శాఖలో అవినీతిపై స్పష్టంగా వివరించారని, ఈ అవినీతి వ్యవహారాల్లో బాధ్యులైన వారు ఇప్పటికి ఆలయంలో తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఇటు భక్తులను, ఆలయ సిబ్బందిని పలువిధాలుగా వేధిస్తున్నారని ఆలయ కమిటీ సభ్యులు ఆరోపిస్తున్నారు.

శంకరాచార్యస్వామి ఏర్పాటుచేసిన ఆగమం

సాక్షాత్తూ హిందూమతానికి పూజ్యగురువు శంకరాచార్య స్వామివారు అమ్మవారు ఉగ్రరూపం నుండి శాంతస్వరూపిణిగా వచ్చేందుకు తగినవిధంగా ఆగమ విధానాన్ని రూపొందించి పూజా విధానాన్ని ఏర్పాటుచేశారు. కానీ ఇందుకు భిన్నంగా మరలా దేవస్థానంలో క్షుద్రపూజలు జరిగితే రాబోయే అనర్థాలకు రాష్ట్ర ప్రజలు బలికావలసి వస్తుందేమోనని పలువురు భక్తులు, బ్రాహ్మణ వర్గాలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా దుర్గమ్మ ఆలయంలో క్షుద్రపూజలు చేసినట్లు వచ్చిన ఆరోపణలపై ప్రభుత్వం తగిన విధంగా స్పందించి, అవి నిజంగా జరిగినట్లు తేలితే బాధ్యులను కఠినంగా శిక్షించాల్సి వుంది. లేకుంటే ఇవి భవిష్యత్తులో పునరావృతమై దేవస్థానం చరిత్రలో మాయనిమచ్చగా నిలిచిపోనుంది.

4న తిరుమలలో బ్రహ్మోత్సవం

- ఒకేరోజు సప్త వాహనాలపై స్వామివారి ఊరేగింపు

తిరుమల, జనవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి: సూర్య జయంతిని పురస్కరించుకుని జనవరి 24న తిరుమలలో అత్యంత వైభవంగా రథసప్తమి వేడుకలు జరుగుతాయి. ఆ రోజు సర్వాలంకారభూషితుడైన శ్రీమలయప్పస్వామి సప్తవాహనాలపై ఒకేరోజు తిరుమాఢవీధుల్లో ఊరేగుతూ భక్తులను అనుగ్రహిస్తాడు. సాధారణంగా 9రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాల్లో స్వామివారు రోజుకు రెండువాహనాల్లో 16వాహనాలపై ఊరేగడం ఆనవాయితీ. అయితే ఒకేరోజు స్వామివారురథసప్తమిరోజు 7వాహనాలపై ఊరేగుతూ భక్తులను అనుగ్రహిస్తారు. ఆరోజు టిటిడి శ్రీవారి ఆలయంలో జరిగే ఆర్జితసేవలు కల్యాణోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ, వసంతోత్సవం, సహస్రదీపాలంకార సేవలను రద్దుచేసింది. అయితే సుప్రభాతం, తోమాల, అర్చనలు ఏకాంతంగా నిర్వహిస్తారు. రథసప్తమి రోజు ఏడు ప్రధాన వాహనాలపై స్వామివారు ఊరేగే కారణంగా ఒక రోజు బ్రహ్మోత్సవాలు, ఉప బ్రహ్మోత్సవాలని వ్యవహరిస్తారు.



వాహనసేవల వివరాలు

సమయం	వాహనం
ఉదయం 5.30-8గం:	సూర్యప్రభవాహనం
ఉదయం 9-10గం:	చిన్న శేషవాహనం
ఉదయం 11-12గం:	గరుడవాహనం
మధ్యాహ్నం 1-2గం:	హనుమంత వాహనం
మధ్యాహ్నం 2-3గం:	చక్రస్నానం
సాయంత్రం 4-5గం:	కల్పవృక్షవాహనం
సాయంత్రం 6-7గం:	సర్వభూపాల వాహనం
రాత్రి 8-9గం:	చంద్రప్రభ వాహనం

చంద్రన్న కానుకలన్నీ నాసిరకమే

ఆరు రకాల విలువ రూ.200 కూడా ఉండదు!

భేఖాతరైన మంత్రి హెచ్చరికలు



నాసిరకంతో సరఫరా కాబడిన చంద్రన్న కానుకలు

పాలకొల్లు, జనవరి 1, ప్రభాతవార్త: రాష్ట్రంలో పేదలందరూ కూడా ఆనందంతో పండుగ జరుపుకోవాలని ఇందుకోసం పిండివంటల సరుకులు ఉచితంగానే సరఫరా చేస్తున్నట్లు దీనికోసం రూ.300కోట్లు ఖర్చుచేస్తున్నట్లు స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే ప్రకటించిన విషయం తెల్సిందే. అయితే ఈ సరుకులన్నీ కనీసం నాణ్యతతో సరఫరా చేస్తేబాగుండేదని నాణ్యత లోపించడంతో ఈ సరుకులు కనీసం ఒక పూట కూడా సరిపోవని అంటూ పేదలే పెదవివిరుస్తు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఎపిలో ఇటీవల కాలంలో పేద ప్రజలు పండుగలలో పిండివంటలు తయారు చేసుకునేందుకు ప్రభుత్వం చంద్రన్న పేరుతో సరఫరా చేసిన చంద్రన్న కానుకలన్నీ నాసిరకమైనవిగానే ఉన్నాయి. గతంలో రంజాన్‌తోఫా పేరుతో పిండివంటలకు సరుకులను సరఫరా చేశారు. ఇప్పుడు క్రిస్మస్, సంక్రాంతి పండుగల కోసం చంద్రన్న కానుకలపేరుతో 6రకాల పిండివంటల సరుకులు సరఫరాచేశారు. ఈ సరుకులులో ఏ ఒక్కటి కూడా సరైన నాణ్యత లేకుండానే కనిపిస్తున్నాయి. రూ.300/-లు విలువైన సరుకులు సరఫరా చేశామంటున్నప్పటకీ వీటి ఖరీదు కనీసం రూ.200/-లు కూడా ఉండవంటున్నారు. చంద్రన్న కానుకలు రాష్ట్రంలో 1.42 కుటుంబాలకు ఉచితంగా అందిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించిన విషయం తెల్సిందే. చంద్రన్న కానుకల్లో కందిపప్పు, శెనగపప్పు అర కిలో చొప్పున సరఫరా చేశారు. కందిపప్పు అక్కడక్కడా తొక్కలు వలవకుండా చిన్నసైజులో ఉంది. ఇది ఉడకడంలో సమస్య ఉంటుందంటున్నారు. అలాగే శెనగపప్పు కూడా పుచ్చు పట్టేసింది. బెల్లం కూడా అరకిలో తక్కువ రకంది సరఫరా చేశారు. ఇక గోధుమపిండి మాత్రం ఒక కిలో ఇచ్చారు. అరకిలో పామాయిల్ ఇచ్చారు. ఇక నెయ్యి 100గ్రాములు సరఫరా చేశారు. ఈ 6 సరుకుల ఖరీధు ఎంత ఎక్కువగా వేసి లెక్కేసినా రూ.200కూడా దాటవని అంటున్నారు. ఈ చంద్రన్న కానుకల్లో కోట్లాది రూపాయిలు దుర్వినియోగం అయి ఉండొచ్చని కూడా ప్రచారం జోరుగా సాగుతోంది. చంద్రన్న కానుకల సరుకుల్లో ఏమా త్రం నాణ్యత లోపించినా సరే కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్రపౌరసరఫరాల శాఖ మం త్రి ప్రత్తిపాటి పుల్లారావు హెచ్చరించారు. అయినప్పటకీ సరుకుల్లో నాణ్యత లోపించడం మానలేదు. అంటే మంత్రి మాటలు సైతం భేఖాతరయిందని పలువురు అంటున్నారు. మంత్రి మాటను కూడా లెక్కచేయకపోతే ఇంకెవరి మాటకు విలువుంటుందని పలువురు అంటున్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ హయాంలో మాదిరిగా కొంచెం రాయితీతో అయినా 9సరుకులు సరపరా చేస్తే బాగుండేదని పలువురు పేదలు అంటున్నారు. ఇప్పుడు సరఫరా చేసిన చంద్రన్న కానుకలవల్ల ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. గతంలో బియ్యం, పంచదార, కిరసనాయుల్, మంచినూనె, చింతపండు, గోధుమపిండి, కందిపప్పు, మినపప్పు, శెనగపప్పు సరఫరా చేసేవారని వీటివల్ల పండుగ సంతృప్తికరంగా గడిచేదని అంటున్నారు. కావున ఇప్పటికైనా పర్వాలేదు కనుక సంక్రాంతి పండుగ నాటికైనా 9సరుకులను సరపరా చేయాలని పలువురు పేదలు కోరుతున్నారు. లేదంటే చంద్రన్న విలేజ్‌మాల్స్‌ను అన్నిచోట్ల ఏర్పాటు చేసి మంచి నాణ్యతతో కూడిన సరఫరా చేయాలంటున్నారు. అలాగే ప్రస్తుతం బియ్యం రాష్ట్రంలో చాలా చోట్ల తినటానికి వీలులేని బియ్యం ఇస్తున్నందున వీటి స్థానంలో చంద్రన్న విలేజ్‌మాల్స్‌లో నచ్చిన సరుకులు తీసుకునేలా అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

రైతులు, చేనేతలకు వైఎస్ఆర్ బీమా పథకం

- గ్రామస్థాయిలో 10 మందికి ఉద్యోగాలు
- ఇతర రాష్ట్రాల్లోను ఆరోగ్యశ్రీ వర్తింపు
- చేనేత సదస్సులో జగన్ భరోసా

మదనపల్లె, జనవరి 1 ప్రభాతవార్త: రైతులు, చేనేతల ఆరోగ్యాన్ని కాపాడేవిధంగా వైఎస్ఆర్ భీమా పథకంను తాము అధికారంలోకి వచ్చిన తరువాత ప్రవేశపెడతామని ప్రతిపక్షనేత జగన్ హామీ ఇచ్చారు. సోమవారం ప్రజాసంకల్ప పాదయాత్రను మదనపల్లె నియోజకవర్గంలోని చిన్నతిప్ప సముద్రంలో కొనసాగింది. అక్కడే చేనేతల ఆత్మ సమ్మేళన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సభలో జగన్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రస్థుతం చంద్రన్న భీమా పథకం అముల్లో వున్న పెద్దగా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. మరణించినా, తీవ్ర వ్యాధితో బాధపడుతున్న ప్రభుత్వం నుంచి సాయం అరకొరగానే అందుతోందన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో కూడా అన్యాయం జరుగుతోందన్నారు. ఆపరేషన్లు చేయించుకుని ఇంట్లో మూడు, ఆరు నెలల కంటే ఏడాది పాటు విశ్రాంతి పొందిన వారికి ఆర్థికసాయం చేసేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ. 10వేలు ఫించన్ సౌకర్యం కల్పిస్తామన్నారు. ధర్మవరం 38 మంది, మదనపల్లెలో 28 మంది అప్పుల భాద తాళలేక చేనేతలు మ ృతి చెందటం జరిగిందన్నారు. వీరికి ప్రభుత్వం రూ. 5 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాల్సివుండగా, ఇందులోను మొండిచేయి చూపటం జరిగిందన్నారు. రూ. 1.5 లక్ష ఎక్స్ గ్రేషియా ఇవ్వగా, మిగిలిన రూ.3.5లక్షల నగదును జాయింట్ అకౌంట్‌లో వేయటం జరిగిందన్నారు. మృతి చెందిన కుటుంబీకులకు ఈ సాయం నేరుగా అందకుండా వడ్డీమాత్రమే అనుభవించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవటం దారుణమన్నారు. బిసిలపట్ల కపటప్రేమను చూపిస్తున్న చంద్రబాబును ప్రజలు గుర్తించుకోవాలన్నారు. ప్రతి పేద విద్యార్థిని చదివించేలా తాను కృషి చేస్తానన్నారు. రూ. 20 వేలు మెస్ చార్జీలు ఇస్తానని హామీ ఇచ్చారు. రూ.1000కోట్లతో చేనేతలకు బడ్జెట్‌లో కేటాయిస్తామని చెప్పిన బాబు కేవలం రూ.100 కోట్ల లోపే బడ్జెట్ కేటాయించి అన్యాయం చేశారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే తక్కువ వడ్డీతో రుణాలు, నూలుపై సబ్సిడీ చెల్లిస్తామన్నారు. అర్హులైన ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీలకు 45 సంవత్సరాలకే ఫించన్ సౌకర్యం కల్పిస్తూ, రెండువేలకు పెంచుతామన్నారు. చేనేత కార్మికులకు రుణాలు అతితక్కువకే ఇస్తామన్న హామీకూడా బాబు నెరవేర్చలేదన్నారు. చంద్రబాబు పుణ్యామని అప్పుల ఊబిలో చిక్కుకుని ఆత్మహత్యలకు పాల్పడటం బాధ కల్గిస్తోందన్నారు. ఈ నాలుగేళ్లలో ఏవర్గం వారు కూడా సంతోషంగా లేరన్నారు. త్వరలోనే బిసి గర్జన ఏర్పాటుచేసి బిసిల సమస్యలను మ్యానిపెస్ట్‌లో చేరాస్తామన్నారు. గ్రామస్థాయిలో సెక్రటేరియట్ ఏర్పాటు చేసి ఆ గ్రామంకు చెందిన 10 మంది ఉద్యోగం కల్పిస్తామన్నారు. 72 గంటల్లో ఫించన్, రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ వంటి సమస్యలను పరిష్కారం చేస్తామన్నారు. నీరుగట్టువారిపల్లిలోనే ఈ నాలుగేళ్లలో నేషనల్ హ్యాండ్‌లూమ్ డెవలెప్‌మెంట్ స్కీమ్‌లో రూ.50లక్షలు ఆధికార పార్టీ నాయకులు తినేశారని చేనేత నాయకులు జగన్ దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన జగన్ తాము అధికారంలోకి వచ్చిన తరువాత అర్హులైన చేనేతలందరికి ప్రతి పథకం అందేలా చేస్తానన్నారు. ధర్మవరంలో చేనేతలు దీక్ష చేసినప్పుడు తాను వెళ్లటం జరిగిందన్నారు. అక్కడ మహిళలు వారి సమస్యలను కంటతడి పెడుతూ తన దృష్టికి తీసుకురావటం బాధకల్గించిందన్నారు. చంద్రబాబు మోసాలకు రాష్ట్రంలో లక్షలాది మంది బలైయ్యారన్నారు. ఎప్పుడు చూసినా తప్పుడు హామీలు, సానుభూతి కలిగేలా పేదలతో కలిసి ఫోటోలకు ఫోజులు ఇస్తూ కాలం గడుపుతున్నారన్నారు. బాయంకుల్లో వున్న బంగారు, రుణమాఫీ చేస్తామని బాబు ఇచ్చిన హామీ నేరవేరక రైతులు నోటీసులు తీసుకున్నారన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టను వైబ్‌సైట్‌లో గతంలో వుండేదని, ఇప్పుడు ఆ వెబ్‌సెట్‌ను రైతులు కొడతారన్న భయంతో తీసివేయటం జరిగిందన్నారు. అసెంబ్లీలో చేనేతల ఆత్మహత్యలపైన తాను నిలదీసినప్పుడు ముఖ్యమంత్రి అవి ఆత్మహత్యలు కావని చెప్పటం బాధించిందన్నారు. అనంతరం చేనేతలు ఎదుర్కొంటున్న సమస్యలను జగన్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమావేశంలో ఎంపిలు మిథున్‌రెడ్డి, విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యేలు రామచంద్రారెడ్డి, దేశాయ్ తిప్పా రెడ్డి, చింతల రామచంద్రారెడ్డి, నారాయణస్వామి, టిటిడి మాజీ ఛైర్మన్ భూమన్‌కరుణాకర్‌రెడ్డి, నాయకులు షమీం అస్లాం, జింకా వెంకటాచలపతి, ఉదయ్‌కుమార్, సిలార్‌ఖాన్, భువనేశ్వరి సత్య, సుజానా బాలక్రిష్ణారెడ్డి, షరీఫ్, బాలగంగాధర్‌రెడ్డి, దండాల రవిచంద్రారెడ్డి, ఎస్ఎ.కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.



జగన్‌కు మగ్గాన్ని బహుకరిస్తున్న నేతన్నలు

రాష్ట్రవ్యాప్తంగా ఎగ్జిబిషన్‌కు గుర్తింపు

ఉపముఖ్యమంత్రి కడియం



నుమాయిష్‌ను ప్రారంభిస్తున్న ఉపముఖ్యమంత్రులు కడియం, మహమూద్‌అలీ, ఆర్థికమంత్రి ఈటలరాజేందర్‌లు

గోషామహాల్, జనవరి 1(ప్రభాతవార్త): మహానగరంలో ప్రతియేటా నిర్వహించే ఎగ్జిబిషన్‌కు రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు ఉందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి పేర్కొన్నారు. సొసైటి సభ్యులతో పాటు, ప్రజలందరికి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలంగాణ ఉపముఖ్యమంత్రులు కడియం, మహముద్‌అలీ, ఆర్థికశాఖమంత్రి ఈటెలరాజేందర్‌లు తెలిపారు. ప్రతియేటా మాదిరి గానే ఈయేడుకూడా ఎగ్జిబిషన్‌సొసైటి ఆద్వర్యంలో సోమవారం నాంపల్లిఎగ్జిబిషన్ మైదానంలో ఏరా ్పటు చేసిన 78వ అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శన ప్రారంభోత్సవానికి వారు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అనంతరంఏర్పాటు చేసిన కార్యక్రమంలో జ్యోతిప్రజల్వన చేసి ఎగ్జిబిషన్‌ప్రదర్శనను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నుమాయిష్‌ను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. 1938లో ప్రారంభమైన ఎగ్జిబిషన్ ప్రతియేటా అంచెలంచెలుగా ఎదిగి ప్రస్తుతం2500స్టాళ్లకు చేరుకుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కాకుండా దేశవ్యాప్తంగా ఎంతో గుర్తింపు ఉంద న్నారు. ఉపముఖ్యమంత్రి మహముద్‌అలీ మాట్లాడుతూ నుమాయి ష్‌ను ఏర్పాటుతో పండుగ వాతావరణం ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వం పరంగా అన్నిసహాయ సహకారాలు అందిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి, ఎగ్జిబిషన్‌సొసైటి అధ్యక్షు లు ఈటెలరాజేందర్‌ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్య మంత్రి కెసిఆర్ సూచనలు, సలహాల మేరకు ఎగ్జిబిషన్‌ను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. 46రోజులపాటు ఎగ్జిబిషన్‌ను తిలకించేందుకుగాను వచ్చే వారికి ఉచితంగా(వైఫై)సేవలను అందిం చనున్నట్లు చెప్పారు. సొసైటి ఆద్వర్యంలో18 విద్యాసంస్థలు నడు స్తున్నట్లు చెప్పారు. ఎగ్జిబిషన్ సొసైటి ప్రతియేటా కలిసికట్టుగా అఖిల భారత ప్రదర్శన చేయడంపట్ల వారిని ప్రత్యేక అభినందిం చారు. 45రోజులపాటుకొనసాగే ఎగ్జిబిషన్‌లో సుమారుగా 100కోట్ల వ్యాపారం జరుగుతుందని ఆశించారు. ఎగ్జిబిషన్ మైదానంలో ప్రతి యేటా నిర్వహించే ప్రదర్శనల మూలంగా అవగాహన, వ్యవసాయ ఉత్పత్తులు, ఉపాధికల్పనకు దోహదపడుతుందన్నారు ఎగ్జిబిషన్ సొసైటి నిర ్వహించే నుమాయిష్ ద్వారా ఆదాయం ద్వారా విద్యకోసం ఉపయోగించడం సంతోషదాయకమన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ పరిపాలనలో పారిశ్రామికఅభివృద్ధిని తెలంగా ణలో మరింత విస్తరించనున్నట్లు చెప్పారు. ఎగ్జిబిషన్‌సొసైటి ద్వారా నుమాయిస్ అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూ నేడు భారత దేశంలోని అన్ని రాష్ట్రాలలో ఉన్న ఉత్పత్తులనుఅమ్మకాలు చేయడం ద్వారా సొసైటికి, హైదరాబాద్ నగరానికే గర్వకారణమన్నారు. 2500 వందలస్టాళ్లను ఏర్పాటుచేసినట్లు చెప్పారు. మైదానం పూర్తిగా సిసి కెమెరాల ఆధీనంలో ఉంటుందన్నారు. పోలీసులతోపాటు ప్రైవేట్ సెక్యూర్టీ, వ్యాలంటీర్లద్వారా 46రోజులపాటు వచ్చే సందర్శకులకు ఎలాంటి ఇబ్బంది కలుగుకుండా సేవలు అందిస్తుందన్నారు. ఎగి ్జబిషన్ నడిపే రైల్‌లో ఎగ్జిబిషన్‌ను చుట్టిముట్టి వచ్చారు. ఈ కార్య క్రమంలోఎగ్జిబిషన్ సొసైటి ఉపాధ్యక్షులు నరోత్తంరెడి ,కార్యదర్శి డాక్టర్ ఎన్‌విఎస్‌చార్యులు, సంయుక్త కార్యదర్శి డాక్టర్ టిఎన్ వంశీతిలక్, తదితరులు పాల్గొన్నారు. కాగా మొదటిరోజు కావడంతో ఎగ్జిబిషన్‌సందర్శకులతో కీటకీటలాడింది. ఈసందర్భంగా బేగంబజార్ పోలీసులు బందోబస్తును ఏర్పాటు చేశారు.

ముంచుకొస్తున్న ఆర్థిక సంవత్సరం

మరో మూడు నెలలే గడువు

పంచాయితీల్లో పన్ను వసూళ్లు పూర్

పన్నులపై దృష్టి సారించని అధికారులు

లక్షలు, కోట్లలో పన్ను బకాయిలు

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పంచాయితీలలో ఆర్థిక పరిస్థితి దయనీయంగా మారుతుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పన్నులు వసూలుచేసేందుకు గడువు ముంచుకొస్తుంది. మరో మూడు నెలలు మాత్రమే గడువు ఉంది. ఈ గడువులోపు అనుకున్న లక్ష్యాలను చేరుకునే పరిస్థితి కనిపించడం లేదు. కొత్త లక్ష్యాలతో పాటు బకాయి మొత్తాలు కూడా చాలా ఉన్నాయి. ప్రస్తుత ఉన్న పరిస్థితుల్లో ఈ మొత్తాలను వసూలు చేసేనా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. పంచాయితీలలో స్వీయ ఆర్థిక వనరులు, స్వయం సంవృద్ధి సాధ్యమేనా? అంటే కష్టమేనన్న వాదన వినిపిస్తుంది. మరో మూడు నెలలు గడిస్తే ఆర్థిక సంవత్సరం పూరి ్తకానుంది. అయినప్పటికీ ఇప్పటి వరకు సగం కూడా పన్నులు వసూలు కాలేదు. పన్నులు వసూలైతే తప్ప ఆర్థికంగా ముందుకు సాగేలా కనిపించడం లేదు. కానీ పన్నులు మాత్రం వసూలు కావడం లేదు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామ పంచాయితీలలో చాలా వరకు ఆర్థిక పరిస్థితులు ఆశించినంత స్థాయి లో ఎదుగుదల లేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఏ ఒక్క పంచాయితీ కూడా ఆర్థిక స్థితి బాగుంది అన్నట్లుగా కనిపించడం లేదు. పంచాయితీలకు వచ్చే ఆదాయ వనరులు చాలా తక్కువగా ఉన్నాయి. ప్రభుత్వం నుంచి వస్తున్న సహకారం కూడా అంతంత మాత్రంగానే చెప్పాలి. ప్రతి సంవత్సరంలో ఆర్థికంగా నిధులు లేకపోవడంతో ఉన్న నిధులతో ఏదోవిధంగా నెట్టుకుని వస్తున్నారు. కానీ రానురాను పరిస్థితి దయనీయంగా మారింది. ఇటీవల కాలంలో గ్రామపంచాయితీలలో పరిస్థితి ఆశించినంత స్థాయిలో ఎదుగుదల కనిపించడం లేదు. స్వీయ ఆర్థిక వనరులు, స్వయం సంవృద్ధి కలిగి ఉండాలంటే ఆర్థిక వనరులపై దృష్టిసారించాలి ్సన అవసరం ఉంది. అందులో భాగంగానే పన్నుల వసూళ్లు అంటే కీలకమైంది. ఆస్తిపన్ను, భవన నిర్మాణ పన్నులు, వాణిజ్య లైసెన్సులు ఇలా పలు రకాల పన్నులపై దృష్టిసారించాలి. వాటిపై దృష్టిసారించాలంటే ముందుగా అధికారుల వద్ద ఎన్ని నివాసాలు ఉన్నాయో లెక్కలు అవసరం.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామపంచాయితీలలో చెల్లించాల్సిన ఆస్తిపన్నులను పరిశీలిస్తే రూ.44,209లక్షల డిమాండ్ ఉంటే వసూలు చేసింది 27,612లక్షలు మాత్రమే వసూలు జరిగింది. వీటితో పాటు నాన్‌టాక్స్, అసైన్డ్ రెవెన్యూ, ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు కూడా చాలా తక్కువగానే ఉన్నాయని చెప్పొచ్చు. వసూళ్ల తక్కువగానే ఉన్నాయి, ప్రభుత్వం దృష్టిసారించడం కూడా చాలా తక్కువగా ఉందని చెప్పొచ్చు. వాస్తవంగా గ్రామస్థాయిలో ఎన్ని నివాసాలు ఉన్నాయి, వాటికి సంబంధించిన పన్నులు ఎంత మంది చెల్లిస్తున్నారు, ఎంత మంది చెల్లించడం లేదన్న పూరి ్తస్థాయి వివరాలు సేకరించాలి. కానీ ఇప్పటి వరకు అలా సేకరించిన దాఖలాలు కనిపించడం లేదు. ఉన్న నివాసాలు ఎన్ని, వాటిని ఎన్ని అంతస్థులలో భవనాలు నిర్మించారు...అందులో ఎంత స్థలం వాణిజ్య అవసరాలకు వినియోగిస్తున్నారు... వీటికి సంబంధించి ఎంత మేర పన్నులు చెల్లిస్తున్నారన్న అంశాలను పరిశీలించాలన్నమాట. ప్రస్తుతం పరిస్థితులను పరిశీలిస్తే వాస్తవ పరిస్థితులు, పన్ను చెల్లించే పరిస్థితులు అందుకు చాలా భిన్నంగా కనిపిస్తున్నాయి. గృహ అవసరాలను, వాణిజ్య అవసరాలకు ఉపయోగించడం చేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతి సంవత్సరం పన్ను రూపంలో గ్రామ పంచాయితీలకు పన్నుల ఎగవేతల శాతం పెరుగుతూ పోతుంది. ఇకపోతే ప్రతి సంవత్సరం పూర్తిస్థాయిల్లో వందశాతం పన్నులు మాత్రం చెల్లింపులకు నోచుకోవడం లేదు. అధికారుల లెక్కల ప్రకారం వంద శాతం పన్నులు చెల్లిస్తున్న గ్రామాలు చాలా తక్కువగా ఉన్నాయి.

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 30జిల్లాలో 438 మండలాలు, 8684 గ్రామపంచాయితీలు ఉన్నాయి. ఇక వీటిలో 6441 మంది ఎంపిటిసిలు, 87838 వార్డు సభ్యులు ఉన్నారు. ఒక్కోక్క వార్డు నుంచి గానీ వార్డు సభ్యులుగానీ, పరిశీలించిన నిధులను వసూలు చేయాలి ్స ఉండగా అలాచేస్తున్న దాఖలాలు కనిపించడం లేదు. అంతేకాకుండా గ్రామపంచాయితీలలో పూరి ్తస్థాయిలో ఎన్ని నివాసాలు ఉన్నాయన్న విషయంపైనే స్పష్టత కనిపించడం లేదని చెప్పొచ్చు. కొత్త కొత్తగా నివాసాలు పుట్టుకొస్తుండడంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఇకపోతే కొత్తగా ఎంత మంది దరఖాస్తులు చేసుకుంటున్నారు, పాతవి ఎన్ని నివాసాలు ఉన్నాయి, పాతవాటిలో ఎన్ని నివాసాలు కూల్చివేతలు జరుగుతున్నాయి, కొత్తగా ఎన్ని నిర్మాణాలు జరుగుతున్నయన్న వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ ఉండాల్సి ఉండగా అలా జరగడం లేదు. వాస్తవంగా ఉన్న పరిస్థితులకు అధికారులు చెప్పిన సమాధానాలకు, రికార్డులకు ఏమాత్రం పొంతన కుదరడం లేదు. దీంతో పన్నుల రూపంలో రావాల్సిన మొత్తాలు చేరడం లేదు. దీంతో కోట్లు నష్టపోవాల్సి వస్తుంది. గ్రామపంచాయితీలలో అధికారులు ఇంటింటికి తిరిగి సర్వేనిర్వహించి పన్నులు వసూలు చేస్తే భారీగా ఆదాయం సమకూరేది. ప్రస్తుతం వస్తున్న ఆదాయం కంటే మూడు, నాలుగు రెట్లు అదాయం వచ్చే అవకాశం ఉంది. అంతేకాకుండా నివాసాల సంఖ్య కూడా భారీగా పెరిగే అవకాశాలు ఉన్నాయి.

నూతన సంవత్సరంలో తిరుమలేశుని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల, జనవరి 1 ప్రభాతవార్తప్ర తినిధి: కలియుగప్రత్యక్షదైవం తిరు మల శ్రీవేంకటేశ్వరస్వామివారి కృపాకటాక్షాలతో...స్వామివారి చల్లని చూపులు....ఆశీస్సులతో తెలం గాణా, ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలో ్లని తెలుగుప్రజలు సుఖసంతో షాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ శ్రీవారిని ప్రార్థించినట్లు ప్రముఖులు తెలిపారు. 2018నూతన సంవత్స రంలో శ్రీవారిని దర్శించు కుంటే అంతా మంచిజరగాలని పలువురు ప్రముఖులు ఆకాంక్షించారు.

శ్రీవారి దర్శనంలో వివిపిలు వీరే!:

నూతన సంవత్సరం ఆరంభాన శ్రీవారి దర్శనానికి పరిమిత సంఖ్యలోనే వివిఐపిలు, విఐపి భక్తులు తిరుమలకు చేరుకున్నారు. తక్కువ సంఖ్యలోనే విఐపి పాసులను జారీచేశారు. టిటిడి ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్, తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు ,పంజాబ్, హార్యానా హైకోర్టున్యాయమూర్తి జస్టిస్ జస్వంత్‌సింగ్, టిఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, ఆలూరి ఎమ్మెల్యే జయరాములు, బిజెపి మంత్రి సమర్జిపటేల్, కర్నూలు డిఐజి ఘట్టమనేని శ్రీనివాస్, నరసరావుపేట ఎంపి రాయపాటి సాంబశివరావు ,రాష్ట్ర నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు తదితరులు స్వామివారిని దర్శించుకుని కానుకలు సమర్పించారు, టిటిడి అధికారులు ఆలయ సాంప్రదాయం ప్రకారం విఐపి భక్తులకు శ్రీవారి తీర్థప్రసాదాలు, నూతన సంవత్సరం కాయలెండర్, డైరీలను బహుకరించారు.

శ్రీవారి దర్శనార్థం ఆదివారం రాత్రికి తిరుమలకు చేరుకున్న ప్రముఖులందరికీ టిటిడి అధికారులు దగ్గరుండి వసతి సౌకర్యాలు, గదుల కేటాయింపు చేశారు.

అసాధ్యంగా మారుతున్న సింగరేణి వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం?

ప్రభాతవార్త ప్రతినిధి/పెద్దపల్లి: సింగరేణి బొగ్గు గనుల సంస్థలో ఈ ఆర్థిక సంవత ్సరానికి (2017-18) నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించడం అసాధ్యంగా మారుతున్నది. సింగరేణి వ్యాపితంగా బొగ్గు ఉత్పత్తి కొనసాగుతున్న 11 డివిజన్లలో ఈ యేడాది 660 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని లక్ష్యం నిర్ణయించారు. కాగా ఈ ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్ 31 నాటికి ముగిసిన తొమ్మిది నెలల కాలంలో 2017 ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు 477 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని లక్ష్యం నిర్ణయించగా, 420 లక్షల టన్నుల బొగ్గును మాత్రమే ఉత్పత్తి చేశారు. నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యంతో ఇప్పటికే 57లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి వెనకబడింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇక మిగిలిన మూడు నెలల కాలంలో జనవరి నుంచి మార్చి 31 వరకు నిర్ధేశిత వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సాధించాలంటే మరో 240 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాల్సి ఉంది. మూడు నెలల కాలంలో ఈ లక్ష్యం సాధించడం అసాధ్యంగా మారింది. సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.శ్రీధర్ గత రెండేళ్లుగా రోజు వారి, నెల వారి బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని జనరల్ మేనేజర్లకు, సంస్థ ఉన్నతాధికారులకు ఉద్బోదిస్తున్నారు. కానీ సింగరేణి వ్యాపితంగా కేవలం ఐదు డివిజన్లలో మాత్రమే రోజు వారి ఉత్పత్తి లక్ష్యాలను, నాలుగు డివిజన్లలో నెల వారి ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించి బొగ్గు ఉత్పత్తిని సాధించారు. సింగరేణిలోని 11 డివిజన్లలో నిర్ధేశించిన తొమ్మిది నెలల కాలపు బొగ్గు ఉత్పత్తి లక్ష్యంలో కేవలం 88శాతం ఉత్పత్తిని మాత్రమే సాధించారు. గతంలో సింగరేణి అన్ని ఏరియాల్లో కలిపి ఇక తొమ్మిది నెలల కాలంలో అధిక బొగ్గు ఉత్పత్తి సాధించడం విశేషంగా ఉంది. ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు ముగిసిన తొమ్మిది నెలల కాలంలో 2015-16 సంవత్సరంలో 432 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించగా, 2016-17 సంవత్సరంలో 424లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2017-18 కేవలం 420 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడం అధికార వర్గాల్లో ఆందోళన కలిగిస్తున్నది. సింగరేణి వ్యాపితంగా రోజుకు సుమారు రెండు లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని లక్ష్యం నిర్ణయించగా సగటున ఒక లక్షా 75వేల టన్నుల బొగ్గును మాత్రమే ఉత్పత్తి చేయగలుగుతున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇక మిగిలిన మూడు నెలల కాలంలో వార్షిక ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించాలంటే రోజుకు రెండు లక్షల అరవైనాలుగు వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాల్సి ఉంది. ప్రస్తుతం కొనసాగుతున్న ఉత్పత్తి వ్యవహారాలను పరిశీలిస్తే ఈ యేడాది కూడా వార్షిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యం సాధించడం అసాధ్యంగా కనిపిస్తోంది.

నేడు ఢిల్లీకి మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని విజ్ఞప్తి

హైదరాబాద్, జనవరి 01, ప్రభాతవార్త : రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఎ.ఇంద్రకరణ్‌రెడ్డి మంగళవారం ఢిల్లీకి వెళ్లనున్నారు. అక్కడ ఆయన రాష్ట్ర ఎంపీలతో కలసి ఉప రాష్ట్రపతి వెంకయ్యానాయుడు, కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జువల్ ఓరమ్‌ను కలవనున్నారు. గిరిజన కుంభమేళాగా పిలిచే మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్రాన్ని కోరతామని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని అసెంబ్లీలో తీర్మానం కూడా చేసిందన్నారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరైన మేడారం సమ్మక్క-సారక్క జాతరను జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రల నుంచి లక్షల సంఖ్యలో హాజరువుతారని చెప్పారు. ఇదిలా ఉండగా, వ్యవసాయానికి 24 గంటలు కరంటు ఇవ్వడం ఓ చారిత్రాత్మక ఘట్టమని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పేర్కొన్నారు.

రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకుండా పోతోంది

నేరెళ్ల శారద

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు భద్రత లేకుండా పోతోందని తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు నేరెళ్ల శారద అన్నారు. సోమవారం గాంధీభవన్‌లో మహిళా కా ంగ్రెస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా కేక్‌కట్ చేసిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శారద మాట్లాడుతూ మహిళల సమస్యలపై సర్కార్ దృష్టిపెట్టాలని కోరారు. ఈనెల 8న కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మీటింగ్ ఉంటుందని తెలిపారు. మహిళాకాంగ్రెస్ 21 జిల్లాల్లో కమిటీలు వేసినట్లు చెప్పారు. దీంతో రాష్ట్రంలోని 31 జిల్లాల్లో కమిటీలు వేసినట్లు తెలిపారు. జగిత్యాల-జంగిలి సునీత, జనగాం- చిమ్ముల స్వాతి, మేడ్చల్-దుర్గారాణి, వరంగల్‌రూరల్- బండారి కల్యాణి, భూపాలపల్లి-ధార పూలమ్మ, సిద్దిపేట్- ముద్దం లక్ష్మి, హైదరాబాద్-అచ్యుత, సూర్యాపేట్-గట్లు జ్యోతి, యాదాద్రి-తడక కల్పన, వికారాబాద్-మేఘమాల, ఆదిలాబాద్-ధోని జ్యోతి, కుమ్రంభీమ్-ఇరుకుల మంగ తదితర 12జిల్లాల మహిళా కాంగ్రెస్ అధ్యక్షులను ఈ సందర్భంగా శారద ప్రకటించారు.

ఎన్టీఆర్ భవన్‌లో నూతన సంవత్సర వేడుకలు

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: ఎన్టీఆర్‌భవన్‌లో సోమవారం నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా తెలుగుదేశం తెలంగాణ రాష్ట్ర పార్టీ నాయకులు కేక్‌ను కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2018లో రాష్ట్ర ప్రజలందరికి శుభాలు జరగాలని, విజయాలు చేకూరాలని అందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో గడపాలని ఈసందర్భంగా టిడిపి-టిఎస్ నాయకులు ఆక్షాంక్షించారు. ఈకార్యక్రమంలో పోలిట్‌బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, జాతీయ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇ. పెద్దిరెడ్డి, రాష్ట్ర పార్టీ కార్యక్రమాల కమిటీ కన్వీనర్, జి. బుచ్చిలింగం, రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి కొమ్మినేని సాయివికాస్ సాంస్కృతిక విభాగం అధ్యక్షులు, పబ్లిసిటి సెక్రెటరీ పి. సాయిబాబా, టిఎన్‌టియూఇ రాష్ట్ర అధ్యక్షులు బిఎన్.రెడ్డి, నాయులు కంది చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో ముస్లిం మహిళల పట్ల వివక్షపై ఎందుకు నోరు మెదపలేదు?

ఉత్తమ్ వ్యాఖ్యలపై మండిపడ్డ బిజెపి నేత ఇంద్రసేనారెడ్డి

జనవరి 1 ప్రభాతవార్త: 70 ఏళ్ల స్వాతంత్ర్యం తర్వాత ఎవరిని ఎవరు వివాహం చేసుకోవాలి? ఏం బట్టలు కట్టాలి అనే అంశాలను తెరపైకి తెచ్చి బిజెపి చిచ్చు పెట్టాలని ప్రయత్నం చేస్తుందని ఉత్తమ్ కుమార్‌రెడ్డి వ్యాఖ్యానించడాన్ని బిజెపి జాతీయ నాయకులు నల్లు ఇంద్రసేనారెడ్డి తప్పుపట్టారు. ఇన్నేళ్ల తర్వాత కూడా ముస్లిం మహిళల హక్కుల గురించి వారి ఆత్మాభిమానం గురించి వారి జీవన ప్రమా ణాల గురించి మాట్లాడే పరిస్థితి రావడం శోచనీయమన్నారు. సోమవారం బిజెపి రాష్ట్ర కార్యాయలంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అయితే ఇది ఎవరి నిర్వాకం అని ప్రశ్నిం చారు. షాబానో కేసులో ముస్లిం మహాళలకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పునిస్తే, తీర్పుకు వ్యతిరే కంగా అనాడు రాజీవ్‌గాంధీ ప్రభుత్వం చట్టం చేసింది వాస్తవం కాదా? అని ఆయన ప్రశ్నించారు. 80 ఏళ్ల మీ పాలనలో ఏ ఒక్కనాడు ముస్లిం మహిళలపై చూపుతున్న వివక్షపై మీరు నోరు మెదపనిది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.

వాస్తవానికి ఎవరి పాలనలో మత విద్వేషాలు రగిలాయో ,ఛార్మినార్ వద్ద చర్చించడానికి సిద్ధమా? అని ఉత ్తమ్‌ను సవాల్ చేశారు. కాంగ్రెస్ 60 ఏళ్ల పాలనలో దాదాపు వందకు పైగా మతకలహాలు జరిగే వేల మంది దుర్మరణం చెందారని, బిజెపి పాలనలో అటువంటి జరగలేదన్నారు. ముస్లింల సంక్షేమానికి, వారి అభ్యున్నతి గురించి ఎవరి ప్రభుత్వం ఏం చేసిందో చర్చించడానికి సిద్ధమా? అని ఉత్తమ్‌కు ఇంద్రాసేనారెడ్డి సవాల్ విసిరారు. ఈసమావేశంలో పార్టీ అధికార ప్రతినిధులు డా. ప్రకాశ్‌రెడ్డి, రాకేష్, మీడియా కమిటీ కన్వీనర్ సుధాకర్‌శర్మ, తదితర నాయకులు పాల్గొన్నారు.



సోమవారం గవర్నర్ నరసింహాన్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న మంత్రి కడియం

సిఎంతో ఆర్టీసీ ఎండి భేటీ


హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్‌రావును తెలంగాణ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ జివి. రమణారావుతోపాటు, సీనియర్ పబ్లిక్ రిలేషన్స్ మేనేజర్, ట్రాన్స్‌పోర్టు ఆకాడమీ ప్రిన్సిపాల్ జిఆర్. కిరణ్‌లో సోమవారం మధ్యాహ్నం ప్రగతిభవన్‌లో భేటీ అయ్యారు. ఈసందర్బంగా వారు సిఎంకు పుష్పగుచ్చం అందించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. అనంతం టిఎస్‌ఆర్టీసీ గత ఏడాదిలో సాధించిన ప్రగతిని కొద్దిసేపు వివరించారు.



సోమవారం ముఖ్యమంత్రి కెసిఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్న డిజిపి మహేంధర్‌రెడ్డి

సిఎం ఒంటెద్దు పోకడలు మాని.. ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టాలి

కేంద్ర మాజీ మంత్రి బండారు దత్తాత్రేయ



హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: తెలంగాణ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఒంటెద్దు పోకడలను పోకుండా అన్ని రాజకీయ పార్టీ లను సంప్రదించి ప్రజాహి త కార్యక్రమాలను చేపట్టాలని కేంద్ర మాజీ మంత్రి, ఎంపీ బండారు దత్తాత్రేయ కోరారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ, బిజెపి జాతీయా ధ్యక్షుడు అమిత్‌షాతోపాటు తెలుగు ప్రజలకు ఆభగవంతుడు ఆయు రారోగ్యాలను ప్రసాదిందించాలని ఆయన ఆకాంక్షించారు. నూతన సంవత్సరం 2018లో అడుగిడిన సందర్బంగా హైదరాబాద్‌లోని రాం నగర్, హిమాయత్‌నగర్‌లోని తిరుపతి తిరుపతి దేవస్థానం వారి శ్రీవెంకటేశ్వరస్వామి వార్ల దేవస్థానాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం పత్రికా ప్రతినిధులతో మాట్లాడారు. 2017 సంవత్సరం ముగుస్తూ 2018 సంవత్సరం ప్రారంభం సందర్బంగా తెలంగాణ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు దత్తాత్రేయ తెలిపా రు ఈసందర్బంగా 2018వ సంవత్సరంలో మహిళలు, యువత, రైతులు బడుగు బలహీనవర్గాల వారందరికీ విద్య, వైద్యం ఉపాధి కలగాలని ఆభగవంతున్ని నిండుమనసుతో వేడుకున్నారు. తెలంగాణలో మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరం లాంటి సాగు, తాగునీటి ప్రాజెక్టులు ఈసందర్బంగా సఫలీకృతం కావాలని దత్తాత్రేయ కోరారు. అలాగే ఆం ధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఉన్నటువంటి ముఖ్యమైన విషయాలతో తెలుగు రాష్ట్రాల ఇరువురు ముఖ్యమంత్రులు సుహృద్భావపూర్వకంగా చర్చించి పరిష్కారం వైపు అడుగేయాలని దత్తాత్రేయ కోరారు.

24గంటల విద్యుత్‌పై ప్రచార ఆర్భాటం

వ్యవసాయ సమస్యలు పరిష్కరించడంలో సర్కార్ విఫలం

టిజాక్ చైర్మన్ కోదండరామ్



హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: మూడున్నర ఏళ్లలో వ్యవసాయ సమస్యలు పరిష్కరించడంలో సర్కార్ విఫలమైందని టిపిసిసి కిసాన్‌సెల్ చైర్మన్ కోదండరెడ్డి విమర్శించారు. సోమవారం గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతులు తీవ్రమైన అసహనం, ఆగ్రహంతో ఉన్నారని తెలుసుకుని 24గంటల విద్యుత్ అంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ కోట్లాది రూపాయలు వృధా చేస్తున్నారని, రైతులకు ఎలా మేలు చేస్తుందని విమర్శించారు. కెసిఆర్ పాలనలో రైతులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని, పెద్దఎత్తున నష్టపోయారని రైతులను మభ్యపెట్టేందుకు కెసిఆర్ ఇపుడు 24గంటల విద్యుత్ సరఫరా అంటూ ప్రచార ఆర్భాటం చేస్తున్నారని, తెలంగాణలో విద్యుత్ సంస్కరణలను చేపట్టిందని కాంగ్రెస్ అని అన్నారు. టిడిపి హాయంలో విద్యుత్ ధరలు పెంచి విద్యుత్ సక్రమంగా సరఫరా చేయకపోవడం పెద్ద ఎత్తున ఉద్యమాలు జరిగాయని కా ంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఉచిత విద్యుత్‌ను అందించడమే కాకుండా విద్యుత్ బకాయిలను పాత కేసులను అన ఇన రద్దు చేయడం జరిగిందన్నారు. టిఆర్ఎస్ సర్కార్‌లో రైతుల పరిస్థితి తీవ్ర అన్యాయం అయిపోయిందని, దేశంలో ఎక్కడా లేని విధంగా 3500మంది అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకున్నారని రైతులకు రుణమాఫీ అంటూ చెప్పి నాలుగు విడతలు చేయడంతో 36లక్షల మంది రైతులకు ఇంత వరకు పట్టాదారు పాసు పుస్తకాలు అందలేదని అన్నారు. ఆహార పంటలకు కానీ, వాణిజ్య పంటలకు కానీ సరైన గిట్టుబాటు ధరలు అందడం లేదని, రైతులకు బేడీలు వేసి కేసులు పెట్టి జైళ్లలో పెట్టారని విమర్శించారు. రైతులకు కేసులు పెట్టి వారిని దొంగలుగా చిత్రీకరించిన చరిత్ర కెసిఆర్ దేనని అలాంటి కెసిఆర్ రైతులను మభ్యపెట్టేందుకు 24గంటల నిరంతర విద్యుత్ అంటు ప్రచారాలతో రాజకీయంగా పబ్బం గడుపుకుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో 90శాతం భూగర్భ జలాలు అడుగంటాయని, సాగునీటి సౌకర్యాలు అందుబాటులో లేని ఇలాంటి పరిస్ ్థితిల్లో నిరంతర విద్యుత్ ఇవ్వడం వల్ల రైతులకు ఎలాంటి ప్రయోజనం ఉంటుందో కెసిఆర్ చెప్పాలని అన్నారు. పంట భీమా విషయంలో సరైన విధానం లేదని, బీమా విధానంతో రైతులకు ప్రయోజనం జరుగకపోగా బీమా కంపెనీలు లాభపడ్డాయని తెలిపారు. రైతులకు ఎకరాకు 4వేల పెట్టుబడి పథకం , 24గంటల విద్యుత్ ఇవన్నీ ఎన్నికల కోసం చేస్తున్న ఎత్తుగడలే తప్ప రైతుల ప్రయోజనాలు ఆశించి చేయలేదని అన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా ఓట్ల కోసం కెసిఆర్ రైతులను మభ్యపెట్టాలని చూస్తున్నారని, ఇలాంటి మాయమాటలను రైతులు విశ్వసించరని కోదండరెడ్డి అన్నారు.

తడి, పొడి చెత్తను విడదీయడంపై ఆకర్షణీయ నినాదాన్ని పంపండి

కమిషనర్ డా. బి.జనార్ధన్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: హైదరాబాద్ మహానగరంలో తడి, పొడి చెత్తను విడదీ సేందుకు చేపట్టిన చైతన్య కార్యక్రమాల్లో భాగంగా నగరంలోని పలు వర్గాల ప్రజలు పాల్గొనేందుకు జిహెచ్‌ఎంసి స్లోగన్ కాంపిటీషన్‌ను నిర్వహిస్తున్నట్లు కమిషనర్ డా.బి.జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఉత్తమ స్లోగన్ ఎంపిక చేసి రూ.10వేల నగదు బహుమతి అందజేయనున్నట్లు తెలిపారు.

10 విభాగాలకు స్లోగన్ కాంపిటీషన్, ఒక్కోక్కరికి రూ.10వేల నగదు బహుమతి

- జనవరి 5వ తేదిలోగా స్లోగన్‌లు పంపాలి, సంక్షిప్తంగా ఉండాలి
- పాఠశాల, కళాశాల విద్యార్థులు, మహిళలు, సీనియర్ సిటిజన్లు, జర్నలిస్టులు, మార్కెట్ కమిటీలు, షాప్ కీపర్లు, నగర ప్రజాప్రతినిధులు, ఆర్‌డబ్ల్యుఏఎస్ ఉద్యోగులు వేర్వేరుగా ఈ స్లోగన్ కాంటెస్టులో పాల్గొనాలి
- తగిన ధృవీకరణ ద్వారా సంక్లిప్తంగా స్లోగన్లు sbm.ghmc@gmail.comకు మెయిల్ పంపడంతో పాటు సిపిఆర్‌ఓ కార్యాలయంలో అందజేయాలని కమిషనర్ సూచించారు.

ఊగే లోలకుల ఊసులు

చెక్కిలిపై చక్కిలిగిలి పెడుతూ చెంపల కెంపులను పదింతలు చేసే లోలకులు చూసారా! జాలువారే చినుకుల్లా చెవినించి చెంపను తాకుతూ ఎన్ని రహస్యాలను చేరేస్తున్నాయో! రింగులు,స్టడ్‌లు పాతబడిపోయాయి. లోలకులదే రాజ్యం ఇప్పుడు. యువతుల ఫ్యాషన్ యాక్సరీలో హ్యాంగింగ్స్‌దే ప్రథమస్థానం. ఎందుకంటే ముఖాన్ని చూసిన వెంటనే చెవుల నుంచి వేలాడే వెలుగుల లోలకులు జిగేల్‌మని కళ్లను మెరిపిస్తాయి మరి. అందుకే ఎంత బరువున్నా మగువలు వీటిని మోజుగా ధరిస్తున్నారు. మురుస్తున్నారు. యాంటిక్, స్టోన్, క్రిస్టల్, బ్రైడల్ అంటూ రకరకాల లోలకులు కులుకుతూ చెవులపై సయ్యాటలాడుతున్నాయి. వీటి గురించి...



చెవిదిద్దులకు కింద ఒకటి, రెండు సెంటీమీటర్ల పొడవులో వేలాడే పోగులు 1980లోనే చాలా పాపులర్ అయింది. అప్పట్లో లంగా ఓణీ వేసుకున్న ఏ అమ్మాయి చెవిని చూసినా బుట్టలు, పంజరాల్లాంటి పెద్ద పెద్ద పోగులే కనిపించేవి. రానురాను బంగారం మీద ఎనామిల్ పూతలు, రంగురంగుల రత్నాలూ పొదిగిన ఎన్నో రకాల జుంకీలు వచ్చాయి. అక్కడితో ఆగిపోతే కొత్త ఫ్యాషన్ ఎలా పుట్టుకొస్తుందనుకున్నారో ఏమో డిజైనర్లు, మరో మెట్టు పైకెక్కి పోగుల పొడవును భుజాలవరకూ దించి తయారుచేయడం మొదలుపెట్టారు. షాండ్లియర్‌లా పొడవుగా వేలాడుతూ పైన సన్నగా కింద కొచ్చేసరికి వెడల్పుగా ఉండేలా డిజైన్ చేసి వాటికి షాండ్లియర్ పోగులని పేరు కూడా పెట్టారు. ఇవి కనీసం నాలుగైదు సెంటీమీటర్ల పొడవుంటాయి. షాండ్లియర్ పోగుల్లో దిద్దులకు వేలాడేలా డిజైన్ చేసిన జుంకీలు మన దగ్గర బాగా పాపులర్.

పాశ్చాత్యదేశాల్లో మాత్రం పైన కొక్కెంలా ఉండి దానికి రంగుల పూసలూ, ఖరీదైన రాళ్లూ పొదిగిన జుంకీలున్నవి ఎక్కువ ప్రాచుర్యం పొందాయి. వాటిని మన దగ్గర కూడా బాగానే వాడుతున్నారు. కాకపోతే అవి ఆధునిక దుస్తుల మీదకే పరిమితం చేస్తున్నారు. పండుగలూ ఫంక్షన్ల కొచ్చేసరికి చిన్నచిన్న ముత్యాలూ, పగడాలూ, కెంపులూ, పచ్చల్లాంటి రాళ్ల పొదిగిన బంగారపు షాండ్లియర్ పోగులకే అమ్మాయిలు ఆసక్తి కనబరుస్తున్నారు. ఖరీదు కాస్త ఎక్కువైనా పర్లేదు అనుకునేవారు అచ్చంగా వజ్రాలు పొదిగిన జుంకీలనే చెవులకు తగిలిస్తున్నారు.

రంగుల మెరుపులు

జుంకీలను ఏ మెటల్‌తో చేసినా అందులో కాంతి పడగానే మెరిసే రంగుల రాళ్లను అమర్చడం షాండ్లియర్ పోగుల ప్రత్యేకత. వాటిలో తక్కువ ధరకు దొరికేలా స్టీలు, ఇత్తడితో చేసిన పోగులకు ప్లాస్టిక్ లేదా గాజు లేదా కృత్రిమంగా తయారు చేసిన రాళ్లు అమర్చినవి ఒక రకం.

బంగారం, ప్లాటినం పోగులకు ఖరీదైన రాళ్లూ, వజ్రాలు పొదిగినవి మరో రకం. ఇలాంటి వాటి ధర లక్షల్లో ఉంటుందంటే ఆశ్చర్యపోనక్కర్లేదు. వాటి అందమూ అంతకు తగినట్లే ఉంటుంది, అందుకే షాండ్లియర్ పోగులు పెడితే మరే అలంకరణా అవసరం లేదని మెడను బోసిగా ఉంచుతున్నారు నేటి యువతులు.

ప్రస్తుతం ఫ్యాషన్ సామ్రాజ్యాన్ని ఏలుతున్న ఈ షాండ్లియర్ పోగులు సినీతారల మనసునూ దోచేస్తున్నాయి. ఈ మధ్య హాలీవుడ్, బాలీవుడ్, టాలీవుడ్ అని తేడా లేకుండా సినీతారలు ఏదో ఒక సందర్భంలో షాండ్లియర్ ఫ్యాషన్‌ను చెవులకు తగిలించేస్తున్నారు. వీరిని చూశాక ఇక కాలేజీ అమ్మాయిలు పెట్టుకోకుండా ఉంటారా. రోజురోజుకీ వీటిపై క్రేజ్ మరింత ఎక్కువవుతుందంటున్నారు డిజైనర్లు. ❒







చలికాలంలో మేని సంరక్షణకు



ఎంత ఎండనైనా ఓర్చుకోగలం మనం. కానీ ఎముకలు కొరికేసే చలిని తట్టుకోవడం కష్టమే. ఇంతటి చలికాలంలో ముందు బాగా ఇబ్బంది పడేది చర్మమే. ఈ చలికాలంలో వచ్చే ఇబ్బందుల నుండి బైటపడవేసేందుకు ప్రకృతి సహజమైన ఆహారాన్ని మనం తీసుకోవాల్సి ఉంటుంది. అప్పుడే మన శరీరం చలికి తట్టుకోగల శక్తిని పొందుతుంది. మరి ఇలాంటి సందర్భాల్లో తీసుకోవలసిన ఆహారపదార్థాలేమిటో తెలుసుకుందాం!

◆ బాదంపప్పులో ఆల్ఫాలినోలిక్ యాసిడ్ అధికంగా ఉంటుంది. ఇది చర్మకణాలకు మంచి మేలు చేస్తుంది. కొత్తకణాల ఉత్పత్తిని పెంచి, ఉత్తేజంగా ఉంచుతుంది. చర్మం పాలిపోయినట్లు ఏమాత్రం కనిపించనీయదు.

◆ క్యారెట్‌లో విటమిన్-ఎ, పొటాషియం, కాల్షియం, ఫాస్ఫరస్, సల్ఫర్, సోడియమ్, బీటాకెరోటిన్ వంటి పోషకాలు సమృద్ధిగా ఉన్నాయి. ఇవి రక్తాన్ని శుద్ధిచేస్తాయి. మెరుగైన రక్తప్రసరణ, చర్మానికి కొత్తమెరుపును ఇవ్వడమేగాక ఆరోగ్యాన్ని కూడా అందిస్తుంది.

◆ ఉసిరిలో ఉండే 'సి' విటమిన్ కణజాలంలోని కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతుంది. ఈ కొల్లాజెన్ పోగులు చర్మాన్ని బాగా సాగేలా చేస్తాయి. దీని ఫలితంగా చర్మంలో ముడతలు కనిపించవు. చర్మం పాలిపోయినట్టుగానూ మారనివ్వదు.

◆ ఖర్జూరంలో లినోలిక్ యాసిడ్ అధికం. ఇది చర్మానికి తేమను బాగా అందించగలదు. ఖర్జూరం ఎక్కువగా తినడం వలన చర్మపు కాంతివంతమైన మెరుపు, నిగారింపు పెరుగుతుంది.

◆ విటమిన్-సి, ఐరన్, పొటాషియం, కాల్షియం, ఫాస్ఫరస్‌లు అధికంగా కలిగి ఉండేవి కమలాపండ్లు. వీటిలోని విటమిన్-సి, చలికాలంలో చర్మం పాలిపోయి, తెల్లగా పొడిబారిపోకుండా రక్షణనిస్తుంది. రక్తంలో ఉన్న మలినాలను కూడా బైటకు పంపించి, వ్యాధి నిరోధకశక్తిని పెంచడంలో కమలాపండ్లు బాగా ఉపయోగపడతాయి. ❒



చెలికానుక

♣ బాలింతలకు తమలపాకులు ఎక్కువగా ఇస్తే వాతం నివారిస్తుంది.

♣ గులాబీరేకుల పొడిని, జాజికాయపొడిని నిమ్మకాయ రసముతో కలిపి తీసుకుంటే గుండెకు బలం చేకూరుతుంది.

♣ మోచేతులు నల్లగా ఉంటే ఆలివ్ ఆయిల్‌తో మసాజ్ చేసి నిమ్మకాయ రసంతో రుద్దితే పోతుంది.

♣ కనుబొమల మధ్య వెంట్రుకలు పోవాలంటే ఆవాలనూనె పచ్చిపాలు నలుగుపిండి మూడింటిని మిశ్రమం చేసి ముఖానికి పట్టించండి.

♣ ముఖం మీద గుంటలుంటే కమలాఫల రసంలో దూదిని ముంచి ముఖానికి అద్దుకుంటే ముఖచర్మం పరిశుద్ధమౌతుంది.

గుంటలు పోయి ముఖానికి సౌందర్యం వస్తుంది.

♣ పెదాలు మెరుస్తూ ఉండాలంటే వెన్నతో జాపత్రి అరగదీసి దానిని పెదాలకు పూసుకోవాలి.

♣ భుక్తాయాసంతో బాధపడేవారు తాంబూలం వేసుకుంటే భుక్తాయాసం తగ్గుతుంది.

✪ నిమ్మకాయ పిండక మునుపు పావుగంట సేపు వేణ్ణీళ్లలో ఉంచితే రసం ఎక్కువ వస్తుంది. ❒

ఈడేరే వయసులో బరువెక్కితే?

రజస్వల అయ్యే వయసులో కొంతమంది అమ్మాయిలు బరువు పెరుగుతుంటారు. రజస్వల అయ్యాక మామూలు స్థితికి వచ్చేస్తారు. మరికొంతమంది అమ్మాయిలు ఆ తరువాత కూడా బరువు పెరుగుతూ ఉంటారు. బరువు బాగా పెరిగిన తరువాత కాక ముందుగానే ఈ అంశం మీద దృష్టిపెడితే, పరిష్కరించుకోవడం తేలిక అవుతుంది. దానికి ఏం చెయ్యాలో తెలుసుకుందాం!

బరువు ఎక్కువగా పెరిగితే మెన్సెస్ సక్రమంగా రాకపోయే సమస్య వస్తుంది. మెన్సెస్ సరిగ్గా రాకపోతే బరువు పెరుగుతుంది. ఇవి రెండూ ఒక దానితో ఒకటి సంబంధం కలిగి ఉంటాయి. ఈ రోజుల్లో శరీరం అలసిపోయేలా బయట ఆట లాడటం తగ్గిపోయింది. అలాకాక చిన్న వయసు నుండి ఆటలు, వ్యాయామాలు అలవాటు చేసు కుంటే బరువు బాధ తగ్గిపోతుంది. థైరాయిడ్ సమస్య ఉన్నవారు ఆ మందులే తప్పనిసరిగా వాడాలి. మెన్సెస్ సరిగ్గా రావడం లేదని హార్మోన్ మాత్రలు వాడడం మంచిది కాదు. వాటి వలన కూడా బరువు ఎక్కువగా పెరుగుతారు. మెన్సెస్ సరిగ్గా రాకపోవడానికి కారణం ఏమిటో తెలుసు కుని, అవసరం అయితే ఆయుర్వేద ఔషధాలు వాడడం శ్రేయస్కరం. నిత్యం జాగింగ్, స్కిప్పింగ్, నడక, యోగ వ్యాయామాలు ఏవో ఒకటి తప్పనిసరిగా చేయాలి. అంతేకానీ ఐశ్వర్యారాయ్‌లా, బార్బీబొమ్మలా తయారుకావాలనుకుంటూ అతిగా వ్యాయామాలు చేయడం, అసలే తిండి తినకుండా ఉండడం, భవిష్యత్తులో అనా రోగ్యానికి దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

రజస్వల అయ్యే వయసులో సహజంగా హార్మోన్ల మార్పుల వలన అమ్మాయిలలో కొంత కొవ్వు ఎక్కడకక్కడ పేరుకుంటుంది. ఇటువంటి సమయంలో శారీరక వ్యాయామాలు చేస్తూ, ఆహారంలో కొవ్వు పదార్థాలు తగ్గిస్తే, బరువుని నియంత్రించుకోవచ్చని అనేక పరిశోధనలు నిరూపించాయి. ❒



18వ పాశురం



ఉన్దు మదకళిత్తన్ ఓడాద తోళ్ వలియన్
నన్దగోపాలన్ మరుమగళే! నప్పిన్నాయ్!
కన్దమ్ కమళుమ్ కుళలీ! కడైతిఱవాయ్,
వన్దు ఎంగుమ్ కోళి యళైత్తనకాణ్, మాదవి
ప్పన్దల్ మేల్ పల్‌కాల్ కుయిలినంగళ్ కూవినకాణ్,
పన్దార్‌విరలి! ఉన్‌మైత్తునన్ పేర్‌పాడ!
శెన్దామరైక్కైయాల్ శీరార్ వళైయొలిప్ప
వన్దుతిఱవాయ్ మకిళ్ న్దేలో రెమ్బావాయ్!

తిరుప్పావై

పద్ధెనిమిదవ పాట

గురువింద పొదకింద కోయిలలు కూసె
కొక్కోరొక్కో అనుచు తొలుకోళ్లు కూసె
గజబలము, భుజబలము ఉన్న
ఓనందు కోడలా! నప్పిన్న తల్లి!
ఘల్లు ఘల్లున పాద ఘజ్జెలదర
అల్లనల్లన కంఠహారాలు కదల
చేమంతిపూబంతి చేతపట్టి
అడుగుఅడుగున సింగారమొలుకుచుండ
చిరునవ్వు మొగముపై వెలుగుచుండ
చెంగల్వ పూవంటి చేతులతో వచ్చి
దయచూపి మాపైన ద్వారాలు తెరువు
చేరి మీరిద్దరు చెండులాడేవేళ
రసరమ్య భావాల బాసలాడే వేళ
చేరి నీ పక్షాన గెలిపింతుమమ్మ
సేవచేసి మీకు తరియింతుమమ్మ.

భావం: ఏనుగులతో పోరాడే శక్తిగలిగిన, చాలా ఏనుగులు కలవాడైన, యుద్ధములో శత్రువులను చూచి వెనుకంజవేయని, భుజబలము గలిగిన నందగోపాలుడి కోడలైన, నీలాదేవిని తలుపు తెరువమంటున్నారు. కోడికూతలు వినవస్తున్నాయి. మాధవీలత ప్రాకిన పందిరిమీద, గుంపులు గుంపులుగ చేరి కోకిలలు కూస్తున్నాయి. సుగంధము వెదజల్లుతున్న కేశపాశములుగల, బంతిని చేతపట్టుకొన్న, ఎర్రతామరను పోలిన బంగారు గాజుల శబ్దముతో ఓ నీలా! సంతోషముతో నడిచివచ్చి తలుపు తీయవమ్మా! మేము నీ బావను కీర్తించుటకు వచ్చినాము"అని వెలుపలి గోపికలు నీలాదేవిని కోరుతున్నారు.

ఫలం: లక్ష్మీ కటాక్షం. ❒

ముత్యాల ముగ్గు



17 చుక్కలు
9 వరకు




లక్ష్మీప్రసన్న,
బి.ఎన్.రెడ్డినగర్,
హైదరాబాద్





కమల సంబరాజు
వెల్దండ
మహబూబ్‌నగర్,

13 చుక్కలు
7 వరకు





వీణ పుల్లమరాజు,
సీతారాంబాగ్
హైదరాబాద్,
14 చుక్కలు,
2 వరకు

కనులకింపైన రంగుల్ని అందంగా మార్చితే అది రంగుల మాలికవుతుంది. ముంగిట్లో రంగవల్లిక అవుతుంది. వచ్చే నెలలో రానున్న సంక్రాంతి సందర్భంగా ముచ్చటగొలిపే ముగ్గులకు 'చెలి' ఆహ్వానం పలుకుతోంది. ఈ సూచనలు గుర్తుంచుకోండి.

✪ ఎ4 సైజు తెల్లకాగితంపై వేయాలి.
✪ ముందుగా నల్లని ఇంక్‌తో ఔట్‌లైన్ గీసిన తరువాతే ముగ్గులో రంగులో నింపాలి.
✪ మీరు వేసిన ముగ్గులో అటుఇటు ఎన్ని చుక్కలతో మొదలెట్టాలో స్పష్టంగా రాయండి.
✪ ముగ్గుతో పాటు మీ పాస్‌పోర్ట్ సైజు ఫొటోని జతచేయండి.
✪ ఇంటర్నెట్‌లో సేకరించి, పంపే ముగ్గులు ప్రచురించబడవు.
✪ స్వయంగా మీ చేతితో వేసినగా ఉండాలి.
✪ ముగ్గు పంపిన వారి చిరునామా ఉండాలి.

మా చిరునామా:
ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్,
లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్-500080.
మెయిల్: cheli@vaartha.com



మెగాస్టార్‌కు 'మా' శుభాకాంక్షలు

నూతన సంవత్సరం సందర్భంగా మా అధ్యక్షుడు శివాజీరాజా, ఉపాధ్యక్షుడుఎంవి బెనర్జీ, సంయుక్త కార్యదర ఇశ ఏడిద



శ్రీరామ్, కల్చరల్ కమిటీ చైర్మన్ సురేష్ కొండేటి మెగాస్టార్ చిరంజీవి, మా మాజీ అధ్యక్షుడు, ఎపి మురళీమోహన్‌ను స్వయంగా కలిసి నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపారు.. ఈసందర్భంగా మా సేవలను కొనియాడుతూ, శివాజీరాజా, ఏడిద శ్రీరామ్, సురేష్‌కొండేటిలను చిరంజీవి అభినందించారు.

'ఛలో' రెండో గీతం



శంకర ప్రసాద్ మూల్పూరి సమర్పణ లో ఐరా క్రియే షన్స్ బ్యానర్‌పై నాగశౌర్య, రషిత్మ మండన్న జంటగా రూపొందుతున్న చిత్రం 'ఛలో'.. వెంకీ కుడు ముల దర్శ కుడు. ఉషా మూల్పూరి నిర్మాత. ఈ సినిమా ఫిబ్రవరి2న విడుదల అవు తోంది.. కొత్త సంవత్సరం సంద ర్భంగాయూనిట్ సినిమాలోని సెకండ్ సాంగ్‌ను విడుదల చేశారు. సీనియర్ పాత్రికేయుడు పసుపు లేటి రామారావు, బిఎ రాజు, సాంగ్‌ను విడుదల చేశారు.. పసుపు లేటి మాట్లాడుతూ, సాంగ్ చాలా బాగుందని, పెద్దహిట్ కావాలని కోరుకుం టున్నాని అన్నారు..బిఎ రాజు మాట్లాడూత, ఈ ఏడాది 2008కి ఛలో సినిమా స్వాగతం పలుకుతుం దన్నారు.. ఆల్‌రెడీ విడుదలైన ఫస్ట్‌సాంగ్ పెద్దహిట్ సాధించి మంచి పేరు తెస్తుందన్నారు.. సీనియర్ నటుడు నరేష్ మాట్లాడుతూ, టాలీవుడ్‌లో గోల్డెన్ ఎరా స్టార్ట్ అయ్యిం దన్నారు. అందరూ టాలీవుడ్‌వైపు ఆసక్తిగా గమనిస్తున్నారన్నారు.. స్క్రిప్ట విన్నపుడే సినిమా పెద్దహిట్ అవుతుందని చెప్పానని అన ఆనరు. చిత్ర సమర్పకుడు శంకర్ ప్రసాద్ మూల్పూరి మాట్లా డుతూ, ఈ ఏడాది అందరికీ మంచి జరగాలని, మాసినిమా ఛలోను ఫిబ్రవరి 2న గ్రాండ్ లెవల్‌లో విడుదల చేయనున్నా మన్నారు.. దర్శకుడు వెంకీ కుడుముల మాట్లాడుతూ, ఫస్ట్ సాంగ్‌కు మేం ఊహించిన దానికంటే మంచి రెస్పాన్స్ వచ్చిం దన్నారు.. హీరో నాగశౌర్య మాట్లాడారు.



డిఫరెంట్ క్యారెక్టర్‌లో

తెలుగు, తమిళ భాషల్లో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ టాప్ గేర్‌లో దూసుకె ళ్తున్న హీరోయిన్ కీర్తిసురేష్.. నటనకు ఆస్కారమున్న పాత్రల్ని ఎక్కువగా ఎంచుకునే ఈమె ప్రస్తుతం తమిళంలో స్టార్‌హీరో సూర్య సరసన ' తాన సెరెంద కూట్టం' అనే సినిమాలో నటిస్తోంది.. ఈచిత్రం తెలుగులో 'గ్యాంగ్' పేరుతో రిలీజ్ కానుంది.. ఈచిత్రంలో ఈమె ఒక సంప్రదాయకమైన బ్రాహ్మణ అమ్మాయి పాత్రలో కన్పించ నుందట.. ఇందులో విశేషం ఏమిటంటే ఈమె పాత్రకు సినిమాలో అసలు ఖచ్చితమైన పేరే ఉండదట.. అంతేకాక ఆమె పాత్రలో మంచి ఫన్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ ఉంటాయని టాక్.. ఈనెల 12న తమిళంతోపాటు తెలుగులో కూడ విడుదల కానున్న ఈచిత్రాన్ని యువి క్రియేషన్స్ బ్యానర్ సమర్పిస్తోంది.. విగ్నేష్ శివన్ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రానికి అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందిస్తున్నారు.

సూర్య, సాయిపల్లవి జోడీగా

ప్రముఖ నటుడు సూర్య, సాయిపల్లవి కాంబినేషన్‌లో దర్శకుడు సెల్వ రాఘవన్ దర్శకత్వంలో రీసెంట్‌గాఖాకీ వంటి హిట్ చిత్రాన్ని అందించిన డ్రీమ్ వారియర్ పిక్చర్స్ ఎస్.ఆర్.ప్రభు ఎస్ఆర్ ప్రకాష్ బాబుల కొత్త చిత్రం షూటింగ్ సోమవారం ప్రారంభ మైంది.. సీనియర్ హీరో శివకుమార్, సూర్య, కార్తీ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. హీరో సూర్య క్యారెక్టర్‌కి కూడ మంచి ఇంపార్టెన్స్ ఉంటుందన్నారు. దర్శకుడు సెల్వరాఘవన్ మాట్లాడుతూ, సూర్య లాంటి వెర్సటైల్ హీరోతో సినిమా చేయటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కథకు సూర్య ఒక్కరూ యాప్ట్ అని సినిమా చూశాక తెలుస్తుందన్నారు. నిర్మాతలు ఎస్ఆర్ ప్రకాష్‌బాబు, ఎస్ఆర్ ప్రభు మాట్లాడుతూ, సూర్య, సాయిపల్లవి, సెల్వరాఘవన్ కాంబినేషన్‌లోవస్తున్న



మాట్లాడుతూ తన గత 35 చిత్రాలకు భిన్నంగా ఈచిత్రం ఉంటుందన్నారు.. సెల్వరాఘవన్‌చెప్పిన కథ చాలా ఎక్సైటింగ్‌గా ఉందన్నారు.. కమర్షియల్ వాల్యూస్ ఉంటూ అందరినీ ఆకట్టుకునే చిత్రంగా ఉంటుందన్నారు. ఇందులో హీరోయిన్‌గా సాయిపల్లవి మంచి సినిమా అన్నారు. సూర్య కెరీర్‌లో పెద్దహిట్ అయ్యేలా దర్శకులు ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారన్నారు.. జనవరి 18న రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించి దీపావళికి చిత్రం రిలీజ్ చేసేలా ప్లాన్ చేస్తున్నామన్నారు..

కొత్తగా 'నా లవ్‌స్టోరీ'



అశ్వినీ క్రియేషన్స్ పై కె.శేషగిరిరావు నిర్మిస్తున్న చిత్రం 'నా లవ్‌స్టోరీ'.. నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలియజేస్తూ టీజర్‌ను విడుదల చేశారు.. కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు మారుతి సోషల్ మీడియాలో ఈ టీజర్‌ను లాంచ్ చేశారు.. కొత్తగా అన్పించే ఈ ప్రేమకథ తప్పకుండా ప్రేక్షకులను అలరిస్తుందని అభినం దించారు. ఈచిత్రం దర్శకుడు జి.శజవ గంగాధర్ మాట్లాడుతూ, తాను శివ శక్తి దత్త, సి.ఉమామహే శ్వరావు, ఈశ్వర్‌రెడ్డి, తుమ్మల రమేష్ వంటి ప్రముఖుల దగ్గర పనిచేశానని, మారుతి గారి చేతులమీదుగా టీజర్ లాంట్ అవటం చాలా సంతోషంగా ఉంద న్నారు.. కథ, కథనం మారుతి గారు అడిగి తెలుసుకుని చాలా అభినందించారని తెలిపారు.

మహీధర్, సోనాక్షి సింగ్‌లను హీరోహీరోయిన్లుగా పరిచయం చేస్తూ

బృందావనమది అందరిది



జస్ట్ ఎంటర్‌టైన్‌మెంట్ క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ తేజ డైమండ్స్ సికింద్రాబాద్ అధినేత శ్రీనివాస్ వంగల మరియు ప్రభాకర్‌రెడ్డి కుమార్తె (ఎన్నారై) నిర్మాతలుగా లగడపాటి శ్రీధర్ ఆశీస్సులతో సక్సెస్‌ఫుల్ రచయిత శ్రీధర్ సీపాన దర్శకుడిగా పరిచయం అవుతున్న చిత్రం 'బృందావన మందరిది'. ఈచిత్రం ప్రధ్యాన నటీనటులను ఇప్పటివరకు ప్రకటించ లేదు.. కాగా సోమవారం నూతన సంవత్సరం రోజున ప్రకటిం చారు.. ఈ సందర్భంగా దర్శకుడు శ్రీధర్ మాట్లా డుతూ, మా చిత్రం ప్రధాన తారాగణాన్ని ఇవాళ ప్రకటించటం చాలా ఆనందంగా ఉందన్నారు.. మెయిన్ హీరో సిద్ధు (గుంటూరు టాకీస్ ఫేం), రెండవ కీరోల్ మాస్టర్ విక్రమ్ ప్రముఖ నిర్మాత లగడపాటి శ్రీధర్ కుమారుడు చైల్డ్ ఆర్టిస్టుగా విక్రమ్ చేసిన రుద్రమదేవి, రేసుగుర్రం, పటాస్, వంటి చిత్రాల్లో బాగా నటించాడని అన్నారు.. మూడవ ఆర్టిస్టుగా రన్‌రాజా రన్ ఫేం సీరత్‌కపూర్‌ను, నాలుగో పిల్లర్ పృధ్వీ.. అని అన్నారు. డిసెంబర 29 నుంచి షూటింగ్ హైదరా బాద్‌లో జరిగిందని ఈచిత్రాన్ని సంక్రాంతి కానుకగా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేస్తున్నా మన్నారు.. జనవరి 20 నుంచి రెగ్యులర్ షూటింగ్ జరుగుతుందని అన్నారు.

న్యూఇయర్ గిఫ్ట్ ఫస్ట్‌లుక్




డాక్టర్ మోహన్‌బాబు ప్రధానపాత్రలో నటిస్తున్న చిత్రం 'గాయత్రి'. ఈచిత్రంలో మంచి విష్ణు ఓ పవర్‌ఫుల్ పాత్రలో నటిస్తున్నసంగతి తెలిసిందే.. ఆయన సరసన తొలిసారిగా శ్రియ నటిస్తుం డటం విశేషం.. కొత్త సంవత్సరం కానుకగా ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు.. మదన్ ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తుండగా, ఎస్ఎస్ థమన్ సంగీతం సమకూర్చారు.. అనసూయ భరధ్వాజ్, నిఖిల విమల్ , బ్రహ్మానం దం ఇతర ముఖ్యపాత్రల్లో కన్పించను న్నారు. ఫిబ్రవరి 9న ప్రేక్షకుల ముందుకు ఈచిత్రంరానుంది.. గాయత్రి చిత్రాన్ని డాక్టర్ ఎం .మోహన్‌బాబు తన ప్రతిష్టా త్మక బ్యానర్ శ్రీలక్ష్మీ ప్రసన్న పిక్చర్స్‌పై నిర్మిస్తుండగా, ఆరి యానా , వివియానా విద్యా నిర్వాణ సమర్పిస్తున్నారు.

ఫిల్మ్‌నగర్‌లో జోష్



ఫిల్మ్‌నగర్ కల్చరల్ సెంటర్‌లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయ భాను వ్యాఖ్యా తగా ప్రారంభమైన వేడుకల్లో మల్లికార్జున్, గోపి, పూర్ణి, , సాయి చరణ్, హరిణి, పవన్ చరణ్, సాహితీ చాగంటి, జాహ్నవి, తెలుగు సినిమాల్లోని పాటలు పాడారు. అధ్యక్షుడు డాక్టర్ కెఎల్ నారా యణ కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, సాంస్కృ తిక విభాగాల సమన్వయకర్త శైలజ, ముళ్లపూడి మోహన్, తుమ్మల రంగారావు, కాజా సూర్యనారాయణ. శివారెడ్డి, డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, హరిప్రసాద్, సురేష్ కొండేటి, బాలరాజు, పెద్దిరాజు, ప్రసన్నకుమార్ ,భగీరథ తదితరులు పాల్గొన్నారు.

58లోనూ ఫిట్నెస్ అదిరే!



టాలీవుడు సీనియర్ స్టార్ హీరోల్లో ఇప్పటికీ కుర్ర హీరోలకి కూడ ఛాలెంజింగ్‌గా అన్పించేలా ఫిట్నెస్ లెవల్స్, మైంటైన్ చేసే హీరో అక్కినేని నాగార్జున,.. ఎప్పటికపుడు లుక్స్ మీద బాడీ మీద శ్రద్ధ పెడుతూ నవ మన్మధుడిలా కన్పిస్తుంటారాయన,., ఆయన ఫిట్నెస్ ఏస్థాయిలో ఉందో కల్లకు కట్టే ఒక ఫొటో సోమవారం నుంచి సోషల్ మీడియాలో తెగ హడావుడి చేస్తోంది.. ఆ ఫొటోను గత ఏడాది అనుభవాలను గుర్తుచేసుకుంటూ నాగార్జున స్వయంగా పోస్ట్‌చేశారు.. ఆ ఫొటోలో ఆయన దాదాపు సిక్స్‌ప్యాక్‌లో కన్పిస్తూ 58 ఏళ్ల వయసులో కూడ ఈ స్టాయి ఫిట్నెస్ ఏంటి అనేలా అందరినీ అబ్బురపరుస్తున్నారు. కాగా ప్రస్తుతం ఆయన ఆర్జీవితో చేస్తున్న పోలీసు స్టోరీ బ్యాక్‌డ్రాప్ ఉండే సినిమా, నానితో కలిసి చేయనున్న మల్టీస్టారర్‌లో సిక్స్‌ప్యాక్‌తో దర్శనమిస్తారో వేచిచూడాల్సి ఉంది.

మరో షాకింగ్ పోస్ట్



దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ తాజాగా న్యూ ఇయర్ విషెస్ చెప్పేవారిని ఉద్దేశించి తన ఫేస్‌బుక్ ఖాతాలో ఓ షాకింగ్ పోస్ట్ పెట్టారు.. 'హ్యాపీ న్యూ ఇయర్' అని చెప్పటం ద్వారా ఒక వ్యక్తి జీవితం సంతోషమయం అవు తుందని నమ్మే మొద్దులకు 'ఐ విష్ ఎ వెరీ అన్ హ్యాపీ న్యూ ఇయర్'.. ఇతరుల సంతోషం శ్రేయస్సు గురించి ప్రజలు నిజంగా ఆలోచించేవారే అయితే వారు తమ డబ్బును తమ విలువైన వస్తువులను దానం చేసేయాలి.. కానీ ఎవరూ ఆ పని చేయరు.. శుభాకాంక్షలు మాత్రం చెబుతారు.. ఎందుకంటే వాటిని ఉచితంగా చెప్పొచ్చుగా.. అని వర్మ తనదైన శైలిలో ఘాటుగా విమర్శలు గుప్పించారు.. అంతేకాదు.. తన ఫిలాసఫీని ఫాలో అయ్యేవాళ్లకి మాత్రం వర్మ నూతన శుభాకాంక్షలు చెప్పి షాకిచ్చారు.. 'హ్యాపీ న్యూ ఇయర్ అని చెప్పటం వల్ల మిగతావారు సంతోషంగా ఉంటారు అని నమ్మని వారందరికీ హ్యాపీ న్యూ ఇయర్ అంటూ వర్మ మరోపోస్ట్ చేశారు.. వర్మ పోస్టులు ఇపుడు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

మళ్లీ కొడుకు పుట్టాడు..



హీరో మంచు విష్ణు మరోసారి తండ్రి అయ్యారు. సోమవారం సాయంత్రం మంచు విష్ణు భార్య విరోనిక మగబిడ్డకు జన్మనిచ్చారు.. తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారు.. ఇప్పటికే ఇద్దరు కుమారులను కలిగిన విష్ణు ఈసారి కూడ తనకు ఆడపిల్లే పుట్టాలని కోరుకుంటున్నట్టు సోషల్ మీడియాలో వెల్లడించిన విషయం తెలిసిందే.. ఈ విషయం గురించి ఆయన మాట్లాడుతూ చాలా మంది తనకు కొడుకు పుడితే వారసుడంటాడని సన్నిహితులు చెప్పారు.. వాళ్లందరికీ తను సమాధానం ఇస్తూ.. 'నాకు ఇద్దరు వారసురాళ్లు ఉన్నారు.. ఆరియానా, వినియానా, ఇంకో అమ్మాయి పుడితే మూడో వారసులరాలు అవుతుంది.. అబ్బాయి పుడితే వారసుడు అవుతాడు.. వారసత్వానికి అమ్మాయి, అబ్బాయి తేడాలేదని తెలిపిన సంగతి తెలిసిందే.

ఐదు నెలల గరిష్టానికి రూపాయి

ముంబై, జనవరి 1: కొత్త ఏడాది ఆరంభంలో ఈక్విటీ మార్కెట్లు నిరాశ పరిస్తే దేశీయ కరెన్సీ మాత్రం ఉత్తేజాన్ని ఇచ్చింది. డాలర్ మారకంలో రుపీ సుమారు 5నెలల గరిష్టాన్ని తాకింది. డాలర్‌తో పోలిస్తే 63.65స్థాయిని నమోదుచేసింది. ఆగస్టు, 2017తరువాత ఈస్థాయిని తాకింది. అంతేకాకుండా 2018 సంవత్సరంలో రూపాయి విలువ మరింత పుంజుకుంటుందని ఎనలిస్టులు పేర్కొనడం విశేషం. డాలర్ మారకంతో రూపాయి మారకం విలువ డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి ఐదు నెలల గరిష్ట స్థాయికి



చేరింది. శుక్రవారం 21 పైసలు పెరిగి 63,87వద్ద ముగిసింది. కాగా సోమవారం 41పైసలు పెరిగి 63,63 స్థాయిని తాకింది. అమెరికన్ కరెన్సీ డాలర్‌లో బ్యాంకర్లు, ఎగుమతిదారులు భారీ అమ్మకాలు తదితర కారణాలు దేశీయ కరెన్సీకి సానుకూలంగా మారాయని నిపుణుల అంచనా. అటు దేశీయ ఈక్విటీ మార్కెట్ల నుంచి రూపాయికి మద్దతు లభించింది. బిఎస్ఇ సెన్సెక్స్, ఎన్ఎస్ఇలో నిఫ్టీ భారీ నష్టాల్లో ముగిసినప్పటికీ మార్కెట్లు స్థిరంగా ఉండడం రూపాయికి లాభించింది. 2017లో రూపాయి ఎగిసింది. అలాగే డాలర్ కూడా ఇతర గ్లోబల్ కరెన్సీలతో పోలిస్తే లాభాలనే గడించింది. మరోవైపు 2018 మొదటి త్రైమాసికంలో రూపాయి 63స్థాయికి చేరుతుందని ఫారెక్స్ సలహా సంస్థ ఐఎఫ్ఎ గ్లోబల్ పేర్కొంది. 2018 సంవత్సరం రూపాయికి సానుకూలంగా ఉండనుందని ఫారెక్స్ ఎడ్వైజరీ సంస్థ తెలిపింది.

2017లో ఎంట్రీ..2018లో లాభాలు

ముంబై, జనవరి 1: 2017లో స్టాక్ మార్కెట్లలో ప్రవేశించిన కొన్ని ఐపిఒలు బాగా లాభాలు తెచ్చిపెట్టిన సంగతి తెలిసిందే. కానీ వాటిలో కొన్ని ఐపిఒలు లాభాలు పంచలేదు. అలాంటివి కొన్ని ఈ కొత్త సంవత్సరంలో బాగా లాభాలు పంచుతాయని అనలిస్టులు చెప్తున్నారు.

కొచ్చిన్ షిప్‌యార్డ్

షిప్ బిల్డింగ్, మరమ్మత్తుల రంగంలో కొచ్చిన షిప్‌యార్డ్ లాభాల బాటలో పయనిస్తూ సంస్థ రూ.228కోట్ల అప్పున్న ఈ సంస్థ నగదు నిల్వ చూస్తే రూ.2వేల కోట్లుగా నమోదు అయ్యాయి. రక్షణ రంగంతో పాటు భారీ వెస్సెల్స్‌పై దృష్టిపెట్టింది. రూ.5400కోట్ల యాంటి సబ్ మెరైన్ షిప్ ప్రాజెక్టులో అతి తక్కువ ధర కోట్ చేసిన సంస్థగా కొచ్చిన్ షిప్‌యార్డ్ ఆవిర్భవించడం విశేషం. దీంతో కొచ్చిన్ షిప్‌యార్డ్ ఆర్డర్ విలువ రూ.2600కోట్లకి చేరింది.

హెచ్‌డిఎఫ్‌సి స్టాండర్డ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ

సురక్షిత పాలసీల రంగంలో తిరుగులేని ఆధిపత్యం వహిస్తోంది. విశాలమైన పంపిణీ వ్యవస్థ, ఇతర సంస్థలతో విక్రయ ఒప్పందాలు సంస్థకి అదనపు అర్హతలు బీమా ఉత్పత్తులతోపాటు ఇతర పొదుపు పథకాల మేళవింపుతో హెచ్‌డిఎఫ్‌సి స్టాండర్డ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ వినియోగదారులలో మంచి గుర్తింపు కలిగవి ఉంది. దీంతో రానున్న త్రైమాసికాలలో మంచి ఆదాయం ఆర్జించి షరు ధర బాగా పెరుగుతుందని అంచనా.

గోద్రెజ్ ఆగ్రోవెట్

జంతువుల ఆహారం, వ్యవసాయసంబంధిత ఉత్పత్తుల రంగంలో వ్యాపారం చేస్తోన్నసంస్థలు చాలాతక్కువ. అయితే ఈ రకమైన ఉత్పత్తుల అమ్మకాలు లాభదాయకత, రాబడికి మాత్రం ఎక్కువ అవకాశంఉంది. గోద్రెజ్ ఆగ్రోవెట్ వ్యాపారంలో 53శాతం జంతువుల ఆహారం విక్రయాల ద్వారానే వస్తుంది. ఇక స్టాక్ మార్కెట్లలో అయితే వేరే సంస్థ లేదు. షేర్లు, అప్పులనిష్పత్తి అయితే 0.7శాతం. అందుకేరానున్న రోజుల్లో ఈ సంస్థ షేర్లు మంచి రాబడినిస్తాయని వ్యాపార విశ్లేషకుల అంచనా.



ఎస్.చాంద్ అండ్ కంపెనీ

విద్యారంగంలోని పుస్తకాల ప్రచురణ రంగంలో ఉన్న ఎస్‌చాంద్ 9500 పుస్తకాలతో భారీ కేటలాగ్ నిర్వహిస్తోన్న చరిత్ర సొంతం. ఎస్‌చాంద్ పంపిణీ వ్యవస్థ కూడా 6500మంది పంపిణీదారులతో తన వ్యాపారం నిర్వహిస్తోంది. ప్రవేట్ పాఠశాలలు విద్యారంగంపై పెట్టే ఖర్చు ఎక్కువ అవుతుండడం ఈ సంస్థకి ప్రయోజనకారి కాగలదు. డిజిటల్ రంగంలో నిధులను ఖర్చు పెట్టడం సంస్థ వ్యాపార పురోగతికి దోహద పడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

సెక్యూరిటీ అండ్ ఇంటలిజెన్స్ సర్వీసెస్

ఎస్ఐఎస్ లిస్టెడ్ కంపెనీల్లో అతిపెద్ద రక్షణ సేవలు అందిస్తున్న సంస్థ. రక్షక భటులకు ప్రాధాన్యత పెరుగుతున్న నేపథ్యంలో ఈ సంస్థ వ్యాపారం బాగా పెరుగుతుందని అంచనా. వస్తువు, సేవల పన్ను అమలు తర్వాత వ్యవస్థీకృత రక్షణ సంస్థల సేవలకు ఎక్కువ వ్యాపారం అవకాశాలు పెరిగాయి. అలా సెక్యూరిటీ అండ్ ఇంటలిజెన్స్ సర్వీసెస్ షేరు పెరుగుదలకి దోహదపడుతుందని చెబుతున్నారు.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
కోల్‌ఇండియా	266.45	1.31
టాటాపవర్	97.15	3.52
రిల్‌ఇన్‌ఫ్రా	572.85	3.45
క్రిసిల్	1891.70	1.01
భెల్	95.00	2.59
బాటాఇండియా	753.45	0.86
జిందాల్‌స్టీల్	206.15	0.59
విప్రో	317.75	1.39
జెట్‌ఎయిర్‌వేస్	842.75	1.38
ఐఒబి	22.55	1.35
ఎన్‌ఎండిసి	140.75	2.07

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

ఐడియా	104.85	-3.10
హావెల్స్	555.25	-1.23
టాటాస్టీల్	723.70	-1.19
ఇన్‌ఫ్రాటెల్	370.05	-2.01
ఒఎన్‌జిసి	192.40	-1.16
ఐసిఐసిఐబ్యాంకు	310.55	-1.10
టిసిఎస్	2654.65	-1.69
గ్రాసిమ్	1145.35	-1.61
ఇక్రా	3916.30	-0.92
గ్లాస్కో	2458.25	-0.91
డిఎల్ఎఫ్	256.70	-1.02

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	94
డ్రెస్స్‌డ్	(Dressed)	109
విత్ స్కిన్	(with skin)	153
స్కిన్‌లెస్	(Skinless)	180

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (2 - 1 - 2018) NECC RATES

వందకు, రూ.లలో		Rs.per 100 eggs
హైదరాబాద్	350	Hyderabad
(రిటైల్ ధర రూ.4.10		(Retail Price Rs.4.10)
విజయవాడ	360	Vijayawada
గోదావరి	360	Godavari
విశాఖపట్నం	366	Visakha
వరంగల్	351	Warangal
చిత్తూరు	368	Chittoor
చెన్నై	375	Chennai
ముంబయి	390	Mumbai
న్యూఢిల్లీ	400	New Delhi
కోల్‌కతా	400	Kolkata
బెంగళూరు	375	Bangalore
నమక్కల్	385	Namakkal

బులియన్ ధరలు

	1 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29820	29620
22 క్యారెట్లు (10గ్రా)99.5	27940	27740
వెండి .999 (కేజీ)	41428	40641
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29810	29590
22 క్యారెట్లు (10గ్రా)99.5	27930	27710
వెండి .999 (కేజీ)	41435	40633
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	29830	29610
22 క్యారెట్లు	27950	27730
వెండి బార్ (కేజీ)	41466	40656
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	29860	29640
22 క్యారెట్లు (10గ్రా)	27980	27760
వెండి (కేజీ)	41467	40652
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29830	29610
22 క్యారెట్లు (10గ్రా)99.5	27950	27730
వెండి .999 (కేజీ)	41428	40641
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	29830	29610
22 క్యారెట్లు	27950	27730
వెండి బార్ (కేజీ)	41428	40641

న్యూ ఇయర్ పసిడి మెరుపులు!

ముంబై, జనవరి 1: 2017 చివర్లో మళ్లీ జెరందుకున్న బంగారం ధరలు మెరుస్తున్నాయి. ప్రస్తుతం ఔన్స్ 31.1గ్రాములు పసిడి సాంకేతికంగా కీలకమైన 1300డాలర్లను మరోసారి అధిగమించింది. న్యూయార్క్ కామెక్స్‌లో ఔన్స్ పసిడి 0.9శాతం (12డాలర్లు) ఎగసి 1309డాలర్ల వద్ద ట్రేడవుతోంది. వెండి సైతం ఔన్స్ మరింత అధికంగా 1.3శాతం జంప్‌చేసి 17.15డాలర్ల వద్ద కదులుతోంది. గత వారాంతాన బంగారం ధర ఊపందుకుంది. న్యూయార్క్ కామెక్స్‌లో మూడు నెలల గరిష్టానికి చేరింది. ఉత్తర కొరియాతో తిరిగి పెరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో డాలరు బలహీనపడింది. దీంతో సంక్షోభ పరిస్థితుల్లో ఆందోళనల నేపథ్యంలో డాలరు బలహీనపడింది. దీంతో సంక్షోభ పరిస్థితుల్లో ఇన్వెస్టర్లను ఆకట్టుకునే బంగారం బలపడింది. ఇంట్రాడేలో 1309 డాలర్లను తాకినప్పటికీ చివర్లో కాస్త వెనకడుగువేసి 1297 డాలర్ల వద్ద ముగిసింది. వెరసి 2017లో మొత్తంగా 10శాతంపైగా పురోగమించింది. దేశీయ మార్కెట్లోనూ పసిడి ధరలు మెరుస్తున్నాయి. ఎంసిఎక్స్‌లో 10గ్రాముల ఫిబ్రవరి ఫ్యూచర్స్ రూ.153 ఎగసి రూ.29,165కు చేరగా, వెండి కిలో మార్చి ఫ్యూచర్స్ రూ.317పుంజుకుని రూ.39,223ను తాకాయి.



పన్ను చెల్లింపుదారుల కోసం కొత్త హెల్ప్‌లైన్

న్యూఢిల్లీ, జనవరి 1: ఆదాయపన్ను శాఖ ఇ-ఫైలింగ్‌లో పన్ను చెల్లింపుదారుల కోసం ఒక కొత్త హెల్ప్‌లైన్‌ను ప్రకటించింది. ఈ మేరకు ఇ-ఫైలింగ్ కోసం హెల్ప్‌డెస్క్ నంబర్లను మారుస్తున్నామంటూ సోమవారం ఒక నోటిఫికేషన్ జారీచేసింది. తాజానోటిఫికేషన్ ప్రకారం ఇ-ఫైలింగ్ (ఆన్‌లైన్ ద్వారా) పన్ను వివరాలను నమోదు చేసుకునే వారికోసం ఆదాయపన్నుశాఖ కొత్త హెల్ప్‌లైన్ నంబర్‌ను ప్రకటించింది. అడ్వైజరీ ద్వారా ఐటిశాఖ నేడు కొత్త నంబర్లతో ఈ ప్రకటన జారీ చేసింది. టోల్ ఫ్రీ నంబర్ 1800030025, డైరెక్ట్ నంబర్ 918046122000 కొత్త నంబర్లుపన్ను చెల్లింపుదారులకు అందుబాటులోఉంటాయని ఐటీశాఖ వెల్లడించింది.



నోకియా నుంచి 5స్మార్ట్‌ఫోన్లు

ముంబై, జనవరి 1: స్మార్ట్‌ఫోన్ వ్యాపారాల్లోకి నోకియా గతేడాది జనవరి 1కి రీఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. 2017లో మార్కెట్లోకి పునఃప్రవేశమైన తర్వాతనోకియా బ్రాండులో బడ్జెట్, ప్రీమియం సెగ్మెంట్లలో పలు స్మార్ట్‌ఫోన్లు వినియోగదారుల ముందుకు వచ్చాయి. 2018లో కూడా 2017 వ్యూహాన్నే పాటించనున్నట్లు హెచ్‌ఎండీ గ్లోబల్ ప్రకటించింది. ప్రస్తుతం హెచ్‌ఎండీ గ్లోబల్ హైఎండ్ ఫోన్ నోకియా 9పై పనిచేస్తుందని, నోకియా 6, ఆండ్రాయిడ్ గో ఆధారిత నోకియా 1ను లాంచ్‌చేసేందుకు సిద్ధమవుతుందన్న సంగతి తెలిసిందే. తాజాగా నోకియా 4, మరో హైఎండ్ ఎడిషన్ నోకియా 7ప్లస్ స్మార్ట్‌ఫోన్లను కూడా లాంచ్ చేయబోతుందని తెలుస్తోంది. నోకియా కెమెరా యాప్ ఈరెండు స్మార్ట్‌ఫోన్లను ధృవీకరించినట్లు గిమొయైనా రిపోర్టు పేర్కొంది. నోకియా అతిపెద్ద వెర్షన్‌లో, స్నాప్‌డ్రాగన్ 660తో రూపొందుతుందని ఈ కెమెరా యాప్ పేర్కొంది. నోకియా 4 గురించి మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి వివరాలు తెలియరాలేదు. ఈఏడాది లాంచ్‌చేసేందుకు ఐదు కొత్త స్మార్ట్‌ఫోన్‌లపై హెచ్‌ఎండీ నోకియా 1ఫోన్లతో నోకియా 9ను హెచ్‌ఎండీ గ్లోబల్ ప్రకటిస్తుందని తెలిసింది. నోకియా 4, నోకియా 7ప్లస్ ఈఏడాది ద్వితీయార్థంలో ప్రవేశపెట్టొచ్చని తెలుస్తోంది. హైఎండ్ స్మార్ట్‌ఫోన్‌గా రాబోతున్న నోకియా 9, 5.5అంగుళాల ఓలెడ్ ప్యానల్, బెజెల్ లెస్ డిస్‌ప్లే, క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 835, 3,250 ఎంఏహెచ్ బ్యాటరీ, ఫాస్ట్‌ఛార్జింగ్ టెక్నాలజీ, వెనుకవైపు డ్యూయల్‌కెమెరాను కలిగి ఉండబోతుంది.



అత్యంత లాభదాయక స్మార్ట్‌ఫోన్ కంపెనీలివే!

న్యూఢిల్లీ, జనవరి 1: స్మార్ట్‌ఫోన్‌కు డిమాండ్ పుంజుకున్న నేపథ్యంలో కంపెనీలు కూడా భారీ ఎత్తునే లాభాలను ఆర్జిస్తున్నాయి. ఒక్కో యూనిట్ విక్రయంతో, కంపెనీ పొందే లాభాలు భారీ ఎత్తునే ఉన్నాయని రీసెర్చ్ కంపెనీ కౌంటర్ పాయింట్ తాజా సర్వే ర్యాంకింగ్స్‌ను పేర్కొన్నాయి. ఇప్పటివరకు రెండు దిగ్గజ కంపెనీలు ఆపిల్, శాంసంగ్ మాత్రమే లాభాలను షేర్ చేసుకోగా, ప్రస్తుతం చైనీస్ కంపెనీలు కూడా స్మార్ట్‌ఫోన్ మార్కెట్‌లో తమ సత్తాను చాటుతున్నాయి. తొలిసారి సింగిల్ క్వార్టర్‌లోనే క్యూ3 2017 చైనీస్ బ్రాండులు 1.5బిలియన్ డాలర్ల లాభాలను అధిగమించాయి. మొబైల్ హ్యాండ్‌సెగ్ ఇండస్ట్రీ లాభాల్లో ఆపిల్ మరోసారి తన సత్తా చాటింది. 60శాతం షేరుతో ఇది మళ్లీ అగ్రస్థానంలో నిలిచింది. కానీ గతేడాది ఇదే క్వార్టర్‌లో ఆపిల్‌కు ఉన్న లాభాలు 86శాతం నుంచి60శాతానికి తగ్గిపోయాయి. ఒక్కో ఐఫోన్ విక్రయంతో ఆపిల్ 150డాలర్ల లాభాన్ని ఆర్జించిందని కౌంటర్ పాయింట్ పేర్కొంది. హాలిడే సీజన్ క్వార్టర్‌లో మరింత పెరుగుతాయని అంచనా వేస్తోంది. నోట్ 8 సిరీస్‌తో ఈ ఏడాది మూడో క్వార్టర్‌లో శాంసంగ్ చాలా బలంగా మార్కెట్‌లోకి వచ్చింది. గెలాక్సీ ఎస్8సిరీస్ కూడా మంచి ప్రదర్శన కనబరుస్తున్నాయి. గెలాక్సీ నోట్7తో 2016 మూడో క్వార్టర్లఓ నష్టాలను పొందినప్పటికీ, ఈ కపంఎనీ మంచి లాభాలనే పొందినట్లు తెలిసింది. నోట్8, జేసిరీస్ స్మార్ట్‌ఫోన్లకు మంచి డిమాండ్ ఉన్నట్లు ఈ కంపెనీ పేర్కొంది.



వాట్సాప్ డౌన్..ట్విట్టర్ రియాక్షన్

న్యూఢిల్లీ, జనవరి 1: కొత్త ఏడాదిలోకి అడుగుపెట్టిన తరుణంలో ప్రముఖ మెసేజింగ్ సర్వీస్ యాప్ వాట్సాప్ క్రాష్‌డౌన్ అయింది. న్యూఇయర్ విషెస్ వెల్లువెత్తడంతో ఒక్కసారిగా ఈ యాప్‌లో సాంకేతిక సమస్యలు ఏర్పడ్డాయి. దాదాపు రెండు గంటల పాటు నిలిచిపోయిన వాట్సాప్ సేవలు మళ్లీ పునరుద్ధరణ అయ్యాయి. వాట్సాప్ సేవలు డౌన్‌కావడంపై ట్విట్టరక్ష యూజర్లు భారీ ఎత్తున ఛలోక్తులు పేలారు. ఆధార్ నంబర్ లింక్‌చేయని లెజెండ్స్ అందరికీ వాట్సాప్‌డౌన్ అయింది. వాట్సాప్‌ను అన్‌ఇన్‌స్టాల్, రీఇన్‌స్టార్ చేస్తున్న ప్రజలందరూ రెండు నిమిషాలు మౌనం పాటించండి. 2018లో ఉగ్రవాదం, పేదరికం, గ్లోబల్ వార్మింగ్ వంటివి చాలా ఎదుర్కోవాలి. కానీ 2018 మొదటి విషయం వాట్సాప్ డౌన్ అవడం. ఇది చాలా గొప్ప ప్రారంభం. రజనీకాంత్ రాజకీయాల్లోకి ప్రవేశించే వార్త, వాట్సాప్‌కు చాలా ఆలస్యంగా చేరినట్టు ఉంది. ఇలా ట్విట్టర్ యూజర్లు వాట్సాప్‌పై ఛలోక్తులు విసిరారు.

ఫ్లాట్ మార్కెట్లో దుమ్మురేపుతున్న అడాగ్ షేర్లు

ముంబై, జనవరి 1: సెంటిమెంటును ప్రభావితం చేయగల అంశాలు కొరవడిన నేపథ్యంలో మార్కెట్లు మరీ ఫ్లాట్‌గా ట్రేడవుతున్నాయి. అయితే ఇలాంటి మందగమన మార్కెట్లోనూ అనిల్ ధీరూబాయ్ అంబానీ గ్రూప్ (అడాగ్) కౌంటర్లు మళ్లీ జోరందుకున్నాయి. అన్న ముఖేష్ అంబానీతో జత కట్టిన వార్తలతో ఇప్పటికే భారీ ర్యాలీ తీసిన రిలయన్స్ కమ్యూనికేషన్స్ బాటలో ఇతర కౌంటర్లూ లాభాల దుమ్ము రేపుతున్నాయి. ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు క్యూ కట్టడంతో పలు షేర్లు 25శాతం వరకూ ఎగశాయి. బిఎస్ఇలో అలాగే కంపెనీ రిలయన్స్ కేపిటల్ 5.2శాతం పెరిగి రూ.609వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.612 వరకూ పురోగమించింది. రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ దాదాపు 5శాతం జంప్‌చేసి రూ.580 వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.583 వరకూ ఎగసింది. ఇక రిలయన్స్ పవర్ 25శాతం దూసుకెళ్లి రూ.63వద్ద కదులుతోంది. రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ 10శాతం ఎగసి రూ.100 వద్ద ట్రేడవుతోంది. మొదట రూ.102 వరకూ పెరిగింది. ఈ బాటలో రిలయన్స్ నావల్ సైతం 25శాతం దూసుకెళ్లి రూ.62వద్ద ట్రేడవుతోంది. రిలయన్స్ నిప్పన్‌లైఫ్ 2.3శాతం పెరిగి రూ.306వద్ద ట్రేడవుతోంది. రిలయన్స్ కమ్యూనికేషన్స్ 2.6శాతం పుంజుకుని రూ.37.2వద్ద ట్రేడవుతోంది. రిలయన్స్ పవర్, రిలయన్స్ నిప్పన్‌లైఫ్ 52వారాల గరిష్టాలను తాకగా, గత నెల రోజుల్లో ఆర్‌కామ్ కౌంటర్ మూడు రెట్లు ఎగసింది. రూ.12.4నుంచి రూ.37కు దూసుకెళ్లింది. రిలయన్స్ జియోకు టవర్లు, స్పెక్ట్రమ్ విక్రయంతోపాటు మీడియా కన్వర్జెన్స్ నోడ్ ఆస్తుల అమ్మకానికి ఒప్పందం కుదుర్చుకోవడం ఆర్‌కామ్ కౌంటర్‌కు ప్రోత్సాహం ఇచ్చింది.



కొత్త ఏడాది నష్టాలతో షురూ!

ముంబై, జనవరి 1: రోజంతా నామమాత్ర కదలికలకే పరిమితమైన దేశీయస్టాక్ మార్కెట్లు చివర్లో ఉన్నట్టుండి ఖంగుతిన్నాయి. ప్రపంచమార్కెట్లు సెలవుల్లో ఉండటంతో చివరి వరకూ ఆచితూచి వ్యవహరించిన ట్రేడర్లు చివరి అర్థగంటలో మూకుమ్మడిగా అమ్మకాలకు దిగడంతో మార్కెట్లు పతనమయ్యాయి. ట్రేడింగ్ ముగిసేసరికి సెన్సెక్స్ 244 పాయింట్లు క్షీణించి 33,813కు చేరగా, నిఫ్టీ 95 పాయింట్లు తిరోగమించి 10,435వద్ద స్థిరపడింది. వెరసి కొత్త ఏడాది తొలి రోజు నష్టాలతో ప్రారంభమైంది. ఎన్ఎస్ఇలో రియల్టీ నామమాత్రంగా 0.2శాతం బలపడగా, మిగిలిన అన్ని రంగాలూ నీరసించాయి. ప్రధానంగా బ్యాంకింగ్, ఆటో, ఐటీ, ఎఫ్ఎంసిజి, మెటల్ 1-0.5శాతం మధ్య నష్టపోయాయి. నిఫ్టీ దిగ్గజాలలో ఇన్‌ఫ్రాటెల్, టిసిఎస్, బిపిసిఎల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, బాష్, టాటా మోటార్స్, హెచ్‌యుఎల్, ఒఎన్‌జిసి, వేదాంతా, హెచ్‌సిఎల్ టెక్ 2.3-15శాతం మధ్య క్షీణించాయి. అయితే ఐబిహౌసింగ్, కోల్‌ఇండియా, సిప్లా, సన్‌ఫార్మా, ఐటిసి 2-0.5శాతం మధ్య బలపడ్డాయి. కాగా బిఎస్ఇలో ట్రేడైన మొత్తం షేర్లలో 1637 లాభపడితే, 1231 నష్టపోయాయి. నగదు విభాగంలో శుక్రవారం విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు రూ.595 కోట్లను ఇన్వెస్ట్‌చేయగా, దేశీయ ఫండ్స్ సైతం రూ.461కోట్ల విలువైన స్టాక్స్ కొనుగోలు చేశాయి. కాగా, గురువారం ఎఫ్‌సిఐలు రూ.562కోట్లకుపైగా ఇన్వెస్ట్ చేయగాడిఐఐలు రూ.744కోట్ల పెట్టుబడులను వెనక్కితీసుకున్న విషయం తెలిసిందే.



ఇండిగో కొత్త సంవత్సర సేల్

న్యూఢిల్లీ, జనవరి 1: దేశీయ విమానయాన సంస్థ ఇండిగో నూతన సంవత్సరం సందర్భంగా విమాన టిక్కెట్లపై ఆఫర్ ప్రకటించింది. ముఖ్యంగా న్యూఇయర్, హాలిడే డిమాండ్‌ను క్యాష్ చేసుకునే లక్ష్యంతో, వినియోగదారులను ఆకట్టుకునేలా తగ్గింపు ధరలను ఆఫర్ చేస్తోంది. ఎంపికచేసిన మార్గల్లో డిస్కౌంట్ ధరల్లో ఈ టికెట్లను ఆఫర్ చేస్తోంది. ఇండిగో వెబ్‌సైట్ సమాచారం జనవరి నెలలో అత్యధికంగా బుకింగ్ కోసం ఈ ధరలు అందుబాటులో ఉన్నాయి. బుకింగ్ పోర్టల్‌లోకి ధరల ప్రకారం ఢిల్లీ నుంచి లక్నోకి టిక్కెట్ ప్రారంభం ధర రూ.1030గా ఉంది. అలాగే బాగ్డోగ్రా నుంచి గౌవహటికి ప్రారంభ ధర రూ.1005గానూ, కోయంబత్తూర్ నుంచి చెన్నైకి రూ.1095గా ఉంది. దీంతోపాటుగా నెట్ బ్యాంకింగ్, క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డుల ద్వారా జరిపే ఆన్‌లైన్ చెల్లింపులపై ప్రతి ప్యాసింజర్ కన్వీనియన్స్ ఫీజుగా (నాన్ రిఫెండబుల్) రూ.200 అదనంగా చెల్లించాల్సి ఉంది. మరికొన్ని విమాన సర్వీసుల టిక్కెట్ ధరల విషయానికి వస్తే, చెన్నై నుంచి బెంగళూరుకు రూ.1,120, చెన్నై నుంచి కోయంబత్తూరుకు రూ.1,148, ఢిల్లీ నుంచి జయపురకు రూ.1,176గా ఇండిగో నిర్ణయించింది.



డిసెంబరులో పెరిగిన మారుతి అమ్మకాలు

న్యూఢిల్లీ, జనవరి 1: దేశీయ అతిపెద్ద ఆటో మొబైల్ సంస్థ మారుతిసుజుకీ ఇండియా డిసెంబరు నెలలో రాణించింది. గత నెల లో సంస్థ అమ్మకాల్లో 10.3శాతం వృద్ధి సాధించి 1,30,066 యూనిట్లను విక్రయించింది. 2016 డిసెంబరులో మారుతి అమ్మకాలు 1,17,908యూనిట్లుగా ఉన్నాయి. కంపెనీ దేశీయ అమ్మకాల్లో 12శాతం వృద్ధి నమోదు చేసి 1,19,286యూనిట్లను విక్రయించినట్లు మారుతి సుజుకీ ఓ ప్రకటనలో తెలిపింది. ఆల్టో, వేగాన్‌ఆర్ లాంటి మినీసెగ్మెంట్ కార్ల విక్రయాలు 2శాతం పెరిగి 31,146యూనిట్లుగా ఉన్నాయి. ఇక కాంపాక్ట్ సెగ్మెంట్‌లోని స్విఫ్ట్, ఎస్టిలో, డిజైర్, బాలెనో కార్లు వినియోగదారులను ఎక్కువగా ఆకట్టుకున్నాయి. గత నెలలో ఇలాంటి కార్లు 53,336 యూనిట్లు విక్రయమయ్యాయి. మధ్య శ్రేణి వాహనమైన మారుతి సియాజ్‌అమ్మకాలు డిసెంబరులో 35.8శాతం పెరిగి 2,382 యూనిట్లు విక్రయమయ్యాయి. ఎగుమతులు మాత్రం 2016తో పోలిస్తేకాస్త తగ్గాయి. 20-16 డిసెంబరులో 11,494 యూనిట్లను ఎగుమతి చేయగా, 2017 డిసెంబరులో ఆ సంఖ్య 6.2 శాతం తగ్గి 10,780 యూనిట్లుగా ఉంది.



గత నెల పెరిగిన మహీంద్రా అమ్మకాలు

న్యూఢిల్లీ, జనవరి 1: ప్రముఖ ఆటో మొబైల్ సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా డిసెంబరు నెలలో రాణించిందిద. గత నెల ఆ సంస్థ అమ్మకాల్లో 8శాతం వృద్ధిని సాధించి 39,200యూనిట్లను విక్రయించింది. గతేడాది అదే సమయంలో 34,464యూనిట్లను విక్రయించినట్లు ఎంఅండ్‌ఎం ఓ ప్రకటన ద్వారా తెలియజేసింది. దేశీయ మార్కెట్లో అమ్మకాలు 7శాతం వృద్ధిని సాధించి 36,979యూనిట్లను విక్రయించింది. 2016 డిసెంబరులో 34,411యూనిట్ల అమ్మకాలు మా త్రమే జరిగాయి. ఇక ఎగుమతుల్లోనూ మహీంద్రా పెరుగుదలను నమోదుచేసింది. 2016 డిసెంబరులో 2,0563యూనిట్ల అమ్మకాలు జరగ్గా, గత నెల 8శాతం వృద్ధిని నమోదుచేసి 2,221 యూనిట్లను విక్రయించింది. స్కార్పియో, ఎక్స్‌యూవీ 500, గ్జైలో, బొలొరే, వెరిటో అమ్మకాలు 7శాతానికి పడిపోయాయి. 2016 డిసెంబరులో 16,799యూనిట్ల విక్రయాలు జరగ్గా, గత నెలలో కేవలం 15,543 యూనిట్ల అమ్మకాలు మాత్రమే జరిగాయి. కమర్షియల్ వాహనాల అమ్మకాలు మాత్రం 24శాతం పెరిగాయి. 2016 డిసెంబరులో 14,154యూనిట్ల అమ్మకాలు మాత్రమే జరగ్గా, గత నెల 17,452యూనిట్ల విక్రయాలు జరిగాయి. ఇదే వృద్ధిని కొత్త సంవత్సరంలోనూ కొనసాగిస్తామని ఎంఅండ్‌ఎం ఆటోమోటివ్ సెక్టార్ అధ్యక్షుడు రాజన్ వాధేరా వెల్లడించారు.


Mahindra

ఎస్‌బిఐ కొత్త సంవత్సర కానుక!

న్యూఢిల్లీ, జనవరి 1: ప్రభుత్వరంగ అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) నూతన సంవత్సర కానుకగా రుణ గ్రహితలకు శుభవార్త అందించింది. రుణాలపై వడ్డీ రేటును 30 బేస్ పాయింట్లు తగ్గించింది. ఈ మేరకు తన వెబ్‌సైట్‌లో బ్యాంకు పేర్కొంది. 2018 జనవరి 1 నుంచి ఈ రేట్లు అమల్లోకి వస్తాయని తెలిపింది. 8.95శాతంగా ఉన్న వడ్డీ రేటును 8.65శాతానికి తగ్గించినట్లు ఎస్‌బిఐపేర్కొంది. 2016 ఏప్రిల్‌కు ముందు బేస్‌రేట్ ఆధారంగా రుణాలు తీసుకున్న వారికి ఈతగ్గింపు వర్తిస్తుంది. బేస్ రేట్ ఆధారంగా గృహ, విద్యా రుణాలు తీసుకున్న వారికి ఉపశమనం కలుగుతుంది. చివరి సారిగా గతేడాది సెప్టెంబరులో 9శాతంగా ఉన్న వడ్డీరేటును 8.95శాతానికి తగ్గించింది. 2016 ఏప్రిల్ తర్వాత రుణాలు తీసుకున్న వారికి నిధులవ్యయ ఆధారిత రుణరేటు (ఎంసి ఎల్ఆర్) వర్తిస్తుంది. అంటే అంతకు ముందు బేస్ పాయింట్లు ఆధారంగా రుణాలు తీసుకున్న వారికి ఈతగ్గింపు వర్తిస్తుంది. చాలావరకు బ్యాంకులు ఎంసిఎల్ఆర్ విధానాన్నే అనుసరిస్తున్నాయి.

SBI

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



భారత రక్షణ దళాలు వేడుకలు జరుపుకున్న దృశ్యం



ముంబాయి నగరంలో ఉత్సాహంగా సాగిన వేడుకలు



న్యూఢిల్లీలో వేడుకల దృశ్యం

పిల్లలు, గర్భిణులకు పౌష్టికాహారం

సరకులు పక్కదారి పట్టకుండా చర్యలు

అంగన్‌వాడీలపై నిఘాపెంచిన ప్రభుత్వం

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం దృష్టి సారించింది. గర్భిణీలు, పిల్లలకు పౌష్టికాహారం అందించడమే ధ్యేయంగా చర్యలు తీసుకుంటున్న ప్రభుత్వం అంగన్‌వాడీలకు సరఫరా చేస్తున్న సరుకులు పక్కదారి పట్టకుండా చర్యలు తీసుకుంటోంది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అంగన్‌వాడీలకు భారీగా జీతాలు పెంచిన విషయం తెలిసిందే. దరిమిలా ఇక వారి పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ దుర్వినియోగం గాకుండా చర్యలు చేపట్టేందుకు సన్నాహాలు చేస్తోంది. అందులో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం అందజేత వంటి అంశాలపై పలు ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో అంగన్‌వాడీలను గాడిన పెట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రతి అంగన్‌వాడీ కేంద్రాన్ని జియో ట్యాగింగ్ సేసేందుకు సన్నాహాలు చేస్తోంది. అంగన్‌వాడీ భవనాలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆయా, కేంద్రానికి వచ్చే చిన్నారుల ఫోటోలను తీసి జియో ట్యాగింగ్ చేసేందుకు అధిఆరులు చర్యలు చేపట్టారు. పట్టణ ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రం ఎక్కడ ఉందో తెలియక గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు అంగన్ వాడీ కేంద్రానికి వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసేందుకు ఆయా కేంద్రాలు ఎక్కడ ఉన్నాయో తెలియక అధికారులు సైతం సతమతమయ్యే పరిస్థితి కొనసాగుతూ వస్తోంది. అంగన్‌వాడీ కేంద్రాలను జియో ట్యాగింగ్ చేసినట్లైతే అదికారులు అంగన్‌వాడీ కేంద్రాలు నడుస్తున్న సమయంలో తనిఖీలు నిర్వహించి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరోగ్య లక్ష్మి పథకం అమలుపై ప్రత్యక్షంగా పర్యవేక్షించే వీలుంటుంది. అంగన్‌వాడీకి వచ్చే పిల్లల జాబితాను సైతం జియో ట్యాగింగ్ ద్వారా అధికారులు తెలుసుకుని సరుకులు పక్కదారి పట్టకుండా లబ్దిదారులకు అందే అవకాశం ఉంటుంది. అంగన్‌వాడీ కేంద్రాలను జియో ట్యాగింగ్ చేయడం వల్ల రానున్న రోజుల్లో మంచి ఫలితాలు రానున్నట్లు అధికారులు భావిస్తున్నారు. జియోట్యాగింగ్ విల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉండే చిన్నారులు, గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహార లోపం వల్ల అనారోగ్యాల పాలవుతుంటారు. ముఖ్యంగా గర్భిణీలు, పౌష్టికాహార లోపం కారణంగా రక్తహీనత సమస్యను ఎదుర్కొని ప్రసవ సమయంలో నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య వల్ల ఒక్కోసారి వారి ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంటుంది. ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం పౌష్టికాహారం అందించాలనే ఉద్దేశ్యంతో ఆరోగ్య లక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం అమలులో భాగంగా ఆరు నెలల నుంచి ఆరు ఏళ్ల లోపు చిన్నారులకు బాలామృతం పంపిణీ చేస్తారు. చిన్నారులకు, గర్భిణీలకు పౌష్టికాహారమైన ఒక పూట భోజనం అంగన్‌వాడీ కేంద్రాల్లో వండిపెట్టి భోజనాలు చేయించడం జరుగుతుంది. ప్రతి రోజు ఉడికించిన గుడ్డును భోజనంతోపాటు అందజేస్తారు. దీనివల్ల చిన్నారుల్లో ఎదుగుదలతో పాటు గర్భిణీల్లో, బాలింతల్లో పౌష్టికాహారం లేమి సమస్యలు తలెత్తవని అధికారులు భావిస్తున్నారు. ఆరోగ్యలక్ష్మి పథకం అమలు విషయంలో అంగన్‌వాడీ టీచర్లు, పిల్లలు, బాలింతలు, గర్భిణీ మహిళల సంఖ్య హెచ్చుగా చూపించి సంబంధిత సరుకులు పక్కదారి పడుతున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. జియో ట్యాగింగ్ విధానంతో ఎప్పటికప్పుడు పిల్లల సంఖ్య, గర్భిణీ, బాలింతల సంక్యను తెలుసుకునే వీలుంటుందని అధికారులు తెలిపారు.

పాక్‌లో హాఫీజ్ సయీద్ ఆస్తులు సీజ్?

- ఆస్తులను స్వాధీనం చేసుకున్నట్లు పాక్ ప్రకటన
- ప్రభుత్వం నుండి నోటీసే లేదంటున్న హాఫీజ్ సంస్థలు
- అమెరికాను తృప్తిపరిచేందుకే అంటున్న హాఫీజ్ ప్రతినిధులు



ఇస్లామాబాదు, జనవరి 1, ప్రభాతవార్త: ఛారిటీ పేరుతో సేకరించన విరాళాలను ఉగ్రవాదులకు సహాయంగా అందిస్తున్నాడన్న ఆరోపణలపై అమెరికా ఉగ్రవాది లిస్టులో చేర్చన హాఫీజ్ సయిద్ ఆస్థులను పాక్ స్వాధీనం చేసుకుంది. గత ఏడాది డిసెంబరు 19న దేశంలోని అన్ని ప్రావిజన్లకు పాక్ ప్రభుత్వం ఇచ్చిన రహస్య ఉత్తర్వులలో దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న హాఫీజ్ ఆస్తులను జప్తు చేయాని ఆదేశించినట్లు తెలుస్తోంది. గత డిసెంబరు 28 నుండి ఆస్థులను స్వాధీనం ప్రక్రియ ప్రారంభించాలని ఆ ఉత్తర్వులలో సూచించింది. ఇందులో హాఫీజ్ కు చెందిన రెండు ఛారిటబుల్ ట్రస్టులు, జమాత్ ఉద్ దవా(జెయుడి), ఫ్లా-ఇ ఇన్సానియత్ ఫౌండేషన్ లు ఉన్నాయి. 1987లో ఏర్పాటు చేసిన జమాత్ ఉద్ దవా(జెయుడి) ద్వారా సేకరించిన విరాళాలను లష్కరే తయిబా ఉగ్రవాద సంస్థకు మళ్లిస్తున్నారని అమెరికా ఆరోపిస్తోంది. భారత్‌లోని ముంబాయిలో 2008లో జరిగిన దాడిలో హాఫీజ్‌కు లష్కరే తయిబాకు సంబంధాలున్నాయని అమెరికా ఆరోపిస్తోంది. ఆదివారం నాటికే దాదాపుగా అన్ని ఆస్తులను పాక్ ప్రభుత్వం స్వాధీన పరచు కున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే హాఫీజ్ సయిద్ దీనిపై స్పందిచటానికి నిరాకరించారు. ఆయన సంస్థల తరపున ఓ ప్రతినిధి స్పందిస్తూ...ఇప్పటి వరకు హాఫీజ్‌ను కానీ, ఆయన సంస్థలకు గానీ ప్రభుత్వం నుండి ఎటువంటి సమాచారం అందలేదని అన్నారు. కాగా హాఫీజ్ సంస్థల కార్యకలాపాలలో పాక్ ప్రభుత్వం కూడా పరోక్షంగా పొందుతోంది. గ్రామాలలో అంబులెన్సు సర్వీసులు, పలు సామాజిక కార్యక్రమాలలో ప్రభుత్వంతో భాగస్వామ్యాన్ని నెరపుతోంది. గత ఏడాది ఆగస్టులో మిల్లీ ముస్లిం లీగ్ పేరిట హాఫీజ్ సంస్థలన్నీ కలసి ఓ రాజకీయ పార్టీని స్థాపించాయి. ఇటీవల పార్లమెంటుకు జరిగిని బై ఎలక్షన్లలో ఆ పార్టీ తన హవాను చూపించింది. అమెరికాను సంతృప్తి పరచేందుకే మీడియా ప్రకటనలతో పాక్ ప్రభుత్వం హడావిడి చేస్తోందని హాఫీజ్ సంస్థల ప్రతినిధులు అంటున్నారు.

వెబ్‌సైట్‌ను ప్రారంభించిన రజనీకాంత్

- ఓటరు ఐడితోనే రిజిస్ట్రేషన్
- అభిమానులందరికీ పిలుపు
- చురుకుగా పొలిటికల్ ప్లానింగ్‌లో రజనీ



చెన్నై, జనవరి 1, ప్రభాతవార్త: 2017లో చివరిరోజు రాజకీయల్లోకి వస్తున్నట్లు ప్రకటించిన తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్, తమిళ రాజకీయాలలో వేగంగా దూసుకువెళ్లే యోచనలో ఉన్నట్లు తెలిసింది. కొత్త సంవత్సరం మొదటి రోజునే రజనీ మంద్రమ్ డాట్ ఆర్గ్ పేరుతో ఓ వెబ్‌సైట్‌ను ప్రారంభించాడు. తనకు మద్దతు ఇచ్చిన అభిమానులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు చెబుతూ ట్వీట్వర్‌లో విడియోను కూడా పోస్టుచేసారు. తనను అభిమానించే అందరికీ ఆహ్వానం పలుకుతున్నట్లు.. వారందరూ ఈ కొత్త వెబ్‌సైట్‌లో ఓటరు ఐడి కార్డుతో రిజిస్టర్ చేసుకోవచ్చని తెలిపారు. ఆదివారం చెన్నైలో రాజకీయ అరంగేట్రం చేసిన రజనీ.. జయలలిత మరణం, ఆ తర్వాత పరిణామాలవల్ల తమిళనాడులో రాజకీయ శూన్యత ఏర్పడే ప్రమాదముందని, అందుకే తాను నిస్వార్థంతో తమిళనాట కొత్త మార్పును తీసుకు వచ్చేందుకే రాజకీయాలలో ప్రవేశించినట్లు చెప్పారు. గత కొద్దికాలంగా తమిళ ప్రజల ఆత్మగౌరవానికి భంగం వాటిల్లినంతగా రాజకీయ పరిణామాలు సంభవించాయన్నారు. రాబోయే రాష్ట్ర ఎన్నికలలో మొత్తం 234 అసెంబ్లీ సీట్లలో తమ పార్టీ అభ్యర్థులను పోటీకి నిలబెడుతుందని చెప్పారు. రజనీకి అటు రాజకీయ ప్రముఖుల నుండి.. ఇటు సినిమా ప్రముఖుల నుండి అభినందనల వెల్లువ వచ్చింది. రజనీ ప్రవేశంతో తమిళనాడులో కొత్త రాజకీయ సమీకరణలకు ఆస్కారం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

జన్మభూమి వార్డు సభలపై అధికార పార్టీలో నీలినీడలు!

సభలకు హాజరు కావాలా, వద్దా?

అసంతృప్తితో రగులుతున్న దేశం కేడర్

శ్రీకాళహస్తి, జనవరి 1, ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో అధికార పార్టీ కౌన్సిలర్లు, మిత్రపక్షాల మధ్య సఖ్యత లేదు. ఎవరిని ప్రశ్నించినా అసంతృప్తి, ఇక క్యాడర్ పూర్తిగా నిరాశలో మునిగి ఉన్నారు. ఏ పార్టీ మనుగడకైనా కార్యకర్తలే పునాదులు. ఇటీవల గుజరాత్ ఎన్నికల్లో పార్టీ విజయానికి కేవలం నిజమైనపార్టీ కార్యకర్తల సేవలే అని సాక్షాత్తు ప్రధాని వ్యాఖ్యానించటం గమనించదగ్గ విషయం. అలాంటి అధికార తెలుగుదేశం పార్టీ క్యాడర్ ఇక్కడ నిరాశలో కొట్టుమిట్టాడుతున్నారు. ఇక్కడ నామినేటెడ్ పదవులు కొందరికే. ఒక సారి ఇస్తే మళ్ళీ రెన్యూవల్ తప్ప కొత్తవారికి అవకాశం కల్పించాలనే సూచనలేదనే అసంతృప్తిలో కొట్టుమిట్టాడుతున్నారు. నియోజకవర్గ నాయకత్వం పూర్తిగా స్థబ్దతతో కార్యకర్తల్లో డోలాయమాన పరిస్థితి చోటు చేసుకుంది.

జన్మభూమి సభలతో తేటతెల్లం

జన్మభూమి! సిఎం చంద్రబాబునాయుడు విన్నూత్న ప్రయోగం. అధికారులు, ప్రజా ప్రతినిధులు గ్రామాలు వార్డుల్లోకి వెళ్ళాలి, జనంతో మమేకం కావాలి. ప్రజా సమస్యల్ని పరిష్కరించాలి. ఆర్థిక సంబంధం లేని సమస్యలు ఎక్కడక్కడే పరిష్కరించాలి. ఇదీ జన్మభూమి లక్ష్యం. అధికారుల్లో జవాబుదారి తనం, పాలకుల్లో బాధ్యతల్ని కల్పించుటకు ముఖ్యమంత్రి గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నపుడు రూపకల్పన చేసిన పథకం. దశల వారి సంస్కరణలతో ఈ పథకాన్ని తీర్చి దిద్దారు. మొదట ప్రయోగాత్మకంగా అమలు చేసినపుడు వచ్చిన ఇబ్బందుల్ని పరిగణలోకి తీసుకొని పలు మార్పులు చేర్పులు చేపట్టారు. అభివృద్ధి పనులకు నిధులు కేటాయించారు. ఎన్నికలు సమీపిస్తున్నాయి. అయితే పార్టీ పరిస్థితి ఏమిటి? ప్రతిపక్షం లేకుండా చేసుకోవాలన్న సిఎం ప్రణాళికకు అనుగుణంగా ఆ పార్టీలోని వారిని 'ఆకర్ష' పథకం ద్వారా రప్పించుకుంటున్నారు. అయితే స్వపక్షంలో అసంతృప్తి పెరుగుతుందన్న అంశాన్ని పాలకులు గుర్తించాలి.

శ్రీకాళహస్తి మున్సిపాలిటిలో అధికార పార్టీలో అసంతృప్తి సెగలు

శ్రీకాళహస్తి మున్సిపాలిటి ఎన్నికలు 2014లో జరిగాయి. ఈ ఎన్నికల్లో పట్టణ ప్రజలు గోపాలకృష్ణారెడ్డిపై నమ్మకంతో అధికారం కట్టబెట్టారు. ఈ ఎన్నికల్లో 19 మంది తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లను గెలిపించారు. వైకాపాలో 11 మందికి అవకాశం కల్పించారు. కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన ముగ్గరిని ఇద్దరు ఇండిపెండెంట్లుకు అవకాశం కల్పించారు. తరువాత జరిగిన రాజకీయ పరిణామాలతో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన ఇద్దరు కౌన్సిలర్లు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. ఒకరు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఇద్దరు ఇండిపెండెంట్లు కూడా తెలుగుదేశం పార్టీలో చేరారు. అయితే ఇక్కడ చైర్మన్‌గా తెలుగుదేశం పార్టీ ఎంపిక చేసిన నాయకుడు మిత్ర పక్షాల్ని పక్కన పెట్టి పరిపాలన సాగించారు. ఇది వివాదాస్పదంగా మారింది. ఆయన మృతి చెందిన తరువాత వైస్ చైర్మెన్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. అయితే కలగొలుపుకొని పోవాల్సిన ఆయన అధికార పీఠమెక్కిన వెంటనే స్వపక్షాన్ని విస్మరించినట్లు అసంతృప్తి చోటు చేసుకుంది. దాంతో 2018 జనవరిలో జరిగే జన్మభూమి గ్రామ సభలకు అధికార పార్టీ కౌన్సిలర్లు డుమ్మాకొట్టె సూచనలు మెండుగా ఉన్నాయి. వైస్ చైర్మెన్ ఇన్‌చార్జి చైర్మెన్ హోదాలో నిర్వహిస్తున్న అధికారిక కార్యక్రమాలకు కూడా అధికార పార్టీ కౌన్సిలర్లు హాజరు కాకపోవటం గమనించదగ్గ విషయం. ఇలా కౌన్సిల్‌లో ఇటు స్వపక్షం అటు మిత్ర పక్షం కూడా తీవ్ర అసంతృప్తితో రగులుతున్నారు. ఇన్‌చార్జి చైర్మెన్ పాల్గొంటున్న కార్యక్రమాలకు కూడా సహచర పార్టీ కౌన్సిలర్లు రాకున్నా ఎందుకో పట్టించుకోవటం లేదనే అసంతృప్తి చోటు చేసుకుంది.

ఇ పాస్‌కు మరో రెండు నెలలు

రాజకీయ ఒత్తిడులే కారణమా..!

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: ప్రజా పంపిణీ వ్యవస్థలో ఈ పాస్ విధానం అమలులో మరింత జాప్యం జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ షాపుల్లో బయోమెట్రిక్ విధానం అమలులో చేయడానికి మరో రెండు నెలలు సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు. ఇలా గడువు పొడిగిస్తూ పోవడం తప్ప పూర్తి స్థాయిలో విస్తరించడం లేదు. దశల వారిగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని రేషన షాపుల్లో బయోమెట్రిక్ ద్వారా రేషన్ పంపిణీ విధానాన్ని అమలు చేస్తామని ప్రకటించిన అధికారులు ప్రయోగాత్మకంగా గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రారంభించారు. ఈ ఆ తర్వాత దశలవారిగా మరి కొన్ని జిల్లాలకు విస్తరించారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 19 జిల్లాల్లో ఈ విధానం అమలు జరుగుతోంది. మరో 12 జిల్లాలకు విస్తరించాల్సి ఉంది. అయితే ఇందులో కాలయాపన జరుగుతోంది. దీని వల్ల సబ్సిడీ బియ్యం అక్రమాలకు అధికారులు ముగింపు పలుకలేక పోతున్నారు. బయోమెట్రిక్ అమలులో ఉన్న జిల్లాల్లో చాలా వరకు రేషన్ అక్రమాలకు అడ్డుకట్ట వేసినట్లు అధికారులు చెబుతున్నారు. దీని వల్ల కోట్లాది రూపాయల ప్రజాధనం ఆదా చేయగలిగినట్లు పౌరసరఫరాల శాక అధికారులు చెబుతున్నారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఈ విధానాన్ని విస్తరించడానికి జరుగుతున్న కాలయాపనపై పలు సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. రాజకీయ వత్తిళ్ళ కారణంగానే కాలయాపన జరుగుతోందని విమర్శలు కూడా వస్తున్నాయి. అయితే పలు మార్పులతో బయోమెట్రిక్ యంత్రాలను అప్పగించడంలో కాంట్రాక్టర్లు కాలయాపన చేయడం వల్లే అన్ని జిల్లాలకు విస్తరించలేక పోయామని అధికారులు అంటున్నారు. కొత్త ఏడాది నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 31 జిల్లాలో ఈ పాస్ విధానం అమలులోకి వస్తుందని భావిస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలోని నగర శివారు ప్రాంతాల్లో ఈ పాస్ విధానం ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్న విషయం తెలిసిందే. దీనిని మే మాసం నుండి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని గతంలో అధికారులు నిర్ణయించారు. అయితే జిల్లాల విభజన, కొత్త జిల్లాల ఏర్పాటు కారణంగా కాలయాపన జరిగింది. బయోమెట్రిక్ యంత్రాల్లో వేలి ముద్రల వల్ల ఎదురవుతున్న ఇబ్బందుల దృష్ట్యా యంత్రాల్లో ఐరీస్ ద్వారా కూడా రేషన్ పొందేలా మార్పులతో బయోమెట్రిక్ యంత్రాలను రూపొందించడం వల్ల డిలే జరుగుతోందని అధికారులు అంటున్నారు. అయితే రేషన్ డీలర్లు మాత్రం అధికారుల వాదనను తోసిపుచ్చుతున్నారు. రాజకీయ వత్తిళ్ల కారణంగా పలు జిల్లాల్లో ఈ పాస్ విధానాన్ని అమలు చేయడంలో ఉద్దేశ్యపూర్వకంగానే కాలయాపన చేస్తున్నారని అంటున్నారు. ఈ పాస్ విధానం వల్ల ప్రజాధనం ఆదా జరుగుతున్నప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయకపోవడంలో అంతర్యం ఏమిటని రేషన్ డీలర్లు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగ్గా ఉన్న 17,159 రేషన్ షాపుల్లో ఈ విధానాన్ని అమలు చేయాలని రేషన్ డీలర్లు కోరుతున్నారు. బయోమెట్రిక్ విధానం వల్ల అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చని ప్రభుత్వం భావిస్తున్నా కాలయాపన జరుగుతుండడం వల్ల అక్రమాలు యధేచ్ఛగా జరుగుతున్నాయని అంటున్నారు. కాగా ఇప్పటీ రాష్ట్రంలో సబ్సిడీ బియ్యం నల్లబజారుకు తరలిపోతున్న అనేక సంఘటనలు వెలుగు చూస్తూనే ఉన్నాయి. అయితే రేషన్ డీలర్లే ఇందుకు కారణంగా చూయిస్తున్నారని సబ్సిడీ బియ్యం పక్కదారి పట్టడానికి కేవలం దీలర్లే కారణం కాదని ఇతర మార్గాల ద్వారా కూడా ఇలాంటి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని రేషన్ డీలర్లు అంటున్నారు. ముఖ్యంగా సబ్సిడీ బియ్యం రేషన్ షాపులతో పాటు మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా పాఠశాలకు, సంక్షేమ హాస్టళ్ళకు, కాలేజీలకు సరఫరా అవుతోందని, జైళ్ళ శాఖకు, అంగన్‌వాడీ కేంద్రాలకు కూడా సబ్సిడీ బియ్యం సరఫరా జరుగుతుందని, అక్కడి నుంచే బియ్యం నల్లబజారుకు తరలిపోతోందని డీలర్లు అంటున్నారు. కేవలం రేషన్ షాపుల్లో బయోమెట్రిక్ వల్ల పూర్తి స్థాయిలో అక్రమాలను అరికట్టలేమని అంటున్నారు. ఏది ఏమైనా పేదలకు లబించాల్సిన సబ్సిడీ పక్కదారి పట్టకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థలో పూర్తి స్థాయిలో ఈ పాస్ విధానం అమలు చేయడం వల్ల పోర్టబిలిటీ అమలుకు అవకాశం ఉంటుందని దీని వల్ల ప్రజలకు మేలు జరుగుతుందని ప్రజలు కోరుతున్నారు.

ఆది మానవుడి నడకకూడా మనలాంటిదే..

- ఎముకల నిర్మాణంలో పెద్ద తేడాలేం లేవు
- నడకలోనూ మనలాంటి ధృఢత్వమే
- బాడీమాస్‌లోనే క్రమంగా మార్పు వచ్చింది



వార్త సైన్స్‌డెస్క్ : ఒక్కొక్కరి నడకతీరు ఒక్కోరకంగా ఉంటుంది. వారి వారి ఆలోచనా తీరుకు నడక అద్దం పడుతుందంటారు. సరే!! మనమంటే ఎంతో అభివృద్ధి చెందాము కాబట్టి నడకలలో రకరకాల వయ్యారాలు తెలుసు. మరి మన పూర్వీకుడు ఆది మానవుడి నడకో?. అచ్చు మనాలాగే ధృడంగానూ వయ్యారంగానే ఉంది అంటున్నారు శాస్త్రవేత్తలు. సుమారు 26లక్షల సంవత్సరాలకు పూర్వం ఉన్న మన పూర్వీకుడైన ఆదిమానవుడి నడక మీద స్పెయిన్ శాస్త్రవేత్తలు పరిశోధనలు చేసి...మనలాంటిదే వారి నడక కూడా అని తేల్చేసారు. ఎత్తు, బరువు, వెడల్పు, బాడీ మాస్ (శరీర పరిమాణం) ... ఇలాంటివి మనకన్నా భారీగానే ఉన్నా వెన్నముక-దాని చుట్టూ ఉన్న ఎముకల పరిమాణం విస్తారంగా ఓ తీరులో ఉండి దాదాపుగా మనలాంటి ధృడమైన నడకే నడిచేవాడని కనుక్కున్నారు. ఇందులో విశేషం ఏటంటారా... నడుము, పొత్తికడుపు, తొడలు, కాళ్లు..వాటిచుట్టూ ఉన్న ఎముకల నిర్మాణానికి ఓ సూత్రం ఉందట. అంటే ఒక్కో అవయవం ఎముకల సైజు, మరో అవయవం సైజుతో సింక్ అయ్యే విధానం అన్నమాట. లేకపోతే ఓ ఆకారం ఏర్పడదట. ప్రస్తుత మానవుడి ఈక్వేషన్‌కు ఆదిమానవుడి ఈక్వేషన్‌కు ఏం తేడాలేదట. అంటే ఒక లడ్డూ తయారుచేసినా వంద లడ్డూలు చేసినా ఫార్ములా ఒకటే కదా..అలాగన్నమాట. అయితే నాడీ, శ్వాసకోస, పునరుత్పత్తి వ్యవస్థలోని జన్యువులలో క్రమంగా మార్పులు రావటంవల్ల లక్షల సంవత్సరాల తర్వాత..మన శరీరపరిమాణంలోనే మార్పు వచ్చింది తప్ప..మౌలిక జీవవ్యవస్థలలో తీవ్ర మార్పులు లేవంటున్నారు. ఆదిమానవుడి శక్తి, పరిమాణం, పరిణామం మీద మరిన్ని పరిశోధనలు చేస్తే మనకే ఉపయోగం అంటున్నారు స్పెయిన్ శాస్త్రవేత్తలు.



ఇండోనేషియాలో వేడుకల దృశ్యం



ఆస్ట్రేలియాలో అంగరంగ వైభవంగా వేడుకలు



దక్షిణ కొరియాలో మిన్నంటిన వేడుకలు

పేదబతుకుల్లో బేజార్ కలిగిస్తున్న ఆధార్

ఆధార్‌ను అన్ని సంక్షేమ పథకాలకు అను సంధానించడం చాలామంది ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలు అందడం లేదన్న ఆందోళన గత కొన్నాళ్లుగా కొనసాగుతోంది. అయినా ఇబ్బందులను పరిష్కారం కావడం లేదు. ఆధార్ లేకున్నా సంక్షేమ పథకాల లబ్ధిదారుల్లో ఎలాంటి ఆటంకాలు ఉండవని ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలకు వాస్తవాలకు పొంతన ఉండడం లేదు. ఆధార్ లేనందున ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాల్లో రేషన్ కార్డులపై నిత్యావసర సరుకుల అత్యధిక శాతం పేదప్రజలకు అందడం లేదన్న ఉదంతాలు వెలుగు లోకి రావడం దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన సంగతి తెలిసిందే. అలాగే ఆధార్ ఉంటేనే రైతులకు సబ్సిడీపై ఎరువులు లేకుంటే లేదని ప్రభుత్వాలు స్పష్టం చేస్తున్నాయి. ఆధార్ కార్డు తీసుకురాని రైతులకు ఎరువులు ఇవ్వవద్దని కేంద్రం ఇటీవలనే నిర్ణయించి ఆమేరకు రాష్ట్రాలకు ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వం ప్రైవేటు ఎరువుల దుకాణాలకు 6641 పాయింట్ ఆపరేటింగ్ సేల్ యంత్రాలను సరఫరా చేసింది. ఎరువుల సబ్సిడీ దుర్వినియోగం కాకుండా ఉండేందుకు ఈ ప్రక్రియ ప్రవేశ పెట్టినట్టు ప్రభుత్వం చెబుతోంది. ఇప్పుడు 'ఆధార్'లేదని వైద్య చికత్సకు ఆస్పత్రి నిరాకరించడంతో చండీగఢ్ రాష్ట్రంలో కార్గిల్ అమరుడి భార్య ప్రాణాలు కోల్పోవడం పెద్ద దుమారం రేపుతోంది. హర్యానాలోని సోనిపట్‌లో ఈ దుర్ఘటన జరిగింది. 1999 జూన్ 9నకార్గిల్ యుద్ధసమయంలో హవల్దార్ లక్ష్మణ్‌దాస్ ప్రాణాలుకోల్పోయాడు. ఆయన భార్య శకుంతలాదేవికి గురువారం గుండెపోటు వచ్చింది. సోనిపట్‌లోని మాజీ సైనికులకు చెందిన ఈ సి హె చ్ ఆస్పత్రిలో మొదట ఆమెను చేర్చారు. అక్కడ నుంచి ఆస్పత్రి సిఫార్సుతో తులిప్ ఆస్పత్రికి తరలించారు. ఆధార్‌కార్డు లేకుంటే ఆస్పత్రిలో చేర్చుకోలేమని ఆస్పత్రి వర్గాలు ఖరాకండిగా చెప్పడంలో కార్డు మరిచి పోయామని ఆస్పత్రిలో చేర్చుకుని చికిత్స ప్రారంభిసే ఈ లోగా ఆధార్ కార్డు తీసుకొస్తామని శకుంతలాదేవి కొడుకు బల్యాన్ బ్రతిమాలినా ఆస్పత్రి వర్గాలు నిరాకరించాయి. దాంతో చేసేది లేక తిరిగి ఈ సి హె చ్ ఆస్పత్రికే తీసుకొచ్చారు. అదే రోజు ఆమె సాయంత్రం చనిపోయింది. ఆస్పత్రి తీరువల్లే తన తల్లి ప్రాణాలు కోల్పోయిందని బల్యాన్ ఆరోపిస్తూ ఈ సి హె చ్ లున్‌అధికారులకు ఫిర్యాదుచేశారు.

2017 అక్టోబర్‌లో జార్ఖండ్‌లో 11 ఏళ్ల దళిత బాలిక సంతోషికుమారి దారుణంగా చనిపోయింది. తినడానికి బియ్యం గింజలులేక అన్నానికి మోమువాచి ఆకలితో చివరికి ప్రాణా లు పోగొట్టుకుంది. ప్రభుత్వం ఆ బాలిక మలేరియా వల్లనే చనిపో యినట్టు వాదించింది. ఆమె తల్లి కొయిలీ దేవి తన కూతురుకు మలేరియా జ్వరం లేదని ఆధార్ కార్డు లేదని నిత్యావసర సరకులు, బియ్యం సరఫరా చేయకపోవడమే ఆకలి చావులకు దారి తీసిందని వీడియోలో చెప్పడం సాక్ష్యంగా నిలిచింది. సంతోషి మృతి తరువాత అనేక ఆకలి చావులు వెలుగులోకి వచ్చా యి.



అప్పటి నుంచి సామాజిక అభివృద్ధి కార్యక్రమాలు నిర్దిష్టంగా అమలులోకి వచ్చాయి. వాటిలో ముఖ్యమయినది ప్రజాపంపిణీ వ్యవస్థ. అక్టోబర్ మొదటివారంలో ఢిల్లీలోని ఆహార మంత్రిత్వశాఖ యధావిధిగా రేషన్ కార్డులను పొరపాటున రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఎలాంటి హామీలేని టోకెన్ పద్ధతిని ప్రవేశపెట్టింది. కొన్ని నెలలుగా కేంద్ర ప్రభుత్వం వందకు వంద పాళ్లు 'ఆధార్' అనుసంధానాన్ని వివిధ పథకాలకు అమలు చేయడానికి ప్రయత్ని స్తోంది. ప్రజాపంపిణీ, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం, పెన్షన్లు,వీటన్నింటికీ ఆయాలబ్ధిదారులకు 'ఆధార్' అనుసం ధానం అమలులోకి తెచ్చింది. ప్రతి కుటుంబ సభ్యుల రేషన్ కార్డు కు ఆధార్‌తో ముడిపెట్టింది. ముఖ్యంగా ప్రజాపంపిణీ వ్యవ స్థలో ఆధార్ కార్డునెంబరు నమోదుపైనే పంపిణీ జరుగుతుంది. ఈ మేరకు నూటికి నూరుపాళ్లు ఆధార్ అనుసంధాన ప్రక్రియను సాధిం చాలన్న లక్ష్యంతో క్షేత్రస్థాయి సిబ్బంది ఆధార్‌వివరాలు ఎవరైతే సమర్పించలేదో వారి పేర్లన్నీ తొలగించి వేసింది. గడువువరకు వేచి ఉన్నతరువాత వారిపేర్లను జాబితానుంచి పూర్తిగా తొలగించింది. పైగా ప్రభుత్వం ఇవన్నీ బోగస్‌అని ఆధార్‌వల్ల కనుగొన్నామని చెబు తూ కొన్ని కోట్ల రూపాయలు ఆదా అయినట్టు వెల్లడించింది. ఈ ప్రక్రియలో బలైన కుటుంబాలలో సంతోషి కుటుంబం ఒకటి. జార్ఖండ్‌లో 'ఆధార్' లేదనే నెపంతో అనేక పెన్షన్లు అకస్మాత్తుగా ఆగిపోయాయి. ఎందుకు ఆగిపోయాయో వారికి తెలియడం లేదు. వారికి ఎవరూ ఆధార్ తప్పనిసరి అని చెప్పలేదు. ప్రజాపంపిణీ వ్యవస్థ సులువుగా పనిచేయ డానికి ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ అధీకృత విధానం ప్రవేశపెట్టా రు. దీనికి కుటుంబ సభ్యులంతా ఆధార్ కింద నమోదు కావలసి ఉంది.

కచ్చితంగా సరిగ్గా నమోదు చేయించుకోవాలి. ఈ విధానం లో క్రయవిక్రయాలు జరిగేటప్పుడు విద్యుత్ సరఫరా 'ఆధార్'కు అవసరమవుతుంది. విద్యుత్ సరఫరా ఉంటేనే పాయింట్ ఆఫ్ సేల్ యంత్రం, మొబైల్, ఇంటర్నెట్ కనెక్టివిటీ, స్టేట్, సెంట్రల్, ఐడెంటిటీస్ డేటా రెపోజిటరీ (సిఐడిఆర్) సర్వర్లు పనిచేస్తాయి. వేలిముద్రల నమోదు చక్కగాజరుగుతుంది. రూపాల్ మరండి కుటుంబం మొద టి రెండు ప్రక్రియలు అంటే నమోదు, అనుసంధానం పూర్తి చేయ గలిగింది. కానీ ఆఖరి దశలో సాంకేతిక లోపం ఎదురయింది. తమ తప్పు ఏం లేకపోయినా మరండి కుటుంబం ప్రజాపంపిణీ పథకానికి దూరమైంది. రూపాల్ కుమార్తె తనతండ్రి ఆకలితోనే చనిపోయాడని, రేషన్ షాపులో బయోమెట్రిక్ అనుసంధానం కాలే నందున రేషన్‌సరుకులు తమకు అందకుండాపోవడంతో పస్తులుండ వలసి వచ్చిందని చెప్పింది. ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ అధీకృత వ్యవస్థ పనిచేయదని చెప్పడానికి తగిన సాక్ష్యాలు ఎన్నోఉన్నాయి. ఆర్థికమంత్రి తాజాగా నిర్వహించిన ఆర్థికసర్వేలో బయోమెట్రిక్ వైఫ ల్యాలు ఎన్నోబయటపడ్డాయి. రాజస్థాన్‌లో ప్రభుత్వ సమాచారం ప్రకారం గతఏడాది నుంచి రేషన్‌కార్డుదారులు70శాతం మంది ఈ పద్ధతిని జయప్రదంగా అనుసరిస్తున్నారు. మిగతావారు సాంకేతి కంగా ఇబ్బందులకు గురికావడం కానీ లేదా రేషన్ బియ్యాన్ని కొనక పోవడం కానీ జరుగుతోంది. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో ఉపాధి పనుల వేతనాలకు,పెన్షన్లకు బయోమెట్రిక్‌విధానం అనుసరి స్తున్నా రు.బయోమెట్రిక్ వైఫల్యాలశాతం 8నుంచి14శాతం వరకు ఉంటోం ది. కొన్ని నెలల్లో నలుగురు పెన్షన్ దారుల్లో ఒకరు ఉత్త చేతులతో తిరిగి రావలసి వస్తోంది. అవినీతి, లంచగొండితనం తగ్గించడంలో ఆధార్ బయోమెట్రిక్ పాత్ర ఏమీలేదని చాలామంది తెలుసుకుం టున్నారు.అవినీతిని తగ్గించడానికి ఆధార్ సహాయపడితే ఈ వైఫ ల్యాలను వెంటనే నివారించగలిగే వారని అంటున్నారు.నిత్యావ సరాలవిక్రయంలో ఇంకాఅనేక మోసాలుజరుగుతున్నాయి. జార్ఖండ్ లో రేషన్ డీలర్లు 'ఆధార్' కార్డుపై నిత్యావసరాలు ఇస్తున్నప్పటికీ సరుకుల్లో తరుగుదల, కోత బాగా ఉంటోంది. ధాన్యాలలో కిలో వరకు తరుగుఉంటోంది. సాంకేతిక లోపాలవల్లనో మరేలోపాలవల్ల నో 'ఆధార్' అనుసంధానం కాకపోవ డం కొన్ని నెలలుగా కొనసాగు తుంటే ఆయా కుటుంబాలు ఎక్కడికో వెళ్లిపోయాయనో, లేక చని పోయారనో చెప్పి ఆ కార్డులను రద్దు చేయడానికి రాజస్థాన్ వంటి రాష్ట్రాలు కొన్ని ప్రయత్నిస్తున్నాయి.

ఈ పరిస్థితుల నేపథ్యంలో ఆధార్ బయో మెట్రిక్ విధానాన్ని ప్రజాపంపిణీ, పెన్షన్లపంపిణీల నుంచితప్పించాలని దీనికి ప్రత్యామ్నాయంగా స్మార్ట్‌కార్డుల వంటి విధానాలను అనుసరించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వం 'ఆధార్' అనుసంధానంపై ఒత్తిడిని ఇలాగే కొనసాగిస్తే ఇక ఆ విధా నాన్ని మానుకోవడమే ఏకైక పరిష్కారం అవుతుంది. అంటే పేదప్రజలకు జీవ నాధారమైన ప్రజాపంపిణీ విధానానికి ద్రోహం చేయడమే తప్ప మరేమీ కాదని భావించక తప్పదు. **(వార్త రీసెర్చ్ డెస్క్)**

నేటి నుండి నగరంలో ఎంఆర్‌పిఎస్ ఉపవాస దీక్షలు

చట్టాలు టిఆర్ఎస్ ప్రభుత్వం చుట్టాలుగా మారాయి: మందకృష్ణ మాదిగ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

బౌద్ధనగర్, జనవరి 1, ప్రభాతవార్త: వర్గీకరణకు మద్దతు ఉస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ఇస్తే డిల్లీలో దీక్షచేయడానికి, కేంద్రంపై ఒత్తి పెంచడానికి ఎంఆర్‌పిఎస్ సిద్ధంగా ఉందని రెండురోజులు సమయం ఇచ్చినా ప్రభుత్వం స్పందించలేదని, స్పష్టత తెలుపలేదని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. నిజాయితీలేకనే మాపై కక్షతో మద్దతు ఇవ్వలేక, మా ప్రశ్నలకు జవాబు ఇవ్వడం లేదన్నారు. నేటి నుండి హైదరాబాద్ నగరంలో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ఉపవాసదీక్షలు చేపడుతున్నట్లు ఇప్పటికే ప్రభుత్వానికి దీక్షలపై అనుమతి కోరామన్నారు. మంగళవారం ఉదయం ఇందిరాపార్కుగాని, బాపూఘాట్‌లో లేదా ఎక్కడ పర్మిషన్ ఇచ్చినా శాంతియుతంగా దీక్షలు ప్రారంభిస్తామన్నారు. లేకపోతే దీక్షా స్థలాన్ని తామే నిర్ణయించి దీక్షలు ప్రారంభిస్తామన్నారు. ఈ శీతాకాల సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో పెట్టి చట్టభధత కల్పించాలని దీనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భాద్యత వహించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్, ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరిలు మాదిగల జీవితాలతో చెలగాటం ఆడుతున్నరని, మాదిగ ఉద్యమాన్ని పక్కదారి పట్టిండానికి అనేక కుట్రలు చేస్తున్నరని తెలిపారు. కడియం శ్రీహరి ఉపకులానికి చెందిన వ్యక్తి కావడ కారణంగానే ఇంతకాలం సహిస్తూ వచ్చామని ఇక కడియంకు తెలంగాణలో మాదిగలు, ఉపకులాలను మోసం చేస్తునరన్నారు. ముఖ్యమంత్రితో పాటు కడియంకు తెలంగాణలో మాదిగల చేతిలో గుణపాఠం తప్పదన్నారు. రాజయ్యను ఉపముఖ్యమంత్రిగా తప్పియడంలో కడియం పాత్ర ఉందని రాజయ్య స్థానంలో భవిష్యత్‌లో తనకూతురుకు ఇవ్వడానికి పాధులు కదుపుతున్నరని దుయ్య బట్టారు. మాల, మాదిగలకు మంత్రివర్గంలో స్థానంరాకుండా అడ్డుకుంటున్నట్లు తెలిపారు. బిజెపి అధికారంలోకి వచ్చాక వంద రోజులో వర్గీకరణకు చట్ట బద్ధత కల్పిస్తామని తెలిపి నేటికి మీనమేశాలు లెక్కవేస్తుందన్నారు. ఏపి, తెలంగాణ బిజెపి నాయకులు కేంద్రంపై ఒత్తిడి పెంచాలన్నారు. బిజెపి స్వతహాగా బిల్లు పెట్టకపోతే టిఆర్ఎస్, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం పార్టీలు పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రైవేట్ బిల్లును ప్రవేశపెట్టాలన్నారు. మిలియన్ మార్చ్ సందర్భంగా ట్యాంక్‌బండ్‌పై జరిగిన విధ్వంసానికి కెసిఆర్, కెటిఆర్, హరీష్‌రావు, కోదండరాంలపై తీవ్రమైన 307 సెక్షన్ క్రింద కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. ఆమాత్రం కూడా ఎంఆర్‌పిఎస్ ఆందోళన చేయలేదన్నారు. ఐనా నాన్‌బెయిలబుల్‌గా జైల్లో బందించారని తెలిపారు. సీఎంపై ఇప్పటికి కేసు అలాగే ఉందని చట్టాలు అధికారంలో ఉన్న వారికి చుట్టాలుగా మారాయని మండిపడ్డారు. ఈ విషయంపై కోర్టులో న్యాయం జరగపోతే సుప్రీంకోర్టు వరకు పోయి పోరాడుతామన్నారు. నగరంలోనే కాకుండా ఎంఆర్‌పిఎస్ అనుబంద సంఘాలు, మిత్ర సంఘాలు జిల్లా, మండల స్థాయిలో సంఘీభావ దీక్షలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జాతీయ,రాష్ట్ర నాయకులు వన్నం నర్సింహ, కోడూరు ఎల్లయ్య, వేల్పుల సూరి, మల్లీ కార్జున్, కోమ్ముశేకర్, ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్స్‌కు పది ఎకరాల భూమి

పది కోట్లు మంజూరు చేయాలి:ఆర్ కృష్ణయ్య

సైఫాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: బిసి జాబితాలోని 112 కులాలు ఉన్నప్పటికి ఉనికిలో ఉన్న 66 కులాలకు హాస్టళ్ళు, కమ్యూనిటిహాల్స్ నిర్మించడానికి ఒక్కొక్క కులానికి పది ఎకరాల స్థలం కేటాయించి కుల భవనాలకు, హాస్టళ్ళ నిర్మాణాలకు తోడ్పడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్‌కు జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆర్,కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. ఎంతో ఉదార హ ృదయంతో కురుమ గొల్ల, యాదవ హాస్టల్‌కు పది ఎకరాల స్థలం, పది కోట్లు మంజూరు చేసి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం, అలాగే వీరశైవులకు, క్రిస్టియన్లకు కూడా కేటాయించినందుకు ఆయన సిఎంకు కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరుకాపు, ముదిరాజ్, గౌడ, పద్మశాలి, విశ్వబ్రాహ్మణ, వడ్డెర, కుమ్మరి, కమ్మరి, వడ్రంగి, ఉప్పర, రజక, నాయీ బ్రాహ్మణ, పెరిక, మేదర, మేర, బెస్త, పూసల, జంగం, లింగాయత్, వీర భద్రీయ, బట్రాజు, అరెకటిక, గాండ్ల, పింజరి, వంశీరాజ్, వాల్మీకి, పూసల, తమ్మలి, వారాల తదితర 66 కులాలకు, అలాగే మాల, మాదిగ, లంబాడి, ఎరుకుల, యానాది, గొండు, తదితర ఎస్సీ,ఎస్టీ కులాలకు ఒక్కొక్క కులానికి పది ఎకరాల స్థలం, పదికోట్లు బడ్జెట్ కేటా యించాలని ఈ మేరకు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు లేఖ రాయడం జరిగిందని సోమవారం నాడిక్కడ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆర్.క ృష్ణయ్య పేర్కొన్నారు. 90 శాతం కులాలకు హైదరాబాద్ నగరంలో ఒక్క గజం స్థలం కూడా లేదని, భవనాలు, హాస్టల్స్ లేవని, ప్రజాస్వామ్యంలో ప్రతి సామాజిక వర్గానికి రాష్ట్ర రాజధానిలో వారి పిల్లలు చదువు కోవడానికి హాస్టల్స్, సభలు-సమావేశాలు, వివాహాలు, ఇతర శుభకార్యాలు జరుపు కోవడానికి కమ్యూనిటి హాల్స్ మంజూరు చేయాలని ఆయన సిఎంని కోరారు. ఈ కులాలకు హాస్టల్స్, కమ్యూనిటి భవనాలు కట్టుకోవడానికి స్థలం, బడ్జెట్ కేటాయిస్తే అన్ని కులాలను గౌవవించినట్లువుతుందని, కొందరికి ఇచ్చి మరికొందరికి ఇవ్వకపోతే రాని కులాలకు అన్యాయం చేసినవారవుతారని, ప్రతి కులానికి ఇచ్చి గౌరవిస్తే తమ గౌరవం కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయని ఆయన సిఎంకు విజ్ఞప్తి చేశారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే బిసి,ఎస్సీ,ఎస్టీ కళాశాల హాస్టళ్ళు అద్దె భవనాలలో కొనసాగుతున్నాయని, 250 బిసి కాలేజీ హాస్టల్స్, 170 ఎస్సీ కళాశాల హాస ్టల్స్, 102 ఎస్టీ కళాశాల హాస్టల్స్ అద్దె భవనాలలో వసతి సౌకర్యాలు సరిపోను లేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవు తున్నారని, ఇంజనీరింగ్, మెడిసిన్, ఫార్మసీ కోర్సులు చదివే విద్యార్థులు ఒక్కొక్క రూమ్‌లో 15 నుంచి 30 మంది వరకు కిక్కిరిసి ఉంటున్నారని, దీంతో వారికి చదువు, క్రమశిక్షణ దెబ్బతింటుందని, వీటికి కోట్ల రూపాయలు అద్దె రూపంలో చెల్లిస్తున్నారని, వీటికి సొంత భవనాలు నిర్మించడానికి స్థలాలు, బడ్జెట్ కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. రెడ్డి హాస్టల్‌కు, బ్రాహ్మణ సదన్‌కు, కురుమ గొల్లలకు, క్రిస్టియన్లకు, వీరశైవులకు ఇచ్చిన మాదిరిగానే అత్యంత వెనుకబడిన కులాలకు, సంచార జాతులకు ఇస్తే కెసిఆర్ పేరు చారిత్రాత్మకంగా నిలుస్తుందన్నారు. గతంలో తాము అనేక ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదని, ఈ విషయంలో తగు నిర్ణయిం తీసుకోవాలని కెసిఆర్‌కు విజ్ఞప్తి చేశారు.

పే అండ్ ప్లే విధానంలో జిహెచ్‌ఎంసి ప్లే గ్రౌండ్‌లు

ఆన్‌లైన్‌లో క్రీడా సభ్యత్వాల నమోదు- కాంప్లెక్స్‌ల ద్వారా ఆదాయం



హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలో ఉన్న ఇండోర్, ఔట్‌డోర్ స్టేడియాలు, స్విమ్మింగ్ పూల్స్, ప్లే గ్రౌండ్‌ల అద్దె ఇవ్వడం ద్వారా ఇటీవల కాలంలో ఆదాయం పెరుగుతుంది. ప్లే గ్రౌండ్‌లను అద్దెకు తీసుకుని ఉపయోగించుకునే వారి సంఖ్య పెరిగ ుతుంది. ప్లే గ్రౌండ్‌లకు సంబంధించి సభ్యత్వ నమోదు, స్టేడియాల కోసం వినియోగం కోసం ఆన్‌లైన్ ద్వారా రిజిస్ట్రేషన్‌లు ఉంటాయని ఇప్పటికే జిహెచ్‌ఎంసి కమిషనర్ డా.బి.జనార్థన్‌రెడ్డి ప్రకటించారు. దీనికి సంబంధించి జిహెచ్ ఎంసి వెబ్‌సైట **http: //www. ghmc.gov.in/sports**లో లాగిన్ చేసి నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. పే అండ్ ప్లే కేటగిరిలో నగరంలో ఉన్న 21 ప్లేగ్రౌండ్‌లు, 13 స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లకు బుకింగ్ చేసుకోవడంతో పాటు 14 ఇండోర్‌స్టేడియాలు, తొమ్మిది ఔట్ డోర్ స్టేడియంలు, 10 స్విమ్మింగ్ పూల్స్‌లకు సభ్యత్వ నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. వీటితో పాటు కార్పోరేట్ కేటగిరిలో 21 ప్లే గ్రౌండ్‌లను, ప్రైవేటు పాఠశాలల అవసరాల నిమిత్తం 521 ప్లే గ్రౌండ్‌లను బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించారు. గత యేడాది నవంబర్ 1వ తేది నుంచి ఈ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌లు ప్రారంభం అయ్యాయి. ఇప్పటి వరకు వీటి ద్వారా సుమారు రెండు కోట్ల మేర ఆదాయం వచ్చింది. మ్యాన్యువల్‌లో సభ్యత్వాలు, రిజిస్ట్రేషన్‌లు చేయడం ద్వారా అవకతవకలు జరిగే అవకాశం ఉంది. అందుకే ఆన్‌లైన్‌లో విధానాన్ని ప్రవేశపెట్టారు. వెబ్‌సైట్‌లో స్టేడియాలు, ప్లే గ్రౌండ్‌లు, స్విమ్మింగ్ పూల్స్ వివరాలు, కోచ్‌ల వివరాలు ఉంచారు. నగరంలో స్పోర్ట్ కాంప్లెక్స్‌లు, క్రీడా మైఆనాలు నగర వాసులకు మరింత అందు బాటులోకి తేవడానికి గత సంవత్సరం ప్రవేశపెట్టిన ప్లే అండ్ ప్లే పద్ధతిలో పూర్తిగా విజయవంతమైంది. జిహెచ్‌ఎంసి ఆధ్వర్యంలో ఉన్న 521 క్రీడా మైదానాలు, 23 ఇండోర్ స్లేడియాలు, స్పోర్ట్ కాంప్లెక్స్‌లను ఉయదం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు నగరంలో ప్రైవేటు పాఠశాలలకు, కార్పోరేటర్ సంస్థలకు అద్దె ప్రాతిపదికపై కేటాయించాలన్న జిహెచ్‌ఎంసి నిర్ణయానికి నగరంలోని ప్రైవేటు పాఠశాలలు, కార్పోరేట్ సంస్థలకు అద్దె ప్రాతిపదికపై కేటా యించాలన్న జిహెచ్‌ఎంసి నిర్ణయానికి నగరంలోని ప్రైవేటు పాఠశాలలు, కార్పోరేట్‌ల నుంచి విశేష స్పందన లభించింది. నగరంలోని క్రీడా మైదానాలు లేని పాఠశాలలకు ఈ పథకం వరంగా మారిందని, గ్రేటర్ పరిధిలోఉన్న సుమారు ఏడువేలకు పైగా దాదాపు 70 పాఠశాలలకు సరైన క్రీడా మైదనాలు సౌకర్యాలు లేవు. ప్రస్తుతం ఉన్న క్రీడా మైదానాలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లను ఉదయం 5గంటల నుంచి 9గంటల వరకు సాయంత్రం 4గంటల నుంచి 7గంటల వరకు క్రీడాకారులకు ఉచితంగా అందుబాటులో ఉంచామని, ఈ మధ్య సమయానికి ఉయదం 10గంటల నుంచి సాయంత్రం వరకు ఖాళీగా ఉండే ఈ క్రీడా మెదానాలను ప్రైవేటు పాఠశాలలు, కార్పోరేట్‌లకు అద్దెకు గంటల వారీగా కేటాయించాలని నిర్ణయించినట్లు కమిషనర్ తెలిపారు.

ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర పోరు

వామపక్ష,ప్రజాతంత్ర, లౌకిక శక్తులతో ఉద్యమ కార్యాచరణ

సిపిఐ రాష్ట్ర సమావేశాల్లోని తీర్మానాలను వెల్లడించిన చాడ

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాడాలని సీపీఐ నిర్ణయించింది. వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక శక్తులతో కలిసి ఉమ్మడిగా ఉద్యమాలు చేపట్టాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గం తీ ర్మానించింది. ఇటీవల హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో రెండు రోజుల పార్టీ కార్యవర్గ సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ప్రధానంగా అంతర్జాతీయ, జాతీయ రాజకీయ పరిస్థితులతో పాటు రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై పార్టీ కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి ఈ సమావేశాల సందర్భంగా నివేదికనిచ్చారు. సమావేశాల్లో పలు అంశాలను సుధీర్ఘంగా చర్చించి కీలక నిర్ణయాలను ఏకగ్రీవంగా అమోదిం చారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను సోమవారం రాష్ట్ర కార్యదర్శి చాడ వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటనను విడుదల చేశారు. ఇందులో ప్రధానంగా నేరేళ్ళ ఘటన, గ్యాంగ్‌స్టర్ నయీం కేసు, ఇందిరా పా ర్క్ ధర్నాచౌక్ పరిరక్షణ , భూ మాఫియా లాంటి అంశాలపై వామపక్షాలతో పాటు ప్రజాతంత్ర, లౌకిక శక్తులతో నిరంతరం పోరాడాలని నిర్ణయించాలని తీర్మానించారు. 2018 ఏప్రిల్ 25 నుంచి 29 వరకు కేరళ రాష్ట్రంలోని కొల్లాంలో పార్టీ జాతీయ మహాసభలను నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో అంతకుముందుగానే షెడ్యూల్ ప్రకారం గ్రామ, మండల, పట్టణ, రాష్ట్ర మహాసభలను నిర్వహించాలని తీరా ్మనించినట్లు చెప్పారు. పార్టీ శాఖల మహాసభలు జనవరి 20వ తేదీలోపు మండల, పట్టణ, జిల్లా మహాసభలు మార్చి 20వ తేదీ లోపు [illegible] ఏప్రిల్ 1 [illegible] వ తేదీ వరకు [illegible] హైదరాబాద్‌లో నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. మహాసభల సందర్భంగా [illegible] ప్రజాసంఘాల నిర్మాణాన్ని బలోపేతం చేయడానికి రాష్ట్ర స్థాయిలో వర్క్‌షాపులు, విస్తృత కౌన్సిల్ సమావేశాలను నిర్వహించాలన్నారు. మహిళా రంగాన్ని నిర్మాణయుతంగా బలోపేతం చేయడానికి 2018 జనవరి 19న హైదారబాద్‌లో వర్క్‌షాపును ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. యువజన రంగంలో నిర్మాణాన్ని మరింత పటిష్ట పరచడానికి జనవరి 20వ తేదీన జరిగే విస్తృత సమావేశానికి పార్టీ పూర్తిస్థాయిలో మద్దతిస్తుందన్నారు. అదే విధంగా జనవరి 28వ తేదీన జరిగే దళిత హక్కుల పోరాట సమితి సమావేశాలు, ఫిబ్రవరి 9వ తేదీన జరిగే బీసీ సబ్‌ప్లాన్ సాధన సమితికి పూర్తిస్థాయిలో మద్దతును ప్రకటిస్తూ తీర్మానం చేసింది. స్థానిక సంస్థల ఎన్నికలకు సర్కార్ కసరత్తు చేస్తున్న నేపథ్యంలో ఇప్పటి నుంచే వార్డు, ఎంపీటీసీ, జడ్‌పీటీసీ ఎన్నికలకు కార్యాచరణను రూపొందించుకొని, ప్రజలతో మరింత మమేకం కావడానికి ప్రజల భాగస్వామ్యంతో స్థానిక సమస్యలపై ఉద్యమాలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ఓటర్ల లిస్టు నమోదు కొనసాగు తున్నందున గ్రామాల్లో నాయకత్వాన్ని భాగస్వాములను చేయాలన్నారు. అలాగే విధిగా బూత్ కమిటీలు కనీసం ఐదు గురితో ఏర్పాటు చేయాలని తీర్మానించారు.

పాక్‌కు సాయం ఇక నిలిపేస్తాం

ట్రంప్ హెచ్చరిక

-మా అధ్యక్షులను మోసంచేసి సాయం పొందింది

-గంటలో 34వేల ప్రతి ట్వీట్లు



న్యూఢిల్లీ,జనవరి1,ప్రభాతవార్త కొత్త సంవత్సరం మొదటిరోజే పాకిస్థాన్‌కు చుక్కలు కనిపించాయి. పాకిస్థాన్ అబద్దాల కోరు అని, అమెరికాను ఫూల్ ్‌ను చేసి గత 15 ఏళ్లుగా సహాయాన్ని పొందుతోందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ట్వీట్‌లలో ధ్వజమెత్తారు. అమెరికా కూడా పెద్ద ఫూల్‌లా పాక్‌కు సాయాన్ని అందిస్తోందని, ఇప్పటి వరకూ పాక్ 33బిలియన్ల డాల్లను గత ఆధ్యక్షులను మోసపుచ్చి, నిజాలను దాచి సహా యాన్ని పొందిందని అన్నారు. అమెరికానుండి పొందిన ఆర్థిక సాయాన్ని ఉగ్రవాదులకు సహాయంగా అందిస్తోందిని అన్నారు. అమెరికా ఇంత సహాయం చేసినా పాక్ ప్రతిఫలంగా ఏమీ చేయలేదని ఆరోపించారు.

ఆఫ్ఘనిస్థాన్‌లో ఉగ్రవాదుల ఏరివేతలో పాక్ చేసిన సాయం అసలు లెక్కలోకి రాదని పాక్‌పై మాటల దాడి చేసారు. గత ఏడాది ఆగస్టులో పాక్ మిలటరీ అవసరాలకోసం 255మిలియన్ల డాలర్ల సహాయం అందించేందుకు వైట్‌హౌస్ నిర్ణయించింది. తాజాగా ట్రంప్ ట్వీట్ల దాడితో ఆ సాయం నిలిచిపోతుందని భావిస్తున్నిరు. భారత కాలమానం ప్రకారం సోమవారం సాయంత్రం 5.42నిమిషాలకు ట్రంప్ ట్వీట్లు చేసారు. ఆయన ట్వీట్ల్‌కు ప్రతి ట్వీట్లు వెల్లువెత్తాయి. ఆయన వ్యాఖ్యలపై గంటలోనే 34వేల ట్వీట్లు వచి ్చనట్లు తెలుస్తోంది. గత ఏడాది ఆసియాదేశాల పర్యటనలోనే ట్రంప్ పాక్‌పై విమర్శలు చేసి భారత్‌ను ఆకాశానికి ఎత్తేసారు.

ప్రధాని మోడీని ప్రశంసలతో ముంచెత్తారు. ఇక నుండి ఆఫ్ఘనిస్థాన్ విషయంలో భారత్‌తో కలసి అవెరికా పనిచేస్తుందని బాహాటంగానే ప్రకటించారు. ట్రంప్ మధ్య ఆసియా దేశాలలో పర్యటించినపుడల్లా పాక్‌ను విమర్శించారు. ఇప్పుడు ఏకంగా పాక్ అమెరికాను ఫూల్‌ని చేసి సాయం పొందిందని, ట్రంప్ మరోసారి పాక్‌పై తనదైన శైలిలో ఆరోపణలతో విరుచుకుపడటం సర్వత్రా ఆసక్తిని కలిగిస్తోంది.

ఈ నేపథ్యంలో మధ్య ఆసియాతో బాటు పాక్‌తో అమెరికా సంబంధాల పట్ల సర్వత్రా ఆసక్తి నెలకొంది. ట్రంప్ వ్యాఖ్యలపై పాక్ స్పందనట్రంప్ ట్విట్టర్ వ్యాఖ్యలపై పాక్ ప్రధాని షాహిద్ ఖాన్ అబ్బాసి అత్యవసర క్యాబినెట్ మీటింగ్‌ను ఏర్పాటు చేసి చర్చించినట్లు పాక్ మీడియా తెలిపింది. పాక్ విదేశాంగ శాఖ మంత్రి స్పందిస్తూ...త్వరలో ట్రంప్ వ్యాఖ్యలపై పాక్ స్పందిస్తుందని అన్నారు. పాక్ నిజాన్ని దాచలేదని..నిజానికి అంచనాలకు ఊహలకు మధ్య అమెరికా పాక్‌ను అపార్థం చేసుకుంటోందని అన్నారు.

బలవంతపు రిజిస్ట్రేషన్లకు చెక్...మొత్తం ప్రక్రియ విడియోలో భద్రం

హైదరాబాద్,జనవరి 1 ప్రభాతవార్త : రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిత్యం వందల కొద్ది భూముల రిజిస్ట్రేషన్లు జరుగుతుంటాయి. అందులో కొన్ని బోగస్,మరికొన్ని బలవంతపు రిజిస్ట్రేషన్లు ఉంటున్నాయి. అయితే లక్షలు వెచ్చించి భూములు కొనుగోలు చేసిన వారు ,కొని సందర్భాల్లో విక్రయదారులు ఎదురు తిరుగుతుండటంతో ఇబ్బందులు పడుతున్నారు. ఇలాంటి ఘటనలు నగరంలో ఎక్కడ ఒక చోట జరుగుతూనే ఉన్నాయి. ఇవి ఘర్షణలకు ఆపై హత్యలకు దారితీస్తున్నాయి. రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చి,విక్రయించిన స్థలానికి సంబంధించిన డబ్బులు తీసుకుని ,నిబంధనల మేరకు రిజిస్ట్రేషన్ కార్యాలయాలో సంతకాలు చేసి ఆపై కొనా ళ్లకు రిజిస్ట్రేషన్ చేయలేదని, బలవంతంగా తీసుకెళ్లి సంతకం చేయించారని, ఆసలు స్థలమే అమ్మలేదని కొందరు అడ్డం తిరుగుతున్నారు.దీంతో వివాదాలు తలెత్తున్నాయి. వీటికి చెక్ పెట్టేందుకు ప్రభుత్వం రిజిస్ట్రేషన్ ప్రక్రియ మొత్తాన్ని వీడియో రికార్డింగ్ చేయించాలని నిర్ణయించింది. దీంతో భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు అవకాశం ఉండదు. ఈకార్యక్రమాన్ని నవంబర్ 1వ తేదీ నుంచి అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించడం.నగరంలో 12 రిజిస్ట్రేషన్ కార్యాలయాలు ఉనా ్నయి.వీటిలో రోజుకూ సుమారు 350నుంచి 410వరకు భూములు,ఇళ్లలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ జరుగుతుంటాయి.వీటి ప్రభుత్వానికి రూ.2కోట్లు వరకు ఆదాయం వస్తుంది.మరింత పారదర్శకత కోసం : రిజిస్ట్రేషన్ల ప్రక్రియను మరింత పారదర్శకత ఇటీవల పలు మార్పులు తీసుకువచ్చిన ప్రభుత్వం తాజాగా, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ మొత్తాన్ని వీడియో రికార్డ ింగ్ చేయాలని సంకలి ్పంచింది. కార్యాలయాల్లో సిబ్బంది పనితీరు,వ్యవహారశైలి కూడా రికార్డు అవుతుంది.దీంతో ఉద్యోగుల్లో సైతం పారదర్శకత పెరుగుతుంది. అందుకోసం ప్రతి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. వచ్చే నెల చివరిలోపు అన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. ఒకొ ్క కార్యాలయంలో రెండు సీసి కెమెరాలు ఏర్పాటు చేస్తారు. లక్షలు, కోట్లలో డబ్బులు వెచ్చించి స్థలాలు కొనుగోలు చేసిన వారికి దీంతో భరోసా లభించనుంది.నూతన రిజిస్ట్రేషన్ అమలు విధానం :రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో నవంబర్ 1 నుంచి రిజిస్ట్రే ్షన్

కొనుగోలు దారులకు సిడిలు అందజేత

భూకబ్జాకోరుల ఆటలకు ముకుతాడు

ప్రక్రియను వీడియో రికార్డింగ్‌ను పక్కాగా అమలు చేసేందుకు ప్రభుత్వ ప్రణాళికలు సిద్ధం చేసింది. రిజిస్ట్రేషన్ సమయంలో దస్త్రాలపై క్రమ,విక్రయాదారులు,సాక్షుల సంతకాలు, వేలిముద్రలు తీసుకుంటున్నారు. అయితే ఇకపై విక్రయదారులు ఫలానా భూమిని తన ఇష్ట పూర్వకంగా విక్రయిస్తున్నానని, అందుకు సంబందించిన డబ్బు పూర్తిగా ముట్టిందని,వీడియోలో చెప్పాల్సి ఉంటుంది. దానిని రిక్డారింగ్ చేసే సమయంలో క్రమ,విక్రయదారులు,సాక్షులు, రిజిస్ట్రే ్షన్ కార్యాలయ సిబ్బంది అక్కడే ఉంటారు. ఈమొత్తం దృశ్యాలు వీడియోలో రికార్డుఅవుతాయి. అదే విధంగా వీడియోలో రిజిస్ట్రేషన్ తేదీ,సమయం కూడా నమోదుఅవుతుంది.రిజి స్ట్రేషన్ ప్రక్రియ మొత్తం పూర్తయ్యాక ఆవీడియో ,ఆడియో దృశ్యాలను సిడీలోకి ఆప్‌లోడు వాటిని కొనుగోలుదారుడికి దస్తావేజులతో పాటు అందజేస్తారు. ఏదైనా సందర్భంలో విక్రయదారులు అడ ్డం తిరిగితే కార్యాలయంలో రికార్డు చేసిన ఈసిడీని సాక్ష్యంగా పరిగణిస్తారు.

టెక్నాలజీ వాడకంలో తెలంగాణ పోలీసు దేశంలోనే నం.1



54 రకాల సేవలతో టిఎస్ కాప్ మొబైల్ యాప్ ఆవిష్కరణ...

దేశ వ్యాప్తంగా 16 వేల కోర్టుల్లో ఉండే నేరగాళ్ల వివరాలు

నేరగాళ్లను పట్టుకునేందుకు ఆధార్, పాన్ కార్డు నంబర్ల అనుసంధానం

శాంతి భద్రతలకు విఘాతం సృష్టించే వారు

అల్లర్లు ప్రేరేపించే వారిని క్షణాల్లో గుర్తించేందుకు ఏర్పాట్లు

పదే పదే నేరాలు..ఒకే చోట రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాల గుర్తింపు

(డి.మురళీధర్ అమరేనాథ్, హైదరాబాద్)

ఇప్పటి వరకు అమెరికాతో పాటు అభివృద్ధి చెందిన కొన్ని దేశాలకే పరిమితమైన అధునాతనమైన మొబైల్ యాప్‌ను తెలంగాణ పోలీసులు కష్టపడి మరీ సాధించారు. తెలంగాణ స్టేట్ కాప్ (రియల్ టైం పోలిసింగ్) పేరిట ఏర్పాటైన ఈ మొబైల్ అప్లికేషన్ (యాప్) సోమవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలీసు విభాగాలకు అందు బాటులోకి వచ్చింది. ప్రస్తుతం హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ల పరిధుల్లో పనిచేస్తున్న యాప్‌ను రాష్ట్ర కమ్యూనికేషన్, ఐటి విభాగం పోలీసులు మరింతగా అభివృద్ధి చేసి టిఎస్ కాప్‌గా నామకరణం చేసి రాష్ట్ర వ్యాప్తంగా పనిచేసేలా తీర్చిదిద్దారు. ఈ యాప్ అలాంటి ఇలాంటి యాప్ కాదు. ఒకటి కాదు.. రెండు కాదు..ఏకంగా 54 సేవలకు సంబంధించిన పూర్తి సమాచారంతో రూపొందించింది. దీనిని తీర్చిదిద్దేందుకు కమ్యూనికేషన్, ఐటి విభాగం అధికారులు గడచిన కొన్ని రోజులుగా అహర్నిశలు శ్రమించి పక్కాగా ఫలితం సాధించారు. ఈ యాప్ వాడకం ద్వారా పోలీసులకు పనిభారం తగ్గడంతో పాటు తక్కువ సమయంలోనే ఎక్కువ ఫ లితం సాధించేందుకు వీలుంటుందని డిజిపి మహేందర్ రెడ్డి వెల్లడించారు. 54 సేవలతో రూపొందిన ఈ యాప్ ఇదే సమయంలో అనేక అంశాలను ఇందులో క్రోడీక రించేలా చేయడంతో పాటు నేరగాళ్లను పట్టుకునేందుకు, విధులకు డుమ్మాకొట్టే పోలీసులను ఇట్టే పట్టుకునే వెసులుబాటు కూడా వుంది. టెక్నాలజీని వాడకంలో ఎల్ల వే ళలా ముందుండే డిజిపి మహేందర్ రెడ్డి మరో అవిష్కరణ రూపమే ఈ యాప్‌గా చెప్పాలి.

పోలీసు విభాగంలో ఇప్పటి వరకు టెక్నాలజీ అంటే సిసి కెమెరాలు, గ్లోబల్ ఇన్ఫర్మేషన్ సర్వీస్ (జిఐఎస్) మాత్రమే అని అందరు చెప్పుకునే వారు. నేరాలు జరిగిన చోట సిసి కెమెరాలను పరిశీలించి వాటిలో లభించే ఫుటేజీ ద్వారా నేరగాళ్లను పట్టుకునేందుకు పోలీసులు నానా కష్టపడే వారు. ఇక జిఐఎస్ వల్ల పోలీసులు ఎక్కడ ప నిచేస్తున్నారనే విషయం తెలుసుకునే వీలుండేది. గస్తీ బృందాల పనితీరును పరిశీలించే వీలుండేది. అయితే హైదరాబాద్ పోలీసులు ఏడాది క్రితం ఏర్పాటు చేసిన హైదరా బాద్ కాప్ మొబైల్ అప్లికేషన్ సిటీ పోలీసు విభాగం పనితీరును అమాంతం పైకి తీసుకెళ్లింది. ఇదే సమయంలో చోరీకి గురైన వాహనాల ఆచూకీ తెలుసుకునేందుకు ఏ ర్పాటు చేసిన మరో యాప్ కూడా మంచి ఫలితాలను ఇచ్చింది. ఈ యాప్‌ను కొద్ది నెలలుగా సైబరాబాద్, రాచకొండ పోలీసులు కూడా అమలు పరుచ్తూ నేరగాళ్ల భర తం పడుతున్నారు. ఇప్పుడు ఇదే యాప్‌ను మరింత అభివృద్ధి చేసి టిఎస్ కాప్ పేరిట మొబైల్ అప్లికేషన్ రూపొందించి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలీసు విభాగాలకు ప ని కి వచ్చేలా చేశారు. టెక్నాలజీ వాడడం ద్వారా నేరాలను నివారించవచ్చని అనే అంశాలలో పోలీసు శాఖ రూపురేఖలను మార్చవచ్చని మొదటి నుంచి చెబుతూ వస్తున్న డిజిపి ఈ విషయాన్ని సైబరాబాద్ పోలీసు కమిషనర్‌గా పనిచేసిన సమయంలోనే చూపారు. హైదరాబాద్ పోలీసు కమిషనర్‌గా వున్న సమయంలో టెక్నాలజీని వాడడం ద్వారా చాలా వరకు చౌరస్తాలను పోలీసు రహిత కూడళ్లుగా మార్చారు. ఇప్పుడు టి.ఎస్ కాప్‌ను రాష్ట్రంలోని అన్ని పోలీసు విభాగాలకు అందుబాటులోకి తేవ డం ద్వారా పోలీసు శాఖను మరింత ఉన్నతస్థితికి వెళ్లిందని చెప్పాలి. ఇంతకు ఈ యాప్ ప్రత్యేక గురించి చెప్పాలంటే చాంతడంతను మించి పోతుందని చెప్పాలి. డిజిపి కార్యాలయంతో పాటు జిల్లా పోలీసు కార్యాలయాలు, కమిషనరేట్ కార్యాలయాల్లో వుండే ఉన్నతాధికారులు ఈ యాప్‌ను వాడుతూ క్షేత్ర స్థాయిలో పనిచేసే అ ధికారులకు, కింది స్థాయి సిబ్బందికి దిశా నిర్దేశం చేసేందుకు వీలుంటుంది. ఉదాహారణకు ఒక ప్రాంతంలో అదే పనిగా నేరాలు జరిగితే అక్కడ నేరాలు ఎందుకు జరు గుతున్నాయి...? దానికి గల కారణాలు ఏమిటీ...? దీని వెనుక ఎవరున్నారు...? చోటా కేడీలా...? బడా క్రిమినల్సా...? వారి వివరాలు ఏమిటీ...? వారంతా ఎక్క డుంటారు...? అక్కడి పరిస్థితులు ఏమిటీ...? అనే వివరాలను ఈ యాప్ ద్వారా ఉన్నతాధికారులతో పాటు క్షేత్ర స్థాయిలో వుండే అధికారులు, కింది స్థాయి సిబ్బంది క్షణాల్లో తెలుసుకునేందుకు వీలుంటుంది. సంఘటన జరిగిన ప్రాంతాలకు క్షేత్ర స్థాయి సిబ్బంది వెళుతుండగానే అక్కడి పరిస్థితులను యాప్ ద్వారా తెలుసుకుని తదుప రి చర్యలకు సిద్దం అయ్యేందుకు వీలుంటుంది. ఇక ఎక్కడైనా అల్లర్లు కానీ, గొడవలు కానీ, ఇరువర్గాల మధ్య ఘర్షణలు కానీ జరిగినపుడు ఆయా ప్రాంతాల పోలీసు లు అక్కడికి వెళ్లేలోపునే యాప్ ద్వారా అక్కడి పరిస్థితుల గురించి పూర్తి సమాచారం తెలుసుకునే వీలుంటుంది. దీంతో పాటు గతంలో అక్కడ ఏదైనా గొడవలు కానీ అల్లర్లు కానీ జరిగివుంటే వాటికి సంబంధించిన వివరాలు, ఇందుకు కారకులైన వారి వివరాలు యాప్‌లో రెడీ వుంటాయి. దీనిద్వారా క్షేత్ర స్థాయిలో వుండే అధికారు లు, సిబ్బంది అక్కడి పరిస్థితులపై త్వరగా ఒక అంచనాకు వచ్చేందుకు వీలుంటుంది. దీంతో పాటు అల్లర్లు, గొడవలు, ఘర్షణలకు పాల్పడిన వారి వివరాలను వీలైనం త త్వరగా తెలుసుకోవడంతో పాటు పరిస్థితులను స్వల్ప సమయంలోనే అదుపు చేసేందుకు వీలుంటుంది. ఎక్కడైనా నేరం జరిగితే ఆయా ప్రాంతాల పోలీసులు 100 కు ఫోన్ చేయడం పరిపాటి. ఈ నంబర్‌ను రిసీవ్ చేసుకున్న సిబ్బంది నేరం జరిగిన ప్రాంతానికి సమీపంలో వున్న సిబ్బందిన అప్రమత్తం చేసి నిమిషాల వ్యవధిలో పంపేందుకు ఈ యాప్ ద్వారా సాధ్యమవుతుంది. దేశ వ్యాప్తంగా 16 వేల కోర్టుల్లో వుండే నేరగాళ్ల వివరాలు...నేరాలు చేసి దొరికిపోయిన వారి వివరాలు

ఇక ఇదంతా ఒక ఎత్తయితే నేరాలకు పాల్పడిన వారు ఇకముందు తప్పించుకునేందుకు వీల్లేకుండా కొత్త యాప్ ద్వారా పోలీసులు అష్ట దిగ్బంధం చేశారని చెప్పాలి. ఇప్పటి వరకు పోలీసుల వుద్ద వున్న వ్యవస్థ వల్ల నేరగాళ్లు సులభంగా తప్పించుకుంటూ ఇష్టారాజ్యంగా వ్యవహరించే వారు. కానీ ఇకముందు ఆ పప్పులు ఉడకబోవు. నేరాలు చేసి పట్టుబడ్డ వారి వివరాలను, వేలి ముద్రలను, ఆధార్, పాన్ కార్డు ఇతరత్రా అన్ని వివరాలను ఈ యాప్‌లో పొందు పరుస్తారు. ఇదే సమయంలో వారిపై ఆయా కోర్టుల్లో నడుస్తున్న కేసుల వివరాలు ఎప్పటికప్పుడు యాప్‌లో అప్‌డేట్ చేస్తారు. కోర్టులకు వీరు హాజరవుతున్నదీ లేనిది కూడా యాప్‌లో వుంటుంది. ఇదే సమ యంలో శిక్షలు పడ్డ ఖైదీల వివరాలు, జైళ్ల నుంచి బెయిలుపై విడుదల అవుతున్న వారి వివరాలు, విడుదలైన తరువాత వారు ఎక్కడ వుంటున్నారు...? ఏం చేస్తున్నా రు...? అనే వివరాలు కూడా ఈ యాప్‌లో వుంటాయి. ఒక్క తెలంగాణయే కాదు దేశ వ్యాప్తంగా 16 వేల కోర్టులో వున్న లక్షలాది మంది నేరగాళ్ల వివరాలు ఈ యాప్‌లో నిక్షిప్తమై వుంటాయి. ఇలా ఇన్ని లక్షల మంది నేరగాళ్లకు సంబంధించిన వివరాలు వున్న యాప్ దేశంలోనే ఇదొక్కటే కావడం గమనార్హం. దీనివల్ల నేరాలు చేసే నేరగాళ్లు ఇకముందు ఒకటికి పదిసార్లు ఆలోచించుకోవాల్సి వుంటుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఈ యాప్‌ను ఉపయోగించుకునే ఇటీవల కాలంలో హై దరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసులు దేశ, విదేశాలకు చెందిన కరుడుగట్టిన నేరగాళ్లను పదుల సంఖ్యలో కట కటాల్లో నెట్టారు. వీరంతా అంతర్జాతీయ నేరగాళ్లు కావడం విశేషం. ఇక అన్నింటికంటే ముఖ్యమైన మరో అంశం అను మానితులను పరిశీలించడం. కార్డన్ సర్చ్‌లో పట్టుబడ్డ అనుమానితుల వేలి ముద్రలను సేకరించి ఇందులో ఎవరి వేలి ముద్రలు నేరగాళ్లతో సరిపోతే వారిని వెంటనే అరెస్టు చేస్తారు. ఇలా ఇప్పటి వరకు వందల సంఖ్యలో నేరగాళ్లు పట్టుబడ్డారు. రాబోయే రోజుల్లో ఈ సంఖ్య వేలల్లో వుండే వీలుంది. ఇక తప్పుడు వివరాలతో పాస్‌పోర్టులు పొందాలనుకుంటే మరింత కష్టంగా చెప్పాలి. పాస్‌పోర్టుకు దరఖాస్తు చేసుకున్న వారి వివ రాలను ఆధార్, పాన్ కార్డు ద్వారా నిమిషాల్లో తెలుసుకునే వెసులు పాటు ఈ యాప్ ద్వారా పోలీసులకు లభించింది.

వరుసగా నేరాలు జరిగే ప్రాంతాలు, అదే పనిగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాల గుర్తింపు

నిపుణుల సూచనలు, సాటి సర్కారీ విభాగాల సూచనల అమలు

ఇదిలావుండగా రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో వరుసగా నేరాలు జరుగుతుండడాన్ని పోలీసులు గుర్తించారు. ఇక్కడ నేరాలు ఎందుకు ఎక్కువగా జరుగుతున్నాయి..? కారణాలు ఏమిటీ...? నేరగాళ్లు ఎక్కడి నుంచి వస్తున్నారు..? నేరాలు జరిగాక వారంతా ఎక్కడికి పారిపోతున్నారు..? అనే వివరాలను కొత్త యాప్‌లో పొందుపరిచారు. దీనివల్ల నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలపై ఆయా ప్రాంతాల పోలీసులు ఇకముందు ప్రత్యేక దృష్టి సారించి ఇందుకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకునే వీలుంది. ఒకవేళ ఇక్కడ జరిగే నేరాల వెనుక మరేదైనా సామాజిక కోణం వుంటే...? దానిపైనా పోలీసులతో పాటు సాటి సర్కారీ విభాగాల అధికారులు లోతుగా అ ధ్యయనం చేసి ప్రభుత్వ సహాయంతో నివారణ చర్యలు చేబడతారు. ధూల్‌పేట్‌తో పాటు కొన్ని తండాలలో గుడుంబా తయారీని నివారించడంలా అన్నమాట. దీంతో పాటు ఒకే చోట అదే పనిగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను కూడా పోలీసులు ఈ యాప్ ద్వారా గుర్తించి ఇంజనీరింగ్ నిపుణులతో చర్చించి వీటిని శాశ్వతంగా నివారిచడం కోసం కృషి చేస్తారు. సైబరాబాద్ కొత్వాల్‌గా మహేందర్ రెడ్డి వున్న సమయంలో చావురస్తాగా పిలిచే హిమాయత్ సాగర్ చౌరస్తా (ప్రస్తుతం అప్పా జంక్షన్‌గా పిలిచే ప్రాంతం) లో ప్రతీ ఏడాది పది నుంచి 15 ప్రమాదాలు జరిగేవి. ఈ ప్రమాదాలలో కనీసం 70 మందికి పైగా మరణించే వారు. అయితే సివిల్ ఇంజనీరిం గ్ విద్యార్థి అయిన మహేందర్ రెడ్డి ఈ ప్రాంతాన్ని సందర్శించి అక్కడి లోపాలను గుర్తించి జంక్షన్‌ను అభివృద్ధి చేయడంతో పాటు మరికొన్ని చర్యలు చేబట్టారు. దీని వల్ల గడచ్ని కొన్నేళ్లుగా ఇక్కడ ఒక్క ప్రమాదం కూడా జరగక పోవడం గమనార్హం. ఇలాంటి జంక్షన్లు రాష్ట్ర వ్యాప్తంగా పదుల సంఖ్యలో వున్నాయి. కొత్త యాప్ ద్వా రా వీటిని అప్పా జంక్షన్ తరహాలో అభివృద్ధి చేయనున్నారు. దీనివల్ల రోడ్డు ప్రమాదాల సంఖ్య మరింత తగ్గే వీలుంది.

గస్తీ వాహనాలకు జియో ట్యాగింగ్‌తో విధులకు డుమ్మాకొట్టే పోలీసులకు కష్టకాలం

ఇక కొత్త యాప్‌లో వున్న మరో ప్రత్యేక అంశం గస్తీ వాహనాలకు జియో ట్యాగింగ్ విధానం అమలు చేయడం, జీపుల నుంచి మోటార్ సైకిళ్ల వరకు అన్ని వాహనాల కు ఇక ముందు జియో ట్యాగింగ్ వుంటుంది. దీనివల్ల ఈ వాహనాలు తమకు కేటాయించిన ప్రాంతాలలో గస్తీ తిరుగుతున్నాయా...? లేదా అనే విషయాలను ఉన్న తాధికారులు ఎప్పటికప్పుడు తెలుసుకునే వీలుంది. ఇదే సమయంలో గస్తీ బృందాలు తమకు కేటాయించిన ప్రాంతాలలో గస్తీ తిరుగుతున్న సమయంలో చెకింగ్ పాయిం ట్ల వద్ద ఏ సమయానికి వెళ్లిందనే విషయం కూడా జియో ట్యాగింగ్ ద్వారా తెలుసుకునే వీలుంది. దీనివల్ల విధులకు డుమ్మాకొట్టే పోలీసులను ఉన్నతాధికారులు వెంట నే పసిగట్టి వారిపై చర్యలు తీసుకునే వీలుంటుంది. మొత్తం మీద తెలంగాణ పోలీసు శాఖ ప్రవేశ పెట్టిన నూతన యాప్ విశ్వామిత్ర సృష్టిని తలపించేలా వుంది.



సోమవారం ఉత్తరాఖండ్‌లో ఇండోటిబెటన్ సరిహద్దు పోలీసులకు గిఫ్ట్‌చెక్‌లు అందజేస్తున్న కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్

పిఎఫ్ సేవల్లో కొత్త సంస్కరణలు

యాజమాన్యాల జోక్యం తగ్గింపు చర్యలు

ప్రత్యేక వెబ్‌సైట్‌ను ప్రారంభించిన ఈపిఎఫ్‌వో

పాన్, ఆధార్ కార్డుల అనుసంధానం తప్పనిసరి

మైనర్లకు సైతం పిఎఫ్‌ను తెరిచే అవకాశం

మరణిస్తే వెంటనే అందుబాటులోకి బీమా సౌకర్యం

హైదరాబాద్, డిసెంబర్ 29, ప్రభాతవార్త:ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) అనేది భారత ప్రభుత్వ సామాజిక బాధ్యత. భారత ఉద్యోగి భవిష్య నిధి సంస్థ ద్వారా దీన్ని అమలు చేస్తున్నారు. ఉద్యోగి వేతనం నుంచి తప్పనిసరిగా పొదుపు ఉండాలనేది దీని ముఖ్య ఉద్దేశ్యం. ఈ ఫండ్‌లో యజమాని, ఉద్యోగి వేతనం నుంచి తప్పనిసరిగా పొదుపు చేయాలి. వృద్ధాప్యం లేదా అత్యావసర పరిస్థితుల్లో ఈ ఫండ్ వినియోగించుకోవడానికి ఉద్యోగికి అవకాశం ఉంటుంది. పీఎఫ్ ఉపసంహారణతో యాజమాన్యా ల జోక్యం తగ్గించేందుకు ఈపీఎఫ్‌వో చర్యలు తీసుకుంటుంది. ఇందుకోసం ఈ సేవలను ఆన్‌లైన్ అందుబాటులోకి తెచ్చింది. దీంతో ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ వివిధ రకాల సేవలను ఆన్‌లైన్‌లో విస్తరిస్తుంది. ఉద్యోగం మానేసినా, మరో ఉద్యోగంలో చేరినా, వ్యక్తిగత అవసరాలకు పీఎఫ్ విత్‌డ్రా చేసుకోవాలన్నా, ఇక అప్లికేషన్ పట్టుకొని మాత్ర స ంస్థల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. యాజమాన్యం ధృవీకరణ లేకుండా నేరుగా ఆ న్‌లైన్‌లో క్లెయిమ్ చేసుకుని సేవలు పొందేలా ఈపీఎఫ్‌వో నూతన వెబ్‌సైట్‌ను రూపొందించింది. ప్రస్తుతం దరఖాస్తు చేసుకునేందుకు ఈపీఎఫ్ కార్యాలయంలో సమర్పించేందుకు కనీసం వారం నుంచి పది రోజుల సమయం పడు తుంది. ఇక నుంచి ఆ బాధ ఉండదు. ఆన్‌లైన్ సేవలతో సత్వర ఫలితాలుంటాయి. ఈ సేవలు ప్రాంతీయ కార్యాలయాల్లోనూ ప్రారంభమయ్యాయి, దీనికి బ్యాంకు ఖాతా, ఆధార్ కార్డు అనుసంధానం తప్పనిసరి. ఆన్‌లైన్‌లో దరఖాస్తు సమర్పించిన వెంటనే సంబంధిత అధికారి డాష్ బోర్డ్‌కు వెళ్ళుతుంది. అక్కడ అమోదం పొందిన వెంటనే బ్యాంకు ఖాతాలో నగదు జమ అవుతుంది. కేవైసీ కింద బ్యాంకు ఖాతా, పాన్ నెంబర్, ఆధార్‌కార్డు తప్పనిసరి. గతంలో యూఏఎన్ పోర్టర్‌లో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు ఆ వివరాలతో వెబ్‌సైట్‌లో లాగిన్ కావచ్చు.

పిఎఫ్ ఖాతా కలిగి ఉండడం వల్ల ప్రయోజనాలు....

సాధారణంగా బేసిక్ వేతనంలో 12 శాతం మాత్రమే ప్రావిడెంట్ ఫండ్ కోసం మినహాయిస్తారు. అంతకన్నా ఎక్కువ డబ్బును సైతం పీఎఫ్ ఖాతాకు జమ చేసుకోవచ్చు. దాన్ని వాలంటరీ ప్రావిడెంట్ ఫండ్‌గా పరిగణిస్తారు. అదన ంగా పెట్టుబడి పెట్టిన పీఎఫ్ సొమ్ముకు సైతం వడ్డీ వస్తుంది. అందులో కేవలం మూల వేతనంలో 12 శాతాని కి మాత్రమే సంస్థ యాజమాన్యం అందజేస్తుంది. దేశంలో కార్మిక శక్తిలో ఉన్న ఎవరైనా పీఎఫ్ ఖాతాను తీసుకునే వె సులుబాటు ఉంది. స్వయం ఉపాధి కలిగి ఉంటే పీఎఫ్ ఎంచుకోవచ్చు. మైనర్ పేరిట సైతం తల్లిదండ్రులు పీఎఫ్ ఖాతాను తల్లిద ండ్రులు తెరిచే అవకాశం ఉంటుంది. నూతన పీఎఫ్ విధానం ప్రకారం అత్యల్ప ఫించన్‌ను వెయ్యి రూపాయలుగా నిర్ణయించారు. ఉద్యోగ విరమణ సమయంలో భవిష్యత్తు నిధి ఖాతాలోని డబ్బును వెనక్కి తీసుకోవచ్చు, అప్పుడు ఉద్యోగి పీఎఫ్ కాంట్రిబ్యూషన్, ఎంప్లాయిస్ కాం ట్రిబ్యూషన్, పీఎఫ్ సొమ్ముపై జమైన వ డ్డీ మూడింటిని పొందవచ్చు.

అవసరాలకు సిఎఫ్ రుణం

తనఖా పెట్టి రుణం తీసుకోవాలని అనుకుంటారు. మీ వద్ద ఏ స్థిరాస్తులు లేవు. అలాంటి సమయంలో పీఎఫ్ ఖాతా సెక్యూనిటీ రుణం తీసుకోవచ్చు. పీఎఫ్ ఖాతా తెరచిన ఏడేళ్ళలోపు దానిపై రుణాన్ని పొందవచ్చు. పీఎఫ్ ఖా తా హామీగా రుణాన్ని తీసుకుంటే బ్యాంకులు కాస్త తక్కువగానే వడ్డీ ఇచ్చేందుకు మొగ్గు చూపుతాయి, పీఎఫ్ దీర్ఘకాలిక పెట్టుబడిలో భాగంగా మీ ఆర్థిక ప్రణాళికలో భాగం చేసుకోవచ్చు. 15 ఏళ్ల తర్వాత ఐదేళ్ల గడువుతో పీఎఫ్ కాతాను పొడిగించుకుంటూ వెళ్లవచ్చు. పీఎఫ్ సొమ్ముపై జమ అయ్యే వడ్డీని ఇంతకుముందు ఏడాదికోసారి నిర్ణయించే వారు. ప్రస్తుతం ప్రతి త్రైమాసికానికి ఒకసారి పీఎఫ్ వడ్డీరేటును ప్రకటిస్తున్నారు. ఈ వడ్డీ ఖచిత్చంగా రావడ మే కాకుండా నష్టభయం ఉండదు. వడ్డీ రేటు మారుతున్నప్పటికీ ఒక నిర్ణీత రాబడి మాత్రం వస్తుంది. పీఎఫ్ సొమ్మును మీ పిల్లల వివాహ అవసరాలకు, వైద్య ఖర్చులు, ఇంటి రుణం తీర్చడం కోసం వెనక్కి తీసుకునే వెసులు బాటు ఉంటుంది. కాంట్రిబ్యూషన్‌లో 50 శాతం సొమ్మును వివాహ అవసరాలకు తీసుకోవచ్చు. వైద్య ఖర్చుల కోసం మీ వేతనానికి 6 రెట్ల సొమ్మును తీసుకునే అవకాశముంది.

ఆన్‌లైన బదిలీకి అవకాశం అనేక బ్యాంకులు ఆన్‌లైన్ బదిలీ ద్వారా పీఎఫ్ ఖాతాలో డబ్బు జమ చేసే అవకాశాన్ని కలిగిస్తున్నాయి. నెట్ బ్యాంకింగ్ ద్వారా మీ ఖాతా నుంచి పీఎప్ ఖాతాకు ఆన్‌లైన్ బదిలీ చేసుకునే అవకాశం కూడా ఉంది. పీఎఫ్ ఖాతా తెరచి 15 ఏళ్ళు పూర్తయితే ఖాతా కాలపరిమితి తీరుతుంది. అప్పుడు డబ్బు వెనక్కి తీసుకోవచ్చు. అంతకంటే ముందు కావాలంటే 6 ఏళ్లు పూర్తయ్యే వరకు ఏమి చేయడానికి వీలుండదు. ఏడో సంవత్సరం తర్వాత నుంచి పా క్షికంగా డబ్బు ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. దీనికి కొన్ని నిబంధనలు పరిమితులు ఉంటాయి, పీఎఫ్ ఖాతాదారుడు ప్రమాదంలో లేదా సహజంగా మృతి చెందితే అత్యల్పంగా 2.5లక్షలు ఇన్సూరెన్స్ చెల్లిస్తారు. ఇంత కు ముందు పీఎప్ ఖాతా తెరచిన ఏడాదికి ఈ ఇన్సూరెన్స్‌కు అర్హులయ్యే వారు. కానీ ఇప్పుడు పీఎఫ్ ఖాతా ప్రారంభమైన వెంటనే భీమా అమలులోకి వస్తుంది. ఉద్యోగి మరణిస్తే ఏడాది జీతాన్ని 20 రెట్ల జీవిత భీమాను ఉద్యోగి కుటుంబం సభ్యులకు చెల్లిస్తారు. ఉద్యోగి జీత ం 16వేలు అయితే అతనికి 3.6 లక్షల భీమాను నామినీకి ఈపీఎవో సంస్థ చెల్లిస్తుంది.

ఎయిమ్స్‌కు రాజకీయ గ్రహణం

ఏర్పాటుపై హామీతోనే సరి-మూడున్నరేళ్లుగా పెండింగ్‌లోనే ప్రతిపాదనలు-ఎంపిల నిరసనలు పట్టని కేంద్రం

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త : తెలంగాణలో అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) ఏర్పాటు ఇప్పట్లో ఉండదా ? ఈ అంశంపై తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం వివక్ష కనబరుస్తోందా ? అనే ప్రశ్నలకు అవుననే సమాధానాలే వస్తున్నాయి. 2017-18 వార్షిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ పార్లమెంటులో ప్రవేశ పెట్టిన సమయంలో ఈ ఏడాది తెలంగాణలో ఎయిమ్స్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఎయిమ్స్ ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన చేయాలని ఎంపీలు పట్టుబట్టిన నేపథ్యంలో కేంద్ర మంత్రి ఈమేరకు ప్రకటన చేశారు. అయితే, మూడున్నరేళ్లుగా కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న ఈ ఫైల్‌ను క్లియర్ చేయాలనీ, దీనికి సంబంధించి నిధులను విడుదల చేయాలని మంత్రి కేటీఆర్ స్వయంగా జైట్లీని కలసి వినతిపత్రం సమర్పించారు. 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో విజయం సాధించి కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దేశంలోని ప్రతీ రాష్ట్రంలో ఎయిమ్స్ తరహా వైద్య సంస్థను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ శివార్లలోని బీబీనగర్‌లో ఎయిమ్స్‌ను ఏర్పాటు చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి అందజేసింది. ఈ ప్రతిపాదనలకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపడంతో దీనికి సంబంధించిన పనులకు రాష్ట్ర ప్రభుత్వం వేగవంతం చేసింది. ఇందులో భాగంగా సంస్థను ఏర్పాటు చేయడానికి అవసరమైన 200 ఎకరాల భూమిని హైదరాబాద్ నగర శివార్లలో ఉన్న ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇప్పటి యాదాద్రి భువనగిరికి సమీపంలోని బీబీనగర్‌లో కేటాయించింది.దీనికి సంబంధించి, రాష్ట్రంలోని ఏ ప్రాంతంలో ఏర్పాటు చేస్తే ఎక్కువ మంది ప్రజలకు సేవలు అందుతాయి, ఆ ప్రాంతానికి గల రవాణా సౌకర్యాలు వంటి అంశాలపై నివేదిక ఇవ్వాలని కేంద్రం ఆయా రాష్ట్ర ప్రభు త్వాలకు సూచించింది. ఈమేరకు పక్క రాష్ట్ర మైన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నవ్యాంధ్ర రాజధాని అమరావతికి సమీపంలోని మంగ ళగిరిలో ఎయిమ్స్ పనులు వేగంగా కొన సాగుతుండగా, తెలంగాణలో మాత్రం నిధుల కేటాయింపు జరగకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తున్నది. . ఇదిలా ఉండగా, తెలంగాణలో కొత్తగా ఎయిమ్స్ నిర్మించడానికి ఎక్కువ సమయం పడుతుందన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం రాజధాని హైదరాబాద్ శివార్లలో ఉన్న బీబీనగర్‌లో ఎయిమ్స్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. అప్పటి నల్లగొండ, రంగారెడ్డి, మెదక్, వరంగల్ జిల్లాలకు కూడలిగా ఉండటంతో పాటు రాజధాని హైదరాబాద్‌కు అతి దగ్గరలో ఉండటంతో అన్ని సదుపాయాలతో అక్కడ భారీ భవనాన్ని సైతం నిర్మించారు. భారీ భవనాలు, సరిపోయినంత స్థలంతో పాటు జాతీయ రహదారిపై ఉండటం వంటి అన్ని మౌలిక సౌకర్యాలు ఉండటంతో దీనినే ఎయిమ్స్‌గా మార్చాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు దీనికి సంబంధించిన పనులు వేగవంతం చేయాలని నల్లగొండ, వరంగల్ జిల్లాలకు చెందిన ఎంపీలు గత ఏడాది కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయను కలసి విజ్ఞప్తి చేశారు. ఈమేరకు ఆయన ఎయిమ్స్ నిర్మాణానికి సంబంధించిన పనులను పరిశీలించడానికి బీబీనగర్‌కు కేంద్ర బృందం రానున్నట్లు తెలిపారు. అయితే, ఇప్పటి వరకూ అలాంటి సమాచారం లేకపోవడంతో అసలు దీని పరిస్థితి అర్థం కాకుండా ఉంది.

ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం బీబీనగర్ ఆసుపత్రినే ఎయిమ్స్‌గా మార్చాలని ప్రయత్నిస్తుందా? లేక కొత్తగా ఎక్కడైనా నిర్మించడానికి ప్రతిపాదిస్తుందా? అనేది తేలాల్సి ఉంది. ఇదిలా ఉండగా, తెలంగాణ రాష్ట్రానికి ఎయిమ్స్ రాకపోవడం నిరాశకు గురిచేసిందనీ ఎంపీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఈ అంశంపై మంత్రి జైట్లీతో మాట్లాడామనీ, కొత్త విధానం వల్ల ఎయిమ్స్‌కు నిధులు కేటా యించినట్లేనని మంత్రి భరోసా ఇచ్చి నట్లు పేర్కొన్నారు. అయితే, తెలంగాణలో ఎయిమ్స్ ఏర్పాటుపై కేంద్ర ప్రభుత్వం వివక్ష కన బరచడంపై పలు అనుమానాలు వ్యక్త మవు తున్నాయి. ఇందుకు రాజకీయ కారణాలు కూడా కారణమై ఉండవచ్చని పేర్కొంటున్నారు.

తెలంగాణలో ఎయిమ్స్ ఏర్పాటు చేస్తే ఆ క్రెడిట్ తమకే దక్కాలని ప్రభుత్వం ప్రయ త్నిస్తుందనీ అది ఇష్టం లేకనే కేంద్ర ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరిస్తోందన్న ఆరోపణలు వ్యక ్తమవు తున్నాయి.

సార్వత్రిక ఎన్నికలకు మరో ఏడాదిన్నర సమయం మాత్రమే మిగిలి ఉండగా, ఈలోగా తెలంగాణలో ఎయిమ్స్ ఏర్పాటు సాధ్య మవుతుందా అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

విద్యా రంగానికి కొంత మోదం..మరికొంత ఖేదం..!



తెలంగాణ రాష్ట్రంలో గత ఏడాదిలో ఉన్నత విద్యా రంగానికి కొంత మోదం..మరికొంత ఖేదం కలిగింది. ప్రధానంగా గత సంవత్సరంలో విద్యా రంగంలో పేరుకుపోయిన అనేక సమస్యలను..కొత్త సంవత్సరంలోనైనా పరిష్కారమవుతాయా? అనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. ప్రతిష్టాత ్మకమైన ఉసా ్మనియా యూనివర్సిటీకి స్థాపించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా ఈఏడాది మధ్యలో నిర్వహించిన ఓయూ శతాబ్ది ఉత్సవాలు' కన్నుల పండుగగా నిర్వహించారు. ఓయూలో అట్టహాసంగా నిర్వహించిన ఈ వేడుకలకు భారతదేశ రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, సహా అనేక మంది ప్రముఖులు ఈ వేడుకలకు హాజరైనారు. అయితే ఈ సంవత్సరం చివరిలో ఓయూకు దక్కిన ఇండియన్ నేషనల్ కా ంగ్రెస్ నిర్వహణ అనుహ్య పరిణామాల మధ్యన మణిపూర్ సెంట్రల్ యూనివర్సిటీకి తరలిపోవడం విద్యావేత ్తలను ఆందోళనకు గురిచేసింది. కేవలం రాజకీయ కారణాల వల్లనే ఈ సైన్ ్స కాంగ్రెస్ నిర్వహించని పరిస్థితి నెలకొందని విమర్శలు వెల్లువెత్తాయి. దేశ, విదేశాల నుంచి ఎందరో శాస్త్రవేత్తలు..అనేక మంది నోబుల్ బహుమతి గ్రహీతలు హాజరయ్యే ఈ సైన్స్ కాంగ్రెస్‌ను ఇప్పుడు నిర్వహించలేమని..కొంత వ్యవధి కావాలని యూనివర్సిటీ అధికారులు చెప్పటంపై విపక్షాలు కూడా మండిపడ్డాయి. ఏదిఏమైనా ఓ వైపు ఉస్మానియా శతాబ్ది ఉత్సవాలను అట్టహాసంగా జరుపుకుని సంబ రాలు జరుపుకుంటే..ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ నిర్వహించకపోవడం అప్రతిష్టను తెచ్చిపెట్టింది. తెలంగాణ ఉద్యమానికి ఊపిలూదిన ఉస్మానియా యూనివర్సిటీ క్రమక్రమంగా తన ప్రాభవాన్ని కోల్పోతోందని విద్యావేత్తలు ఆవేదన చెందుతునా ్నరు. ఈఏడాది యూనివర్సిటీ సాధించిన కంటి తుడుపు చర్య ఏమిటంటే..గతంలో కోల్పోయిన న్యాక్ గుర్తింపును ఈసారి సాధించడమే. అయితే ఇంకా వందలాది ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టులు ఖాళీగా ఉండటంతో విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయని భావన వ్యక్తం అయింది. పరిపాలన వ్యవహారాలు సజావుగా సాగేందుకు కృషి చేసే నాన్ టీచింగ్ ఉద్యోగుల ఖాళీలు కూడా వందల సంఖ్యలో భర్తీ చేయకుండా ఏళ్లకొద్ది ఖాళీగా ఉంటున్నాయి. నవంబర్ 13 నుంచి డిసెంబర్ మూడో వారం వరకు యూనివర్సిటీల్లో పనిచేసే 1800 మంది నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగులు సమ్మెతో స్తంభించిపోయింది. అలాగే టెంపరరీ అధ్యాపకుల కూడా తమ డిమాండ్ల కోసం ఇంకా ఆందోళన చేసు ్తన్నారు. రాష్ట్రంలోని పది యూనివర్సిటీల్లో కూడా సమస్యలు తిష్ట వేసినా..వాటి పరిష్కారానికి ఈఏడాది ప్రభుత్వం చేసినా కృషి పెద్దగా లేదని చెప్పవచు . ఉన్నత విద్యలో మాత్రం కొన్ని సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ఇంజినీరింగ్, ఎంబిఎ, ఎంసిఎ, ఇతర వృత్తి విద్యా కోర్సులు అప్లియేషన్లకు, ఇతర సాంకేతిక అనుమతులకు ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టింది. దీనితో అక్రమాలుకు అడ్డుకట్ట పడుతుందని ఉన్నత విద్యామండలి అధికారులు చెతుతున్నారు. అలాగే ఇంటర్మీడియట్ విద్యలో అడ్మిషన్లకు ఈ సంవత్సరం ఆన్‌లైన్ చేశారు. ఉచితంగా పుస్తకాలు ఇవ్వడంతోపాటు పరీక్ష ఫీజులకు కూడా రాయితీ కల్పించారు. ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకం అమలు చేసే ప్రతిపాదనను ఈఏడాది శ్రీకారం చుట్టారు. బహుశా అది కొత్త సంతవ్సరంలో అమలు కావచ్చు. ఇవేకాకుండా ఇష్టారాజ్యంగా ఏర్పాటు చేసే ఇంటర్మీడియట్ కాలేజీలను అరికట్టేందుకు ఈ ఏడాది ఆయా కాలేజీల అనుమతులకు ఆన్‌లైన్‌ను ప్రవేశపెట్టారు. పాత కాలేజీల్లో సౌకర్యాలపై తనిఖీలకే ప్రత్యేక తనిఖీ బృందాలను నియమించి..తనిఖీలు చేపట్టి లోపలు ఉన్న వాటికి నోటీసులు ఇచ్చారు. కొన్నింటిని మూసివేశారు. కార్పొరేట్ ఇంటర్మీడియట్, ఇంజి నీరింగ్ ఇతర కాలేజీల్లో ఈ ఏడాది పలువురు విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడటం చర్చనీయాంశమైంది. యాజమాన్యాల ఒత్తిడి పెరగటంతో తట్టుకోలేక ఆ విద్యార్థులు తమ ప్రాణాలను తీసుకున్నారనే విమర్శలు వెలు వెత్తాయి. ఈవిషయంలో కొంత ఆలస్యంగా స్పందించిన ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి..అధికారులతో అటు కార్పొరేట్ కాలేజీల యాజమాన్యాలు..ఇటు తల్లిదండ్రులతో పలు సమావేశాలు నిర్వహించి వారితో చర్చలు జరిపారు. ఇక నుంచి సదరు కాలేజీల్లో విద్యార్థులను ఒత్తిడికి గురి చేసే చర్యలు తీసుకోవద్దని హెచ్చరించారు. కౌన్సిలర్లను పెట్టి వారికి ఆయా అంశాలపై ఎప్పటిప్పుడు కౌన్సిలింగ్ చేయించాలని సూచించారు. తల్లిదండ్రులను కూడా వారం లేదా 15 రోజులకోసారి అయినా వారి పిల్లలతో కలిసే అవకాశం కల్పించాలని చెప్పారు. ప్రధానంగా కార్పొరేట్ కాలేజీల్లో విద్యార్థులకు మంచి ఆహారం, సౌకర్యాలు కల్పించాలని లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని సాక్షాత్తూ డిప్యూటీ సిఎం కడియం శ్రీహరి హెచ్చరించారు. ఇక లక్షలాది ఉపాధ్యాయ అభ్యర్థులు ఎదురు చూస్తున్న డిఎస్సీ ఎట్టకేలకు దాదాపు 9 వేల పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేశారు. అనేక అవంతరాలు ఎదుర్కొని ప్రస్తుతం దరఖాస్తుల దశలోనే కొట్టుమిట్టాడుతోంది. ఇవికాక లక్షా 18 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న టిఆర్ఎస్ ప్రభుత్వ హామీని ఈఏడాదిలో కొంతమేరకు నెరవేర్చందుకు ప్రయత్నాలు చేసింది. దాదాపు 25 వేల వరకు ఉద్యోగాలను భర్ ీ చేశామని ప్రభుత్వం చెబుతుంటే..లేదు..లేదు. 10 వేలల్లోపే చేసిందని విపక్షాలు మండిపడుతున్నాయి. పదుల సంఖ్యలో నోటిఫికేషన్లు జారీ చేసిన ఏవీ కూడా పూర్తిగా నియామక ప్రక్రియ పూర్తి కాలేదు. కొందరు అభ్యర్థులు, కొన్ని రాజకీయ పార్టీలు ఆయా నోటిఫికేషన్లలో కొన్ని సాంకేతిక అంశాలపై విభేదిస్తూ కోర్టును ఆశ్రయించడంతో వాటిపై స్టే విధించడంతో తీవ్ర జాప్యం జరుగుతోంది. కేజీ టు పీజీలో భాగంగా ఆయా సామాజికి వర్గాలకు గురుకులాలు ఏర్పాటు చేశారు. ఇంజినీరింగ్, బిఎడ్, డిఎడ్ కాలేజీలను నియంత్రించారు. కొత్తవాటిని ఆపేశారు. ఉపాధా ్యయుల ప్రమోషన్ల ప్రక్రియన పూర్తి చేశారు. నాలుగు వేలకు పైగా పాఠశాలలను విలీనం చేశారు. ప్రైవేటు స్కూళ్లలో ఫీజుల నియంత్రణకు ఓయూ మాజీ విసి ప్రొఫెసర్ తిరుపతిరావు ఆధ్యర్యంలో నియమించిన కమిటీ రిపోర్టును ప్రభుత్వానికి అంద జేసినా..విమర్శలను ఎదుర్కొంది. ఈ తరహాలో విద్యా శాఖలో మి శ్రమ ఫలితాలు ఈ ఏడాదిలో చోటు చేసుకోగా..కొత్త సంవత్సరంలో పరిష్కారం అవుతాయనే ఆశను విద్యావేత్తలు వ్యక్తం చేస్తున్నారు.

చర్చనీయాంశంగా మారిన ఎవిసుబ్బారెడ్డి విందు

ఆళ్లగడ్డ, జనవరి 1, ప్రభాతవార్త: పట్టణంలోని ఏవి ఫంక్షన్‌హాలులో ఆదివారం రాత్రి ఏపిఐఐసి మాజీ ఛైర్మన్ ఏవి.సుబ్బారెడ్డి మిత్రులు, సన్నిహితులు, అభిమానులు, వర్గీయులకు ఇచ్చిన విందు చర్చనీయాంశంగా మారింది. ఊహించిన మేరకంటె జనం అధికంగా రావడంతో ఒక్కసారిగా అందరి దృష్టి విందువైపు మరలింది. దివంగతనేత భూమానాగిరెడ్డికి జీవించి ఉన్న రోజుల్లో ఆయనకు కుడిభుజంగా మెప్పు కునే వారు. భూమానాగిరెడ్డి జీవించి ఉన్న రోజుల్లో ఆయనకు సంబంధించిన అన్ని అంశాలను ఏవి చూసే వారు. భూమానాగిరెడ్డి మరణం తర్వాత చోటుచేసుకుంటున్న పరిణామాలతో ఏవిపై రాజకీయపరంగా పలువర్గాలు కొనసాగుతున్నాయి. నంద్యాల ఉప ఎన్నిక సమయంలో పోటీచేసేందుకు ఏవి ఆసక్తి కనబరిచారు. అయితే రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు జోక్యం చేసుకుని సర్దుబాటు చేశారనేది ప్రచారంలో ఉంది. క్రియాశీలక రాజకీయాల్లోకి వచ్చేందుకు ఏవి.సుబ్బారెడ్డి పథకం రూపొందిస్తు న్నారా అన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. నంద్యాల ఉప ఎన్నిక తర్వాత ఏవి.సుబ్బారెడ్డికి మంత్రి అఖిలప్రియకు మధ్య విభేదాలు తలెత్తాయనే చర్చలు భారీగా కొనసాగుతున్నాయి. తన పలుకుబడి, ప్రతిష్టను పెంచుకునే సత్తా చాటుకునే దిశగా ఏవి కార్యక్రమాలు

భారీగా హాజరైన అతిథులు



చేపడుతున్నట్లుగా పలువురు రాజకీయవర్గీలకులు భావిస్తు న్నారు. ఇటీవల ఆళ్లగడ్డలో ఏవి.సుబ్బారెడ్డి జన్మదిన వేడుక లను ఘనంగా నిర్వహించు కున్నారు. ఈ వేడుకలతోనే ఆళ్లగడ్డలో ఏవి తన కార్యక్ర మాలు ప్రారంభించారు. ఆదివారం రాత్రి ఏవి.సుబ్బారెడ్డి ఇచ్చిన విందుకు సుమారు 6వేలమంది పాల్గొన్నారు. ప్రజలతో మమేకం కావడానికి ఏవి ఇలాంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు సమాచారం. రాబోవు ఎన్నికల్లో పోటీచేసేందుకే ఏవి ఇప్పటి నుంచి పావులు కదుపుతున్నారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉండగా 2009 ఎన్నికల్లో ఏవి ప్రజారాజ్యం పార్టీ తరపున పోటీ చేసి ఓడిపోయారు. రాజకీయపరంగా ఏ అవకాశం వచ్చినా సద్వినియోగం చేసుకునే దిశగా ఏవి ముందుకు వెళ్తున్నారని రాజకీయవర్గీలకులు భావిస్తున్నారు. ఇలా ఏవి తన దిశగా పయనిస్తుండగా ఏవి, మంత్రి భూమాఅఖిలప్రియల మధ్య విభేదాలు తలెత్తాయనే చర్చలు సాగుతున్నాయి. ప్రతిపక్షపార్టీనికి మంత్రి అఖిలప్రియ అభ్యంతరాలు చెబుతున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. భూమా కుటుంబానికి ఎంతో అప్పుడిగా ఉన్న ఏవి భూమానాగిరెడ్డి మరణం తర్వాత కుటుంబానికి అండగా ఉండాల్సిన ఏవి.సుబ్బారెడ్డి దూరంగా ఉండిపోవడంతో ఊహాగానాలు మరింత అధికమయ్యాయి. ఈ క్రమంలోనే ఏవి జన్మదినం రోజున ఆళ్లగడ్డలో ఏవి అభిమానుల ర్యాలీని అడ్డుకున్నారు అప్పట్లో విమర్శలు వచ్చాయి. ఇలా ఏవి కార్యక్రమాలు చేపట్టినప్పుడల్లా భూమాకుటుంబానికి, ఏవికి విభేదాలు తలెత్తాయని వార్తలు వస్తున్నాయి. ఏదీ ఏమైనా ఏవి.సుబ్బారెడ్డి ప్రజలతో దగ్గరయ్యేందుకు కార్యక్రమాలను చేపడుతున్నారని పలువురు అనుకుంటున్నారు. ఏదీ ఏమైనా ఏవి.సుబ్బారెడ్డి రాజకీయాల్లో తన ప్రతిష్టను పెంచుకునేందుకు చేపడుతున్న కార్యక్రమాలతో భవిష్యత్‌లో ఎలాంటి నిర్ణయం తీసుకుంటారోనన్నది ప్రజలు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు.

గుంతకల్లుకు చెందిన అంతర్రాష్ట్ర నేరస్తుడు అరెస్ట్

రాజమండ్రి మసీదు మౌజం హత్యకేసులో నిందితుడు

గుంతకల్లు,జనవరి 1, ప్రభాతవార్త: నాలుగు రోజుల క్రితం గోదావరి జిల్లా రాజమండ్రిలోని ఓ మసీదులో మౌజంను కిరాతకంగా హత్యచేసి, పవిత్ర ఖురాన్ గ్రంథాన్ని దహనం చేసిన కేసు సంచలనమైన విషయం తెలిసిందే. ఈదారుణానికి ఒడిగట్టిన నేరస్తుడికోసం రాష్ట్రవ్యాప్తంగా అన్నిజిల్లాల్లో ప్రత్యేక పోలీస్ టీమ్‌లు విస్తృతంగా గాలింపు చర్యలకు దిగాయి. గుంతకల్లు రూరల్ పోలీసులకు రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల నుండి అందిన సమాచారం మేరకు నేరస్తుడు వేలిముద్రలు ఇక్కడికి పంపడం జరిగింది. వీటిని ఆధారంగా చేసుకుని పోలీస్‌స్టేషన్‌లో రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించగా రూరల్ పి.ఎస్. పరిధిలోని శ్రీలంక కాందిశీకుల కాలనీకి చెందిన పాత అంతర్రాష్ట్ర నేరస్తుడు మణిరత్నం వేలిముద్రలతో సరిపోలాయి. దీంతో రూరల్ పోలీసులు నిందితుడు మణిరత్నం కోసం విచారిస్తుండగా శనివారం సాయంత్రం ప్రకాశం జిల్లా కనిగిరి పోలీస్‌స్టేషన్‌కు చెందిన ప్రత్యేక పోలీస్ టీం సభ్యులు గుంతకల్లు రూరల్ పి.ఎస్.కు చేరుకుని మసీదులో జరిగిన మౌజం హత్య, ఖురాన్ దహనం కేసులో నేరస్థలంలో సేకరించిన ఆధారాలను అందించారు. దీంతో రూరల్ ఎస్.ఐ.బాబ్‌జాన్, క్రైం పరిశోధనలో దిట్టగా పేరున్న పి.సి. ఇజ్రాయిల్, లక్ష్మినారాయణలు ప్రత్యేకటీంగా ఏర్పడి మణిరత్నం పరిచయస్తులను విచారించడం ప్రారంభించారు. వీరి విచారణలో గత నెల 29వ తేది తెల్లవారుజామున రాజమం డ్రి మసీదులోకి చొరబడి నిందితుడు మణిరత్నం అక్కడున్న హుండీని పగులకొట్టి డబ్బును దొంగిలిస్తుండగా చూసిన మౌజంను హత్య చేసి అనంతరం ఖురాన్ గ్రంథాన్ని తగులబెట్టి రైల్లో గుంతకల్లుకు 31వ తేది తెల్లవారు జామున రైలు దిగిన నిందితుడు ఆర్టీసీ బస్టాండుకు చేరుకుని పల్లెవెలుగు ఆర్టీసీ బస్సు లో ఉరవ కొండకు చేరుకు న్నాడని పక్కా సమా చారం తెలుసుకున్న ప్రత్యేక టీం సభ్యులు ఆదివారం మధ్యా హ్నం ఉరవకొండకు చేరుకుని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో మత్తులో జోగుతున్న నిందితుణ్ణి అదుపులోకి తీసుకుని గుంతకల్లు రూరల్ స్టేషన్‌కు తరలించారు. ఇక్కడ పూర్తి స్థాయిలో విచారించగా నిందితుడు రాజమండ్రి మసీదు సంఘటనకు పాల్పడింది తానేనని అంగీకరించడంతో కనిగిరి పోలీసులకు అప్పగించారు. కనిగిరి పోలీసులు తమ జిల్లా ఉన్నతాధికారులకు పూర్తి వివరాలు తెలియజేసి ఆఘమేఘాల మీద ప్రత్యేక వాహనంలో ప్రకాశం జిల్లాకు తరలించుకు పోయారు. రాజమం డ్రి మసీదు ఘటనకు బాధ్యుడైన అసలు నిందితుడు పట్టుబడడంతో రాష్ట్రపోలీస్ ఉన్నతాధికారులు ఊపిరి పీల్చుకుని అసలు నిందితుణ్ని వెతికి పట్టుకున్న గుంతకల్లు రూరల్ పోలీసులను ప్రశంసించినట్లు సిబ్బంది వర్గాలద్వారా తెలిసింది. ఇదిలావుండగా అంతరాష్ట్ర నేరస్తుడిగా ముద్ర పడిన మణిరత్నంపై గుంతకల్లు రూరల్ పి.ఎస్.లో డి.సి. (డోషియర్) షీట్ నమోదై వుంది. మణిరత్నం పలు జిల్లాలలో చోరీలకు పాల్పడిన కేసులు అనేకం నమోదు కావడం అక్కడి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండుకు తరలించడం పలు సందర్భాల్లో జరిగింది. గుంతకల్లుకు చెందిన మణిరత్నం సోదరుడు సింథెల్ కుమార్ బతుకుదెరువు కోసం రాజమండ్రి పట్టణంలో ఓ హోటల్‌లో సర్వర్‌గా పనిచేస్తూ అక్కడే నివాసం వుంటున్నాడు. ఇతనివద్దకు తరచూ వెళ్ళి ఆయా ప్రాంతాల్లో చోరీలకు పాల్పడి గుంతకల్లుకు చేరుకుని చోరీ సొమ్మును తన వ్యసనాలకు ఖర్చుపెడుతూ తిరిగి రాజమండ్రికి వెళ్లడం పరిపాటిగా మారింది. ఈ కోవలోనే గత నెల విశాఖపట ్నం సమీపంలో జరిగిన ఓ చోరీకేసులో ఇతని వీడియో ఫుటేజీలతో పాటు వేలిముద్రలు సైతం పోలీసుల చేతికి చిక్కాయి. అవే వేలిము ద్రలు రాజమండ్రి మసీదు సంఘటనలో వెలుగు చూడడంతో నిందితుడు ఒక్కడేనని తేలడంతో ఇతనికోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో పాత నేరస్తుల వేలిముద్రలను పోల్చిచూడమని ఉన్నతాధికారులు ఆదేశించడంతో పాత రికార్డుల దుమ్ము దులిపి వేలిముద్రల పరిశీలనలో పడ్డారు పోలీసులు.



నేరస్తుడు మణిరత్నంను అదుపులోకి తీసుకున్న గుంతకల్లు పోలీసులు

విద్యుత్ సమయం పెంపుతో రైతులకు లాభం లేదు

రైతులకు పెట్టుబడి, వడ్డీపై రాయితీలు కావాలి
ప్రభుత్వం రైతు బంధు పథకం అమలులో నిర్లక్ష్యం
సిఎం ప్రచార ఆర్భాటాల కోసం వేల కోట్లు వృధా
సిఎల్‌పి ఉపనేత జీవన్‌రెడ్డి

పభాతవార్త ప్రతినిధి, జగిత్యాల

ప్రభుత్వం విద్యుత్ కొనుగోలులో వేల కోట్లు గోల్ మాలకు పాల్పడుతుందని, విద్యుత్ సమయం పెంపుతో రైతులకు ఎలాంటి లాభం లేదని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రరాచ ఆర్భాటాలకొరకు వేల కోట్లు వృదా చేస్తున్నారని సిఎల్‌పి ఉపనేత, జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ప్రభుత్వంపై మండిపడ్డారు. జగిత్యాల జిల్లాలో ఆయన నివాసంలో సోమవారం ఆయన విలేఖరుల సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జీనవ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఆరుగాళం శ్రమించిన రైతులకు అత్యవసరంగా కావలసినవి వదిలిపెట్టి సిఎం కెసిఆర్ ప్రచార ఆర్భాటాల కోసం, ప్రకటనలు ఇస్తున్నామన్నారు. 24 గంటలు విద్యుత్ సరఫరా చేస్తే వ్యవసాయానికి రైతులకు ఎలాంటి లాభం లేదని వ్యవసాయ బావులలో 3 నుండి 4 గంటలు మాత్రమే నీరు ఉందని 24 గంటలు విద్యుత్ సరఫరాతో రైతులు ఏమి చేసుకుంటారని ప్రభుత్వంపై మండిపడ్డారు . రైతులకు కావలసింది విద్యుత్‌కాదని వారు పండించిన పంటలకు ధరల స్థిరీకరణ కావాలని రైతులు పంటలు అమ్మేటప్పుడు ఒక ధర ఉంటుందని, దళారీలు అమ్మేటప్పుడు మరో రకం ధర ఉండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. పత్తి ధర, రైతులు విక్రయిం చినప్పుడు రూ. 3500 ఉంటే నేడు రూ. 5000 నుండి 5500 వరకు ఇందని లాభం ఎవరు పొందుతున్నారో ప్రభుత్వం చెప్పాల న్నారు. గోదాంలు నిర్మించామని ప్రభుత్వం గొప్పలు చెబుతున్నా ఏ ఒక్కరైతు అందులో నిల్వలు చేయడంలేదని ధళారీలే నిలువలు చేస్తూ లాభాలు ఆర్జిస్తున్నారన్నారు. ప్రభుత్వం రైతు భందుపథకం అమలు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తుందో తెలియడం లేదని ఇప్పటికైనా రైతు భంధుపథకం అములుచేస్తే రైతులకు లాభదాయకంగా ఉంటుందన్నారు. 2004లో వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉచిత విద్యుత్ అందజేసి రైతులకు ఎంతో లాభం చేసాడన్నారు. 0 నుండి 2.25 ఎకరాలు కలిగి ఉన్నవారు 61.9 శాతం 2.25 నుండి 5 ఎకరాల వరకు 23.90 శాతం 5 నుండి 10 ఎకరాల వరకు 10.86 శాతం 10 నుండి 20 ఎకరాల వరకు 3 శాతం మంది రైతులు భూమి కలిగి ఉన్నారని పేర్కొన్నారు. 24 గంటల విద్యుత్ వల్ల ఎక్కువ భూములు ఉన్న వారికి లాభం కలుగుతుందని సన్న చిన్నకారు రైతులకు నష్టమే నన్నారు. 34 లక్షల కుంటుబాలు 2 ఎకరాలకు వరకు 34 లక్షల కుంటుబాలు 5 ఎకరాల లోపు 13 లక్షల కుంటుబాలు, 10 ఎకరాల లోపు 6.50 లక్షల రైతు కుంటుబాలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. రాష్ట్రంలో 23లక్షల పంపు సెట్లు ఉన్నాయని విద్యుత్ గంటలు పెంచడంతో రైతుకు ఒరిగిందేది లేదని మోటార్లు కాలిపోవడం జరుగుతుందన్నారు. 7 నుండి 9 గంటలు మాత్రము సరిపోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 6 శాతం వడ్డీ రాయితీ కల్పించాలని దీర్ఘ కాలిక రుణాలు అందజేయాలన్నారు. మార్చి 31న జిఓ వచ్చి 9 నెలలు కావస్తున్న రైతులకు దీర్ఘకాలిక రుణాలు అందజేయడం లేదని మండిపడ్డారు. రైతులకు పెట్టుబడికి రాయితీపై డబ్బులు అందజేయాలని, వడ్డీపై రాయితీ అందించాలని పంట నష్టపోయిన రైతులకు బడ్బులు అందజేయాలని పంటల ధరల స్థిరీకరణ చేయాలని డిమాండ్ చేసారు. విద్యుత్ 24 గంటల సరఫరాతో 1500 మెగావాట్ల నుండి 2వేల మెగావాట్ల భారం పడుతుందని ప్రభుత్వానికి నష్టమే తప్ప లాభం లేదన్నారు. సిఎం కెసిఆర్ ఆర్భాటాలు ప్రచారం కోసం వేల కోట్లు ఖర్చుచేయడం సరికాదని, సిఎం సర్వాతర్యామిగా అన్ని తనే వ్యవహారించడం సరికాదన్నారు. 10 ఎకరాల భూమి లోపు రైతులు 95 శాతం ఉన్నారన్నారు. 24 గంటలు విద్యుత్ ఇచ్చేముందు భూరగ్భ శాఖ నుండి ప్రభుత్వం అనుమతి తీసుకుందో తెలుపాలని డిమాండ్ చేసారు. రైతులను ఆదుకోవాలంటే రభీలో ఎకరానికి 4వేలు అందజేసే డబ్బులను ఖరీఫ్‌లో పంట నష్టపోయిన రైతులకు అందజేయాలని డిమాండ్ చేసారు. రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వానికి బాధ్యత లేదా రైతు భందు పథకం వెంటనే అమలుచేసి రైతులను అన్ని విధాలా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. విద్యుత్ కొనుగోలులో వేల కోట్లు గోల్‌మాల్ అవుతున్నాయని, సోలార్ విద్యుత్ కొనుగోలులో ఒక యునిట్‌కు 4రూ.50పైలు కొనుగోలు చేయల్సి ఉంటే ప్రభుత్వం 5రూ.50పైలతో కొనుగోలు చేసిందని ఇందులో ఆంతర్యమేమిటో తెలియడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చర్మన్ విజయలక్ష్మి, మాజి మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగభూషణం, కాగ్రెస్ నాయకులు నెహాల్, రియాజ్, జీవన్, పూర్ణచందర్, పాల్గొన్నారు.

కొత్త సంవత్సర క్రాంతివెల్లివిరిసిన నవ్వులు, పువ్వులు

ఏలూరు, జనవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి: జిల్లా అంతా నూతన సంవత్సర వేడుకల సంబ్రంభం అంబరాన్ని తాకాయి. ఆదివారం సాయంత్రం నుండి జిల్లా నలుమూలలా జోష్ మొదలైంది. అర్ధరా త్రి వరకు యువత ఉర్రూతలూగింది. తెల్లవారాకా నూతన సంవత్సర వేడుకలకు వి.ఐ.పిలు ఉద్యోగులు తదితర సిబ్బంది సందడి మొదలైంది. సన్నటి జల్లులా పడుతున్న మంచులో సైతం ప్రజలు హుషారుగా వారు కలవవలసిన చోటికి ఆగమేఘాలపై వెళ్ళారు. యాపిల్స్, కమలాలు, బొకేలు, దండలు, కేకులు, స్వీట్లు, డైరీలు ఎవరికి అందుబాటులోవున్నవి వారు తీసుకునివెళ్ళి గౌరవప్రదంగా కలిసారు. దిగువ నుండి పై స్థాయి వరకు ఎవరి స్థాయిలో వారు ఆయా అధికారులను నేతలను కలసి 2018 శుభాభినందనలు తెలిపారు. మంత్రులు పితాని సత్యనారాయణ, జవహర్, జిల్లా కలెక్టర్ కాటంనేని భాస్కర్, ఎ.పి. విప్ చింతమనేని ప్రభాకర్ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే, ఎంపిలు ఎక్కడికక్కడ బిజీబిజీగా కనపడ్డారు. నాయకులను కలుసుకోవడంలో కార్యకర్తలు, పౌరులు పోటీపడ్డారు. ఎమ్మెల్యేలు ఇళ్ళ వద్ద క్యూలు కనబడ్డాయి.

అక్కిరెడ్డిపాలెంలో ఒకరి దారుణ హత్య

పాతకక్షలే ఘటనకు కారణం

అక్కిరెడ్డిపాలెం (విశాఖపట్నం), జనవరి 1 ప్రభాతవార్త: నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి స్థానిక అక్కిరెడ్డిపాలెంలో విషాదం చోటు చేసుకుంది. అప్పటివరకూ కొంతమంది స్నేహితులు కేరింతలు కొడుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికేందుకు సిద్ధపడుతున్న సమయంలో కలహాలు చోటు చేసుకున్నాయి. చిన్న గొడవ చిలికి చిలికి గాలి వానగా మారి వ్యక్తిని హత్య చేసేందుకు దారితీశాయి. ఒక్కసారిగా ఆ ప్రాంతంలో యుద్ధ వాతావరణం చోటు చేసుకుంది. అరుపులు, కేకలతో కత్తులు, బీరు బాటిల్స్‌తో స్వైరవిహారం చేశారు. ఈ ఘటనలో అక్కడికక్కడే ఓ వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తి తీవ్రంగా గాయపడడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. దీనికి సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అక్కిరెడ్డిపాలెం రామాలయం ప్రాంతంలో ఎస్‌పి కుమార్, రహీం, రాజ్‌కుమార్, రోహిత్, ప్రసాద్ అనే వ్యక్తులు బీర్లు తాగుతూ కేరింతలు కొడుతున్నారు. అంతలో ఏమైందో ఏమో తెలియదు అక్కడే వారిమధ్య పాతకక్షలు బైటపడ్డాయి. తీవ్ర పదజాలాలతో మొదలైన గొడవ కత్తులతో దాడి చేసేందుకు దారితీశాయి. ఈ సంఘటనలో కుమార్ రహీంలు తీవ్రంగా గాయపడ్డారు.

వరినూర్పిడి యంత్రం బోల్తాపడి ముగ్గురు మహిళలు దుర్మరణం

ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), జనవరి 1 ప్రభాతవార్త: శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం లొద్దపుట్టి గ్రామంలో సోమవారం జరిగిన ప్రమాదంలో వరి నూర్పిడి యంత్రం (రోటేవేటర్) బోల్తాపడి ముగ్గురు మహిళా కూలీలు దుర్మరణం పాలయ్యారు. నూతన సంవత్సరం నాడు జరిగిన సంఘటనతో విషాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన దక్కత జానకమ్మ (27), కొచ్చెర్ల తులసమ్మ (40), తిప్పన కూర్మమ్మ (48) ముగ్గురు కూలీలు వరినూర్పిడి యంత్రంలో కూలీలుగా పని చేస్తున్నారు. గ్రామంలోని పంట పొలంకు వెళ్లి వేరొక పొలంనకు పని నిమిత్తం వెళ్తుండగా పొలం గట్టు తగిలి ట్రాక్టర్ బోల్తా పడింది. వరి నూర్పిడి యంత్రంపై ఉన్న ముగ్గురు కూలీలు కింద పడ్డారు. వీరిపైన యంత్రం పడడంతో అక్కడికక్కడే దుర్మణం పాలయ్యారు. వీరిలో జానకమ్మ అవివాహితురాలు కాగా తులసమ్మ, కూర్మమ్మ వితంతువులు.



శోభనాయంననంగా వేలుగుతున్న వెంకన్న దేవాలయం

నూతన సంవత్సర శోభతో వెలిగిన సప్తగిరులు

శుభాల కోసం వెంకన్న దర్శనానికి భక్తజనం

తిరుమల, జనవరి 1, ప్రభాతవార్త ప్రతినిధి: 2017 పాత సంవత్సరంలో గడచిన తీపి, చేదు సంఘటనలను విస్మరించి 2018 నూతన సంవత్సరంలో అందరికీ అంతా శుభాలు జరగాలని శ్రీవారి ఆశీస్సుల కోసం సామాన్యభక్తులు పెద్దసంఖ్యలో తిరుమలకు చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. నూతన ఆంగ్లసంవత్సరం ఆరంభసూచకంగా ఇష్టదైవం కలియుగవైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకుంటే అన్నీ శుభాలు కలుగుతాయని,మోక్షంలభిస్తుందని భావించిన భక్తులు ఆదివారం రాత్రికే తిరుమలకొండకు చేరుకున్నారు. సామాన్యభక్తులకు ఈ ఏడాది సౌకర్యాలు మాత్రం భేష్‌గా వున్నాయి. నూతన సంవత్సరం ఆరంభానికి సామాన్యభక్తులకు టిటిడి ఇవో అనిల్‌కుమార్‌సింఘాల్,తిరుమల జెఇవో కెఎస్ శ్రీనివాసరాజు స్వీయపర్యవేక్షణ చేశారు. నూతన సంవత్సరం ఆరంభం సోమవారం రావడంతో స్వామివారికి నిత్యకైంకర్యాలు ముగించిన తరువాత స్వామివారిని వజ్ర,వైఢూర్యాది,బంగారు ఆభరణాలతో విశేషంగా అలంకరించి పరిమిత సంఖ్యలోనే విఐపి భక్తులకు 40నిమిషాల్లోపే స్వామివారి దర్శనాన్ని ముగించారు. టిటిడి చరిత్రలో గతంలో ఎన్నడూలేనివిధంగా తెల్లవారుజామున 2.30గంటలకే వైకుంఠం కంపార్టుమెంట్లలో నిరీక్షిస్తున్న సామాన్యభక్తులను శ్రీవారి దర్శనానికి అనుమతించారు. విఐపి భక్తులు తక్కువగా రావడంతో త్వరగా స్వామివారి దర్శనభాగ్యం కల్పించడంతో సామాన్యభక్తులు త్వరగా దర్శనంచేసుకునే అవకాశం కలిగింది. తిరుమలలో భక్తులకు సకాలంలో అన్నప్రసాదాలు,పాలు,తేనీరు సరఫరా చేసి టిటిడి అధికారులు భక్తుల మన్ననలు అందుకున్నారు. అర్ధరాత్రి ఆలయంముందుకు చేరిన భక్తులు నూతన సంవత్సర శుభాకాంక్షలు ... గోవింద నామాలతో ఏడుకొండలు మారుమోగాయి.



రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ డైరీని ఆవిష్కరిస్తున్న సిఎం చంద్రబాబు,ఇతర కార్యవర్గ సభ్యులు

రెవెన్యూ సిబ్బంది రాష్ట్ర అభివృద్ధికి అండ

సిఎం చంద్రబాబు

విజయవాడ సిటి, డిసెంబర్ 31, ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపి రెవెన్యూ సర్వీసెస్ నూతన సంవత్సరం సందర్భంగా రూపొందించిన డైరీని ఆవిష్కరించారు. సోమవారం ముఖ్యమంత్రిని రెవెన్యూ సర్వీసెస్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, తదితర కార్యవర్గ సభ్యులు వెలగపూడిలో మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ ప్రభుత్వం ఏ సంక్షేమపథకం, కార్యక్రమాలు నిర్వహించాలన్నా రెవెన్యూ సర్వీసెస్ ఉద్యోగులు అందిస్తున్న సేవలు మరువలేనివని కొనియాడారు. వారు ఇదేరీతిలో ప్రజాసేవకు అంకితం కావాలని, రెవెన్యూ సిబ్బంది, వారి కుటుంబసభ్యులందరూ ఈ నూతన సంవత్సరంలో ఆనందంగా, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు సిఎంకు రెవెన్యూ శాఖలో సిబ్బంది సమస్యలను తీర్చవలసిందని కోరగా సిఎం సానుకూలంగా స్పందించారు. పరిశీలించి పరిష్కారానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎపిఆర్ఎస్ఎ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి ఎం అంజిప్రసాదరావు, కోశాధికారి జి కేశవనాయుడు, ఉపాధ్యక్షురాలు ఎంవి రమణ, క్రీడలు సాంస్కృతిక కార్యదర్శి సిహెచ్ కృష్ణమూర్తి, రాష్ట్ర కార్యదర్శులు కె శ్రీనివాస శర్మ, టి శ్రీవల్లి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్ శ్రీనివాసులు సిఎంను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీవారి హుండీ ఆదాయం:రూ.2.75కోట్లు



తిరుమల,జనవరి1 ప్రభాతవార్తప్రతినిధి: 2018 నూతన సంవత్సరం ఆరంభాన సామాన్యభక్తులకు టిటిడి పెద్దపీట వేసింది. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయంనుంచి సాయంత్రంవరకు భక్తుల రద్దీ మోస్తరుగా వుంది. సాయంత్రం సర్వదర్శనం కోసం వైకుంఠం-1,2లో 35కంపార్టుమెంట్లు భక్తులువుండి స్వామి వారిదర్శనానికి 7గంటలు సమయం పడుతోంది. సాయంత్రం 6గంటలవరకు 69,096వేల మంది భక్తులకు దర్శనంకల్పించారు. భక్తులు సమర్పించిన కానుకల లెక్కింపుల్లో 2.750కోట్లు రూపాయలు ఆదాయం చేకూరింది.

జగన్ పాదయాత్రలో మైనార్టీలు



పాదయాత్రలో పాల్గొన్న మైనార్టీలు

మదనపల్లె, జనవరి 1 ప్రభాతవార్త : ప్రజాసంకల్పపాదయాత్రలో మదనపల్లెకు చెందిన మైనార్టీ నాయకులు జగన్ వెంట నడిచారు. సోమవారం మదనపల్లె నియోజ కవర్గంలోని నల్లగుట్లపల్లి, చిలకవారిపల్లి, సిటిఎం మీదుగా సాగిన పాదయాత్రలో రాష్ట్ర మహిళా కార్యదర్శి షమీం అస్లాం, రాష్ట్ర నాయకులు సిలార్‌ఖాన్, జిల్లా కార్మిక ఉపాధ్య క్షులు షరీఫ్, ఎస్ఎ కరీముల్లా, మహ్మద్‌రఫీ, ఫర్జానా ఖాజా. మస్తాన్‌ఖాన్, లియాకత్‌ఆలీ, ఇర్షాన్‌ఖాన్, ఖాదర్‌బాషాలు జగన్ వెంట నడిచారు. ఈ సందర్భంగా మైనార్టీలతో జగన్ మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి రాగానే మైనార్టీల సంక్షేమ కోసం అనేక పథకాలను తీసుకొస్తానని భరోసా ఇచ్చారు. సుమారు 5 కిమీ పొడవునా పాదయాత్రలో వీరు పాల్గొన్నారు.

పెదగొట్టిపాడులో ఇరువర్గాల దాడులు



రోడ్లపై ఇరువర్గాల మోహరింపు

వట్టిచెరుకూరు,జనవరి01,ప్రభాతవార్త: ప్రత్తిపాడు మండలం పెదగొట్టిపాడు గ్రామంలో రెండు వర్గాల మధ్య తీవ్రస్థాయిలో సోమవారం ఘర్షణ చోటుచేసుకుంది.వివరాలలోనికి వెళితే ఆదివారం రాత్రి న్యూఇయర్ వేడుకలలో భాగంగా ఒక సామాజకవార్గానికి చెందిన ఇళ్ళ ముందు రంగులతో ముగ్గులు వేస్తుండగా అదే గ్రామానికి చెందిన మరోక వర్గం యువకులు మద్యం సేవించి మోటారు వాహానాలపై వెళుతుండగా మహిళను "ఢీ" కోట్టిన నేపద్యంలో జరిగిన చిన్నపాటి ఘర్షనే చిలికి చిలికి తీవ్ర ఘర్షణగా మారింది.ఢీ కోట్టడమే కాక వారి ఇంటిలో ఉన్న పురుషలపై సూమారు 50మంది కర్రలతో దాడి చేయడం కోసమెరుపు.దీనిని చూసి జీర్ణించుకోలేని మరోక వర్గం దానికి ప్రతీకారంగా సోమవారం కర్రలు,రాళ్ళతో కలసికట్టుగా దాడిచేయడం జరిగింది.విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్ధలానికి చేరుకుని పరిస్ధిని అదుపు చేయాలని ప్రయత్నించారు.ఈ నేపద్యంలో ఇరువర్గాలకు చెందిన సూమారు 10మందికి గాయాలైనాయి.ఇందులో విధులు నిర్వహిస్తున్న పోలీసులకు కూడా సూమారు ముగ్గురికి గాయాలైనాయి.గుంటూరు నుండి రప్పించిన పోలీసు బలగాలు గొడవలను నియంత్రించాలని ప్రయత్నించినా పరిస్ధితి అదుపు తప్పి,విడతలవారీగా గోడవలు చోటుచేసుకుంటున్నాయి.ఏ సమయంలో ఏటునుంచి వచ్చి దాడికి పాల్పడతారేమోనని గ్రామంలో ఉన్న ఇరువర్గాలకు చెందిన మహిళలు,పిల్లలు భయంతో కాలం వెళ్లబోస్తున్నారు.కేవలం ఇరువర్గాలు ఆదిపత్యంలో భాగంగా పంతంతో దాడులకు దిగుతున్నారు.ఏటు చూసినా గ్రామంలోని వీధులన్ని రాళ్ళతో నిండిపోయాయి.గ్రామంలో అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ప్రత్యేక పికెటింగ్ ఏర్పాటు చేశారు.గ్రామంలో 144 సెక్షన్ విధించారు.గ్రామంలో స్ధానిక ప్రత్తిపాడు పోలీసులతో పాటు అదనపు బలగాలతో సంఘటనా స్ధలాన్ని గుంటూరు డియస్సీపి వైటి నాయుడు ఆధ్వర్యంలో పర్యవేక్షించారు.

రజినీ రాజకీయ ప్రవేశం శుభపరిణామం

సినీనటుడు సాయికుమార్



తిరుమలలో వెంకన్న దర్శించుకున్న అనంతరం విలేకరులతో మట్లాడుతున్న సాయికుమార్

తిరుమల,జనవరి 1 ప్రభాతవార్తప్రతినిధి: తమిళనాడులో సూపర్‌స్టార్ , ప్రముఖనటుడు రజనీ కాంత్ రాజకీయాల్లోకి రాడడం శుభపరిణామమని, మంచి సంకల్పంతో ఆయన ప్రజలకు సేవ చేయాలని సినీనటుడు సాయికుమార్ ఆకాంక్షించారు.రజనీకాంత్ రాజకీయరంగప్రవేశం మంచి సంకల్పమేనని, ఆయనకు అవకాశం ఇస్తే ప్రజలకు మంచిచేస్తారన్న నమ్మకం తనకుందన్నారు. నూతన సంవత్సరం ప్రారంభంలో కుటుంబంతోకలసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సాయికుమార్ ఆలయం వెలుపల సోమవారం మీడియాతో మాట్లాడారు.అభిమానులకు ఆయనపై అపారమైన నమ్మకం వుందని పేర్కొన్నారు. కలియుగవైకుంఠనాధుడు తిరుమల శ్రీవారు,చిలుకూరు శ్రీబాలాజీ అవతారాలు ఎలా ఉదంభవించాయన్న కథతో నిర్మిస్తున్న చిత్రంలో తాను ప్రముఖపాత్ర పోషించానని, ఆ సినిమా త్వరలోనే విడుదలకానుందని సాయికుమార్ తెలిపారు.

5న "డయల్‌యువర్ ఇఒ"

ఆర్జితసేవా టిక్కెట్లు అదేరోజు విడుదల

తిరుమల,జనవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రతినెలా మొదటి శుక్రవారం తిరుమలలో నిర్వహించే "డయల్ యువర్ ఇవో" కార్యక్రమాన్ని నూతన సంవత్సరం 2018 జనవరి 5వతేదీ శుక్రవారం నిర్వహిస్తున్నట్లు టిటిడి ప్రకటించింది. ఈ కార్యక్రమం శుక్రవారం ఉదయం తిరుమలలో 8.30గంటల నుంచి 9.30గంటల వరకు జరుగుతుంది.భక్తులు ఎప్పటిలాగే 0877-2263261ఫోన్ నెంబర్‌కు ఫోన్‌చేయాల్సి వుంటుంది. అలాగే మొదటిశుక్రవారం ఉదయం 11గంటలకు విడుదలచేసే ఆర్జిత సేవా ఆన్‌లైన్ కోటా టిక్కెట్లను విడుదల చేయడం జరుగుతుంది.

న్యాయాధికారులు లేక పెండింగ్‌లో మూలుగుతున్న కేసులు

మొత్తం 22677 పోస్టుల్లో ఇప్పుడు 16.693 పోస్టులే భర్తీ అయ్యాయి. ఇంకా 5984 పోస్టులు భర్తీ కావలసి ఉంది. ఈ కారణాల వల్ల వివిధ కేసుల్లో విచారణ దశలోనే 2.61 కోట్ల కేసులు మూలుగుతున్నాయి. అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, లక్షద్వీప్, పుదుచేరి తప్ప మిగతారాష్ట్రాల్లో జిల్లా, ఇంకా దిగువస్థాయి న్యాయస్థానాల్లోని పెండింగ్ కేసులు భారీగా ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లో 61 లక్షల కేసులు అత్యధికంగా పెండింగ్‌లో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 4.98.156. తెలంగాణలో 4.15.515 కేసులు పెండింగ్‌లో మూల్గుతున్నాయి.ఈ రెండు రాష్ట్రాల్లో 114 న్యాయధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.దేశంలో. పదేళ్లకు పైబడిన కేసులు 22.61.222 కాగా,5 నుంచి పదేళ్ల వరకు 41.95. 504 కేసులు, 2నుంచి 5 ఏళ్ల వరకు 74.74.283 కేసులు, రెండేళ్లలోపు 1.21. 88 ,947 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.



దేశంలో పెండింగ్ కేసులు కోట్ల సంఖ్యలో పేరుకుపోడానికి న్యాయాధికారుల పోస్టులు సరిగ్గా భర్తీకాక పోవడమే కారణంగా కనిపిస్తోంది. సుప్రీమ్‌కోర్టు 2007 జనవరిలో ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం కిందిస్థాయి న్యాయస్థానాల న్యాయమూర్తుల నియామక ప్రక్రియ ఏటా మార్చి,అక్టోబర్ నెలల మధ్యలో పూర్తి చేయాల్సి ఉంది. ఏవైనా సమస్యలు తలెత్తితే షెడ్యూలు మార్చుకోవచ్చు. కానీ ఏ రాష్ట్రంలోనూ న్యాయాధికారుల పోస్టులు పూర్తిగా భర్తీ కావడం లేదు. మొత్తం 22677 పోస్టుల్లో ఇప్పుడు 16.693 పోస్టులే భర్తీ అయ్యాయి. ఇంకా 5984 పోస్టులు భర్తీ కావలసి ఉంది. ఈ కారణాల వల్ల వివిధ కేసుల్లో విచారణ దశలోనే 2.61 కోట్ల కేసులు మూలుగుతున్నాయి. అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, లక్షద్వీప్, పుదుచేరి తప్ప మిగతారాష్ట్రాల్లో జిల్లా, ఇంకా దిగువస్థాయి న్యాయ స్థానాల్లోని పెండింగ్ కేసులు భారీగా ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లో 61 లక్షల కేసులు అత్యధికంగా పెండింగ్‌లో ఉన్నాయి. ఆంధ్ర ప్రదేశ్‌లో 4.98.156. తెలంగా ణలో 4.15.515 కేసులు పెండింగ్‌లో మూల్గుతున్నాయి.ఈ రెండు రాష్ట్రాల్లో 114 న్యాయధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.దేశంలో. పదేళ్లకు పైబడిన కేసులు 22.61. 222 కాగా,నుంచి పదేళ్ల వరకు 41.95. 504 కేసులు, 2నుంచి 5 ఏళ్ల వరకు 74.74.283 కేసులు, రెండేళ్లలోపు 1.21. 88 ,947 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.దీనికి తోడు చాలా కోర్టుల్లో కనీస సదుపాయాలు కరువయ్యాయి. ఈలోపాలన్నిటినీ పరిష్కరించడానికి కేంద్ర ప్రాయోజిత పథకాన్ని 1993-94 నుంచి అమలులోకి తెచ్చారు. ఇప్పటివరకు ఈ పథకం కింద రూ. 6006 కోట్లు విడుదల అయ్యాయి. ఈమొత్తంలో 42 శాతం ఎన్డీఏ ప్రభుత్వం వచ్చిన తరువాతే విడుదల కావడం గమనార్హం. న్యాయమూర్తుల నియామకాల్లో తీవ్రజాప్యం ప్రభావం కేసుల పెండింగ్‌కు దారి తీస్తోంది.తెలుగు రాష్ట్రాల్లోనే కాదు ఇంచుమించు అన్నిరాష్ట్రాల్లో ఈ పరిస్థితి కనిపిస్తోంది. తెలుగు రాష్ట్రాలు ఉమ్మడి హైకోర్టులో 2016 నాటికి 2.44 లక్షల వరకు కేసులు పెండింగ్‌లో ఉండగా, ఇందులో సివిల్ కేసులే 2.16 లక్షలు ఉండడం గమనార్హం.2014లో 47.558 సివిల్ కేసులు పరిష్కారం కాగా, కొత్తగా 62,310 కేసులు వచ్చాయి. 18,481 క్రిమినల్ కేసులు పరిష్కారం కాగా 20,001 క్రిమినల్ కేసులు వచ్చి చేరాయి, 2014 చివరి నాటికి ఐదేళ్లకుపైగా పెండింగ్‌లో ఉన్న కేసులే హైకోర్టులో86. 985 వరకు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ పరిస్థితికి కారణం న్యాయమూర్తుల పోస్టులు సకాలంలో భర్తీ కాక పోవడమే, 2013వ సంవత్సరం నుంచి న్యాయమూర్తుల నియామకాలు చేపట్టలేదనే చెప్పవచ్చు. ఉమ్మడి హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్యను49 నుంచి61 వరకు పెంచారు.అయితే మంజూరైన పోస్టుల్లోశాశ్వత న్యాయమూర్తులు 46,అదనపు న్యాయమూర్తులు 15 వరకు ఉండాలి. కానీ ఇప్పుడు 24 మంది శాశ్వత న్యాయమూర్తులు మాత్రమే ఉన్నారు. 37 స్థానాలు ఖాళీగా ఉన్నాయి.కింది కోర్టుల్లోనూ1169 న్యాయాధికారుల పోస్టులు మంజూరు కాగా ఇప్పటికి 888 మంది మాత్రమే పని చేస్తున్నారు.వీరితో 226 మంది జిల్లా జడ్జీలు,178 మంది సీనియర్ సివిల్ జడ్జీలు, 429 మంది జూనియర్ సివిల్ జడ్జీలు, మరో 58 మందిరెండోతరగతి ప్రత్యేక మేజిస్ట్రీలు ఉన్నారు.పదిలక్షల జనాభాకు 50 మంది వంతున జడ్జీలు ఉండాలన్న న్యాయకమిషన్ సిఫార్సుకు గత మూడు దశాబ్దాలుగా గుర్తింపులేదు. కమిషన్ సిఫార్సు ప్రకారం ప్రస్తుతం దేశ జనాభా 131 కోట్లకు మించిఉంది. ఈ లెక్కన 65.500 మంది జడ్జీలను నియమించి వలసి ఉంటుంది.అయితే మంజూరైన సుమారు 21 వేల నియమాకాల్లో ఐదువేల వరకు ఇంకా భర్తీకావలసి ఉంది. మనదేశంలో సివిల్ కేసులు సగటున 15 ఏళ్లకు కానీ ఒక కొలిక్కిరావడం లేదు. అదే క్రిమినల్ కేసులయితే దాదాపు ఏడేళ్ల వ్యవధి పడుతోంది. దేశంలో 22 లక్షల కేసులు పదేళ్లకుపైగా పెండింగ్‌లో ఉన్నాయంటే ఎప్పుడు బాధితులకు న్యాయం అందుతుందో చెప్పలేం. ఇలాంటి పరిస్థితుల్లో ఇటీవల న్యూఢిల్లీలో న్యాయమూర్తులు, ముఖ్యమంత్రుల సంయుక్త సమావేశంలో ఈ సమస్యలపై తీవ్రంగా చర్చ సాగింది. ప్రస్తుతం ఉన్న న్యాయమూర్తుల సంఖ్యను21 వేల నుంచి 40 వేలకు పెంచాల్సిన అవసరం ఉన్నాప్రభుత్వం ఏ మాత్రం పట్టిం చుకోవడం లేదని ప్రధాన న్యామూర్తి ఆవేదన వెలిబుచ్చారు.10 లక్షల జనాభాకు పది మంది న్యాయమూర్తులుండగా ఆ సంఖ్య 50కు పెంచాలని 1987లో న్యాయకమిషన్ సిఫార్సు చేసిందని అయినా అప్పటి నుంచి సంఖ్య యధాతథంగానే ఉందంటే అది ప్రభుత్వ ఉదాసీనతగానే పరిగణించవలసి వస్తుందని వివ రించారు.

-వార్త రీసెర్చ్ డెస్క్

రేషన్ డీలర్లకు 'పాత కమిషన్ల' కష్టాలు!

బకాయిల చెల్లింపులో నిర్లక్ష్యంపై ఆగ్రహం

ఎన్నాళ్లు వేచిచూడాలని రేషన్ డీలర్ల ఆవేదన

పెంచిన కమీషన్ అందకపోవడంపై ఆందోళన



హైదరాబాద్,జనవరి 1 ప్రభాతవార్త : గ్రేటర్ రేషన్ డీలర్లు కమిషన్లు కోసం తంటాలు పడుతున్నారు.ప్రభుత్వం నుంచి రావాల్సినవి రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు.తమ సమస్యల కోసం ఉద్యమించాలని ప్రయత న్నం చేస్తే ప్రభుత్వం ఏకంగా రేషన్ దుకాణాలు రద్దు చేసి నగదు బదిలీ పెడుతామని హెచ్చరించడంతో డీలర్లు నిరవధిక బంద్‌కు వెనకడుగు వేశారు.ఒకవేళ నిజంగా రేషన్ సరుకుల రద్దు చేస్తే తమ జీవితాలు అంధకారంలో పడుతాయని ఆలోచన చేసి ప్రభుత్వం చెప్పినట్లు చేయాల్సి వచ్చింది.గతనెల సమ్మెకు దిగి డిడిలకు కట్టకపోతే వారిని తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని హెచ్చరించడంతో అందరు అప్పులుచేసి డిడిలను చెల్లించారు.డీలర్ పదవి పోకుండా నానా అవస్థలు పడ్డారు.కానీ టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి నెలవారీ ఇచ్చే కమిషన్ చెల్లించకపో వడంతో తాము పలు సమస్యలు పడుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రేటర్ పరిధిలో 1545మంది డీలర్లు 8లక్షల కుటుంబాలకు నెలవారీగా బియ్యం అందజేస్తున్నారు. ఈ-పాస్ అమలు చేస్తున్న రాష్ట్రాలకు జాతీయ ఆహార భద్రత చట్టం కింద కేంద్రం సాయం చేస్తోంది. డీలర్లకు చెల్లించాల్సిన కమీషన్‌లో సగం భరిస్తోంది. ఈపాస్ అమలు చేస్తున్నందున్న డీలర్లకు కిలోకు 70పైసల కమిషన్ చెల్లించాలి. ఇందులో కేంద్రం 35పైసలు ఇస్తుండగా,దానికి రాష్ట్ర ప్రభుత్వం 35పైసలు కలిపి చెల్లించాలి. కేరళలో అక్కడి ప్రభుత్వం ఏకంగా కిలోకు రూ.2.50చొప్పన కమీషన్ చెల్లిస్తోందని చెబుతున్నారు. ఈస్థాయిలో కాకున్నా తమకు న్యాయంగా చెల్లించాల్సిన మొత్తం కూడా చెల్లించకుండా పొట్టకొడుతున్నారని మండిపడుతున్నారు.గ్రేటర్ నగరంలో సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పౌరసరఫరాల శాఖలో ఏకంగా రూ. 6 కోట్లు ఆదా చేయగలిగారు.కేవలం ఈపాస్‌తలో ప్రభుత్వానికి రూ.152 కోట్ల మిగుతోందని అధికారులు వెల్లడిస్తున్నారు. ఇందులో నుంచి డీలర్ల కు నిర్ణీత కమిషన్ కిలోకు రూ.70పైసలు చొప్పన చెల్లిస్తే ప్రభుత్వానికి అయ్యే ఖర్చు ఏడాదికి రూ.20కోట్లకు మించదని అంటు న్నారు.ఎన్ఎఫ్ఎస్ఏ కింద కేంద్రం డీలర్ల కమీషన్ కోసం రూ.34 కోట్లు ఇచ్చిందని చెబుతున్నారు.కాగా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తుం దని,ఒక డీలర్లు కనీసం రూ.2లక్షల నుంచి రూ.3లక్షలవరకు బకాయిలు చెల్లించాల్సి ఉందని తెలుస్తుంది.గ్రేటర్‌లో పరిధిలో డీలర్లు కష్టమైనా అప్పులు తీసుకొచ్చి దుకా ణాలను నడుపుతున్నారు.పిడిఎస్ బియ్యం పక్కదారి పట్టడంతో గతంలో డీలర్లే పాత్ర ఉండేది,కానీ ఇప్పుడు ఆపరిస్థితి లేదు.గోదా ముల్లో సిసి కెమరాల ఏర్పాటు ,వాహనా లకు జీపిఎస్ పరికరాల అమర్చడం. మెజారిటీ దుకాణాల్లో ఈపాస్ మిషన్లు ఏర్పాటు చేయడంతో డీలర్లు చేతివాటానికి తావు లేకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు.ఈసమస్యలు ప్రధానంగా 500లకుపైగా రేషన్ కార్డులున్నా డీలర్లు తిప్పలు పడాల్సి వస్తుంది.గతంలో రేషన్ దుకాణాల 9సరుకులు ఇస్తుండటంతో లాబాలు ఉండేవని,ఇప్పుడు బియ్యం ఒకటే ఉండటం,వాటికి తోడు ఈపాస్ యంత్రాలు ఏర్పాటు చేయడం తమకు భారంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేస్తునా న్నరు.ఇప్పటి కైనా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను ఏవిధంగా ప్రోత్సా హకాలు ఇస్తుందో,తమకు కమిషన్ పెంచి,పాతబకాయిలను అందజేయాలని డీలర్లు కోరుతున్నారు.

సర్కారు దవాఖానాల్లో ప్రైవేట్ ల్యాబ్‌లదే దందా

అక్కడంతా బ్రోకర్లదే హవా!

రక్త నమూనాల సేకరణకు ఫోన్లు చేసి వార్డులోకి పిలిపించుకుంటున్న కొందరు వైద్యులు

వైద్యుల పై ఆరోపిస్తున్న రోగుల కుటుంబ సభ్యులు



ప్రభుత్వ ఆస్పత్రుల్లో రోగనిర్ధారణకు రక్త పరీక్షను నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

హైదరాబాద్, జనవరి1 ప్రభాతవార్త:అక్కడంతా బ్రోకర్లదే హవా...మన చుట్టే ఉంటారు. మనల్నే పసిగడుతూ..మన అవసరాలను తెలుసుకొని, కష్టాలను ఆసరాగా చేసుకొని వారు డబ్బులు దండుకుంటారు. ఈ తంతూ దాదాపు అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో కొనసాగుతునే ఉంది. ఈ విధంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రైవేట్ ల్యాబ్‌ల దందా జోరుగా కొనసాగుతోంది. ప్రభుత్వ ఆస్పత్రిలో ఉండే ల్యాబ్ సిబ్బందితో ప్రైవేట్ ల్యాబ్ నిర్వాహకులు చేతులు కలపి ఈ మోసానికి పాల్పడుతున్నారు. ఈ విధంగా జరగడానికి ఆస్పత్రి సిబ్బంది కూడా వారికి పూర్తి సహకారాన్ని అందిస్తున్నట్లు తెలుస్తోంది. దూర ప్రాంతాలనుంచి వైద్య సేవలకు గాంధీ, ఉస్మానియా ఆస్పత్రులకు ప్రజలు వస్తుంటారు. నిత్యం రెండు వేల మంది రోగులు వైద్య సేవలు పొందుతుంటారు. ఇక్కడ వచ్చే వారికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు సరిగా అందడంలేదు. ఆస్పత్రికి వచ్చిన తరువాత వైద్యునితో సంప్రదింపులు అయ్యాక వ్యాధి నిర్ధారణ పరీక్షలు వెంటనే చేయడంలేదు. తరువాత రోజు గానీ, మరుసటి రోజు గానీ చేస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి వస్తున్న వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత్యంతరం లేక ప్రైవేట్ ల్యాబ్‌లను ఆ శ్రయిస్తున్నారు. రక్త, మలమూత్ర పరీక్షలు, స్కానింగ్ ఇతర వైద్య పరీక్షలు తీయాలంటే రోజులు ఆగాల్సిందే. లేదంటే ప్రైవేట్‌కు వెళ్లవోయ్...అని అక్కడి సిబ్బంది ఉచిత సలహాలు ఇస్తుంటారు. డాక్టర్లే స్వయంగా ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్లను రక్త, మూత్ర నమూనాల సేకరణకు వార్డుకి వచ్చి తీసుకొని పోవాలని వాళ్లకు ఫోన్లు చేసి రప్పించుకుంటున్నారని రోగుల బందువులు ఆరోపిస్తున్నారు. రెండు మూడు నెలల క్రితం గాంధీ ఆస్పత్రిలోని ఓ గర్భసంచి సమస్యతో ఓ వార్డులో అడ్మిటయి ఉన్న రోగి రక్త నమూనాల సేకరణకు ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్ వచ్చి బ్లడ్ శాంపిల్ సేకరిస్తూ అడిగినంత ఇవ్వాలని ఇబ్బంది పెడుతుంటే ఆస్పత్రి వైద్యాధికారులకు రోగి అన్న ఫిర్యాదు చేశారు. దీంతో అతనిని ఆస్ప త్రి అధికారులు పోలీసులకు పట్టీయడం జరిగింది. వైద్యుడే నేరుగా రక్తనమూనాలను తీసుకెళ్లాల్సిందిగా అతనితో ఫోన్‌లో మాట్లాడినట్లు రోగి అన్న ఆరోపించారు. ఆస్పత్రి సెక్యూరిటీ సిబ్బంది సహకారంతోనే ప్రైవేట్ ల్యాబ్ టెక్నీషియన్లు ఆస్పత్రుల్లోకి ప్రవేశిస్తున్నట్లు సమాచారం. ఇన్‌పేషెంట్లకు సైతం అత్యవసరంగా వైద్య పరీక్షలు అవసరం అయితే ప్రభుత్వ ఆస్పత్రుల్లో చేసే పరిస్థితి లేదు. కొందరు వైద్యులు రోగులను భయభ్రాంతులను చేసి ఇప్పటికిప్పుడే పరీక్షలు నిర్వహించాలని చెప్తుండటంతో తప ్పని పరిస్థితుల్లో ప్రైవేట్‌కు ఆశ్రయిస్తున్నారు.

ఒక్కోక్కసారి నెలపైనే పడుతోందని రోగుల బంధువులు ఆరోపిస్తున్నారు. ఇక హెచ్‌బీ, సీటీ, బీటీ, సీయూఈ, సీబీపీ, ఆర్‌బీఎస్, యూరియా క్రియాటిన్, లిపిడ్ ప్రొఫైల్, హిమోగ్రఫీ వైద్య పరీక్షలకు తక్కువలో తక్కువగా పదిహేను రోజులు పడుతున్నట్లు తెలుస్తోంది. ఎక్కడి నుంచో దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి, ఆస్పత్రి సిబ్బంది పరిచయం లేనివారికి సకాలంలో వైద్యపరీక్షలు అందడంలేదు. దీంతో రోగులు, రోగులకు సహాయకులుగా వచ్చే వారు రోజుల తరబడి ఆస్పత్రిలోనే పడిగాపులు కాస్తున్నారు. పేరుకే ప్రభుత్వ వైద్యం..దీని పేరుతో అదనంగా ఖర్చులు తడసి మోపెడవుతున్నాయని రోగులు, రోగుల బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ దృష్టికి వస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గాంధీ వర్గాలు పేర్కొంటున్నాయి.

గాంధీ, ఉస్మానియలో 1500 పైనే ఒపి:గాంధీలో నిత్యం 15వందలు, ఉస్మానియాలో 15వందల పైనే ఓపీ ఉంటుంది. ఇన్‌పేషెంట్లు సంఖ్య కూడా వెయ్యిపైనే ఉంటోంది. వీరంతా వివిధ విభాగాల్లో చికిత్స పొందుతుంటారు. ఉస్మానియా పాత భవనం వెనుకాల ఎండోస్కోపి, డయాలసిస్ తదితర వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతుంటాయి. గాంధీలో ఓపీ బ్లాక్‌లో, ఎమర్జెన్సీ బ్లాక్‌లో నిర్ధారణ పరీక్షలు జరుగుతుంటాయి. మధ్యాహ్నం 12 గంటల్లోపు వెళితేనే సిబ్బంది వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేస్తారు. అత్యవసర వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయాలంటే ఉస్మానియాలో పని గంటల సమయం పెంచాల్సి ఉంటోంది. సిటీ స్కాన్ తరుచూ రిపేరు అవుతోంది. రిపేరు అవుతే రోగులు బయటికి వెళ్లాల్సిందే.

'ఆటోమేషన్' వైపే ఐటీ!

-కొత్త టెక్నాలజీపై ఉద్యోగుల ఆసక్తి

-సీనియర్ నిపుణులపై ప్రభావం పడే అవకాశం ఉందంటున్న మేనేజర్లు

-అప్‌డేటెడ్ టెక్నాలజీ మేలని సూచిస్తున్న నిపుణులు



హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త; గత కొన్ని రోజుల నుంచి ఐటి రంగం అతలాకుతలం అవుతున్న విషయం తెల్సిందే. కానీ గుబులు చెందుతున్న ఐటి రంగంలో కాలనుగుణంగా సరికొత్త మార్పులు రానున్నాయి. నూతన సంవత్సరంలో నూతన ఆలోచనలు, ఆవిష్కరణలు సృష్టించే దిశగా ఐటీ అడుగులు వేస్తుంది. భవిష్యత్ రోజుల్లో కొత్త పుంతలు తొక్కెందుకు సిద్ధమవుతోంది. ఇటీవలే కాలంలో ఐటీ ఉద్యోగుల తొలగింపులు అధికమైన విషయం తెల్సిందే . కానీ ఇప్పుడు మారుతున్న పరిణామల వలన ఐటీ రంగం అధునాతన పద్ధతిలో దూసుకుపోవడానికి తయారైంది. వాస్తవంగా గత కొన్ని రోజులుగా కొత్త సాంకేతికత, నైపుణ్యం పేరిట ఉద్యోగులను తొలగిస్తున్నారు. తొలగించిన ఉద్యోగుల్లో సీనియర్ నిపుణులు అధికంగా ఉన్నారు. దాంతో ఐటీ పరిశ్రమల్లో పనిచేసే ఉద్యోగులకు కొలువు మీద గుబులు పట్టుకుంది. ఐటీ పరిశ్రమల్లో తొలగించబడ్డ ఉద్యోగులు ఇప్పటికే చాలా మంది ఐటీ రంగాన్ని విడిచి పెట్టారు. కొంత మంది ఇతర కంపెనీలలో కొలువు సాధిస్తే, మరికొంత మంది అంకుర పరిశ్రమలు ఏర్పాటు చేసుకున్నారు. ఇక కొంత మంది కొత్త టెక్నాలజీని నేర్చుకోవాలనే తపనతో శిక్షణ కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. ఈ శిక్షణ కేంద్రాలలో తాజాగా వచ్చిన కోర్సులను నేర్చుకుంటున్నారు. ఈ తరుణంలో మార్కెట్‌లోకి ఆటోమేషన్ పేరిట కొత్త కొత్త టెక్నాలజీలు వచ్చేశాయి. ఇక భవిష్యత్ అంతా ఆటోమేషన్‌దే అని పలువురు నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం మారుతున్న టెకానలజీని అందిపుచ్చుకొని విప్లవాత్మకంగా మారనున్న రంగం వైపు దూసుకెళ్లేందుకు ఐటీ నిపుణులు ఆసక్తి చూపుతున్నారు. భవిష్యత్ రోజుల్లో భారీ మార్పులకు వేదిక కానున్న కృతిమ మేధస్సు(ఏఐ), మెషిన్ లర్నింగ్ (ఎంఎల్) అంశాలను నేర్చుకొనేం దుకు ఐటీ ఉద్యోగులు ఆసక్తి చూపుతున్నారు. ప్రస్తుతం ఉన్న ఐటీ ఉద్యోగాలు మరో ఐందెడ్లలో కనుమరుగుకావచ్చని ఇటీవలే నాస్కమ్ వెల్లడించింది. దాంతో ఐటీ ఉద్యోగులు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఏఐ), మెషిన్ లెర్నింగ్(ఎంఎల్) సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర్చుకొని, ఐటీ రంగంలో తమ సత్తా చాటే దిశగా అడుగులు వేస్తున్నారు. ప్రధానంగా ఆటోమేటిక్ సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు, రోబోటిక్ ప్రోసెస్ ఆటోమిషన్, స్పీచ్ రికగ్నైజేషన్, డేటా మైనింగ్, లాగ్వేజ్ ట్రాన్స్‌లేషన్, రియల్ టైం, చాట్‌టోట్స్, హోం ఆటోమేషన్, షాపింగ్ అసిస్టెంట్స్ తదితర అంశాలకు సంబంధించి, కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ అంశాల్లో ప్రావీణ్యం పొందేందుకు అధిక ఆసక్తి చూపుతున్నారు. గచ్చిబౌలిలోని ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ట్రిపుల్ ఐటీ) ప్రతిష్ఠాత్మకంగా మొదటి సారిగా ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించే శిక్షణ కోర్సులను ప్రవేశపెడుతున్నది. టాలెంట్ స్ప్రింట్ సంస్థ సౌజన్యంతో ట్రిపుల్ ఐటీ ఈ కోర్సును నూతన సంవత్సర కానుకగా ఇవ్వనుంది. టాలెంట్ స్ప్రింట్స్ సౌజన్యంతో సర్టిఫికెట్ కోర్సుగా ఐటీ నిపుణులకు ప్రవేశపెడుతున్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు తమ నైపుణ్యాన్ని మరింత మెరుగు పరుచుకొనేలా, ఐటీ రంగాల్లో ఏఐ, ఎంఎల్ అంశాల్లో అధునా తన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు ప్రత్యేకంగా కోర్సును అందిస్తున్నారు. 2018 నూతన సంవత్సరంలో జనవరి 5 వతేది నుంచి మొదటి బ్యాచ్ 400 మందితో ప్రారంభంకానుంది. ఈ కోర్సు కాలవ్యవధి 15 వారాల పాటు ఉంటుంది కనుక వారాంతా ల్లోనూ కోర్సుల్లో శిక్షణ ఇచ్చేందుకు ప్రణాళికలు తయారుచేస్తున్నారు. ఇదే కాకుండా నగరంలో అమీర్‌పేట్, దిల్‌సుఖ్‌నగర్, మాధాపూర్, హైటెక్‌సిటీ తదితర ప్రాంతాల్లో ఉన్న శిక్షణ కేంద్రాల్లోనూ కొత్త టెక్నాలజీతో కూడిన కోర్సులు వస్తున్నాయి. ఇప్పటికే చాలా మంది తాజా కోర్సులను నేర్చుకొనే దిశగా శిక్షణ పొందుతున్నారు. వాస్తవం గా ముఖ్యంగా నగరంలో ఉన్న ఐటీ పరిశ్రమల్లో దాదాపు 80 శాతం ప్రాజెక్టులు యూఎస్, యూకేకి చెందినవే ఉన్నాయి. దాంతో సాంకేతికంగా ఆ దేశంలో పనిచేసే ఉద్యోగులకి దీటుగా పనిచేసేటట్లు నైపుణ్యత సాధించాలని పలువురు నిపుణులు సూచిస్తున్నారు.

మహేశ్ ఐటీ సీనియర్ నిపుణుడు(గచ్చిబౌలి); వాస్తవంగా ఈ ఆటోమేషన్‌తో మళ్లీ సీనియర్ నిపుణుల మీద ప్రభావం పడే అవకాశం ఉంది. ఇప్పటికే ప్రతి ఏడాదిలో తొలగించబడుతున్న ఉద్యోగులలో అధిక శాతం సీనియర్ నిపుణులు ఉంటున్నారు. వాళ్లల్లో ఇప్పటి వరకు చాలా మంది కొలుకోలేని పరిస్థితి ఏర్పడింది. ఐటీ సంస్థలు ఆర్థికపరమైన అంశాలను దృష్టిలో పెట్టుకొని, కొత్తసాంకేతికత అని సాకులు చెబుతూ సీనియర్లను మళ్లీ తొలగించాలనే ప్రయత్నం చేసే ఆలోచనలో ఉన్నాయి. కొత్త నిపుణులకి ఈ ఆటోమేషన్ లాభదాయకం కానీ, సీనియర్ నిపుణులకి కొన్ని రోజులు వరకు ఇబ్బందికరంగానే ఉంటుంది. ఏదేమైనా 2018లో ఐటీ ఉద్యోగాలకు కొంత వరకు భరోసా లభించవచ్చని ఆశిస్తున్నా.

టిక్కెట్ లేని ప్రయాణికుల వల్లనే రైల్వేకు నష్టాలు

పార్లమెంటరీ ప్యానెల్ ఆందోళన

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త:జాతీయ రవాణా వ్యవస్థగా పేరుగాంచిన భారతీయ రైల్వేలో నిత్యం లక్షలాది మంది ప్రయాణీకులు రాకపోకలు సాగిస్తుంటారు అయితే వీరిలో కొందరు టికెట్ లేకుండానే ప్రయాణాలు చేస్తుంటారు. అలా దొరికిన వారికి రైల్వే అ ధికారులు జరిమానా విధిస్తారు. కొందరైతే అధికారుల కళ్లుగప్పి దర్జాగా ప్రయాణిస్తుంటారు. ఇలాంటి వారి సంఖ్య నానాటికి పెరిగిపోతుందని పార్లమెంటరీ ప్యానెల్ ఆందోళన వ్యక్తం చేసింది. వీరి వల్ల రైల్వేకు నష్టాలు వస్తున్నా యని పేర్కొంది. రైల్వే కనెక్షన్ కమిటీ ఇటీవల దేశవ్యాప్తంగా రైల్వే జోన్లలో తనిఖీలు చేపట్టిన నివేదిక తయారు చేసింది. ఈ నివేదికను రైల్వేశాఖకు సమర్పించింది. దీని ప్రకారం 2016-17 ఆర్థిక సంవత్సరంలో రెండు కోట్ల మందికి పైగా టికెట్ లేకుండానే రైల్లో ప్రయాణించిన వారిని అధికారులు గుర్తించారు. వారి నుంచి 935.64 కోట్ల రూపాయల జరిమానా వసూలు చేవారు. ఇందులో సెం ట్రల్ రైల్వే జోన్‌లో ఎక్కువగా 125.13 కోట్ల రూపా యలను రికవరీ జరగిందన్నారు. ఇక ఉత్తర రైల్వే జోన్‌లో 116.52 కోట్లు కాగా పశ్చిమ రైల్వేలో 84.09 కోట్లు కాగా తూర్పు - మధ్య రైల్వేలో 75.52 కోట్లు కాగా ఈశాన్య రైల్వేలో 60.80 కోట్ల టికెట్ లేకుండా ప్రయాణి ంచిన వారి నుంచి రికవరీ చేశారు. ఇక మిగతా జోన్లలో 50 కోట్ల కంటే తక్కువగానే రీకవరీ అయ్యిందన్నారు. ఉత్తర రైల్వేలో ఎక్కువగా 26.40 లక్షల మంది టికెట్ లేకుండా పట్టుబట్టారు. ఆ తర్వాత దక్షిణ మధ్య రైల్వేలో 25.86 ల క్షల మంది, సెంట్రల్ రైల్వేలో 24.24లక్షల మంది, పశ్చిమ రైల్వేలో 20.24లక్షల మంది టికెట్ లేకుండా ప్రయాణిస్తున్నట్లు గుర్తించినట్లు నివేదికలో పేర్కొన్నారు. సాధారణ ంగా ఎవరైనా టికెట్ లేకుండా ప్రయా ణించే వారిని గుర్తించేందుకు రైల్వేశాఖ్ వెంటనే ఆధునాతన చర్యలు చేపట్టాలని కమిటీ ఈ సందర్భంగా సూచించింది.

వాహన మోతలతో దద్దరిల్లుతున్న నగరం

రోడ్డెక్కుతున్న కొత్త వాహనాలు

శబ్ద, వాయు కాలుష్యంతో నిండిపోతున్న నగరం



నగరంలోని రహదారులు వాహనాలతో రద్దీగా ఉన్న వైనం

హైదరాబాద్, జనవరి1 ప్రభాతవార్త:ప్రతి ఏటా కొనుగోలు చేస్తున్న వాహనాల సంఖ్య పెరుగుతోంది. మూడు నుంచి నాలుగు లక్షల వరకు కొత్త వాహనాలు ప్రతి సంవత్సరం రోడ్డెక్కుతున్నట్లు సమాచారం. దీంతో వాయు, శబ్ద కాలుష్యంతో నగరం దద్దరిల్లుతోంది. దేశ వ్యాప్తంగా ఉన్న పెద్ద నగరాలకు వెనక్కు నెట్టి మరీ సౌండ్, ఎయిర్ పొల్యూషన్‌లో టాప్ ప్లేస్‌లో నిలుస్తున్నట్లు కొన్ని సర్వేలు తెల్పుతున్నాయి. శబ్ద కాలుష్యంలో హైదరాబాద్ దేశంలోనే నాల్గవ స్థానంలో ఉంది. మొదటి స్థానంలో ఢిల్లీ, ద్వితీయ స్థానంలో ముంబాయి...మూడవ స్థానం..కోల్‌కతా ఉంటే నాల్గవ స్థానంలో హైదరాబాద్ చేరింది. గాలి కాలుష్యంలోనూ టాప్ 5లోనే ఉంది. అభివృద్ధిలోనే కాదు కాలుష్యంలో కూడా నగరం దేశంలోని పెద్ద నగరాలకు గట్టి పోటీనిస్తుంది. నగరంలో సుమారుగా 50 లక్షల వాహనాలు ఉన్నట్లు సమాచారం. ఇందులో కాలం చెల్లినవి లారీలు, ఆటోలు, బస్సులు, ద్విచక్ర వాహనాలు, జీపులు, ట్రక్కులు ఇతర వాహనాలు సుమారు 15 లక్షలు దాకా ఉన్నాయి. వీటి నుంచి అత్యధికంగా రణగొణ ధ్వనులు వెలువడుతున్నాయి. సాధారణంగా పగలు 50 డెసిబుల్స్...రాత్రి 40 డెసిబుల్స్ ధ్వని మించరాదు. కానీ సున్నిత ప్రాంతాల్లోనూ 60 డెసిబుల్స్ ధ్వని మించిపోతుంది. రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలైనా దిల్‌సుఖ్ నగర్, ఎల్బీనగర్, పంజాగుట్ట, ఆర్టీసీ క్రాస్ రోడ్, తార్నాక, జీడిమెట్ల, గడ్డిపోచారం, కూకట్ పల్లి, గచ్చిబౌలిలో శబ్ద, వాయు కాలుష్య తీవ్రత ఎక్కువగా నమోదవుతోనట్లు గతంలో పిసిబి నివేదికలో తేలింది. ప్రతి ఏటే పెరుగుతున్న శబ్ద కాలుష్యం ద్వారా నగర పరిస్థితి భవిష్యత్తులో ఆందోళనకరంగా మారనుందని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తున్నారు. వేల వాహనాలు రణగొణ ధ్వనులతో రోడ్లపైకి రావడంతో ధ్వని కాలుష్యం విపరీతంగా పెరుగుతున్నాయి. కొంత మంది యువకులు తమ వాహనాలకు కావాలని మోడ్రన్ హారన్‌లను పెట్టుకొంటున్నారు. ఇప్పటికే ఉన్న పాతవావానాలతో నగరం మోతమోగుతోంది. వాహన ట్రాఫిక్, వాహనాల ద్వారా వచ్చే శబ్ద, వాయు కాలుష్యం ద్వారా హైదరాబాద్‌లో ప్రయాణం నిత్య నరకంగా తయారైంది. రోడ్లపైకి నెలకు 30 వేలకు పైగా కొత్త వాహనాలు వస్తున్నాయి. దాదాపు ప్రతి ఏటా 3 నుంచి 4 లక్షల కొత్తవాహనాలు రోడ్డెక్కుతున్నాయి. పండగలకు, పబ్బాలకు వాహనాలను కొనుగోలు చేసే వారి సంఖ్య ఎక్కువగా ఉంటోంది

సర్వజన పండుగ 'జన్మభూమి'

స్వగ్రామాల అభివృద్ధికి తోడ్పడాలి

రాష్ట్రాన్ని నం.1గా తీర్చిదిద్దుదాం: ఎపి సిఎం చంద్రబాబు



సోమవారం సచివాలయంలో మీడియాతో మాట్లాడుతున్న సిఎం నారా చంద్రబాబునాయుడు

అమరావతి, జనవరి 1 ప్రభాతవార్త ప్రతినిధి : రాష్ట్రంలో సర్వజన పండుగ 'జన్మభూమి-మా ఊరు' కార్యక్రమమని, ఈ నెల 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరిగే ఈ పండుగలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, తమ తమ గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి సచివాయలంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ మన రాష్ట్రాన్ని దేశంలో నెం.1గా తీర్చిదిద్దేందుకు ప్రజలందరి సహకారం అవసరమన్నారు. అన్నింటికీ ప్రభుత్వంపై ఆధారపడకుండా ప్రజలంతా ఐక్యంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలని, ఇందుకు జన్మభూమి వేదికగా ఉంటుందన్నారు. జన్మభూమిలో జరిగే చర్చా కార్యక్రమాల్లో ఒఒ గంట పాటు ప్రజలందరూ పాల్గొని గ్రామాభివృద్ధికి, తద్వారా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. దేశ, విదేశాల్లో ఉన్నవారు కూడా గ్రామాభివృద్ధికి తోడ్పాటునందించాలని పిలుపునిచ్చామని సిఎం చెప్పారు. మెడిసిన్, ఇంజినీరింగ్, ఎంబీఏ, వ్యవసాయ విద్యార్థులందరినీ జన్మభూమి చర్చల్లో ప్రధాన పాత్ర పోషించేలా చేస్తున్నామని, దీనివల్ల విద్యార్థులకు క్షేత్ర స్థాయి అంశాలపై అవగాహన కలుగుతుందన్నారు. జన్మభూమి-మా ఊరు కార్యక్రమంజరిగే పదిరోజుల్లో 9 థీమ్‌లపై చర్చలు జరుపుతామని, దీనిపై ప్రజాభిప్రాయం సేకరిస్తామన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ప్రజాసమస్యలను వివిధ మార్గాల్లో వినతుల రూపంలో తీసుకున్నామని, వాటిలో ఆర్థిక, ఆర్థికేతర సమస్యలుగా విభజించి, ఆర్థికేతర సమస్యలను నూరు శాతం పరిష్కరించాలని అధికారులను ఆదేశించామన్నారు. ఆర్థిక సంబంధ సమస్యలను వీలైనంత మేర పరిష్కారానికి కృషి చేస్తామని సిఎం వెల్లడించారు. గడచిన మూడున్నరేళ్లలో రాష్ట్రంలో గణనీయమైన అభివృద్ధి సాధించామన్నారు. 2017లో ఎంతో ప్రగతి సాధించామని, 2018లో అంతకంటే ఎక్కువ సాధిస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు.

దూరదృష్టితో తాము తీసు కున్న నిర్ణయాలు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాయని ముఖ్యమంత్రి వివరించారు. సేంద్రీయ వ్యవసాయంపై రైతుల్లో చైతన్యం తీసుకొచ్చామని, దీని వల్ల రైతులకు ఆర్థిక భారం కొంత తగ్గుతుందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1.5 లక్షల ఎకరాల్లో సేం ద్రీయ పంటలు సాగవుతున్నాయని, ప్రపంచంలో అతిపెద్ద ఆర్గానిక్ క్లస్టర్‌గా అవతరించబోతుందన్నారు. విద్యుత్ ఉత్పత్తిలో మిగులు సాధించామని, సోలార్ విద్యుత్ ఉత్పత్తికి నాంది పలికామని, విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చెప్పిన ఏకైక ప్రభుత్వం తమేదనన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఎనర్జి సెక్టార్‌లో విప్లవాత్మకమార్పులు తీసుకొస్తామని సిఎం చెప్పారు. టెక్నాలజీ వినియోగంతో ఎంతో అభివృద్ధి సాధిస్తున్నామని, ఇటీవల రాజమండ్రిలో జరిగిన మౌజం హత్య కేసును ఆ విధంగానే రెండు రోజుల్లో ఛేధించి నిందితున్ని అదుపులోకి తీసుకున్నామన్నారు.

కష్టాలను అధిగమిస్తున్నాం: లోటు బడ్జెట్‌తో ఏర్పడిన నవ్యాంధ్రలో కష్టాలను అధిగమనించి తొలి ఏడాదిలోనే రాష్ట్రంలో అన్ని ఇళ్ళకు విద్యుత్ ఇచ్చామని, గ్యాస్‌కనెక్షన్లు నూరుశాతం అందజేశామని, ఆత్మగౌరవం పేరుతో మరుగుదొడ్లు నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వివరించారు. సుమారు 15 వేల కిలోమీటర్ల మేర సిమెంట్ రోడ్లు నిర్మాణం, ఎల్‌ఇడి బల్బులతో వీధుల్లో వెలుగులు నింపామని, 19 లక్షల ఇళ్ళ నిర్మాణం జరుగుతున్నాన్నారు. పేదలకు నాణ్యమైన ఇళ్లనిర్మించి, వారికి ఆస్తిగా అందజేస్తున్నామని సిఎం తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బిసి కార్పొరేషన్ల ద్వారా జన్మభూమి కార్యక్రమంలో 2 లక్షల మందికి రూ.3 కోట్ల మేర రుణాలు అందజేయనున్నామన్నారు.

15.6లక్షల మంది విద్యార్థులకు రూ. 186 కోట్ల ఉపకారవేతనలు, 6వేల బీమా క్లెయిమ్‌లను పరిష్క రించి రూ.120కోట్లు చెల్లింపులు చేయనున్నట్లు చెప్పారు. 4 లక్షల పింఛన్లు, లక్షా 50వేల రేషన్ కార్డుల పంపిణీ చేస్తామని చెప్పారు



సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా సిఎం కెసిఆర్ ను ఆశీర్వదిస్తున్న వేదపండితులు

హైకోర్టు సీజెను కలిసిన సిఎం కెసిఆర్

గంటన్నర పాటు సీజె రమేష్‌రంగనాథన్‌తో చర్చలు



హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రమేష్‌రంగనాథన్ నివాసం వద్ద సిఎం కాన్వాయ్

తార్నాక, జనవరి 1 ప్రభాతవార్త: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సోమవారం సాయంత్రం ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రమేష్ రంగనాథన్‌ను కలిశారు. తార్నాకలోని సీజే నివాసానికి వెళ్లిన సిఎం మర్యాద పూర్వకంగా కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సాయంత్రం 3.30 గంటలకు సీజే(చీఫ్ జస్టిస్) రమేష్‌రంగనాథన్ నివాసానికి వెళ్లిన సిఎం కెసిఅర్ సాయంత్రం 5.05 గంటల వరకు అయనతో సంభాషించారు. ఈ సందర్భంగా అయన పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం. అనంతరం అయన తిరిగి ప్రగతిభవన్‌కు వెళ్లారు. సిఎం వచ్చిన సమాచారం స్థానిక పోలీసులకు తప్ప మరెవరికి ఎలాంటి సమాచారం లేదు. ఎలాంటి హడావుడి లేకుండా సిఎం సీజెను కలిసి వెళ్లిపోయారు. స్థానిక నాయకులు సీఎంను కలిసేందుకు వచ్చినా ఎవరిని పోలీసులు అనుమతించలేదు. ఈస్ట్‌జోన్ డిసిపి శశీధర్‌రాజు, కాచిగూడ ఏసిపీ నర్సయ్య సీఎం కాన్వాయ్ వెంట ఉన్నారు.

పుస్తకాలతో భాషలు పదిలం



సోమవారం విజయవాడలో పుస్తక మహోత్సవాన్ని ప్రారంభించి తిలకిస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, సిఎం చంద్రబాబు తదితరులు

సంస్కృతి సంప్రదాయాలకు పుస్తకాలు జీవనాధారాలు: ఉపరాష్ట్రపతి వెంకయ్య

ఎన్‌టి రామారావుతో తెలుగు భాష విశ్వవిఖ్యాతం

విజయవాడ నుండే ఎన్‌టిఆర్, ఎఎన్నార్ తదితర ప్రముఖులు :ఎపి సిఎం చంద్రబాబు

విజయవాడ సిటి, జనవరి 1 ప్రభాతవార్త: మన సంస్కృతి, సంప్రదాయాలను పుస్తకాలు కలకాలం జీవించేలా నిలిపి వుంచుతాయని భారత ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. సోమవారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో 29వ పుస్తకమహోత్సవం ప్రారంభ కార్యక్రమంలో ఏపి సిఎం చంద్రబాబుతో కలిసి పాల్గొన్న వెంకయ్యనాయుడు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పుస్తకాలలో మనం నిక్షిప్తం చేసిన మన భాషలు, సంస్కృతి, సంప్రదాయాలు భవిష్యత్తుతరాలకు అందుతాయన్నారు. విజయవాడ పుస్తకమహోత్సవం ఒక మంచి కార్యక్రమంగా ఆయన అభివర్ణించారు. తాను రెండు మంచి కార్యక్రమాల్లో నగరంలో పాల్గొన్నానని, స్వర్ణభారతి ట్రస్ట్‌లో చెవిటి, మూగపిల్లలకు ఉపకరణాలందించడం, పుస్తక ప్రదర్శనలో పాల్గొనడం ఆ రెండు మంచి కార్యక్రమాలన్నారు. అక్షరమంటే కలకాలం నిలిచేదని నాశనం లేనిదని ఆయన వివరించారు. ఈ అక్షరంద్వారా కలకాలం మనకు జ్ఞానాన్ని అందుతుందన్నారు. 2018 సంవత్సరాన్ని తెలుగు భాష పరిరక్షణ సంవత్సరంగా ప్రకటించడం స్ఫూర్తిదాయకమన్నారు. గతంలో రాజులు కవులు, కళాకారులను పోషించేవారని కళలు, సాహిత్యం పరిరక్షణకు పద్యాలు, వాక్య నిర్మాణశైలి తెలిసేవన్నారు. దివంగత ఎన్‌టి రామారావును చూడగానే తెలుగుభాష గొప్పతనం తెలుస్తుం దన్నారు. జీవితంలో నిన్న అనేపేజీ దాటి నేటి పేజీకి వచ్చామని, నేటి పేజీని మనకు తగినట్లుగా రూపొందించుకోవాలని వెంకయ్య నాయుడు అన్నారు.

తెలుగుభాష పరిరక్షణకు పుస్తక మహోత్సవాలు దోహదం: తెలుగుభాష పరిరక్షణకు పుస్తక మహోత్సవాలు దోహదం చేస్తాయని సిఎం చంద్రబాబు నాయుడు ఆకాంక్షించారు. నవ్యాంధ్ర రాజధానిలో తెలుగుభాషను పరిరక్షిస్తామన్నారు. విజయవాడ సాహిత్యానికి, సంస్కృతికి నిలయం అన్నారు. పలుపత్రికలు విజయవాడనుండే ప్రారంభమయ్యాయని వివరించారు. ప్రముఖ కవి విశ్వనాథ సత్యనారాయణ విజయవాడ వారేనన్నారు. ఎన్‌టిఆర్, ఏఎన్‌ఆర్‌లు ఇక్కడ నుండే వచ్చారన్నారు. తెలుగుభాష రక్షణకు ఎన్‌టిరామారావు చేసిన కృషి అపారమన్నారు.

ఘనంగా బుక్ ఫెస్టివల్ ప్రారంభం: విజయవాడ పిడబ్ల్యుడి గ్రౌండ్స్‌లో ఘనంగా బుక్‌ఫెస్టివల్ ప్రారంభమయ్యింది. ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడులు లాంఛనంగా ప్రారంభించారు. 29వ విజయవాడ పుస్తక మహోత్సవ కార్యక్రమంలో మంత్రులు దేవినేని

రవాణా శాఖ ఆధునీకరణ వేగవంతం చేద్దాం

మంత్రి మహేందర్‌రెడ్డి



హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రజా రవాణా వ్యవస్థలు మరింత మెరుగు పరుద్దామని..రవాణా శాఖ ఆధునీకరణ వేగవంతం చేద్దా మని రవాణా శాఖ మంత్రి డా.పట్నం మహేందర్‌రెడ్డి తెలిపారు. కొత్త సంవత్సరం 2018 తొలిరోజు ఆయన సిఎం కెసిఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే మంత్రికి ఆయన నివాసంలో రవాణా శాఖ ప్రిన్సిపుల్ సెక్రెటరీ సునీల్ శర్మ, ఆర్టీసీ ఎండి రమణారావు, రాష్ట్ర ఎంవీఐల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పాపారావు, డా.పుప్పాల శ్రీనివాస్ తదిత రులు శుభాకాంక్షలు తెలిపారు. తొలుత మంత్రిచేత కేక్ కట్ చేయించారు. రాష్ట్రంలో రవాణా వ్యవస్థళ మీద, రవాణా శాఖ ఆధునీకరణ మీద కాసేపు మంత్రి అధికారులతో చర్చించారు. ఆర్టీసీని మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు. కొత్త బస్సుల కొనుగోలుతోపాటు గ్రేటర్‌లో మెట్రోతో మరింత అనుసంధానం గురించి మాట్లాడుకున్నారు. అలాగే రవాణా శాఖ ఆధునీకరణ మరింత చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ప్రమాదాలు నివారించాలని చెప్పారు.ఆర్టీసీ ఈడిలు సత్యనారాయణ, రవీందర్, పురుషోత్తంనాయక్, జెటిసిలు రమేష్, డిటిసిలుప్రవీణ్‌రావు, ఎంపిఐలు, ఓఎస్డీలు సుధాకర్‌రెడ్డి, కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

డికె అరుణ సంచలన వ్యాఖ్యలు

కాంగ్రెస్ బలంగా ఉందనే రేవంత్ పార్టీలోకి వచ్చారు

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: రేవంత్‌రెడ్డి పార్టీలో చేరాకే కాంగ్రెస్‌కు ఊపుకు వచ్చిందనడానికి తాను వ్యతిరేమంటూ కాంగ్రెస్‌నేత, గద్వాల ఎమ్మెల్యే డికె అరుణ కీలక వ్యాఖ్యలు చేశారు. ఓ మీడియా ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె సంచనల వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీలోకి బాహుబలి వస్తాడని గతంలో కాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్ష నేత జానారెడ్డి వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. రేవంత్‌రెడ్డి కా ంగ్రెస్ పార్టీలో చేరాక ఆయనే బాహుబలి అని కొందరు అంటున్నారనే దానిపై డికె అరుణ స్పందిస్తూ తమ పార్టీలోకి బాహుబలి రావడం ఏంటని, ఇదేమన్నా సినిమానా అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందనే రేవంత్‌రెడ్డి తమ పార్టీలోకి వచ్చారని డికె అన్నారు. రాష్ట్రంలో వేరే పార్టీలు ఏవి బలంగా లేవు కాంగ్రెస్ పార్టీయే తెలంగాణలో ప్రత్యామ్నాయమని రేవంత్‌రెడ్డి తమ పార్టీలో చేరారని వ్యాఖ్యానించారు. తాను కాం గ్రెస్‌లోకి రేవంత్‌రెడ్డి రాకను వ్యతిరేకించానన్న ప్రచారంలో నిజం లేదని, తాను వ్యతిరేకించక పోయినా అలా అసత్య ప్రచారం జరిగిందన్నారు. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతారన్న విషయాన్ని కొందరు రహస్యంగానే ఉంచారని తెలిపారు. గతంలో తాను పిసిసి అధ్యక్ష పదవిని ఉత్తమ్ కాక ముందు నుంచే ఆశిస్తున్నానని తెలిపారు. అయితే ఎవరికి పిసిసి అధ్యక్ష బాధ్యతలు ఇచ్చినా పనిచేస్తామని స్పష్టం చేశారు. అధికారంలోకి రావడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

భీమ్‌కారోగావ్ మహావీర్ వీరుల విజయ్‌దివస్ మహోత్సవాలు

దళిత నేత కృష్ణ స్వరూప్

హైదరాబాద్, జనవరి 1, ప్రభాతవార్త: భీమ్‌కారోగావ్ మహార్ వీరుల విజయ్ దివస్ మహోత్సవాలను పురస్కరించుకుని దళితబహుజన పార్టీ ఆద్వర్యంలో ఘనంగా విజయోత్సవాలు నిర్వహించారు. పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వ్వారూప్, అంబేద్కర్ కమిటీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసి భీమ్‌కారోగోవ్ మహావీర్‌ల విజయ్ స్థూపానికి పూలమాలలు వేసి మహార్ రెజిమెంట్ సైనిక వీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన విజయ్‌దివాస్ మహోత్సవ సభలో వడ్లమూరి మాట్లాడుతూ పడమటి భారతదేశానికి మనువాదుల బ్రాహ్మణ ఆధిపత్య అగ్రకుల సైన్యాన్ని ఓడించి, వీరోచిత పోరాటలు చేసి ప్రతిఘటన ఆత్మగౌరవ విజయ్ దివస్ జనవరి 1818 జరిగి నేటికి 200 సంవత్సరాలు పూర్తయ్యాయన్నారు. ఈ పోరాట స్ఫూర్తితో దేశవ్యాప్తంగా దళితులు ఆత్మగౌవర ప్రతిఘటన ఉద్యమం ప్రారంభించనున్నారు. ఆ మహానీయుల పోరాటాన్ని అణగారిన కులాలు స్ఫూర్తిగా తీసుకుని డాక్టర్ అ ంబేద్కర్ ఆలోచన విధానం వెలుగుతో దళితు బహుజనులు రాజ్యాధికారం సాధించుకోవడం ద్వారానే విముక్తి వస్తుందన్నారు. దళితుల ఆత్మగౌరవం కోసం, కలవివక్షత, అణిచివేతల నుండి విముక్తి కోసం 28వేల ఐష్టాల (బ్రాహ్మణ అగ్రకుల సైన్యంపై 500 మంది మహార్‌రెజిమెంట్‌లు తిరుగుబాటు చేసి విజయం సాధించారని తెలిపారు. మాలమహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి సంకుశ్రీనువాసులు మాట్లాడుతూ పునా ప్రాంతంలో ఐష్టాల దోపిడీ సైన్యంపై తిరుగుబాటు చేసి విజయం కేతనం ఎగురవేసిన మహార్ రెజిమెంట ్ పోరాటాలను స్ఫూర్తిగా తీసుకుని దళితుల ప్రతిఘటన పోరాటాలు చేయాలన్నారు. ఈ సభలో మాలమహానాడు జాతీయ ఉపాధ్యక్షులు వడ్డి శ్రీనివా స్‌రావు, మేడ్చల్ జిల్లా శాఖ అధ్యక్షులు మట్టరాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కె.బాబురావు, హైదరాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు అర్షలరాజు, దళితబహుజన పార్టీ రాష్ట్ర కార్యదర్శులు చేపూరి రాజు, చీర్ల సత్య ం, నాయకులు కె.రమేష్, ఎస్,రవి, శ్రీమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా గవర్నర్ నరసింహాన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న సిఎం కెసిఆర్

గవర్నర్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కెసిఆర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి1:రాష్ట్ర గవర్నర్ ఈఎస్‌ఎల్ నరసింహన్‌ను ముఖ్యమంత్రి కుల్వకుంట్ల చంద్రశేఖరరావు కలిశారు. సోమ వారం సాయంత్రం రాజ్‌భవన్‌కు వెళ్లిన ముఖ్యమత్రి గవర్నర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం నుంచి వ్యవసాయం సహా అన్ని రంగాలకు 24 గంటల విద్యుత్ సరఫరా ప్రారంభించడంతో పాటు పలు అంశాలపై చర్చించారు. పంచాయితీరాజ్ చట్ట సవవరణ, బీసీల సబ్‌ప్లాన్ కోసం రెండు,మూడు రోజుల పాటు నిర్వహించాల్సిన అసెంబ్లీ సమావేశాలపై కూడా చరి ్చంచారని తెలుస్తోంది. ముఖ్యమంత్రితో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా గవర్నర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా గవర్నర్ నరసింహన్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్ దంపతులు ప్రజా దర్బార్‌లో ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పి సింగ్, డిజిపి మహేందర్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు అనురాగ్‌శర్మ ఇతర అధికా రులు కలుసుకుని గవర్నర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు

సంస్థాగత పటిష్టతపై దృష్టి పెట్టిన టిటిడిపి

నిస్తేజాన్ని తొలగించి..ఉత్సాహాన్ని నింపేందుకు వ్యూహం

17 పార్లమెంటు నియోజకవర్గాలకు పరిశీలకుల నియామకం

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: తెలంగాణలో గత కొంతకాలంగా నిస్తేజంగా ఉన్న క్షేత్రస్థాయిలోని పార్టీ కార్యకర్తలు..నాయకుల్లో ఉత్సాహం నింపేందుకు టిడిపి-టిఎస్ అగ్ర నాయకత్వం నడుం బిగించింది. సంస్థాగతంగా కూడా బలహీనపడిన పార్టీని మరింత పటిష్టం చేయడానికి దృష్టి సారించింది. ఇందులో భాగంగానే రాష్ట్రంలోని 17 పార్లమెంటు నియోజకవర్గాలకు పరిశీలకులను సోమవారం నియమించారు. కేంద్ర పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు వీరిని నియమించినట్లు రా ష్ట్ర అధ్యక్షులు ఎల్. రమణ ప్రకటించారు. ఈనెల 18 నుంచి రాష్ట్ర వా ్యప్తంగా 'పల్లె పల్లెకు..తెలుగుదేశం' పార్టీని నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమానికి ప్రతి రెండు పార్లమెంటు నియోజకవర్గాలకు ఒక నాయకుడిని సమన్వయకర్తగా కూడా నియమించినట్లు రమణ వెల్లడించారు.

కాగా 2014 సార్వత్రిక ఎన్నికల్లో 15 మంది ఎమ్మెల్యేలు..ఒక ఎంపీ స్థానాల్లో గెలిచిన టిడిపి-టిఎస్ ఈ మూడేన్నర ఏళ్లలో క్రమక్రమంగా కొంత బలహీనపడింది. అధికార టిఆర్‌ఎస్ ప్రయోగించిన ఆపరేషన్ ఆకర్ష్‌కు 12 మంంది ఎమ్మెల్యేలు..ఎంపీ కూడా పార్టీని వీడివెళ్లిపోవటం తీరని నష్టాన్ని కలిగించింది. ఇటీవలే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న అనుముల రేవంత్‌రెడ్డి కూడా పార్టీతో వచ్చిన సైద్ధాంతిక విభేధాల వల్ల అనూహ్యాంగా కా ంగ్రెస్‌లో చేరిపోవడం కూడా షాక్‌కు గురిచేసింది. ఇక ప్రస్తుతం గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించిన ఆర్.కృష్ణయ్య, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యలు మాత్రమే కొనసాగుతున్నారు. పార్టీ అధ్యక్షులుగా ఉన్న సీనియర్ నేత ఎల్. రమణ, పోలిట్‌బ్యూరో సభ్యులు మోత్కుపల్లి నర్సింహులు, రావుల చంద్రశేఖర్‌రెడ్డి, ఇ. పెద్దిరెడ్డి, గరికపాటి మోహన్‌రావు, ఇతర నేతలు పార్టీని నిలబెట్టేందుకు కృషి చేస్తున్నారు. నాయకులు పోయినా..నియోజకవర్గాల్లో ద్వితీయ శ్రేణి నాయకులు, సాధారణ కార్యకర్తలు ఇంకా టిడిపిలోనే ఉన్నారు. గత ఎన్నికల్లో 22 శాతం ఓటు బ్యాంకు ఉన్న పార్టీగా ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన టిడిపి-టిఎస్ ఇటీవల కాలంగా సగానికి పడిపోయినట్లు సర్వేలు చెబుతున్నాయి. అయితే 2019 ఎన్నికల నాటికి బడుగు, బలహీనవర్గాల అండతో తెలుగుదేశం పార్టీ మళ్లీ పుంజుకోవడం ఖామయని ఆపార్టీ రాష్ట్ర నాయకత్వం ధీమాను వ్యక్తం చేస్తుంది. ఈనేపథ్యంలో సార్వత్రిక ఎన్నికలకు ఇంకా ఏడాదిన్నర సమయం ఉన్నందున ఇందులో పార్టీని తిరిగి పునరుజ్జీవింప చేయడానికి వారు వరుసగా కార్యక్రమాలను చేపడుతున్నారు.

సంక్రాంతి కానుకలు షురూ

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త : సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సోమవారం నుంచి పేదలకు సం క్రాంతి కానుకల పంపిణీని చేపట్టింది. రేషన్ షాపుల ద్వారా ఈ కానుకలను రేషన్ కార్డు లపై ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు కోటి 30 లక్షల మంది తెల్లరేషన్ కార్డులు కలిగి ఉన్న పేద కుటుం బాలకు సంక్రాంతి కానుక కిట్‌లను పంపిణీ చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 13జిల్లాల్లో సం క్రాంతి కానుకల పంపిణీ ప్రారంభమైంది. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రభు త్వం రాష్ట్రవ్యాప్తంగా క్రైస్తవసోదరులకు డిసెం బర్ 26వరకు సరుకులు పంపిణీ చేశారు. సంక్రాంతి కానుకలను నేటి నుండి ప్రారం భించి పండుగలోపుగా అందరికీ కానుకలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకున్నారు.

జలనిధిగా ఆంధ్రప్రదేశ్

ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత జలవనరులశాఖ ఇంజనీర్లదేనన్న సిఎం చంద్రబాబు

అమరావతి (విజయవాడ సిటి), జనవరి 1 ప్రభాతవార్త: నవ్యాం ధ్రప్రదేశ్ రాష్ట్రం ఈ ఏడాది జలనిధిగా రూపొందబోతోందని, ఆ మేరకు తాము చర్యలు తీసుకున్నామని, ప్రజల ఆకాంక్షలను 2018 సంవత్సరంలో నెరవేర్చేలా ప్రయత్నించాల్సిన బాధ్యత జలవనరుల శాఖ ఇంజనీర్లదేనని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం సిఎం చంద్రబాబు పోలవరం సహా ప్రధాన ప్రాజెక్టులపై సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. పోలవరం సహా ప్రధాన్యా ప్రాజెక్టు నిర్మాణానికి ఆటంకంగా మారిన న్యాయపరమైన చిక్కులను కాలయాపన లేకుండా పరిష్కరించడానికి కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇంకెన్ని చెక్‌డ్యాంలు, భూగర్భజలాలు ఏమేరకున్నాయని పం టకుంటల ఏర్పాటు ఎంతవరకు వచ్చిందని సిఎం అధ్యయనం చేసి కొత్త ఏడాదిలో సరికొత్త పంథాలో నడవాలని అధికారులకు ముఖ్య మంత్రి దిశా నిర్దేశం చేశారు. ప్రాజెక్టులు పూర్తిచేసి సాగునీరు ఇవ్వ డమే కాకుండా, భవిష్యత్తు నీటి అవసరాలు దృష్టిలో వుంచుకుని ఏ పంటలు సాగు చేయాలో రైతన్నలకు అవగాహన కల్పించాలని సిఎం సూచించారు. అత్యుత్తమ జల సంరక్షణ, జల నిర్వహణ చర్యలతో ఈ ఏడాది అత్యధిక పంట దిగుబడి సాధించేలా కృషి చేయాలన్నారు.తేడాది చిత్తూరు, కడప జిల్లాల్లో అత్యధికంగా భూగర్భ జలాలు పెరిగాయని అధికారులు వివరించగా, మిగిలిన జిల్లాల్లో భూగర్భ జలాల పెంపుకు ఇప్పటినుండే ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి వారికి స్పష్టం చేశారు. ఈనెల 11న అనంతపురం జిల్లాలోని ధర్మవరం, బుక్క పట్నం చెరువులకు జలహారతి ఇస్తామన్నారు. పోలవరం ప్రాజెక్టుపై సిఎం 48వ సారి వర్చువల్ రివ్యూ నిర్వహిచారు.

నేడు గాంధీభవన్‌లో కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

ముఖ్యనేతలతో కుంతియా భేటీ

హైదరాబాద్, జనవరి 1 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ రామచంద్ర కుంతియా మంగళవారం గాంధీభవన్‌లో ముఖ్యనేతలతో సమావేశం కానున్నారు. ఉదయం 11గంటలకు టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు భట్టి విక్రమార్క, శాసనసభాపక్షనేత జానారెడ్డి, మండలి విపక్షనేత షబ్బీర్‌అలీలతో భేటీ కానున్నారు. అనంతరం మాజీ ఉపముఖ్యమంత్రి, మాజీ పిసిసి అధ్యక్షులు, మాజీ కేంద్ర మంత్రులతో సమావేశం కానున్నారు. అనంతరం మధ్యాహ్నం కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించనున్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షత జరిగే ఈ కార్యక్రమానికి కుంతియాతో పాటు ముఖ్యనేతలంతా హాజరై కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు.

భారత్ స్పోర్ట్స్ కేలండర్



న్యూఢిల్లీ: 2017 భారత క్రీడాకారులు అన్ని విభాగాల్లో అద్భుత ప్రదర్శన చేశారు. టీమిండియా అద్భుత విజయాలతో ఈ ఏడాదిని ముగించగా, భారత షట్లర్లు కిదాంబి శ్రీకాంత్, పివి సింధు మెరుగైన ప్రదర్శన కనబరిచారు. క్రికెట్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ, మహిళల ప్రపంచ కప్ టోర్నీలు అలరించాయి. లండన్ వేదికగా జరిగిన ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో ఉసేన్ బోల్ట్ ఆఖరి పరుగు అభిమానులను కంటతడి పెట్టించింది. ఇలా అనేక జ్ఞాపకాలు మిగిల్చిన 2017 సెలవు తీసుకుంది. ఇప్పుడు క్రీడాభిమానుల కోసం 2018 వచ్చేసింది. ఈ ఏడాది ఎన్నో మెగా టోర్నీలు అభిమానులను అలరించేందుకు సిద్ధమయ్యాయి. ముఖ్యంగా ఫుట్‌బాల్ ప్రేమికులకు కిక్కిచ్చేందుకు ఫిఫా ప్రపంచ కప్ సిద్ధమైంది. ఈ ఫుట్‌బాల్ ప్రపంచకప్‌కు రష్యా ఆతిథ్యమిస్తోంది. ఇక, భారత క్రీడాకారులు పతకాల పంట పండించే కామన్వెల్త్ క్రీడలు... ఆతర్వాత ఆసియా క్రీడలు వరుసగా ఉన్నాయి. క్రికెట్ విషయానికి వస్తే యువ క్రికెటర్లకు వెలికితీసి అండర్ 19 ప్రపంచ కప్ జనవరి 13 నుంచి న్యూజిలాండ్ వేదికగా ప్రారంభం కానుంది. మరోవైపు మహిళల టీ20 ప్రపంచ కప్ కూడా ఈ ఏడాదే జరగనుంది. అదే విధంగా ఏడాది చివర్లో హాకీ ప్రపంచ కప్‌నకు ఆతిథ్యం ఇవ్వనుంది.

2018లో జరిగే ప్రధాన టోర్నీలు ఇలా: క్రికెట్: జనవరి 1నుంచి 28వరకు ఆస్ట్రేలియాలో ఇంగ్లాండ్ పర్యటన (ఐదో యాషెస్ టెస్టు, 5వన్డేలు), - జనవరి 5 నుంచి ఫిబ్రవరి 24 వరకు దక్షిణాఫ్రికాలో భారత్ పర్యటన (మూడు టెస్టులు, ఆరు వన్డేలు, మూడు టీ20లు), జనవరి 6 నుంచి 13 వరకు న్యూజిలాండ్‌లో పాకిస్తాన్ పర్యటన (మూడు టీ20లు, 5 వన్డేలు) జనవరి 13 నుంచి ఫిబ్రవరి వరకు ఐసిసి అండర్ 19 ప్రపంచకప్ న్యూజిలాండ్‌లో,- జనవరి 15 నుంచి 28 వరకు బంగ్లాదేశ్‌లో ముక్కోణపు సిరీస్ (7 వన్డేలు) - ఫిబ్రవరి 1 నుంచి 18 వరకు బంగ్లాదేశ్‌లో శ్రీలంక పర్యటన (2 టీ20లు, 2 టెస్టులు) - ఫిబ్రవరి 3 నుంచి 21 వరకు న్యూజిలాండ్‌లో టీ20 ముకో ్కణపు సిరీస్ (7మ్యాచ్‌లు) - ఫిబ్రవిరి 25 నుంచి ఏప్రిల్ 3 వరకు న్యూజిలాండ్, ఇంగ్లాండ్ మధ్య 5 వన్డేలు, 2 టెస్టులు - మార్చి 1 నుంచి ఏప్రిల్ 4 వరకు ఐసిసి వన్డే ప్రపంచకప్ క్వాలిఫయింగ్ మ్యాచ్‌లు - మార్చి 1 నుంచి ఏప్రిల్ 4 వరకు దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా మధ్య 4 టెస్టులు - మార్చి 22 నుంచి ఏప్రిల్ 3 వరకు భారత్‌లో మహిళల ముక్కోణపు సిరీస్ (7మా ్యచ్‌లు) - ఏప్రిల్ 4 నుంచి మే 31 వరకు ఐపిఎల్ 11 - మే 24 నుంచి జూన్ 6 వరకు ఇంగ్లాండ్, పాకిస్తాన్ మధ్య 2 టెస్టులు - జూన్ 6 నుంచి 27 వరకు వెస్టిండీస్, శ్రీలంక మధ్య 3 టెస్టులు - జూన్ 13 నుంచి 27 వరకు ఇంగ్లాండ్, ఆస్ట్రే లియా మధ్య ఒక టీ20, 5 వన్డేలు -జూన్ 20 నుంచి జూలై 2 వరకు ఇంగ్లాండ్‌లో మహిళల ముక్కోణపు సిరీస్ -జూలై 3నుంచి సెప్టెంబర్ 12 వరకు ఇంగ్లాండ్‌లో భారత్ పర్యటన (మూడు టీ20లు, మూడు వన్డేలు, 5 టెస్టులు)

హాకీ: జనవరి 14 నుంచి 28 వరకు నాలుగు దేశాల టోర్నీ (న్యూజిలాండ్)
- ఏప్రిల్ 25 నుంచి 29 వరకు యూత్ ఒలింపిక్ గేమ్స్ క్వాలిఫయిర్స్
- మే 13 నుంచి 30 వరకు మహిళల ఆసియా ఛాంపియన్స్ ట్రోఫీ
- జూన్ 10 నుంచి 19 వరకు పురుషుల చాంపియన్స్ ట్రోఫీ
- జూన్ 23 నుంచి జూలై 1 వరకు పురుషుల చాంపియన్స్ ట్రోఫీ
- జూలై 14 నుంచి 22 వరకు 6 దేశాల హాకీ టోర్నీ (జూనియర్)
- అక్టోబర్ 1 నుంచి 15 వరకు పురుషుల ఆసియా చాంపియన్స్ ట్రోఫీ

చదరంగం: - మహిళల ప్రపంచ చాంపియన్‌షిప్ (రష్యా), - మార్చి 10 నుంచి 28 వరకు క్యాండిడేట్స్ టోర్నీ (జర్మనీ) - మార్చి 16 నుంచి 29 వరకు యూరోపియన్ మహిళల చాంపియన్‌షిప్ (జార్జియా) - ఏప్రిల్ 7 నుంచి 20 వరకు యూరోపియన్ మహిళల చాంపియన్ షిప్ (స్లొవెనియా) - ఏప్రిల్ 21 నుంచి 30 వరకు ప్రపంచ టీమ్ చెస్ చాంపియన్‌షిప్ (జర్మనీ)- సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ 6 వరకు చెస్ ఒలింపియాడ్ (జార్జియా) - నవంబర్ 9నుంచి 28 వరకు ప్రపంచ చాంపియన్‌షిప్ మ్యాచ్ - నవంబర్ 17నుంచి30వరకు ప్రపంచసీనియర్‌చాంపియన్ షిప్ (స్లొవేనియా)

టెన్నిస్: జనవరి 15 నుంచి 28 వరకు ఆస్ట్రేలియా ఓపెన్ (మెల్‌బోర్న్) - మే 27నుంచి జూన్ 10 వరకు ఫ్రెంచ్ ఓపెన్ (పారిస్) - జూలై 2 నుంచి 15 వరకు వింబుల్డన్ (లండన్)- ఆగస్టు 27నుంచి సెప్టెంబర్ 9 వరకు యూఎస్ ఓపెన్ (అమెరికా) -అక్టోబర్ 29నుంచి నవంబర్ 12 వరకు ఏటిపి వరల్డ్ టూర్ ఫైనల్స్- జనవరి 29 నుంచి డేవిస్ కప్ తొలి రౌండ్ మ్యాచ్‌లు -ఏప్రిల్ 2 నుంచి డేవిస్ కప్ క్వార్టర్స్ మ్యాచ్‌లు - సెప్టెంబర్ 10 నుంచి డేవిస్ కప్ సెమీస్ మ్యాచ్‌లు -నవంబర్ 19 నుంచి డేవిస్ కప్ ఫైనల్

బాక్సింగ్: జనవరి 9 నుంచి 14 వరకు ఇంటర్నేషనల్ ఇన్విటేషన్ టోర్నీ
- జనవరి 10 నుంచి 16 వరకు మహిళల నేషన్స్ కప్ టోర్నీ (సెర్బియా)
- జనవరి 5 నుంచి 11 వరకు యూత్ మెన్; ఉమెన్ నేషన్స్ కప్ టోర్నీ
- ఏప్రిల్, జూన్‌లో యూత్ ఆసియన్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ (థాయ్‌లాండ్)- ఆగస్టులో పురుషుల, మహిళల, యూత్ ఐబా ప్రపంచ చాంపియన్‌షిప్ - నవంబర్‌లో ఐబా మహిళల వరల్డ్ చాంపియన్‌షిప్ (న్యూఢిల్లీ)

అథ్లెటిక్స్: జనవరి 14 నుంచి నేషనల్ క్రాస్ కంట్రీ చాంపియన్‌షిప్ (గోవా) - ఫిబ్రవరి 1 నుంచి ఆసియన్ ఇండోర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ (ఇరాన్) - ఫిబ్రవరి 18 నుంచి ఇంటర్నేషనల్ రేస్ వాకింగ్ (న్యూఢిల్లీ) - ఫిబ్రవరి 27 నుంచి ఇండియన్ గ్రాండ్ ప్రీ (పంజాబ్) - మార్చి 5 నుంచి ఫెడరేషన్ కప్ నేషనల్స్ సీనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ (పంజాబ్) - ఏప్రిల్ 5 నుంచి సౌత్ ఈస్ట్ ఆసియాయూత్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ (థాయ్‌లాండ్) - మే 5నుంచి నేషనల్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ (తమిళనాడు) - జూన్ 7 నుంచి ఆసియా జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ (జపాన్) - జూన్ 16 నుంచి ఇంటర్నేషనల్ కాంపిటీషన్స్ (కిర్గిస్థాన్) - జూన్ 28 నుంచి కొసనోవ్ స్మారక టోర్నీ (కజకిస్థాన్)

బ్యాడ్మింటన్: జనవరి 8 నుంచి 14 వరకు థాయ్‌లాండ్ మాస్టర్స్ గ్రాండ్ ప్రీ గోల్డ్ - జనవరి 18 నుంచి 21 వరకు మలేషియా మాస్టర్స్ సూపర్ సిరీస్ - జనవరి 23 నుంచి 28 వరకు ఇండోనేషియా మాస్టర్స్ సూపర్ సిరీస్ - జనవరి 30 నుంచి ఫిబ్రవరి 4 వరకు ఇండియా ఓపెన్ సూపర్ సిరీస్ - ఫిబ్రవరి 20 నుంచి 25 వరకు స్విస్ ఓపెన్ గ్రాండ్‌ప్రీ గోల్డ్ - మార్చి 6 నుంచి 11 వరకు జర్మనీ ఓపెన్ గ్రాండ్‌ప్రీ గోల్డ్ - మార్చి 14 నుంచి 18 వరకు ఆల్ ఇంగ్లాండ్ ఓపెన్ - ఏప్రిల్ 24 నుంచి 29 వరకు ఆసియా చాంపియన్‌షిప్ - మే 20 నుంచి 27 వరకు థామస్, ఉబెర్ కప్ ఫైనల్స్ - జూన్ 6 నుంచి జూలై 1 వరకు మలేషియా ఓపెన్ - జూలై 3 నుంచి 8 వరకు ఇండోనేషియా ఓపెన్ - జూలై 10 నుంచి 15 వరకు థాయ్‌లాండ్ ఓపెన్ - జూలై 17 నుంచి 22 వరకు సింగపూర్ ఓపెన్ - జూలై 24 నుంచి 29 వరకు జపాన్ మాస్టర్స్ - జూలై 30 నుంచి ఆగస్టు 5 వరకు ప్రపంచ చాంపియన్‌షిప్ - ఆగస్టు 7 నుంచి 12 వరకు వియత్నాం ఓపెన్ - సెప్టెంబర్ 4 నుంచి 9 వరకు హైదరాబాద్ ఓపెన్ - సెప్టెంబర్ 11 నుంచి 16 వరకు జపాన్ ఓపెన్ - సెప్టెంబర్ 18 నుంచి 23 వరకు చైనా ఓపెన్ - సెప్టెంబర్ 25 నుంచి 30 వరకు కొరియా ఓపెన్ - అక్టోబర్ 16 నుంచి 21 వరకు డెన్మార్క్ ఓపెన్ సూపర్ సిరీస్ ప్రీమియం టోర్నీ - అక్టోబర్ 23 నుంచి 28 వరకు ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ సిరీస్ - నవంబర్ 6 నుంచి 11 వరకు చైనా సూపర్ సిరీస్ ప్రీమియం టోర్నీ - నవంబర్ 13 నుంచి 18 వరకు హాంకాంగ్ ఓపెన్ సూపర్ సిరీస్ - నవంబర్ 20 నుంచి 25 వరకు సయ్యద్ మోడీ టోర్నీ - నవంబర్ 27 నుంచి డిసెంబర్ 2 వరకు కొరియా మాస్టర్స్

షూటింగ్: జనవరి 11 నుంచి 21 వరకు సీనియర్, జూనియర్ సెలెక్షన్ ట్రయల్స్- ఫిబ్రవరి 1 నుంచి 14 వరకు ఇండియన్ గ్రాండ్‌ప్రీ రైఫిల్ / ఫిస్టల్ ఈవెంట్స్- మార్చి 2 నుంచి 12 వరకు ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచకప్ (రైఫిల్/ఫిస్టల్/షాట్‌గన్)- మార్చి 20 నుంచి 29 వరకు జూనియర్ ప్రపంచకప్ (ఆస్ట్రేలియా) - ఏప్రిల్ 20 నుంచి 30 వరకు ఐఎస్ఎస్ఎఫ్ వరల్డ్ కప్ (రైఫిల్/ఫిస్టల్/షాట్‌గన్) - మే 22 నుంచి 29 వరకు వరల్డ్ కప్ (రైఫిల్/ఫిస్టల్) - జూన్ 5 నుంచి 15వరకు వరల్డ్‌కప్ షాట్‌గన్ (మాల్టా) - జూలై 9 నుంచి 19 వరకు ప్రపంచకప్ షాట్‌గన్ (యూఎస్ఏ) - ఆగస్టు 31 నుంచి 15 వరకు ఐఎస్ఎస్ ప్రపంచ చాంపియన్‌షిప్ ఆల్ ఈవెంట్స్

ఆర్చరీ: - జనవరి 19 నుంచి 21 వరకు ఇండోర్ వరల్డ్ కప్ స్టేజ్ 3 (నిమీస్) - ఫిబ్రవరి 9 నుంచి 11 వరకు ఇండోర్ వరల్డ్ కప్ స్టేజ్ 4 - ఫిబ్రవరి 14 నుంచి 19 వరకు వరల్డ్ ఆర్చరీ చాంపియన్‌షిప్ (ఎంక్టాన్) - ఏప్రిల్ 23 నుంచి 29 వరకు ఆర్చరీ వరల్డ్‌కప్ (షాంఘై) - మే 21 నుంచి 26 వరకు ఆర్చరీ వరల్డ్‌కప్ (అంటాల్యా) - జూన్ 19 నుంచి 24 వరకు ఆర్చరీ వరల్డ్‌కప్ (సాల్ట్ లేక్ సిటీ) - జూలై 17 నుంచి 22 వరకు ఆర్చరీ వరల్డ్‌కప్ (బెర్లిన్) - ఆగస్టు 13 నుంచి 19 వరకు వరల్డ్ ఆర్చరీ (లుసానే)

ఫార్ములావన్: - మార్చి 25 ఆస్ట్రేలియన్ గ్రాండ్‌ప్రీ - ఏప్రిల్ 8 బహ్రెయిన్ గ్రాండ్ ప్రీ- ఏప్రిల్ 15 చైనా గ్రాండ్ ప్రీ - ఏప్రిల్ 29 అజర్‌బైజాన్ గ్రాండ్ ప్రీ - మే 13 స్పెయిన గ్రాండ్ ప్రీ - మే 27 మొనాకో గ్రాండ్‌ప్రీ - జూన్ 10 కెనడా గ్రాండ్ ప్రీ - జూన్ 24 ఫ్రాన్స్ గ్రాండ్ ప్రీ - జూలై 1 ఆస్ట్రియా గ్రాండ్ ప్రీ - జూలై 8 బ్రిటన్ గ్రాండ్ ప్రీ - జూలై 22 జర్మనీ గ్రాండ్ ప్రీ - జూలై 29 హంగేరీ గ్రాండ్ ప్రీ - ఆగస్టు 26 బెల్జియం గ్రాండ్ ప్రీ - సెప్టెంబర్ 2 ఇటలీ గ్రాండ్ ప్రీ - సెప్టెంబర్ 16 సింగపూర్ గ్రాండ్ ప్రీ - సెప్టెంబర్ 30 రష్యా గ్రాండ్ ప్రీ - అక్టోబర్ 7 జపాన్ గ్రాండ్ ప్రీ - అక్టోబర్ 21 అమెరికా గ్రాండ్ ప్రీ - అక్టోబర్ 28 మెక్సికో గ్రాండ్ ప్రీ - నవంబర్ 11 బ్రెజిల్ గ్రాండ్ ప్రీ - నవంబర్ 25 అబుదాబి గ్రాండ్ ప్రీ

టేబుల్ టెన్నిస్:- ఫిబ్రవరి 2 నుంచి 4 వరకు ప్రపంచ జూనియర్ సర్క్యూట్ ఫైనల్స్ (లక్సెంబర్గ్) - ఫిబ్రవరి 22 నుంచి 25 వరకు టీటీ టీమ్ వరల్డ్ కప్ (లండన్) - ఏప్రిల్ 6 నుంచి 8 వరకు ఆసియా కప్ (జపాన్) - ఏప్రిల్ 29 నుంచి మే 6 వరకు ప్రపంచ టీమ్ చాంపియన్ షిప్ (స్వీడన్) - సెప్టెంబర్ 28నుంచి 30 వరకు మహిళల ప్రపంచ కప్ (చైనా) - అక్టోబర్ 19 నుంచి 21 వరకు పురుషుల వరల్డ్ కప్ (పారిస్) - అక్టోబర్ 23 నుంచి 31 వరకు వరల్డ్ క్యాడెట్ ఛాలెంజ్ (జపాన్) - డిసెంబర్ 2 నుంచి 9 వరకు వరల్డ్ జూ. చాంపియన్‌షిప్ (ఆస్ట్రేలియా)

రెజ్లింగ్: - ఫిబ్రవరి 28 నుంచి మార్చి 4 వరకు ఆసియా రెజ్లింగ్ (కిర్గిస్తాన్)
- మార్చి 17 నుంచి 18 వరకు మహిళల ఫ్రీస్టయిల్ వరల్డ్ కప్ (జపాన్)
- ఏప్రిల్ 7 నుంచి 8 వరకు పురుషుల ప్రీ స్టయిల్ వరల్డ్ కప్ (అమెరికా)
- జూలై 3 నుంచి 8వరకు వరల్డ్ క్యాడెట్ రెజ్లింగ్ (క్రొయేషియా) - సెప్టెంబర్ 5 నుంచి 9 వరకు వరల్డ్ యూనివర్సిటీ రెజ్లింగ్ (బ్రెజిల్) - సెప్టెంబర్ 18 నుంచి 23 వరకు వరల్డ్ జూనియర్ చాంపియన్ షిప్ (స్లొవేకియా) - అక్టోబర్ 2 నుంచి 7 వరకు వరల్డ్ వెటరన్స్ రెజ్లింగ్ (రష్యా)
- అక్టోబర్ 22 నుంచి 28 వరకు వరల్డ్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్ (హంగేరి)
- డిసెంబర్ 1 నుంచి 2వరకు పురుషుల గ్రీకో రోమన్ వరల్డ్‌కప్ (ఇరాన్).

రంజీ విజేత విదర్భ



న్యూఢిల్లీ: సుదీర్ఘ చరిత్ర ఉన్న రంజీ ట్రోఫీలో విదర్భ జట్టు నయా విజేతగా నిలిచింది. ఇండోర్ వేదికగా సోమవారం ముగిసిన రంజీ ఫైనల్లో ఏడుసార్లు టైటిల్ విజేత ఢిల్లీ జట్టుని 9 వికెట్ల తేడాతో విదర్భ జట్టు మట్టికరిపించింది. నాలుగు రోజుల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో అక్షయ్ వాడ్కర్ (262 బంతుల్లో 16ఫోర్లు, ఒక సిక్సర్‌తో 133 పరుగులు బ్యాటింగ్) కెరీర్‌లో తొలి శతకంతో విదర్భ జట్టుకి తొలి టైటిల్‌ని అందించాడు. ఈ టెస్టులో మొదట బ్యాటింగ్ చేసిన ఢిల్లీ జట్టు ధ్రువ్ (294 బంతుల్లో 21ఫోర్లతో 146 పరుగులు) సెంచరీ చేసినా తొలి ఇన్నింగ్స్‌లో 295 పరుగులకే ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్ చేసిన విదర్భ జట్టు వాడ్కర్ శతకం, టెయిలెండర్లు ఆదిత్య (79), సిద్దేశ్ (74) కీలక భాగస్వామ్యాల సాయంతో తొలి ఇన్నింగ్స్‌లో 547 పరుగులు చేసింది. దీంతో 252 పరుగుల తొలి ఇన్నింగ్స్ లోటుతో ఒత్తిడిలో రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన ఢిల్లీ జట్టు ఆశించిన మేర రాణించలేకపోయింది. ఆ జట్టులో గౌతమ్ గంభీర్ (36), నితీశ్ రాణా (64), రిషబ్ పంత్ (32) కీలక సమయంలో వికెట్లు చేజార్చుకోవడంతో 280 పరుగులకే ఢిల్లీ కుప్పకూలిపోయింది. దీంతో 29 పరుగుల స్వల్ప విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన విదర్భ కేవలం 5 ఓవర్లలోనే 32/1తో విజయం సాదించి గెలుపు సంబరాల్లో మునిగిపోయింది.

కేప్‌టౌన్ టెస్టుకు నీటి ఇబ్బంది



కేప్‌టౌన్: మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా తొలి టెస్టుకు ఆతిథ్యమిస్తున్న కేప్ టౌన్ పిచ్ బౌన్సీ పిచ్ ఎంతమాత్రం కాదని క్యూరేటర్ స్పష్టం చేశాడు. నిజానికి తొలి టెస్టులో పేస్ బౌలింగ్‌లో భారత్‌ను బెంబేలెత్తించాలని భావిస్తున్న దక్షిణాఫ్రికాకు నిజంగా ఇది ఎదురుదెబ్బేనని క్రీడా విశ్లేషకులు అంటున్నారు. కేప్‌టౌన్‌లో ప్రస్తుతం తీవ్ర నీటి కొరత ఉంది. దీంతో అక్కడ నీటిని చాలా తక్కువగా వాడుతున్నారు. ప్రజలు సైతం రోజుకు 87 లీటర్ల కన్నా ఎక్కువ నీటిని వినియోగించడానికి వీల్లేదని ఆదేశాలు కూడా ఉన్నాయి. పిచ్‌ను పేస్, బౌన్స్‌కు అనుకూలంగా తీర్చి దిద్దడం చాలా కష్టంగా మారిందని క్యూరేటర్ తెలిపాడు. ప్రస్తుతం మైదానాన్ని తడిపేందుకు బోరు నీటినే వినియోగిస్తున్నారు. దీంతో చివరకు వికెట్ పొడిగా మారి స్పిన్‌కు అనుకూలంగా మారినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని అన్నాడు. బోరు నీటితో ఎప్పటిలాగే ప్రతిరోజు పిచ్‌ను తడుపుతున్నాం. ఔట్‌ఫీల్డ్‌ను మాత్రం వారానికి రెండు సార్లే తడుపుతున్నామని చెప్పాడు. అందుకే మైదానం అంత పచ్చికతో అందంగా కనిపించకపోవచ్చు. పొడిగా ఉండొచ్చు. పిచ్‌పై పచ్చికను పెంచడం కూడా కష్టంగా మారింది. పేస్‌కు అనుకూలించేలా పిచ్‌ను రూపొందించాలని అనుకుంటున్నాం. అయితే రోజు ఉదయం వానపడి ఆ తర్వాత ఎండకాస్తేనే అది సాధ్యం. అలా ఎన్ని రోజులు జరుగుతుందో చెప్పలేమని పిచ్ క్యూరేటర్ ఇవాన్ ఫ్లింట్ అన్నాడు. వాండరర్స్, సెంచూరియన్ తరహాలో కేప్‌టౌన్ పిచ్ ముందు బౌలర్లకు అనుకూలించినప్పటికీ ఆ తర్వాత ఇబ్బందులు ఎదురుకావచ్చని ఫ్లింట్ పేర్కొన్నాడు. పిచ్‌పై పచ్చిక ఎక్కువగా ఉంటేనే బంతి స్వింగ్ అవుతుందని, అదనపు బౌన్స్ లభిస్తుందని చెప్పాడు. అదే నెర్రలు పడి, పొడిగా ఉంటే మాత్రం స్పిన్‌కు అనుకూలిస్తుందని అన్నాడు. జనవరి 5 నుంచి జరిగే తొలి టెస్టులో ఆతిథ్యజట్టుకు అనుకూలంగా పిచ్‌ను రూపొందించే పరిస్థితి కనిపిం చడం లేదు. దీంతో తొలి టెస్టులో టీమిండియా బ్యాట్స్‌మెన్ విజృంభించి విజయంతో ఈ సిరీస్‌ను ఆరంభించాలని భారత అభిమానులు కోరుకుంటున్నారు.

ద్రావిడ్ లాంటి కోచ్ మనకు అవసరం: రాజా

న్యూఢిల్లీ: భారత్-ఏ, అండర్-19 జట్ల కోచ్‌గా రాహుల్ ద్రావిడ్ ఎంతో సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. నైపుణ్యం ఉన్న యువ ఆటగాళ్లను గుర్తించి. వారిని మెరికిల్లా తీర్చదిద్దడం కోసం ద్రావిడ్ తీవ్రంగా శ్రమిస్తున్నాడు. రాహుల్ సలహాలు యువ క్రికెటర్లలో ధైర్యాన్ని నింపుతున్నాయి. దీంతో భారత జట్టు తలుపు తట్టడానికి ఎందరో ప్రతిభావంతమైన ఆటగాళ్లు సిద్ధంగా ఉన్నారు. ఇదే విషయం పాకిస్తాన్ మాజీ కెప్టెన్ రమీజ్ రాజాను ఆకర్షించింది. బీసీసీఐ అడుగుజాడల్లో నడవాలంటూ ఆ దేశ క్రికెట్ బోర్డుకు రాజా సలహా ఇచ్చాడు. మన జూనియర్ జట్టు కోసం కూడా ద్రవిడ్ లాంటి గొప్ప మాజీ ఆటగాణ్ని కోచ్‌గా నియమించండని పిసిబి రమీజ్ సూచించాడు. యువ క్రికెటర్లలో ప్రతిభను గుర్తించి...వారిని సరైన రీతిలో శిక్షణ ఇవ్వడం ఎంతో ప్రయోజనకరమని రాజా తెలిపాడు. జట్టు సాదించిన లక్ష్యాల కంటే భవిష్యత్తు ఎంతో ముఖ్యమని మాజీ కెప్టెన్ అభిప్రాయపడ్డాడు. గెలవడం కంటే నైపుణ్యం ఉన్న యువ ఆటగాళ్లను గుర్తించడం, వారికి మార్గనిర్ధేశనం చేస్తూ ఎదిగేలా చూడటం ముఖ్యం. రాహుల్ లాంటి కోచ్ వల్ల భారత్ ఎంతో లబ్ది పొందనుంది. యంగ్‌స్టర్లకు అతడో రోల్ మోడల్ అని రమీజ్ మిస్టర్ వాల్‌పై ప్రశంసలు కురిపించాడు. రాహుల్ లాంటి వ్యక్తి మెంటార్‌గా ఉంటే యువ క్రికెటర్లు ఎంతో నేర్చుకుంటారు. ఉత్తమ వ్యక్తిగా, క్రీడాకారుడితా మారతాడని రమీజ్ అభిప్రాయపడ్డాడు.కాబట్టిపాకిస్తాన్‌కూడా అండర్-16, అండర్-19స్థాయిల్లో ద్రవిడ్‌లాంటికోచ్‌నునియమించుకోవాలని రమీజ్ సూచించాడు.



పాక్‌తో క్రికెట్ ఆడే ప్రసక్తే లేదు

తేల్చి చెప్పిన సుష్మా స్వరాజ్

న్యూఢిల్లీ: పాకిస్తాన్‌తో ఎట్టి పరిస్థితుల్లో ద్వైపాక్షిక క్రికెట్ సిరీస్‌లు ఆడే ప్రసక్తే లేదని విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ స్పష్టం చేశారు. సోమవారం ఆమె విదేశాంగ శాఖకు చెందిన పార్లమెంట్ కన్సల్టేటివ్ కమిటీ సమావేశంలో మాట్లాడారు. సరిహద్దుల్లో ఉగ్రవాదం ఆపనంత వరకు తటస్థ వేదిక మీద కూడా ఇరు జట్ల మధ్య మ్యాచ్‌లు జరగవని ఆమె తేల్చి చెప్పారు. పాకిస్తాన్ పదే పదే కాల్పుల ఉల్లంఘన విరమణకు పాల్పడుతోందని, ఇలాంటి పరిస్థితుల్లో క్రికెట్ దౌత్యం సరైందికాదని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ఖైదీల అప్పగింత జరుగుతుందని ఆమె తెలిపారు. ఇటీవల కుల్‌భూషణ్ జాదవ్ కుటుంబంతో పాక్ కనబరిచిన వ్యవహారంతో పాటు కాల్పుల విరమణ ఉల్లంఘనకు పాల్పడిన పాకిస్తాన్‌తో ప్రస్తుతం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. చివరిసారిగా డిసెంబర్ 2012లో పాకిస్తాన్‌తో భారత్ క్రికెట్ సిరీస్ ఆడింది. అప్పట్లో భారత్‌లో పాకిస్తాన్ పర్యటించింది. అయితే ఇరుదేశాల మధ్య పూర్తిస్థాయి క్రికెట్ సిరీస్ మాత్రం 2007లో జరిగింది. అంతేకాదు ఐసిసి టోర్నీల్లో సైతం పాక్, ఇండియా లను ఒకే గ్రూపులో పెట్టరాదని బిసిసిఐ గతంలో ఐసిసిని కోరిన సంగతి తెలిసిందే.



జాతీయ సీనియర్ కబడ్డీలో తెలంగాణ పురుషుల జట్టు గెలుపు



జాతీయ సీనియర్ కబడ్డీ పోటీలలో తలపడుతున్న మహిళలు, పురుషులు, జాతీయ సీనియర్ కబడ్డీ పోటీలలో హర్యానా క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న శాసన మండలి సభ్యులు, విప్ వెంకటేశ్వర్ రావు తదితరులు

ఫతేమైదాన్,జనవరి 1 ప్రభాతవార్త: తెలంగాణ కబడ్డీ సంఘం ఆధ్వర్యంలో జిఎంసి బాలయోగి స్టేడియంలో జరుగుతున్న 65వ కాసాని క్రిష్ణ స్మారక సీనియర్ కబడ్డీ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ పురుషుల జట్టు గెలుపొందింది. రాష్ట్ర జట్టు ఒక మ్యాచ్ ఓడిపోగా ఇంకో మ్యాచ్‌లో డ్రాగా చేసుకుంది. హోరా హోరీగా జరుగుతున్న మ్యాచ్‌లలో తెలంగాణ జట్టు మొత్తానికి ఒక మ్యాచ్‌లో గెలిచి క్రీడాభిమానులకు స్ఫూర్తినిచ్చింది. మిగితా మ్యాచ్‌లలో కర్ణాటక 75-9 స్కోర్‌తో విదర్భపై కేరళ 49-35తో ఒరిస్సాపై గుజరాత్ 48-26తో జమ్మూకాశ్మీర్‌పై, ఆంధ్రప్రదేశ్ 50-18 వెస్ట్ బెంగాల్‌పై, మధ్యప్రసాద్,పంజాబ్ మధ్య జరిగిన మ్యాచ్ 36-36తో డ్రా కాగా ఉత్తర ప్రదేశ్ 47-15తో బిఎస్ఎన్ఎల్‌పై తెలంగాణ, బిహార్ మధ్య జరిగిన మ్యాచ్ 32-22తో డ్రా కాగా సర్వీసెస్ 84-19తో విదర్భపై, హర్యానా 42-22తో కేరళపై, మహారాష్ట్ర 68-13తో జమ్మూకాశ్మర్‌పై, రైల్వే 46-30తో వెస్ట్‌బెంగాల్‌పై, ఉత్తరాఖండ్ 51-45తో మధ్యప్రదేశ్‌పై, 42-35తో ఢిల్లీపై, ఉత్తర ప్రదేశ్ 56-32 హిమచల్ ప్రదేశ్‌పై, తమిళనాడు 35-23తో తెలంగాణపై, కర్ణాటక 41-31తో సర్వీసెస్‌పై, హర్యానా 46-28తో ఒరిస్సాపై, తెలంగాణ జట్టు 46-19తో చండిఘడ్‌పై విజయం సాధించావి. మహిళా విభాగం జరిగిన మ్యాచ్‌లలో తమిళనాడు 45-28తో మనిపూర్‌పై, చండిఘర్ 61-12తో పాండిచ్చెరిపై, బిహార్ 53-17తో జమ్మూకాశ్మీర్‌పై, ఒరిస్సా 45-15తో ఉత్తరాఖండ్‌పై, వెస్ట్ బెంగాళ్ 42-27తో తెలంగాణపై, కేరళ 31-19తో మధ్యప్రదేశ్‌పై, కర్ణాటక 42-18తో విదర్భపై, మహారాష్ట్ర 77-19తో గుజరాత్‌పై, ఉత్తరప్రదేశ్ 57-9తో అస్సాం, పంజాబ్ 64-3తో జార్ఖండ్‌పై గెలుపొందావి. ఈ మ్యాచ్‌లన్నీ లీగ్ పద్దతిలో జరుగుతున్నాయి. సోమవారం నాడు జిఎంసి బాలయోగి స్టేడియంలో పురుషుల మహిళల మ్యాచ్‌లలో క్రీడాకారులను శాసన మండలి సభ్యుడు వెంకటేశ్వర్‌రావు,శాట్స్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, తెలంగాణ కబడ్డీ సంఘం అధ్యక్షుడు కాసాని ముదిరాజ్, చిన్న శ్రీశైలం యాదవ్, జగదీశ్వర్ యాదవ్, ద్రోణాచార్య అవార్డు గ్రహిత, కబడ్డీ కోచ్ : ప్రసాద్ రావు, టోర్నమెంట్ నిర్వాహకుడు వీరేశ్ క్రీడాకారులు పరిచయం చేసుకొని నగదు బహుమతులు అందజేశారు. ఇక్కడ జరుగుతున్న లీగ్ మ్యాచ్‌లలో గెలుపొందిన క్రీడాకారులకు 7 వేలు, ఓటమి చెందిన క్రీడాకారులకు 4 వేల 200, మ్యాచ్‌లను ఆడిపిస్తున్న అధికారులకు 1600, గ్రౌండ్ వర ్కర్స్‌కు 400 రూపాయలను అందజేస్తూ, మొత్తం ప్రతి మ్యాచ్‌కు 14 వేల రూపాయలను నగదును అందజేస్తూ క్రీడాకారులను ఉత్తేజ పరుస్తున్న టోర్నమెంట్ నిర్వాహకులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అందజేస్తున్నారు.

వన్డే సిరీస్ నుంచి స్టోక్స్‌ను తప్పించిన ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు



లండన్: బ్రిస్టల్ నైట్ క్లబ్‌లో జరిగిన దాడి ఘటనకు సంబంధించి విచారణను ఎదుర్కొంటున్న ఇంగ్లాండ్ ఆల్ రౌండర్ బెన్ స్టోక్స్‌ను వన్డే సిరీస్ నుంచి కూడా ఆదేశ క్రికెట్ బోర్డు తప్పించింది. ఈ మేరకు సోమవారం అధికారిక ప్రకటన చేసింది. ఇప్పటికే ఐదు టెస్టుల యాషెస్ సిరీస్‌కు దూరమైన బెన్ స్టోక్స్ తాజాగా ఆస్ట్రేలియాతో యాషెస్ టెస్టు సిరీస్ అనంతరం ప్రారంభం కానున్న వన్డే సిరీస్‌కు కూడా దూరమైనట్లు ఇంగ్లాండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. తొలుత స్టోక్స్‌కు వన్డే జట్టులో బోర్డు చోటు కల్పించింది. అయితే క్రోన్ ప్రాసిక్యూషన్ సర్వీస్ (సిపిఎస్) నుంచి బెన్ స్టోక్స్ దాడి ఘటన విషయంలో ఎటువంటి క్లియరెన్స్ లబించలేదు. దీంతో అతడిని వన్డే జట్టు నుంచి తప్పిస్తున్నట్లు బోర్డు తెలిపింది. రేపు యూకె నుంచి బయిల్దేరే వన్డే బృందంలో కలిసి స్టోక్స్ పయనించడం లేదు. బ్రిస్టల్ ఘటనకు సంబంధించి సిపిఎస్ నిర్ణయం ఇంకా పెండింగ్‌లోనే ఉందని బోర్డు అందులో పేర్కొంది.ఈ నేపథ్యంలో స్టోక్స్‌ను ప్రస్తుతానికి జట్టు నుంచి తప్పిస్తున్నాం. ఒకవేళ స్టోక్ ్సపై ఎటువంటి కేసు నమోదు కాకపోతే అతన్ని 48 గంటల్లో జట్టులో తిరిగి ఎంపిక చేస్తాం. ప్రస్తుతానికి స్టోక్స్‌ను ప్రస్తుతానికి జట్టు నుంచి తప్పిస్తున్నాం. ఒకవేళ స్టోక్స్‌పై ఎటువంటి కేసు నమోదు కాకపోతే అతన్ని 48 గంటల్లో జట్టులో తిరిగి ఎంపిక చేస్తాం. ప్రస్తుతానికి స్టోక్స్‌ను వన్డే జట్టు నుంచి తప్పిస్తున్నాం. అతని స్థానంలో డేవిడ్‌మాలన్‌కు అవకాశం కల్పిస్తున్నామని ఈసిబి ఓ ప్రకటనలో పేర్కొంది. అయితే బెన్‌స్టోక్స్‌కు ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్)లో ఆడేందుకు మాత్రం ఇప్పటికే ఈసిబి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ టెస్టు జట్టుకు వైస్ కెప్టెన్‌గా ఉన్న బెన్ స్టోక్స్‌పై గతేడాది సెప్టెంబర్ నెలలో కేసు నమోదైన సంగతి తెలిసిందే. జనవరి 14 నుంచి ఇంగ్లాండ్-ఆస్ట్రేలియా జట్ల మధ్య మెల్ బోర్న్ వేదికగా ఐదు వన్డేల సిరీస్ ప్రారంభం కానుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 **Air Surcharge:** Delhi : 40 Ps.